27-05Pg1exHMNWJQE:Layout 1 5/27/23 12:44 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 116, పేజీలు : 10+6 వెల : 6.50

## రాహుల్ పాస్‌పోర్టు జారీకి కోర్టు అనుమతి 12లో

## సోనియా కుటుంబానికి ఢిల్లీ హైకోర్టులో ఎదురు దెబ్బ



శుక్రవారం కొత్త పార్లమెంటు భవనాన్ని పరిశీలిస్తున్న ప్రధాని మోదీ

## జాతి గర్వించే రీతిలో

# కొత్త పార్లమెంటు

**ఉభయసభల ప్రాంగణాన్ని పరిశీలించిన ప్రధాని మోడీ**

**స్పీకర్ ఛాంబర్, మిగిలిన ప్రాంగణంలో కలయదిరిగిన పిఎం**

**రేపు తెల్లవారుజామున యాగం, బహుమత ప్రార్థనలతో వేడుక ఆరంభం**

**నాలుగు అంతస్తుల భవనం 64,500 చ.మీ. విస్తీర్ణంలో నిర్మాణం**

**న్యూఢిల్లీ, మే 26:** ప్రతిభారతీయుడు గర్వించదగిన రీతిలో కొత్త పార్లమెంటు భవనం ఉందని ప్రధాని మోడీశుక్రవారం వెల్లడించారు. కొత్తగా నిర్మించిన పార్లమెంటు కాంప్లెక్స్ విడియోను తన ట్విట్టర్‌లో పోస్టుచేసారు. మై పార్లమెంట్ మై ప్రైడ్ హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లో పంచుకోవాలని ప్రజలను కోరారు. తాను రీట్వీట్‌చేసే విడియోను వారే స్వీయ స్వరంతో సోషల్ మీడియాలో ప్రచారంచేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. శుక్రవారం కొత్త పార్లమెంటు భవనంలోని లోక్‌సభ ప్రాంగణంలో మోడీ స్వయంగా పర్యటించి అన్నింటినీ పరిశీలించారు. స్పీకర్ ఛాంబర్‌తోపాటు సభాప్రాంగణం మొత్తం కలియతిరిగారు. అనంతరం విడియోను సైతంతన ట్విట్టర్‌ఖాతాలో ట్వీట్‌చేసారు. లోక్‌సభ, రాజ్యసభ ప్రాంగణాలను మొత్తం ప్రధాని పరిశీలించారు. కాగా కొత్త పార్లమెంటు భవనాన్ని ఆదివారం ≫2







**న్యూఢిల్లీ, మే 26:** దేశరాజధానిలో కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ రూ.75 నాణేన్ని విడుదలచేస్తోంది. ఈ నాణెంపై ప్రధానంగా పార్లమెంటుభవనం ముందు ఉంచిన అశోకస్తంభంపైఉన్న సింహం గుర్తుతో ≫2

## రాజదండం రూపశిల్పులకు ఆహ్వానం 12లో

# ఇది పేదల విజయం

**అమరావతిలో సామాజిక సమతుల్యత సాధిస్తున్నాం**

**50,793 మందికి ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ**

**వెంకటపాలెం బహిరంగసభలో ఇళ్ల పట్టాలు, స్థలాల పంపిణి చేసిన సిఎం**

**సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేసి విజయం సాధించాం: సిఎం జగన్**





శుక్రవారం వెంకటపాలెం ఆర్-5జోన్‌లో ఇళ్ల స్థలం లబ్దిదారుకు పట్టాలు అందజేస్తున్న సీఎం జగన్. చిత్రంలో మంత్రులు, అధికారులు

**విజయవాడ, మే26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ విద్వేషకులు ఎన్ని అడ్డంకులు పెట్టినా ప్రభుత్వం సాగించిన సుదీర్ఘ న్యాయపోరాటం ఫలితంగానే అమరావతిలో పేదలకు ఇళ్లస్థలాల పట్టాలు పంపిణి సాధ్యమైందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. పెత్తందారులపై పేదల విజయానికి చిహ్నంగా సామాజిక అమరావతి ఏర్పడిందన్నారు. దేశ చరిత్రలోనే చిరస్థాయిలో నిలిచిపోయే ఘట్టంగా 50,793 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ కార్యక్రమం నిలిచిపోతుందన్నారు.అమరావతిలో పేదలకు ఇళ్లు ఇస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని, మురికివాడలు ఏర్పడతాయని కొన్ని దుష్టశక్తులు వాదించాయన్నారు. కోర్టులను ఆశ్రయించి భంగపడ్డాయన్నారు.అమరావతి అందరిదన్నారు. పెత్తందారులపై ప్రజలు సాధించిన ఘన విజయానికి నిదర్శనమన్నారు. అమరావతిలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.సామాజిక సమతుల్యత ఏర్పడుతుందన్నారు. రాజధాని అభివృద్ధి సంస్థ(సీఆర్‌డీఏ) పరిధిలో ఇళ్లపట్టాలను అందజేయాలని నిర్ణయించింది.నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకం కింద ఈ పట్టాలను ఇస్తారు.ఈ ప్రాంతంలో ఆర్‌జోన్-5ను ఏర్పాటు చేసి,1,402.58 ఎకరాల్లో 25 లేఅవుట్లులో 50,793 పాట్లును పేదలకు అందించేందుకు నిర్ణయించింది.వీటితో పాటుగా సీఆర్డీఏ ప్రాంతంలో రూ.433.71కోట్లు నిర్మించిన5,024 టిడ్కోఇళ్లను కూడా లబ్దిదారులకు ఇవ్వదలిచింది.శుక్రవారం గుంటూరుజిల్లా తుళ్లూరు మండలం వెంకటపాలెంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలోని భారీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు,టిడ్కో లబ్దిదారులకు ప్లాట్లు అప్పగింత పత్రాలను ఆశేష జనవాహిని హర్షధ్వనుల నడుమ లాంఛనంగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమానికి ముందు సీఎం జగన్ ఆర్‌జోన్-5 లేఅవుట్లు ప్రదర్శన తిలకించారు.పలువురు లబ్దిదారులతో కలిసి గ్రూప్‌ఫోటో దిగారు. అనంతరం సభా స్థలికి చేరకుని వేదికపై ఉన్న దివంత సీఎంవైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో సభను ప్రారంభించారు. అనంతరం ఆయన సభావేదికపై నుంచి ప్రజలను ≫2

# టిడిపి మహానాడుకు అంతారెడీ

**రాజమహేంద్రవరంలో నేడు, రేపు 'పసుపు' పండుగ**

**పార్టీ శ్రేణుల్లో ఉరిమే ఉత్సాహం**

**దేశ, విదేశాల నుంచి ప్రతినిధుల రాక**



శుక్రవారం రాజమహేంద్రవరంలో మహానాడు వేదికను పరిశీలిస్తున్న అచ్చెన్నాయుడు, తదితరులు

**రాజమహేంద్రవరం బ్యూరో, మే 26,ప్రభాతవార్త:** ప్రతీ ఏటా తెలుగుదేశం పార్టీకి మహానాడు పండగే. పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు పుట్టినరోజు సందర్భంగా మహానాడు నిర్వహించడం తెల్సిందే. ఈ సారి మహానాడుకి రాజమహేంద్రవరం వేదిక అయ్యింది. ఈ నెల 27,28 తేదీల్లో నిర్వహించే మహానాడు కోసం వేమగిరిలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొలిరోజు శనివారం తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా వచ్చే ప్రతినిధులతో సభకోసం ఒకవైపు, రెండోరోజు లక్షలాది పట్టే విధంగా విశాల ప్రాంతంలో బహిరంగ సభకు మరోవైపు ఏర్పాట్లుచేశారు. వేసవి తీవ్రతతో పాటు, వర్షం వచ్చిన సరే తట్టుకునే విధంగా పక్కా ఏర్పాట్లు చేశారు. రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని వేమగిరి జాతీయ రహదారిని ఆనుకుని మహానుడు కోసం చేసిన ఏర్పాట్లుతో ఎటు చూసినా పసుపుమయం పరచుకుంది. పెద్ద పెద్దచక్రాలతో కూడి ప్లెక్సీలు, పసుపు జెండాలతో మహా నాడు ప్రాంగణప్రాంతమంతా కళకళలాడుతోంది. ఇక మహానాడుకు వివిధప్రాంతాల నుంచి పార్టీశ్రేణులు ఉవ్వె త్తున తరలి రాబోతున్నారు. మళ్లీ మహానాడుకి ఎన్నికలు పూర్తవుతాయి. అందుకే ఇది ఎన్నికల మహానాడు కావ డంతో కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలు వేస్తోంది.

**రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పనున్న మహానాడు:** ఎన్టీఆర్ పుట్టినరోజున మహానాడు జరపడం సహజమే అయినప్పటికీ ఈసారి ఎన్టీఆర్ శతజయంతి కావడం ఒక విశేషం. ఎన్టీఆర్‌కి ఇష్టమైన రాజమహేంద్రవరంలో సెంటిమెంట్‌గా మహానాడు నిర్వహిస్తుండటం విశేషం. గోదా వరి జిల్లాలు ఆదినుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోట. ఇక్కడ ఎటు గాలివీస్తే అటే రాష్ట్ర రాజకీయాల్లో మార్పు లు సంభవిస్తాయి. ఎదురుగాలిలో సైతం గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాలు టిడిపి పార్టీకి పట్టం కట్టాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా 2006లో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా మహానాడు జరపడంతో 2007లో జరిగినమున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టిడి పిపార్టీ ఘనవిజయాన్ని అందుకుంది. ఇప్పుడు నవ్యాంధ్ర ప్రదేశ్‌లో మళ్లీ రాజమహేంద్రవరం మహానాడుకి వేదిక అయ్యింది.పైగా వచ్చేది ఎన్నికల సంవత్సరం కావడంతో ఈమహానాడు సహజంగానే ప్రాధాన్యత సంతరిం చుకుంది. గోదావరి ప్రాంతంలో జనసేనకు కూడా పట్టు ఉండటం, ఆ పార్టీతో చెలిమి ఉంటుందన్న సంకేతాలు వస్తున్న తరుణంలో ఇక్కడ జరిగే మహానాడు రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పుతుందని భావిస్తున్నారు. ఎన్నికల శంఖారావాన్ని పూరించే విధంగా ఈ మహా నాడులో తీర్మానాలు చేసేఅవకాశంఉంది. ఇప్పటికే అధి కార వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రభు త్వం సాగిస్తున్న అరాచక పాలనను, పెచ్చు మీరుతున్న వైకాపా వాళ్ల ఆగడాలను ఎండగడుతూ పలు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్న టిడిపి పార్టీ క్యాడర్‌ని మరింత ఉత్తేజితులను చేసే విధంగా ఈ మహా నాడు మార్గనిర్దేశం చేస్తుందనడంతో ఎలాంటి సందేహంలేదు. ఇప్పటికే పార్టీ జాతీయ ప్రధాన ≫2



# ప్రముఖ దర్శకుడు కె. వాసు కన్నుమూత

**హైదరాబాద్, మే 26,ప్రభాతవార్త:** సినీపరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. సీనియర్‌నటుడు శరత్‌బాబు మరణవార్త మరవకముందే ప్రముఖ దర్శకుడు కే.వాసు కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్న ఆయన ఓప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో సినీపరిశ్రమలో విషాదం నెలకొంది. సీనియర్ దర్శకుడు ≫2

# నేడు ఢిల్లీలో నీతిఆయోగ్ సదస్సు

**హాజరుకానున్న సిఎం జగన్**

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ నెల27న ఢిల్లీ ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరుగనున్న నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొననున్నారు. ఇందు కోసం ఆయన శుక్రవారం మధ్యాహ్నం తరువాత విజయవాడ (గన్నవరం) విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరారు.నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం జగన్ ఏపీ సాధించిన ప్రగతి,ఆరోగ్యం, పౌష్టికాహారం,వైద్యం, విద్యతదితరంశాలపై సీఎం జగన్ ప్రస్తావిస్తారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు,నిర్దిష్ట లక్ష్యాలు తదితరంశాలపై సమావేశంలో సీఎం జగన్ తెలియజేస్తారు.రాష్ట్రానికి ఆయా సంక్షేమ రంగాలకు అవసరమైన నిధులు విషయం ప్రస్తావిస్తారు. వీటితో పాటు పలుఅంశాల గురించి సీఎం జగన్ సమావేశంలో వివరిస్తారు.ఈ సమావేశంలో ఏయేఅంశాలు ప్రస్తావించాలి అనే అంశంపై సీఎం జగన్ ఇటీవల అధికారులతో ఉన్నత స్థాయిలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం తరువాత సీఎం జగన్ ప్రధాని నరేంద్ర మోడీ,హోం మంత్రి అమిత్‌షాలను విడిగా కలుసుకునే అవకాశం ఉందంటున్నారు.ఆయన వారితో భేటీ అయి రాష్ట్రానికి రెవెన్యూలోటు నిధులు రూ.10వేల కోట్లుకు పైగా కేటా ≫2

# నేడు మళ్లీ అవినాష్ కేసు విచారణ



**సిబిఐ విచారణలోనే లోపాలున్నాయన్న అవినాష్ న్యాయవాదులు**

**ఇంప్లీడ్ అయిన వివేకా కుమార్తె సునీత తరపు వాదనలు**

**ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేకపోయారంటూ ప్రశ్న**

**నేడు కోర్టు నిర్ణయం వచ్చే అవకాశం**

**కర్నూలు, మే 26, ప్రభాతవార్త :** ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ అంశంలో వాదనలు కొనసాగుతూ ఉన్నాయి. ఆయన బెయిల్ పై సాధారణంగా నెలకొన్న ఆసక్తిని తాజా జాప్యం మరింత పెంచుతోంది. గురువారం జరగాల్సి న విచారణ శుక్రవారం ఉదయానికి వాయిదాపడింది. వాదనలు ప్రారంభం కాగానే అవినాష్ తరపున న్యాయవాదులు చాలా సమయం తీసుకున్నారు. తర్వాత సిబిఐతో పాటు ఇంప్లీడ్ అయిన వివేకానంద రెడ్డి కుమార్తె సునీత తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. అంతటితో సమయం మీరిపోయింది. దీంతో సిబిఐ వాదనలు విన్పించే అంశాన్ని శనివారానికి వాయిదా వేశారు. ఇది ఇలా ఉండగా కర్నూల్‌లో వారం రోజులుగా కొనసాగిన హైడ్రామా శుక్రవారం ఉదయంకు తెరపడింది. లక్ష్మమ్మ ఆరోగ్యం మెరుగ్గానేఉందని మరింత మెరుగైన చికిత్స అందించేందుకు హైదరాబాదుకు తరలిస్తున్నామని అవినాష్ ప్రకటించారు. అంతేకాక తన తల్లి ఆరోగ్యం బాగుండాలనికోరుకున్న కర్నూలు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అవినాష్‌రెడ్డి బెయిల్ విషయంలో రోజురోజుకు ఆసక్తి పెరిగిపోతుంది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డిని సిబిఐ విచారిస్తోంది. అయితే విచారణ పేరుతో పిలిచి అరెస్టు చేస్తారన్న ఉద్దేశంతో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. చాలా మలుపుల తర్వాత శుక్రవారం ముందస్తు బెయిల్‌పై విచారణ జరిగింది. వివేక హత్య కేసులో సిబీఐ ఇంతకాలం చేసిన విచారణలో లోపాలు ఉన్నాయని అవినాష్ తరఫున వాదించారు. ఆ కేసులు మొదట స్టేట్మెంట్ ఇచ్చిన రంగన్న అనే వ్యక్తి విచారణ నుండి తాజా సంఘటనల వరకు అవినాష్ న్యాయవాదులు కోర్టుకు వివరించారు. ఇందులో సిబిఐ అధికారులు ఈ కేసును సెన్సేషనల్‌గా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు తప్ప చేయాల్సిన విచారణ చేయలేదని కోర్టుకు విన్నవించారు. అంతేగాక ముఖ్యంగా అవినాష్ రెడ్డిని ఇంతవరకు విచారిస్తున్నారు తప్ప ఆయనను దోషిగా ఎక్కడ పేర్కొనలేదని కోర్టుకు వివరించారు. అవినాష్ రెడ్డిపై ఇప్పటివరకు ఎలాంటి చార్జెస్ ఫ్రేమ్ చేయలేదని వివరించారు. కేవలం ఆయన విచారణలో ఆయన చెప్పే విషయాల ఆధారంగా ఆయనను దోషిగా చిత్రీకరించే ప్రయత్నం జరు గుతోందన్నారు. కావున ఆయన విచారణకు సిద్ధంగా ఉన్నారని ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరయ్యేందుకు సిద్ధమేనని కావున ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును అభ్యర్థించారని వైఎస్ వర్గీయులు వివ రించారు. ఇది ఇలా ఉండగా ఈ కేసులో సిబీఐతో పాటు వివేకానంద రెడ్డి కుమార్తె సునీత తరపు న్యాయవాదులు కూడా వాదనలు విన్పించారు. వారి వాదనలో ప్రధానంగా ఇప్పటివరకు సిబిఐ ఎందుకు అరెస్టు చేయ లేకపోయింది. విచారణకు వచ్చిన ప్రతిసారి ఎందుకు పంపించారు తెలియాల్సి ఉందన్నారు. అంతేగాక వారం రోజులు కర్నూలులో హైడ్రామా కొనసాగితే ఎందుకు అరెస్టు చేయలేకపోయారని ప్రశ్నించారు. అరెస్టు చేసేందుకు సిబిఐకి చేతకాలేదా లేక అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి సాధ్యపడనంత పరిస్థితులు ఉన్నాయా అని ప్రశ్నించారు. అదే వాస్తవమైతే వారం రోజులుగా ఎదురుగా ఉన్న మనిషిని అరెస్టు చేయలేని సిబిఐ బెయిల్ ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సీఎం జగన్

# పెండింగ్ నిధులు మంజూరు చేయండి

**ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరిన సిఎం జగన్**

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రూ.10వేల కోట్లకు పైగా రెవెన్యూలోటు నిధులు అందించినందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ సీఎం జగన్ కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం జగన్ సాయంత్రం ఏడుగంటల ప్రాంతంలో నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు.రాష్ట్రాభ్యున్నతికి అవసరమైన సమయంలో భారీ నిధులు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆమెకు సముచిత రీతిన సత్కరించారు.అనంతరం ఆమెతో సుమారు 40 నిమిషాలు భేటీ అయ్యారు.తమ రాష్ట్రానికి విభజన చట్టాన్ని అనుసరించి ఇంకా పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలని కోరారు.వివిధ అభివృద్ధి పథకాల్లో కేంద్రం అందిస్తున్న సహకారాన్ని ఆయన శ్లాఘిస్తూనే పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని సీఎం జగన్మోహనరెడ్డి ప్రధాని మోడీకివిజ్ఞప్తి చేసారు.ప్రాజెక్ట్ నిర్మాణానికి ≫2

# ఇది పేదల విజయం

≫ఉద్దేశించి ఉద్వేగంగా మాట్లాడుతూ అమరావతిలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం న్యాయస్థానాల్లో పోరాటం చేయాల్సివచ్చింది.అమరావతిలో తనకు తెలిసిన సమాచారాన్ని అనుసరించి గజం స్థలం రూ.17వేల నుంచి రూ20వేల వరకు ఉంటున్నారు.ఈ ఖరీదైన ప్రాంతంలో పేదలకు సెంటు భూమి ఇస్తే రూ.10లక్షల దాకా ఆస్తినిచ్చినట్లు అవుతుందన్నారు.ఆర్థికంగా వారు కొంత పరిపుష్టమవుతారన్నారు.అందుకే ఇక్కడ పేదలకు ఇళ్ళపట్టాలు ఇవ్వకూడదని రాక్షసులు లాంటి ప్రతిపక్షాలు అడ్డుపడ్డాయన్నారు.ప్రభుత్వం ఇప్పుడు పేదలకు ఇస్తోంది ఇళ్ళ పట్టాలు కాదు,సామాజిక న్యాయపత్రాలు అన్నారు.ఇక్కడ వేసిన 25లేఅవుట్లలో ఇళ్ళ పట్టాల పంపిణీ వారం రోజుల పాటు జరుగుతుందన్నారు.స్థలాలన్నింటి జియో ట్యాగింగ్ చేస్తామన్నారు.వారం తరువాత ఇళ్ళ పట్టాల పంపిణీ పండగ ముగుస్తుందన్నారు.ఆ వెంటనే ఇళ్ళు కట్టడానికి బీజం పడుతుందన్నారు.ఇళ్ళ పట్టాలను మహిళల పేరుతో ఇస్తా_మన్నారు.దివంగత మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా జూలై8వ తేదిన ఇళ్ళు కట్టించే కార్యక్రమం చేపడతామన్నారు ఇప్పటికే లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు పూర్తయ్యాయని తెలిపారు.జూలై8వ తేదీలోపు ఇళ్లకు సంబంధించిన జియో ట్యాగింగ్ పూర్తవుతుందన్నారు.ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి మూడు ఆప్షన్లు ఉంటాయన్నారు.సొంతంగా ఇళ్ళు కట్టుకుంటే రూ.1.80లక్షలు బ్యాంకు ఖాతాల్లో వేస్తామన్నారు.రెండో ఆప్షన్‌లో నిర్మాణ కూలీ మొత్తాన్ని జమచేస్తామన్నారు.ఇసుక ఉచితంగా ప్రభుత్వమే అందిస్తుందన్నారు. రెండో ఆప్షన్‌లో నిర్మాణ కూలీ మొత్తాన్ని జమచేస్తామన్నారు.ఇళ్ళ నిర్మాణానికి ఇసుక ఉచితంగా ప్రభుత్వమే అందిస్తోందన్నారు.స్టీల్,సిమెంట్, డోర్ ఫ్రేమ్‌లు రాయితీపై అందిస్తామన్నారు.మెటీరియల్ నాణ్యత విషయంలో రాజీ పడేది లేదన్నారు.ఇది కాకుండా గృహనిర్మాణానికి లబ్ధిదారులైన మహిళలకు పావలా వడ్డీపై రూ.35వేల వరకు రుణాలను అందిస్తామన్నారు.పేదలకు ఇళ్ళ పట్టాలు అమరావతిలో ఇస్తామని చెప్పాం,ఇందుకోసం న్యాయపోరాటం చేశాం,పట్టాలను అప్పగించామన్నారు.సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వం ఎప్పటికి రాజీపడదన్నారు.కోవిడ్ సమయంలో తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నా మన్నారు.అయితే సంక్షేమ పథకాల లబ్ధిదారులకు వాటి ప్రయోజనాన్ని కలిగించామన్నారు.ఏపీలో అక్కచెల్లెమ్మల చేతుల్లో రూ.2లక్షల కోట్లు నుంచి రూ.3లక్షల కోట్ల సంపద ఉంచామన్నారు.ఇళ్ళ స్థలాలతో పాటు మంగళగిరి,తాడికొండ నియోజకవర్గాల పరిధిలో టిడ్కో ఇళ్ళపట్టాలు ఇస్తున్నామన్నారు.ఈ ఇళ్ళ నిర్మాణానికి కేంద్రం ఇచ్చే సహాయం రూ.175కోట్లు ఉంటే రూ.250కోట్లు వరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తుందన్నారు.నవరత్నాలు పథకాల అమలుకు శ్రీకారంచుట్టేలేకుండా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.తమ పాలనలో లంచం,అవినీతి, వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందజేసామన్నారు. ఎన్నికలు వస్తున్నాయి,ఇక చంద్రబాబు మోసపూరిత మాటలు చెప్తా_డన్నారు. అమలు కాని మేనిఫెస్టో ప్రచారంలోకి తెస్తాడంట ఆరోపించారు.నరకాసురుడినైనా నమ్మండి, నారా



శుక్రవారం వెంకటపాలెంలో జరిగిన సీఎం జగన్ సభకు హాజరైన అశేష జనవాహిని

చంద్రబాబును మాత్రం నమో్మ వద్దన్నారు.తమ పార్టీ ఎన్నికల ప్రణాళికను ఒక పవిత్ర గ్రంథంగా భావించిందన్నారు.దేవుని దయ వలన, ప్రజల చల్లని దీవెన వలన ఎన్నికల మ్యానిఫెస్టోలో 98శాతం హామీలు అమలు చేసామన్నారు.పేదవాడికి స్కూళ్లలో ఇంగ్లీషు మీడియం వద్దని గజదొంగల ముఠా అడ్డుకోవాలని ప్రయత్నించిందన్నారు.సంక్షేమ పథకాల వల్ల పేదలు ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారన్నారు.ఇది చంద్రబాబు,ఆయన దత్తపుత్రుడు ఇతర దుష్టులకు కంటగింపుగా మారి విష ప్రచారం చేస్తున్నారన్నారు.చంద్రబాబు నేతృత్వంలో ఆయన హయాంలో పేదలకు సెంటు భూమి కూడా ఇవ్వలేదన్నారు. ఇళ్ళ స్థలాల విషయంలోనూ ప్రజలను మోసం చేసారన్నారు.2014–2019 వరకు ఒక్క పట్టా కూడా ఇవ్వలేదన్నారు.తన హయాంలో చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేసారన్నారు.ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి మళ్ళీ ప్రజలపై ప్రేమ చూపడానికి బాబు సిద్ధమవుతున్నాడన్నారు.ఇదేళ్ళ తన పాలనలో దోచుకో,పంచుకో,తినుకో అనే పాలసీని మాత్రమే చంద్రబాబు ముఠా అనుసరించిందన్నారు.ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,అగ్రవర్ణాల్లో పేదల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం ఆలోచన చేస్తోందన్నారు.పేదలు ఆర్థికంగా పరిపుష్ఠం కావాలని తమ ప్రభుత్వం భావిస్తోందన్నారు.అమరావతిలో పట్టాలు వచ్చిన పేదలందరికి ఇళ్ళ స్థలాలు కట్టించి ఇస్తా_మన్నారు.ముఖ్యమంత్రి జగన్ సభలో ప్రసంగించడానికి ముందుకు మంగళగిరి ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి, మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్,జోగి రమేష్ మాట్లాడారు.సభ నిర్వహణ సమయానికి అక్కడికి చేరుకున్న ముఖ్యమంత్రి జగన్‌కు హోంమంత్రి తానేటి వనిత,ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరు నాగేశ్వరరావు, మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత ,ఎంపీ నందిగం సురేష్ ఇతర ముఖ్య ప్రజా ప్రతినిధులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.నిర్వాహకుల అంచనాలకు మించి సీఎం జగన్ పాల్గొన్న బహిరంగ సభకు ప్రజలు తరలివచ్చారు.సీఎం జగన్ అమరావతిలో బహిరంగ సభలో పాల్గొనడం ఇదే మొదటి సారి.ఈ క్రమంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యల నడుమ ఈ సభ జరిగింది. మరో వైపు పట్టాల పంపిణీకి నిరసనగా అమరావతి ప్రాంతంలో కొద్ది మంది ఉద్యమకారులు బ్లాక్‌డే అంటూ ఆందోళన చేసారు.నలుపు రంగు బెలూన్లు తమ నిరసన శిబిరాల వద్ద ప్రదర్శించారు.

# టిడిపి మహానాడుకు అంతా రెడీ

≫ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర సాగిస్తూ జనం లోకి చొచ్చుకెళ్తున్నారు. ఇక పార్టీ శ్రేణుల్లో మహానాడు మరింత జోష్ పెంచనుంది.

**మహానాడుతో ఎన్నికల శంఖారావం:టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు:** ఎన్టీఆర్ శతజయంతి నేపథ్యంలో నిర్వహిస్తున్న మహానాడు రాష్ట్రంలో ఎన్నికల శంఖా రావం పూరిస్తుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నా యుడు అన్నారు. రెండు రోజులపాటు తూర్పుగో దావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం లోని వేమగిరిలో నిర్వహించనున్న మహానాడు కోసం చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసం దర్భంగా ప్రతినిధుల సభాప్రాంగణంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ తొలిరోజు ప్రతి నిధుల సభకు తెలుగురాష్ట్రాల నుండే కాకుండా దేశ విదేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. రెండవరోజు బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలి వస్తారని ఆయన చెబుతూ ఈ మహా నాడుతో రాష్ట్రంలోమార్పులు చూస్తారని వ్యాఖ్యానించారు.**మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన నేతలు:** రెండురోజుల పాటు తూర్పుగోదావరి జిల్లా రాజ మహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని వేమగిరిలో నిర్వహించనున్న మహానాడు కోసం చేస్తున్న ఏర్పాట్లు తుదిదశకు చేరాయి. మహానాడు బహిరంగ సభ ప్రాంగణంలో ఏర్పాట్లను రూరల్ ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పరిశీలించారు. తగు సూచనలు చేశారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు కూడా పరిశీలించారు. అలాగే ప్రతినిధుల సభ ప్రాంగణంలో ఏర్పాట్లను టిడిపి రాష్ట్రఅధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, పార్టీ కార్యాలయ కార్యదర్శి టిడి జనార్ధనరావు, రాజ మహేంద్రవరం సిటీఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, తదితరులు పరిశీలించారు.



రాజమహేంద్రవరంలో మహానాడుకు సిద్ధమైన వేదికలు

## పెండింగ్ నిధులు మంజూరు చేయండి

≫ 2019 ఫిబ్రవరిలో సాంకేతిక సలహాకమిటీ పోలవరం కోసం సవరించిన అంచనాలు రూ.55,548.87కోట్లు చెల్లించాలని కోరారు. ప్రాజెక్ట్ నిర్మాణ దశలో ఉండగే,పూర్తి కావాలంటే ఇంకా 31,188కోట్లు కావాల్సి వుందని,ఈ నిధులు విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర విభజన సమయం లో 58శాతం జనాభా ఏపీకి రాగా, కేవలం 45శాతం రెవెన్యూ దక్కిందని వివరించారు. 2015–16లోతెలంగాణరాష్ట్ర తలసరి ఆదాయం రూ.15,454 ఉంటే,ఏపీకి రూ.8,979 మాత్రమే ఉన్నారన్నారు..తమ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో తెలియజేసేందుకు ఈ గణాంకాలు చాలునన్నారు.రా ష్ట్రం లో అనేక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏపీజెన్‌కో విద్యు త్‌ను సరఫరా చేసింది. జూన్ 2, 2014 నుంచి జూన్ 10, 2017 వరకు విద్యుత్‌ను అందించింది. కేంద్ర ప్రభుత్వ నిర్దిష్ట ఆదేశాల మేరకు ఆ విద్యుత్ పంపిణీ జరిగింది. దీనికోసం రూ.6,284 కోట్లను చెల్లించాల్సి ఉంది. ఈ విషయాన్ని తెలంగాణ డిస్కంలు కూడా గుర్తించాయి. కాని ఇప్పటి వరకు ఎలాంటి చెల్లింపులు చేయలేదు. ఇదే సమయంలో తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి ఏపి విద్యుత్ సంస్థలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. ఈ బిల్లులు చెల్లించేలా తగిన ఆదేశాలు కేంద్రం ఇచ్చినా ఆ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.బిల్లు తెలంగాణ డిస్కంల ద్వారా తమకు అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం. దీనివల్ల ఏపీ విద్యుత్ సంస్థలు బల పడతాయి. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రజా పంపిణీ వ్యవస్థలో 61శాతం మంది,పట్టణ ప్రాంతాల్లోని జనాభాలో 41శాతం మంది లబ్ధిదా రులు ఉన్నారు. కాకపోతే దేశవ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) గణాంకాలను చూస్తే జాతీయ స్థాయిలో సగటు లబ్ధిదారుల్లో గ్రామీణ ప్రాంత జనాభాలో 75శాతం మంది, పట్టణ ప్రాంత జనాభాలో 50 శాతం మంది లబ్ధిదారులు ఉన్నారు.ఆర్థికంగా గణనీయ ప్రగతి సాధించిన పొరుగు రాష్ట్రాల్లో పిడిఎస్ లబ్ధిదారులు ఏపీలో కన్నాకనీసం 10శాతం ఎక్కువగా ఉన్నారు. అర్హత ఉండి చాలా మంది జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కవర్ కావడం లేదు.ఆదనంగా 56లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వమే పిడిఎస్ ద్వారా అందిస్తోంది.ఇది రాష్ట్ర ప్రభుత్వంపై భారం మోపుతోంది. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్యరంగంలో రాష్ట్రంలో తీసుకుంటున్న చర్యలు గురించి సీఎం జగన్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించారు.రాష్ట్రానిక నిధుల కేటాయింపుల్లో సహకరిస్తామని సీఎం జగన్‌కు నిర్మలా సీతారామన్ బదు లిచ్చినట్లు సమాచారం. ఈ రాత్రికి సీఎం జగన్ హోంమంత్రి అమిత్‌షా, జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌ను కలుస్తారంటున్నారు.

# నేడు మళ్లీ అవినాష్ కేసు విచారణ

≫ ఇస్తే తర్వాత అరెస్టు చేయలేదు..కావున బెయిల్ ఇవ్వొద్దు అని సునీత తరపు లాయర్లు వాదించారు. ఈ వాదనలతో చాలా సమయం గడిచిపో యింది. ఇక సీబీఐ తరపు న్యాయవాదులు వాదనలను మరుసటి రోజు వింటామని కోర్టు వాయిదా వేసింది. దీంతో అవినాష్ రెడ్డి శనివారం బెయిల్ ఎపిసోడ్ శనివారం ఉదయానికి వాయిదా పడింది.

హైదరాబాద్ పరిస్థితి ఎలా ఉండగా కర్నూలులో వారం రోజులుగా కొన సాగిన హై డ్రామ హఠాత్తుగా ముగిసిపోయింది. ఏం జరిగింది, ఇంకేం జరు గుతోంది అనే అయోమయంలో స్థానికులు ఉండిపోయారు. శుక్రవారం ఉద యం సుమారు పది గంటల సమయంలో ఆస్పత్రి వద్ద కొంత హడావిడి నెలకొంది. అవినాష్ తల్లిని తీసుకుని ఆసుపత్రి బయటకు వచ్చారు. అక్కడి వాహనంలో ఆమెను ఎక్కించిన తర్వాత అక్కడ ఉన్న ప్రజలకు, మీడియాకు ఆయన అభివాదం చేశారు, తన తల్లి ఆరోగ్యం ప్రస్తుతానికి నిలకడగా ఉందని మరింత మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలిస్తున్నామని చెప్పారు,కాగా తన తల్లి ఆరోగ్యం బాగుండాలని కర్నూలు ప్రజలు కోరు కున్నారని అందుకు కర్నూలు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.తర్వాత అవినాష్ వాహన శ్రేణిఅక్కడి నుంచి బయలుదేరి హైదరా బాద్ వెళ్ళిపోయింది. వారంరోజులుగా విశ్వభారతి ఆసుపత్రి ప్రాంత మంతా హడావిడిగా ఉండిఒక్కసారిగా హై డ్రామాకు తెరపడటంతో ఆ ప్రాంతమంతా బోసిపోయినట్లు అయిపోయింది. ఏదిఏమైనా తిరిగి అక్కడ ప్రశాంత వాతావ రణం నెలకొంది అని చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా శుక్రవారం కర్నూలుకు వచ్చిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ.పాల్ కర్నూల్ లోనే ఉన్నారు. శుక్రవారం ప్రెస్ మీట్ పెట్టి మరో మారు అవినాష్ ఎపిసోడ్‌పై మాట్లాడారు.

వివేకానంద రెడ్డి హత్య కేసులో సీఎం జగన్‌ను ఆయన సతీమణి భారతిని ఇరికించే ప్రయత్నం జరుగుతుందన్నారు. నిర్దోషులను దోషులుగా చిత్రీకరిం చకూడదని ఆయన పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కర్నూల్లో బసచేసిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మధ్యాహ్నానికి కర్నూలు విడిచి వెళ్లిపోయారు. కర్నూల్లోని నాయ కులు హమ్మయ్య అంటూ ఊపిరిప్పించుకొని అందరూ రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఏది ఏమైనా అవినాష్ రెడ్డి హైడ్రామాతో కర్నూలు నగరంలో నెలకొన్న ఉద్రిక్తత తొలగి పోయింది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:26/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 636584
2nd Prize Rs.7000/- 48419
3rd Prize Rs.3500/-
10878 15338 50358 64338 68096
85701 86149 91688 93900 94810
4th Prize Rs.200/-
1067 1456 2291 2470 4547 4610 5077
5414 6094 7076
5th Prize Rs.100/-
0150 0302 0734 1284 2173 2476 3301
8366 8659 9366
6th Prize Rs.50/-
0108 0955 2412 3218 4940 6789 8400
0145 1069 2422 3265 4983 6923 8518
0155 1150 2463 3360 5009 6937 8698
0278 1259 2473 3627 5015 6990 8920
0374 1411 2573 3653 5232 7094 9180
0395 1519 2583 3707 5553 7183 9385
0462 1709 2638 3963 5684 7192 9782
0477 1748 2662 4331 5772 7247 9874
0483 1793 2663 4355 5842 7281 9907
0505 1873 2702 4417 5858 7752 9941
0609 1984 2809 4623 6027 7769
0784 2044 2824 4698 6086 7933
0889 2083 2923 4716 6250 7943
0905 2114 3085 4870 6628 8277
0914 2208 3109 4926 6691 8399

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 344618
2nd Prize Rs.7000/- 32324
3rd Prize Rs.3500/-
31210 41852 41895 48236 55923
63098 63237 70972 81397 87556
4th Prize Rs.200/-
0743 1610 4252 4392 5460 5561 7005
7385 8432 9317
5th Prize Rs.100/-
0725 1070 1501 2768 2791 2930 3363
5931 8512 9338
6th Prize Rs.50/-
0006 1752 2737 4074 5770 7260 8901
0098 1754 2851 4106 5790 7294 9053
0449 1767 2924 4239 5908 7538 9276
0554 1772 2935 4353 5946 7568 9616
0646 1776 2943 4422 6033 7748 9662
0665 1847 2988 4475 6258 7751 9718
0686 1867 3191 4646 6479 7814 9727
0768 2065 3203 4717 6723 7929 9820
0825 2196 3294 4931 6818 7967 9849
0939 2233 3464 5115 6878 8402 9884
1022 2248 3540 5147 6900 8450
1038 2416 3755 5151 7155 8477
1086 2434 3778 5259 7157 8594
1145 2570 3827 5436 7189 8774
1549 2666 3874 5535 7195 8863

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:26/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 528431
2nd Prize Rs.7000/- 07739
3rd Prize Rs.3500/-
04269 11256 16907 27879 28280
59608 69300 76590 82120 86673
4th Prize Rs.200/-
0421 0486 2863 4579 5364 5843 6002
8444 9016 9127
5th Prize Rs.100/-
1349 1731 2009 2187 2433 2777 7413
8290 8897 9611
6th Prize Rs.50/-
0032 1597 3453 5188 6514 7849 9203
0283 1827 3515 5190 6683 7905 9338
0411 2065 3690 5594 6740 7916 9426
0721 2096 3693 5636 6832 7937 9520
1025 2165 3720 5730 6899 7945 9549
1065 2216 3885 5797 6948 8032 9565
1077 2413 3903 5834 6962 8198 9732
1098 2425 3945 5873 7025 8228 9837
1131 2654 3967 5967 7183 8571 9841
1314 3019 4215 6288 7296 8763 9916
1325 3235 4455 6309 7407 8817
1338 3250 4894 6346 7410 8888
1350 3348 4965 6456 7417 8922
1472 3363 5008 6463 7509 9023
1501 3395 5045 6467 7641 9096

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 454176
2nd Prize Rs.7000/- 96850
3rd Prize Rs.3500/-
04541 33792 34531 41088 43265
48849 56617 57240 75730 87454
4th Prize Rs.200/-
0566 0918 1783 3728 4764 5321 7947
8974 9004 9410
5th Prize Rs.100/-
0660 2553 2788 3018 5188 5754 6512
7088 7147 8538
6th Prize Rs.50/-
0273 1244 2129 3664 4701 6660 8097
0304 1279 2197 3806 4918 6680 8123
0464 1314 2248 3814 4940 6823 8143
0589 1489 2346 3824 4972 6884 8169
0710 1547 2373 3899 5066 6937 8325
0805 1549 2380 4021 5318 7004 8412
0849 1603 2544 4082 5401 7050 9161
0857 1653 2633 4179 5438 7269 9279
0885 1663 2845 4240 5614 7361 9635
0912 1731 2891 4353 5664 7437 9929
0919 1739 3010 4360 5984 7472
0924 1800 3136 4447 5989 7756
0965 1885 3169 4496 6356 7809
0980 1889 3212 4508 6363 7821
1056 2109 3341 4584 6367 7841

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:26/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 985969
2nd Prize Rs.7000/- 85586
3rd Prize Rs.3500/-
04990 08779 18775 31570 45168
48281 50176 51373 58557 66502
4th Prize Rs.200/-
3749 4565 4998 5254 5812 6382 8459
9091 9246 9678
5th Prize Rs.100/-
0026 0718 1534 3253 3329 6089 6670
7667 7851 8191
6th Prize Rs.50/-
0380 1421 2568 3875 5299 6994 8512
0498 1546 2696 3918 5577 6998 9029
0555 1581 2697 3932 5675 7090 9175
0567 1669 2713 3992 5714 7126 9273
0607 1708 2745 4166 5815 7344 9514
0820 1754 2755 4191 6001 7446 9574
0896 1773 2915 4200 6016 7612 9606
0927 1854 3164 4302 6023 7803 9648
0982 2001 3177 4329 6077 8008 9718
1021 2028 3215 4395 6350 8067 9925
1076 2089 3238 4542 6378 8090
1145 2242 3376 4681 6475 8095
1174 2339 3633 4704 6487 8332
1187 2407 3651 4771 6621 8396
1420 2427 3852 4820 6680 8415

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 723357
2nd Prize Rs.7000/- 60175
3rd Prize Rs.3500/-
04426 16880 18654 25680 50142
52140 62815 72192 87986 98617
4th Prize Rs.200/-
1189 1793 3604 4050 4226 5850 6014
7409 8639 8932
5th Prize Rs.100/-
0707 0968 4019 4600 5812 6005 8466
8881 9661 9702
6th Prize Rs.50/-
0117 1689 3165 4490 5984 7203 8681
0235 1700 3223 4496 6023 7336 8702
0320 1754 3441 4621 6117 7517 9249
0369 1960 3637 4651 6120 7618 9434
0522 2179 3746 4733 6339 7624 9455
0754 2243 3891 4809 6462 7653 9636
0773 2529 3912 4969 6472 7739 9709
0784 2552 4032 5078 6602 7862 9751
0843 2611 4075 5224 6697 7961 9793
0919 2624 4079 5254 6716 8241 9996
1192 2629 4107 5338 6730 8258
1199 2664 4174 5466 6823 8338
1203 2681 4231 5529 6976 8404
1276 2899 4266 5536 7040 8528
1584 3033 4380 5632 7162 8550

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:26/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 421137
2nd Prize Rs.7000/- 15234
3rd Prize Rs.3500/-
07350 19383 20989 21509 37587
57828 59503 75914 81880 96654
4th Prize Rs.200/-
1489 1988 4441 4456 6269 6560 8945
9554 9836 9864
5th Prize Rs.100/-
0288 0956 1590 1691 2344 2553 5968
6456 7148 7961
6th Prize Rs.50/-
0008 1656 2720 3746 5697 7562 8773
0161 1735 2966 3862 5733 7850 8787
0315 1867 2977 3865 5739 7918 8864
0725 1955 3076 4418 5776 7958 8963
0760 2075 3093 4711 5856 8010 8965
0813 2192 3164 4767 5998 8148 9044
0983 2278 3230 4789 6072 8169 9322
1019 2284 3246 4894 6084 8253 9708
1069 2406 3338 4991 6333 8296 9731
1154 2416 3463 5014 6532 8310 9790
1236 2522 3574 5029 6692 8369
1306 2612 3582 5193 6775 8567
1370 2639 3598 5298 7115 8580
1470 2663 3703 5367 7336 8656
1481 2702 3733 5536 7385 8717

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 136974
2nd Prize Rs.7000/- 61466
3rd Prize Rs.3500/-
05252 19980 25538 27773 52558
58886 63267 76638 80390 91155
4th Prize Rs.200/-
1642 1653 4868 4927 4933 5825 6060
6360 7444 9099
5th Prize Rs.100/-
0876 1011 1301 1493 2226 2960 3198
4580 7793 8132
6th Prize Rs.50/-
0022 1422 2646 4221 6063 7919 9259
0045 1489 2732 4255 6075 7958 9308
0062 1513 2828 4289 6367 8231 9460
0297 1970 2864 4362 6440 8316 9582
0543 2010 2902 4661 6750 8357 9591
0584 2110 3157 4891 6757 8358 9605
0595 2147 3173 5019 6842 8391 9666
0668 2201 3453 5052 6880 8443 9730
0684 2278 3549 5237 7100 8648 9828
0778 2301 3630 5304 7201 8719 9930
0894 2340 3998 5310 7353 8781
1191 2373 4000 5675 7541 9010
1346 2483 4010 5803 7547 9084
1361 2562 4100 5892 7579 9105
1378 2644 4211 5928 7837 9124

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:26/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 384438
2nd Prize Rs.7000/- 72183
3rd Prize Rs.3500/-
03732 14453 21132 22287 29450
36562 40053 49236 56965 93367
4th Prize Rs.200/-
1195 1752 2417 2663 3620 3868 3958
5163 6224 7917
5th Prize Rs.100/-
1062 1454 1571 4549 4759 5574 6995
7142 8775 9440
6th Prize Rs.50/-
0039 1649 3241 4255 5256 6968 9087
0117 1788 3411 4258 5325 7118 9100
0229 1902 3418 4297 5417 7130 9224
0645 1951 3468 4311 5602 7268 9354
0663 2083 3560 4437 5867 7423 9483
0768 2240 3652 4496 5900 7469 9627
0769 2264 3680 4518 6104 7489 9755
0835 2270 3681 4530 6317 7728 9964
0863 2362 3773 4532 6438 8023 9965
0981 2374 3888 4624 6522 8134 9970
1121 2407 3924 5059 6567 8247
1224 2752 4004 5144 6718 8464
1270 2840 4016 5223 6768 8893
1483 2852 4123 5229 6886 9004
1527 3085 4166 5236 6912 9047

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 552187
2nd Prize Rs.7000/- 43883
3rd Prize Rs.3500/-
32040 35251 38812 40682 45134
53363 54148 60001 77175 80030
4th Prize Rs.200/-
3289 3398 5888 6545 6645 7304 8279
8895 9400 9541
5th Prize Rs.100/-
3399 3453 3997 5714 5951 6806 8882
9040 9842 9977
6th Prize Rs.50/-
0178 1478 3043 4614 6187 7136 8338
0236 1481 3247 4647 6208 7211 8778
0274 1490 3502 4732 6437 7230 8785
0334 1711 3619 4806 6451 7234 9092
0383 1743 3670 4812 6492 7291 9356
0705 1778 3939 4941 6516 7305 9402
0769 1821 3955 5186 6566 7328 9557
0831 1921 3958 5288 6796 7576 9652
0882 1926 4172 5309 6801 7716 9825
0900 2017 4208 5424 6866 7749 9987
0976 2494 4217 5484 6894 7775
0986 2608 4345 5499 6896 7898
1081 2616 4383 5741 6942 7982
1298 2731 4502 5903 6977 8261
1437 2744 4608 6106 7017 8268

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:26/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 192643
2nd Prize Rs.7000/- 68187
3rd Prize Rs.3500/-
13509 13994 24210 35501 57662
68642 79561 81441 81615 92445
4th Prize Rs.200/-
1570 2593 2943 3083 4812 5768 6420
6601 7230 9349
5th Prize Rs.100/-
2169 2538 2753 3026 4733 4988 5277
6175 6196 8880
6th Prize Rs.50/-
0045 1652 3849 4829 6371 7228 9405
0250 1895 3950 4949 6414 7336 9427
0372 1904 3976 4967 6425 7474 9504
0500 2045 4006 5038 6482 7492 9532
0627 2088 4136 5213 6502 7692 9597
0769 2317 4172 5221 6506 7909 9611
0943 2463 4275 5290 6681 8014 9684
0974 2578 4305 5337 6714 8115 9767
1044 2656 4347 5449 6752 8324 9785
1045 2670 4414 5748 6839 8515 9922
1068 2760 4443 5875 6916 8524
1182 3022 4564 6148 7036 8930
1212 3488 4574 6203 7053 8955
1315 3609 4703 6276 7085 9008
1429 3614 4723 6277 7114 9191

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 434421
2nd Prize Rs.7000/- 89577
3rd Prize Rs.3500/-
12606 23998 34957 45870 56906
67844 78628 89114 91241 91918
4th Prize Rs.200/-
0340 3400 4482 4545 5916 5959 6773
7895 9561 9865
5th Prize Rs.100/-
3966 4193 4563 5071 5074 6238 7095
7663 7731 9063
6th Prize Rs.50/-
0039 1351 3447 5517 6624 7549 8659
0098 1512 3518 5518 6737 7880 8967
0350 1608 3563 5546 6767 7915 9184
0361 1689 3604 5684 6822 7920 9313
0558 1956 3625 5716 6920 7933 9366
0598 1989 3682 5748 6925 8013 9443
0639 2001 3684 5796 6982 8043 9451
0795 2244 3860 5833 7108 8123 9480
0806 2269 3997 5911 7177 8191 9632
0886 2428 4004 5932 7190 8276 9994
0918 2449 4154 5934 7335 8322
0960 2485 4398 6296 7349 8403
0964 2651 4671 6321 7368 8615
0971 2841 5079 6599 7428 8626
1190 2981 5234 6611 7537 8656

# కొత్త పార్లమెంటు

≫ ప్రారంబించనున్నారు. ఈ వేడుకలు తెల్లవారుఝామున హవన్ మరియు బహుళ మత ప్రార్థనలతో ప్రారంభిస్తారు. ఉదయం ఏడు గంటలకు కొత్తభవనం వెలుపల హవనం నిర్వహి స్తారని, శైవక్రమానికి చెందిన ప్రధాన అర్చకులు ఉత్సవ రాజదండాన్ని మోడీకి అందచేస్తారని లోక్‌సభ సెక్రటేరియట్ అధికారులు తెలిపారు. కొత్తపార్లమెంటు భవనంలో స్పీకర్ కుర్చీకి సమీపంలో సెంగాల్ అంటేఈ రాజదండాన్ని ఏర్పాటుచేస్తారు. ఈప్రారంభోత్సవానికి మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, మాజీ ప్రధాని హెచ్‌డిదేవెగౌడ, రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్ హరివంశ్‌నారాయణ్ తదితరులు హాజరవు తున్నారు.

త్రిభుజాకారంలో నాలుగు అంతస్తుల పార్లమెంటు భవనం 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఈ భవనంలో జ్ఞాన్‌ద్వార్, శక్తిద్వార్, కర్మద్వార్ అనే మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి. అనంతరం లోక్‌సభను ప్రధానిమోడీ లాంఛనంగా ప్రారంభిస్తారు.

## ప్రత్యేక నాణెం

≫ఉంటుంది. మధ్యలో సింహం దిగువభాగంలో సత్యమేవ్‌జయతే అన్న అక్షరాలు లిఖించి ఉంటాయి. అశోక స్తంభంపై భారత్ అనే పదాలు దేవనాగరి లిపిలో ముద్రించారు. అలాగే ఆంగ్లంలో ఇండియా అన్న పదం కుడివైపున ముద్రించారు. వెనుకభాగంలో ఈ నాణెంపై పార్లమెంటు కాంప్లెక్స్ చిత్రం ఉంటుంది. 2023 సంవత్సరం కూడా ఈ కాంప్లెక్స్ కిందనే ముదించినట్లు ఆర్థికశాఖ వివరించింది. వృత్తాకారంలో ఉండే ఈ కాయిన్ 44 మిల్లీమీటర్ల డయామీటర్ వైశాల్యంతో ఉంటుంది. 35 గ్రాముల బరువు ఉంది. 50శాతం వెండి, 40శాతం రాగి, ఐదు శాతం నికెల్, ఐదుశాతం జింక్ మూలవనరులుగా ఈ నాణేన్ని తయారు చేసారు. 2023లోనే భారత్ 75వ స్వాతంత్ర్యదినోత్సవ సంవత్సరం జరుపుకుంటోంది.

# కె. వాసు కన్నుమూత

≫కె.ప్రత్యగాత్మ కుమారుడే కె.వాసు. ఆయన బాబాయి హేమాంబరధరరావు దర్శకులే. కృష్ణాజిల్లా ముదునూరుకు చెందిన ఆయన తండ్రి బాటలోనే సినీపరిశ్రమలోకి అడుగుపెట్టి ప్రేక్షకులను అలరించేలా పలు చిత్రాలు తెరకెక్కించారు. కె.వాసు దర్శకత్వంలో వచ్చిన తొలిచిత్రం "ఆడపిల్ల తండ్రి "కృష్ణంరాజు హీరోగా నటించిన ఈసినిమా బాక్సాఫీసువద్ద మంచి విజయాన్ని అందుకుంది. 'ప్రాణం ఖరీదు'తో ఈయనే చిరంజీవిని నటుడిగా పరిచయం చేశారు. 'కోతలరాయుడు' 'సరదా రాముడు' పక్కింటి అమ్మాయి 'కలహాల కాపురం' అల్లుళ్ళొస్తున్నారు "కొత్తదంపతులు' 'ఆడపిల్ల' 'పుట్టినిల్లా మెట్టినిల్లా' చిత్రాలు వాసుకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. 2008లోవిడుదలైన 'గజిబిజి' సినిమా తర్వాత వాసు దర్శకత్వానికి దూరమయ్యారు.

# నేడు ఢిల్లీలో నీతిఆయోగ్ సదస్సు

≫ యించినందుకు ధన్యవాదాలు తెలిపే అవకాశం ఉంది.రాష్ట్రానికి ఇంకా రావాల్సిన నిధులు, తెలంగాణ డిస్కం బకాయిలు,పోలవరానికి సవరించిన అంచనాలకు అనుగుణంగా నిధులు కేటాయింపు,అత్యవసరంగా రూ.10వేల కోట్ల వరకు నిధుల విడుదల, రామాయపట్టణం పోర్టు,విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేత, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పన వంటి అంశాలను అంశాలను వారి వద్ద ప్రస్తావించే అవకాశం ఉంది.అమరావతిలో 50వేల మందికిపైగా ఇళ్ళ పట్టాలు పంపిణీ అంశంతో పాటు,రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపైన ఆయన వారితో మాట్లాడే అవకాశంఉంది.

## రాజమహేంద్రవరంలో టిడిపి పొలిట్ బ్యూరో సమావేశం

**రాజమహేంద్రవరం బ్యూరో, మే 26,ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో టిడిపి పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. టిడిపిపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మహానాడు ఏర్పాట్లు, ప్రభుత్వ అడ్డంకులు, తీర్మానాలు వంటి అంశాలపై చర్చ, మహానాడు ఏర్పాట్లు, రెండురోజుల పాటు జరిగే కార్యక్రమాలపై పొలిట్ బ్యూరో సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వివరించారు. **టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుని (2023–25) ఎన్నికకు ఎన్నికల కమిటీ నియమాకం తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశంలో 6గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కమిటీలో సభ్యులుగా పూసపాటి అశోక్ గజపతి రాజు, నక్కా ఆనంద్‌బాబు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కాలువ శ్రీనివాసులు, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ఎండి ఫరూఖ్ నియమించి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 27వ తేదీ శనివారం ఉదయం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యి సాయంత్రానికి ముగుస్తుంది. సాయంత్రం 4గంటలకు ఓటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారని అచ్చెన్నాయుడు తెలిపారు.




మణిపూర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం ప్రదర్శన జరుపుతున్న ప్రజలు

## వారం - వర్జ్యం

27-5-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
అష్టమి పూర్తి; మఖ రా.09-26
వర్జ్యం ఉ.08-08 ల 09-54
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి వ్యాపారస్తులకు లాభం. ఉద్యోగస్తులకు పని వత్తిడి ఉంటుంది.

**వృషభం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. ప్రముఖులను కలుస్తారు.

**మిథునం:** రుణాలు తీరుస్తారు. చిరకాల స్వప్నం ఫలించే సూచనలు అధికం.

**కర్కాటకం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు తీరుస్తారు.

**సింహం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**కన్య:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి పదోన్నతి. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**తుల:** ఉద్యోగులకు పదోన్నతి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృశ్చికం:** ఉన్నతాధికారుల వత్తిడి ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**ధనుస్సు:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా ఉండండి.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ అధికం. సంయమనం కోల్పోకండి.

**కుంభం:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. స్త్రీలకు శుభ యోగం.

**మీనం:** వ్యాపారులకు సమస్యలు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



షార్‌లో సర్టిఫికెట్లు అందుకున్న యువికా విద్యార్థులు

## ముగిసిన యువికా విద్యార్థుల పర్యటన

### ఇస్రో ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తీసుకున్న విద్యార్థులు

### షార్‌లో రాజరాజన్‌చే సర్టిఫికెట్ల ప్రదానం

**శ్రీహరికోట (తడ), మే 26 ప్రభాతవార్త:** చిన్నతనం నుంచే అంతరిక్ష పరిజ్ఞానంలో పరిణత చెందేందుకు ఇస్రో చేపట్టిన యువికా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఇది వరుసగా ప్రతి ఏడాది జరుగుతున్న కార్యక్రమం. ఎంపిక చేసిన విద్యార్థులను భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన వివిధ కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం భవిష్యత్ శాస్త్రవేత్తలను తయారు చేయడం దీని లక్ష్యం. అంతరిక్ష విజ్ఞానంలో ఆరితేరేందుకు,చిన్నారుల కలలు నెరవేర్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టింది. డెహ్రాడూన్, తిరువనంతపురం,షార్, బెంగళూరు, అహ్మదాబాద్, హైదరాబాద్, షిల్లాంగ్, కేంద్రాలలో ఈ నెల 15 నుంచి 26 దాకా యువికా విద్యార్థులు సందడి చేశారు. శ్రీహరికోటలో 56మంది విద్యార్థులు అనుక్షణం అంతరిక్ష శాస్త్రవేత్తల మధ్య మెలిగారు. రాకెట్ విజ్ఞానం, ఉపగ్రహాల తయారీ, పరిశోధనలు, ప్రయోగాల గురించి తెలుసుకున్నారు. బుల్లి రాకెట్లను తయారు చేసి విజయవంతంగా విడిచిపెట్టారు. శ్రీహరికోటలోని పలు విజ్ఞాన కేంద్రాలతో పాటు సమీపంలోని ప్రముఖ కేంద్రాలు, విశ్వవిద్యాలయాల్లోనూ పర్యటించారు.శుక్రవారం శ్రీహరికోటలో జరిగిన కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్ విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిగా విద్యార్థులు తమ అనుభవాలను వెల్లడించి భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదుగుతామన్న ధీమా వ్యక్తం చేశారు. ఇదేవిధంగా దేశంలోని వివిధ కేంద్రాల్లోనూ చివరిరోజు సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు వర్చువల్ విధానం ద్వారా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ సందేశాన్ని కూడా విన్నారు. ఆరంభం నుంచి భవిష్యత్ శాస్త్రవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న ఇస్రో ఛైర్మన్ ఉత్సాహంగా మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు. త్వరలో జరగనున్న ప్రతిష్టాత్మక రాకెట్‌ప్రయోగాల గురించి కూడా ఆయన వివరించారు. ఆయా కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మణికంఠేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## శివాలయం సంప్రోక్షణ

**శ్రీకాళహస్తి,మే 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సమీపంలోని హర హరతీర్థంలో సుమారు వారం రోజుల క్రితం దుండగులు గుప్తనిధుల కోసం శివలింగాన్ని పెకలించిన విషయం విదితమే. అయితే వారం రోజులుగా ఆలయాధికారులు పట్టించుకోలేదు.అయితే శుక్రవారం ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ చూపారు. సంప్రదాయం మేరకు ఇక్కడ పూజలునిర్వహించి లింగాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని మణికంఠేశ్వరాలయానికి తరలించారు. ఇక్కడ సంప్రదాయం మేరకు సంప్రోక్షణ గావించారు. పూజలు జరిపారు. భద్రపరచారు.

**యుద్ధ ప్రాతిపదికపై ఆలయ నిర్మాణం జరగాలి:** హరహర తీర్థంలో శిధిలావస్తకు చేరుకున్న శివాలయాన్ని యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని ఛైర్మెన్ శ్రీనివాసులు ఆలయ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డిలకు ఆదేశించారు. షార్ట్ టెండర్‌నోటీసుతో పనస కోనలో ఆలయ నిర్మాణం జరగాలని ఆదేశించారు.సంక్రాంతి నాటికి ఇక్కడి ఆలయానికి కుంభాభిషేకం జరిపించాలని కోరారు.ఇక మణికంఠేశ్వరాలయంలో భద్రపరచిన శివలింగానికి నిత్య పూజలు నిర్వహిస్తామని ఛైర్మెన్ ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో ఎఇఒ లోకేష్‌రెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ వేణుగో పాల్‌రెడ్డి, దేవస్థానం ఉపప్రధానార్చకులు దక్షిణామూర్తి, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, స్థపతి కుమార్, వర్క్ ఇన్స్‌పెక్టర్ బాలాజి, వేదపండితులు రాజేశ్‌శర్మ, అర్చకులు గోవింద్‌శర్మ పాల్గొన్నారు.

## మండుతున్న నిత్యావసర సరకుల ధరలు



**శ్రీకాళహస్తి,మే 26 ప్రభాతవార్త:** సమాజంలో రోజు రోజుకు బతుకు భారంగా మారుతుంది. ఈ నేపధ్యంలో 15రోజుల క్రితం మార్కెట్లో ఉన్న ధరలకు నేటి ధరలకు ఎంతో వ్యత్యాసంచోటుచేసుకుంది. ముఖ్యంగా పప్పుల ధరలు దడపుట్టిస్తుండగా రాబోవు రోజుల్లో అన్నం మెతుకుకూడా కరువే ఏమో అనే భయం సామాన్యుల్లో పట్టుకుంది. అయితే ధరలను నియంత్రించాల్సిన ప్రభుత్వశాఖలు పట్టించుకో వటంలేదనే విమర్శలుచోటుచేసుకున్నాయి. మరీఇంతధరల పెరుగుదలా? అనిజనం తల్లడిల్లుతున్నారు.

**ఉడకని పప్పులు:** కుటుంబం నడవాలంటే భోజనం చేయాలంటే ప్రతినిత్యం ఏదో పప్పు కావాలి. అయితే గత 15రోజులుగా క్రమంగా కందిపప్పు, మినపపప్పు, పెసర పప్పుల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. 15రోజుల్లో సుమారు 40శాతం ధలు పెరిగాయి. దాంతో కొనుగోలు దారుడు బెంబేలెత్తుతున్నాడు. వివరాలను పరిశీలిస్తే మేలురకం కందిపప్పు ధర 15రోజుల క్రితం కిలో రూ.115 నుంచి 120లుండేది. శుక్రవారం మార్కెట్లో సచిన్ బ్రాండ్ కందిపప్పు కిలో రూ.150 దాటింది. ఇక మినప పప్పు ధర కిలో రూ.100 ఉంటే నేడు రూ.120 దాటింది. పెసరపప్పు ధర కిలో రూ.100నుంచి 125లకు పెరిగింది. ఇలా పప్పుల ధరలు పెరుగుతున్నాయి. ఇక కందిపప్పును రేషన్ షాపుల్లోఇస్తారు. కానీ అది నాసిరకంగా ఉందని వాపోతున్నారు. రేషన్ షాపుల్లో ఇచ్చే కిలో,అర్థకిలో ఎక్కడకు సరిపోతుందని వాపోతున్నారు. అంతేకాక ఇది నాసిరకంగా ఉంటుందని చెబుతున్నారు.

**బియ్యం ధరలకు రెక్కలు:** రోజంతా కష్టపడితే వచ్చే కూలితో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు బియ్యమో, నూకలో కొనుగోలు చేసి గంజి నీళ్ళు తాగే వారు. అయితే గత వారం రోజులుగా మార్కెట్లు బియ్యం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. పచ్చిబియ్యం కిలో రూ.65కు చేరింది. సాధారణ రకాలు రూ.50 నుంచి 60 మధ్య ఉంది.ఇక ఇడ్లి తయారుచేసే బుడ్డల బియ్యం రూ.26 ఉండగా నేడు 36కు చేరింది. కొందరుకూలీలు నూకలతో గంజికాసుకొని తాగేవారు. నూకల కిలో రూ.26 ఉండగా నేడు 32కు చేరింది. ఇలా బియ్యం ధరలు పెరుగుతుంటే సామాన్యుడు బెంబేలెత్తుతున్నారు.తాము సంపాదిస్తున్న సంపాదన కనీసం పప్పు,బియ్యానికి కూడా సరిపోవటం లేదని వాపోతున్నారు. మరి ధరలను నియంత్రించాల్సిన వ్యవస్థలు మౌనం వహించటం సామాన్యునికి కల వరపెడుతుంది. సామాన్యుని బతుకుభారంగా మారింది.

### టిటిడితో ఎంవిఎస్ ప్రసాద్ అనుబంధం

## ఆయన సేవలను కొనియాడిన ఉద్యోగులు




ఎంవిఎస్ ప్రసాద్(ఫైల్)

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పూర్వపు ఇఒ ఎంవిఎస్ ప్రసాద్ ఇఒగా చేసినసేవలను ఉద్యోగులు గుర్తుచేసు కుంటున్నారు. ఎంవిఎస్ ప్రసాద్ ఆలయంలో భక్తు లకు చేపట్టిన సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమానికి కృషి తదితర వాటిని చర్చించుకున్నారు. మాజీ ఇఒ ఎంవిఎస్‌ప్రసాద్ అకాలమృతి చెందడంతో శుక్రవారం టిటిడి వర్గాలు, ఉద్యోగసంఘాల నాయకులు, కార్మిక సంఘాలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం మాజీ ఇఒ ప్రసాద్ మృతికి సంతాపం ప్రకటించారు.

# ఎన్‌విఎస్ 01 ఉపగ్రహంతో ఎంతో మేలు

### 29న సహచర ఉపగ్రహాలతో చేరనున్న నావిక్

### శ్రీహరికోటలో ఆదివారం ఉదయం నుంచి కౌంట్‌డౌన్



జిఎస్‌ఎల్‌వి ఎఫ్12 రాకెట్ శీర్షభాగంలో హీట్‌షీల్డ్ మధ్య భద్రంగా ఎన్‌విఎస్ 01 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), మే 26 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ స్వదేశీ పరిజ్ఞానంతో నావిగేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవడానికి ఎన్‌విఎస్ 01 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. శ్రీహరికోట నుంచి ఈ నెల 29న ఉదయం జిఎస్‌ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ద్వారా 2232 కిలోల బరువు ఉన్న ఈ నావిక్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చనున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహ సేవలను 12 సంవత్సరాల పాటు పొందాలని లక్ష్యంగా అత్యంత శక్తివంతంగా దీన్ని రూపొందించారు. నావిక్ సిరీస్‌లో ఐఆర్‌ఎన్‌ఎస్‌ఎస్ 1జి అనే ఉపగ్రహం సేవలు నిలిచిపోవడంతో దానికి బదులుగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. అత్యంత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ఉపగ్రహంలో పొందుపరిచారు. నావిక్ అంటే మన మొత్తం భారతదేశంతో పాటు మరియు దేశ సరిహద్దుకు ఆవలివైపు 1500 కిలోమీటర్ల దాకా కవరేజి ఉండే విధంగా రూపొందించబడిన ఉపగ్రహాల శ్రేణి. అంటే ఇది మన రక్షణ రంగానికి కూడా ఎంతో ఉపయోగపడనుంది.

ఈ ఒక్క ఉపగ్రహాన్ని ఒక అతిపెద్ద రాకెట్ ద్వారా ఇస్రో ప్రయోగిస్తోంది. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్‌వెహికల్ ద్వారా కేవలం మన స్వదేశీ నావిక్ ఉపగ్రహం కోసమే ప్రయోగిస్తున్నారంటే దీని ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ఉపగ్రహం ప్రవేశించిన అనంతరం దీన్ని శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి సరైన కక్ష్యలోకి ప్రవేశపెడతారు. అనంతరం ఈ ఉపగ్రహ సేవలు భూకేంద్రాల్లోని శాస్త్రవే త్తల కు అందుతాయి. నావిక్ సిరీస్ సేవలను మరింత విస్తృతం చేయడానికి ఈ ఉపగ్రహంలో అదనంగా ఎల్1 బ్యాండ్ సిగ్నల్‌లను అమర్చారు. అత్యాధునిక స్వదేశీ వ్యవస్థను కూడా ఇందులో పొందుపరిచారు. ఇదిలావుంటే జిఎస్‌ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ప్రయోగానికి సంబంధించి తనిఖీలు, లాంచ్ రిహా ర్సల్స్ నిర్వహిస్తున్నారు. షార్‌లో ఆదివారం ఉదయం నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. సోమవారం ఉదయం ఈ రాకెట్ షార్‌లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి నింగికి ఎగరనుంది.

# హత్యకేసులో ఆరుగురు ముద్దాయిల అరెస్టు, రిమాండ్

### వాడిన ఆయుధాలు, వాహనాలు స్వాధీనం



హత్యకేసులో నిందితుల అరెస్టును మీడియాకు చూపుతున్న డిఎస్పీ, సిఐ, ఎస్ఐలు

**శ్రీకాళహస్తి, మే 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వరదయ్యపాళెంలో గత ఏడాది జూలై 26వ తేదీన జరిగిన విశ్రాంత అసిస్టెంట్‌లైన్‌మెన్ హత్యకేసుకు సంబందించి బుచ్చినాయుడుకండ్రిగ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు డిఎస్పీ వి.భీమారావు ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా హత్యకు సంబందించి వివరాలను వెల్లడిస్తూ కృష్ణాజిల్లా గుడివాడ గ్రామానికి చెందిన బోలపాటి వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖలో అసిస్టెంట్‌లైన్‌మెన్‌గా పనిచేసి పదవీవిరమణ పొందిన అనంతరం వరదయ్యపాళెంకు చేరుకున్నారు. విద్యుత్‌శాఖలో అసిస్టెంట్ లైన్‌మ్యాన్‌గా పదవీవిరమణ చెందిన బోలపాటి వెంకటేశ్వర్లు(63) మిస్సింగ్‌పై ఆయన సోదరుడు బోలపాటి.ఆజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అయితే ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు బుచ్చినాయుడుకండ్రిగ సర్కిల్ ఇన్స్పెక్టర్ యన్.విక్రమ్‌ను దర్యాప్తుకి ఆదేశించడంతో ఈకేసులో తొట్టంబేడు పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసుగా నమోదు చేసి కేసు దర్యాప్తును వివిధ కోణాల్లో పరిశీలించి ఈకేసులో అనుమానితులు మరియు అతని అనుచరులపై ప్రత్యేక నిఘా ఉంచగా ఈనెల 24వతేదీన శ్రీకాళహస్తి-పిచ్చాటూరు రోడ్డులోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ క్రాస్‌లో ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించారు. అదుపులోకి తీసుకున్న వారు చెప్పిన వివరాల మేరకు తొట్టంబేడు తహశీల్దార్ సుధీర్‌రెడ్డి,శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో వైద్యుల బృందం, అటవీశాఖ సిబ్బంది మరియు నలుగురు ముద్దాయిల సమక్షంలో ఈకేసులో ప్రధాన ముద్దాయి విజయకుమార్ అలియాస్ విక్కీ మరియు అతని అనుచరులు మృతుడు వెంకటేశ్వర్లు(61)ను గుప్త నిధులు ఉన్నాయని చెప్పి నమ్మించి తొట్టంబేడు మండలం రెడ్డిపాళెం పరిధిలోని రిజర్వు ఫారెస్టుకు రాత్రి 11గంటలకు తీసుకువచ్చి గుప్త నిధులకోసం అక్కడికి వెళ్లి అందరు ఉన్న సమయంలో వెంకటేశ్వర్లును చంపి అతని శరీరభాగాలను వేరు వేరుగా పూడ్చిపెట్టారు. తిరిగి పదమూడు వెంకటేశ్వర్లు శరీరభాగాలను పూడ్చిపెట్టిన ప్రదేశాలను చేరుకుని వాటిని బయటకుతీసి ఆధారాలను చెరిపివేసేన ప్రదేశంలో అధికారుల బృందం మృతదేహం మరియు ఇతర భాగాలు పూడ్చిన ప్రదేశాన్ని వెలికి తీయగా అక్కడ దానికి తారుమారు చేసి, సాక్ష్యాన్ని అక్కడ లేకుండా చేసి తెలుగుగంగ కాలువలో పడేసినట్లు వివరించారు. ఈమేరకు మండల తహశీల్దార్ అక్కడ దొరికిన వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. దీంతో ఈనెల 25న ఉదయం రాబడిన సమాచారం మేరకు వరదయ్యపాళెం బజారువీధికి చెందిన పసుపులేటి విజయకుమార్ అలియాస్ విక్కీ(35), వరదయ్యపాళెం అంబూరు యానాది సెంటర్‌కు చెందిన తుపాకుల చిన్నపుట్టయ్య(35)అలియాస్ పుట్టయ్య, వరదయ్యపాళెం మండలం చావలి లింగమనాయుడుపల్లి గ్రామంకు చెందిన పోలూరు మహేష్ అలియాస్ పాండా(35)లతో పాటు వరదయ్యపాళెం మండలం చెంగాలమ్మ గుడి సమీపంలోని బిసి కాలనీకి చెందిన కాసుల లోకేష్(21)లను అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు ఈనెల 25వతేదీన కొత్తకండ్రిగ గ్రామం ఉన్న నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం మండలం రామకృష్ణనగర్, ప్రస్తుతం వరదయ్యపాళెంలో నివాసం ఉంటున్న పసుపులేటి దుర్గాప్రసాద్ అలియాస్ ఠాగూర్(21), వరదయ్యపాళెం మండలం చావాలి లింగమనాయుడుపల్లి ఎస్టీ కాలనీకి చెందిన తుపాకుల చెల్లయ్య అలియాస్ ప్రకాష్(23)లను అదుపులోకి తీసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినటున్ల వివరించారు. ఈకేసులో ముద్దాయిలను రిమాండ్ తర్వాత పూర్తిస్థాయిలో విచారించి మిగిలిన ఇద్దరి పాత్ర ఏమేరకు ఉందోవిచారణ చేపడుతామని డిఎస్పీ వివరించారు. ఈకేసును చేధించడంలో ప్రధానంగా ఉన్న బుచ్చినాయుడుకండ్రి సిఐ విక్రమ్, సత్యవేడు సిఐ శివకుమార్,ఎస్ఐ నాగార్జున, తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర, బిఎన్‌కండ్రిగ ఎస్ఐ మంజునాథరెడ్డి, మరియు సిబ్బందిని అభినందించారు.

# 'ఉపాధి హామీ'లో నిత్య కూలీగా అమరాపురం ఎంపిపి

### జగన్ ఆశీస్సులతో నాకు ఎంపిపి పదవి



ఉపాధి హామీ పనులు చేస్తున్న ఎంపిపి కింకెర ఈరన్న
( లుంగీ కట్టుకొని చేతిలో గుణపం పట్టుకున్న వ్యక్తి)

**అమరాపురం,మే 26,ప్రభాతవార్త:** సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండల ప్రథమ పౌరుడు ఎంపీపీ జాతీయ ఉపాధి హామి పథకంలో నిత్యం కూలిగా పనులు చేస్తు అనంతరం యేతావిధిగా మండల పరిషత్ కార్యలయంనకు విచ్చేసి అధికారులతో కలసి ప్రభుత్వ కార్యకలాపలలో పాల్గొని,స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిదులతో కలసి ప్రజల సమస్యల సరిష్కారానికి చొరవ తీసుకోంటున్నారు.ప్రస్తుతం వార్డు మెంబర్, సర్పంచ్‌స్థాయిలో ఉంటేనే దర్జాగా తెల్ల చొక్క,ప్యాంట్ వేసుకొని మోటర్ బైక్, కార్లలో తిరిగే ఈ కాలంలో ఏంపీపీగా ఉండి ఉపాధి హామి పనులలో పాల్గొనడం పట్ల అమరాపురం ఏంపీపీ కింకెర ఈరన్న శైలి విభిన్నంగా ఉంది. ఉపాధి హామీ పనుల్లో ఏంపీపీ కూలిగా వెల్తున్నారన్న సమాచారం తెలుకొన్న ప్రభాత వార్త కింకెర గ్రామంలో ఉపాధి హామి పనులు జరుగుతున్న పోలంను సందర్శించగా ఉపాధి హామీ కూలిగా పనులు చేస్తున్న ఏంపీపీ ద్వారా పలు వివరాలను సేకరించింది.ఏంపీపీ ఈరన్న మాట్లాడుతూ మాది చాలా నిరు పేద కుటంబం,కుటుంబ పోషన సాగేందుకు వైస్ రాజశే కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశ పేట్టిన ఉపాధి హామి పథకం ద్వారా అమ్మ,నాన్న పనులు చేసి ముగ్గురు కుమారులను చదివించారని ఇది మా కుటుంబానికి ఓ వరంగా మారిందన్నారు.నేను ఎంఏ బిఈడి, రెండో తమ్ముడు బికాం, బిఈడి,మూడో తమ్ముడు బిఎస్సీ,బిఈడి చదువు పూర్తి చేయడానికి వైస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన ఫీజ్ రియంబర్సిమెంట్ ఏంతో ఉపయోగపడిందన్నారు.2009 నుంచి సేలవుల సమయంలో ఉపాధి పనులకు పోతు చదువు పూర్తి చేసుకోన్న తర్వత కుటుంబ పోషన కష్టతరంగా మారిన తరుణంలో 2016 నుంచి 2020 వరకు పూర్తిగా ఉపాధి పనులు చేసుకుంటూ జీవనం సాగించానన్నారు.ఉన్నత విద్యా చదివి వైయస్సార్ అభిమానిగా ఉన్న తనకు జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత స్థానికంగా ఎంపీటీసీ ఎన్నికల్లో పోటి చేయడానికి అవకాశం వచ్చిందని మా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి సహకారం,స్థానిక నాయకులు,ప్రజలు సహాకారంలో ఎంపీటీసీగా 612 ఓట్ల మోజార్టీతో గెలుపొందాను.ఈలాంటి సమయంలో ముఖ్యమంత్రి జగన్ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ ప్రకారం ఏంపీపీగా సేవ చేయడానికి నిరు పేద కూలి అయిన నాకు అవకాశం కల్పించిన జగన్‌కు రుణపడి ఉంటాన న్నారు. ప్రస్తుతం కూడా ఉపాధిహామీ పనులలో కూలీగా పాల్గొంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఆయన తెలిపారు.

# 122 మంది ఆర్టీసీ డ్రైవర్లకు పదోన్నతులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 26 ప్రభాతవార్త:** తిరుపతి-చిత్తూరు ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ డిపోలలో పనిచేస్తున్న 122 మంది గ్రేడ్-2 డ్రైవర్లకు గ్రేడ్-1 డ్రైవర్లుగా,అలాగే 82 మంది గ్రేడ్-2 కండక్టర్లకు గ్రేడ్-1 కండక్టర్లుగా పదోన్నతి కల్పించడం జరిగిందని ఏపిఎస్‌ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి తిమ్మాడి చెంగల్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.అలాగే 2016 జనవరి 1 నుండి 2019 డిసెంబర్ 31 మధ్య కాలంలో ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ మృతిచెందిన ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకాలు చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ 29న వారికి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి,అనంతరం మే 15న ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్(పిఇటి) నిర్వహించాము.ఇందులో అర్హత సాధించిన 14 మంది అభ్యర్థులకు ట్రెడ్ విన్నర్ పథకం(టిడబ్ల్యూఎస్) కింద ఆర్టీసీలో కానిస్టేబుల్/ శ్రామిక్ ఉద్యోగాలకు ఎంపిక చేశాము.వీరికి మెడికల్ టెస్ట్,శిక్షణ అనంతరం ఉద్యోగాలలో నియమించడం జరుగుతుందని జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి వెల్లడించారు.

# నాణ్యతలో రాజీలేకుండా సంస్థ అభివృద్ధికి కృషి

### లక్ష్యసాధనకు ఆర్థిక క్రమశిక్షణ అవసరం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిచెందిన ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే నిత్య కైంకర్యాలతోబాటు దేశంలోని అనుబంధ ఆలయాల్లో జరిగే దైనందిన పూజాకార్యక్రమాలు ప్రసారం చేయడంలో నాణ్యతలో రాజీలేకుండా ఎస్వీబిసి పనితీరు సంస్థ అభివృద్ధికి దోహదపడుతోందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. సంస్థ లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. గత మూడేళ్ళలో ఎస్వీబిసి ఈ ఘనత సాధించిందని అన్నారు. ఎస్వీబిసి కార్యాలయంలో శుక్రవారం ఎస్వీబిసిలో పనిచేస్తున్న ఉద్యోగులతో ముఖాముఖీ జరిగింది. ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్‌తో కలసి ఇఒ ఏవి ధర్మారెడ్డి పాల్గొని ఉద్యోగులతో స్వయంగా మాట్లాడి సంస్థ అభివృద్ధికి తీసుకోవాల్సిన సూచనలు,సలహాలపై వివరించారు. ప్రస్తుత సిఇఒ షణ్ముఖకుమార్ సమర్థవంతంగా సమన్వయం చేసుకుని ఎస్వీబిసి పరిపాలన, ఆర్థిక అంశాల్లోని లోపాలను అధిగమించారన్నారు. భగవద్గీతలోని కొన్ని శ్లోకాలను అర్థంతోబాటు ఉదహరిస్తూ ప్రతి ఉద్యోగి సంస్థను సొంతంగా భావించి,దానిప్రతిష్టకోసం కృషి చేయాలని కోరారు. సుందరకాండ,భగవద్గీత ,యోగదర్శనంమొదలైన కార్యక్రమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు, ప్రేక్షకుల నుంచి ఎస్వీబిసికి విశేష ఆదరణ, పేరు ప్రఖ్యాతులు లభించాయన్నారు. గత మూడుసంవత్సరాల నుండి ఎస్వీబిసి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఆధ్యాత్మిక ఛానెల్‌లలో అగ్రస్థానంలో ఉందని, ప్రసారమయ్యే కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. 50శాతం దాదాపు అనవసర ఖర్చులను తగ్గించడం ద్వారా ఈ ఘనతను సాధించామని, అదే సమయంలో కార్యక్రమాల నాణ్యతలో ఎక్కడా రాజీపడలేదని, ఇదే స్ఫూర్తితో అందరూ సమిష్టి కృషితో ముందుకెళ్ళాలని పిలుపునిచ్చారు. త్వరలో ఎస్వీబిసిలో భక్తుల కోసం ఏ విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు రూపొందించాలని, కార్యక్రమాల నాణ్యతపై ఉద్యోగులు, సిబ్బంది అభిప్రాయాలు,సూచనలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎస్వీబిసి పరిపాలన, న్యూస్, ప్రొడక్షన్, సాంకేతిక, ఆర్థిక,ఇతర విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.



## గోవిందరాజుని బ్రహ్మోత్సవాలకు వైభవంగా ధ్వజారోహణం

### నేటి నుంచి వాహనసేవలు

**తిరుపతి,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న గోవిందరాజస్వామి ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ఉదయం మిథునలగ్నంలో వైభవంగా ధ్వజారోహణం జరిగింది. వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల, భక్తుల గోవిందనామస్మరణ నడుమ గరుడచిత్రంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అనంతరం స్వామివారి ఆస్థానం నిర్వహించారు. అంతకుముందు ఉదయం గోవిందరాజస్వామి,ధ్వజపటం,చక్రత్తాళ్వార్, పరివారదేవతలు బంగారు తిరుచ్చిపై నాలుగు మాఢవీధుల్లో విహరించారు. ఊరేగింపుగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామి వారు స్వయంగా పర్యవేక్షిస్తారని ప్రతీతి. అనంతరం అర్చకులు విష్వక్సేనారాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ట, రక్షాబంధనం చేపట్టారు. మిథునలగ్నంలో శ్రీభూదేవి సమేత గోవిందరాజస్వామి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. 18గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం ధ్వజారోహణం ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణభట్టార్ ఏపి శ్రీనివాసదీక్షితులు, ఆగమ సలహాదారుడు సీతారామాచార్యులు, ఆలయ ప్రధానఅర్చకులు శ్రీనివాస దీక్షితులు,ఆలయడిప్యూటీ ఇవో శాంతి,ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్లు మోహన్‌రావు,నారాయణ,టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ధనుంజయులు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్టుకు రూ.10లక్షల విరాళం



**తిరుమల, మే 26ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలకు వస్తున్న భక్తులకు నిరంతరాయంగా రుచిగా,శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న అన్న ప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరాళాలిస్తూనే ఉన్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాసులురెడ్డి 10లక్షలు రూపాయలు చెక్కును టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అంద జేశారు. భక్తులకు మరింతగా అన్నప్ర సాదాలు అందించేందుకు వినియోగించాలని కోరారు.

### జోరందుకున్న శ్రీనివాససేతు మూడోదశ పనులు

## జూన్ 15కి పూర్తిస్థాయిలో వాహనాల రాకపోకలకు సిద్ధం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుపతి స్మార్ట్‌సిటీలో నిర్మాణంలో ఉన్న శ్రీనివాససేతు వారధిని జూన్ 15వతేదీకి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు టిటిడి నిర్ణయించింది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల నుండి ప్రతి రోజూ వస్తున్న లక్షమందికిపైగా భక్తులు సాఫీగా కొండకుచేరుకునేందుకు తిరుపతిలో నిర్మాణంలో ఉన్న 'శ్రీనివాససేతు' ఫ్లయిఓవర్ పనులు మరింత చకచకా సాగడానికి టిటిడిచొరవతీసుకుంది. దాదాపు684కోట్ల రూపాయలు బడ్జెట్‌లో టిటిడి వాటాగా 458.28కోట్లు రూపాయలు, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు నుండి 225.72కోట్ల రూపాయలు నిధులు వ్యయం చేయాలి. టిటిడి ఇప్పటికే 287కోట్లు కేటాయించడంతో మిగిలిన వందకోట్ల రూపాయలు పైగా నిధులు త్వరలోనే విడుదల చేయనున్నారు. శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ మొదటి దశను ఆర్టీసి బస్టాండ్ శ్రీనివాసం వద్దనుంచి కపిలతీర్థం సమీపంవరకు పూర్తిచేసి వాహనాల రాకపోకలకు అనుకూలంగా 2021లో అందుబాటులోకితీసుకువచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిచేప్రారంభించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో లీలామహల్ కూడలి నుంచి కరకంబాడి మార్గం వరకు అందుబాటులోకి వచ్చింది. శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ మూడవదశ పనులు రేణిగుంట వెళ్ళే మార్గంలో, తిరుచానూరు వైపు వెళ్ళే మార్గంలోమేనెలాఖరుకు పూర్తిచేయాలని లక్ష్యంగా తీసుకున్నారు. చెన్నై, పుత్తూరు మార్గంలో వచ్చిన యాత్రికులు తిరుచానూరు వైపుగానీ, ఆర్టీసి బస్టాండు మీదుగా తిరుమలకు చేరుకోవాలన్నా రామానుజ కూడలి కీలకంగా మారనుంది.

## వారాంతం లక్షకుపైగా భక్తులతో కొండ కిటకిట

### వెంకన్న సర్వదర్శనానికి 40గంటలు

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వేసవిసెలవులు..ఆపై వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో శుక్రవారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపల శిలాతోరణం వరకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 36గంటలు సమయంపడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్నిఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారిసేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 54వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.03/TO/EE/R&B/TKL/2023-24, తేది: 24.05.2023, శ్రీకాకుళం జిల్లాలో సోంపేట, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి యొక్క పాత కోర్టు బిల్డింగ్‌కు అత్యవసర మరమ్మతులు కొరకు ఒక పనికి టెండర్లు, అంచనా విలువ: రూ.12.32 లక్షలు, ఆన్‌లైన్‌లో బిడ్స్ జారీ కొరకు తేదీ, సమయం: 29.05.2023 ఉ.10.00 గం. నుండి 12.06.2023 మ.3.00 వరకు, బిడ్స్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 29.05.2023, ఉ.10.00 గం. నుండి 12.06.2023 మ.3.30 గం. వరకు, టెక్నికల్ బిడ్ తెరుచు తేదీ, సమయం: 12.06.2023 సా.4.00 గం. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ, సమయం: 13.06.2023 ఉ.11.00 గం. వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ వద్ద http://www.apeprocurement.gov.in చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ R&B డివిజన్, టెక్కలి
DIPR.No.9619/CL/Advt/1/1/2022-23, తేది: 26.05.2023

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.09/VMC/CDB/2023-24, Dt: 26-05-2023
GGMP, Roads, Drains, Steps, Water Supply, RCC, Paintings, Repairs, HDPE Pipe Line, Community Halls, Wall, Culverts, Slabs, Appointment of Transaction Advisor for Development of Gandhi Hill 2nd Call, (Offline Tender) (98 works)-Est. Amount: 2256.71 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in
Offline Tender can be seen @ https://vmc.ap.gov.in/searchTenders & http://www.ourvmc.org/engg/gentenders.asp
Sd/- For COMMISSIONER

27-5Pg4 :Layout 1 5/27/23 12:46 AM Page 1



వార్త


ఎంత సారవంతమైన క్షేత్రమైనప్పటికీ దున్నకపోతే గుట్టలు, ముళ్లపొదలే మొలుస్తాయి.మానవుని మనస్సు కూడా అంతే.

-అవిలా సెయింట్ థెరిస్సా

# ధరణి తిప్పలు తప్పేనా?

భూహక్కుల రికార్డులను పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూ యజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి,భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్తరెవెన్యూ చట్టం ఇంకా బాలారిష్టాల నుంచి బయట పడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది భూయజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. అన్నింటి కంటే ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానంపట్ల అంతగా అవగాహన లేని సిబ్బంది వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు పరిష్కరిస్తారో? తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. ఆన్‌లైన్‌లో పెట్టిన దరఖాస్తుల విషయంలో కేవలం తిరస్కరించినట్లు సందేశాలు వస్తున్నాయే తప్ప ఎందుకు తిరస్కరిస్తున్నారు?దాన్ని సవరించేందుకు ఏంచేయాలి? తదితర వివరాలు చెప్పేవారు లేకుండాపోయారు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకత్వంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణి పోర్టల్ సమస్యల వలయంగా మారి కొందరు దళారులకు కల్పతరువుగా ఏర్పడింది. ముఖ్యంగా తెల్లకాగితాలపై ఒప్పందాలతో భూములు కొనుగోలు చేసినవారు వాటిపై శాశ్వత హక్కుల కోసం ఎదురుచూస్తున్నారు. ధరణిలో అవి నమోదు కాకపోవడంతో ఏం చేయాలో? ఎలా చేయాలో అర్థంకాక సతమతమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ తప్ప అన్ని జిల్లాల్లో సాదాబైనామా ఒప్పందాలతో కొనుగోలు చేసిన భూములు ఎన్నో ఉన్నాయి. అలా కొనుగోలు చేసినవారు సాగులో ఉన్నా, పాసు పుస్తకాలు యాజమాన్య హక్కులు లేవు. దీంతో రైతుబంధు, వడ్డీమాఫీ వంటి పథకాలతోపాటు బ్యాంకు రుణాలు కూడా లభించడం లేదు. సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల క్రితం ప్రారంభించినా ఇప్పటికీ పూర్తికాలేదనే చెప్పొచ్చు.2014కు ముందు తెల్లకాగితాలపై రాసుకొని భూములు కొనుగోలు చేసిన వారు రాష్ట్రంలో భారీ ఎత్తునే ఉన్నారు. అయితే ధరణిపోర్టల్ వచ్చిన తర్వాత తమ పేరు సాగులో కానీ, ప్రభుత్వ రికార్డుల్లో కానీ లేకపోవడం, పాత యజమానుల పేర్లే కొనసాగడంతో అయోమయంలోపడ్డారు. అంతేకాదు ప్రభుత్వం నుంచి వస్తున్న రైతుబంధుతోసహా అనేక పథకాలు పాత యజమానులకే అందుతున్నాయి. దీనికితోడు అనధికారికంగా ఈ భూముల అమ్మకాలు కూడా జరుగుతున్నట్లు సమాచారం. తెలంగాణ ఆవిర్భావానికి ముందు 2014 జూన్ 2కు ముందు సాదాబైనామాలతో జరిగిన భూ కొనుగోళ్ల క్రమబద్ధీకరణకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. మొదటిదశలో 2016లో 11లక్షల 19వేల దరఖాస్తులు చేసుకోగా ఆరులక్షల పద్దెనిమిదివేల మందికి క్రమబద్ధీకరించి పట్టాలు మంజూరు చేశారు. రెండోదశలో 2020అక్టోబరు చివరి వరకు వచ్చిన రెండు లక్షల ఇరవైనాలుగువేల దరఖాస్తులు రాగా మళ్లీ నవంబరు వరకు పొడిగించడంతో మరో ఆరులక్షల అరవైఆరు వేల దరఖాస్తులు వచ్చాయి.గత యేడాది భూసమస్యలతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినా ఈ సమస్యల పరిష్కారంఇంకా ఒక కొలిక్కిరాలేదని చెప్పొచ్చు. సంస్కరణలను,చట్టాలను ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. అందులోని కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణసాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ మేరకు సాంకేతిక నైపుణ్యం ఉందా? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయా? అవి ఎవరు పరిష్కరించాలి?తదితర కోణాల్లో కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఈ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గూర్చి అంతగా పట్టించుకున్నట్లు కన్పించడం లేదు.రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గత పాలకులు కూడా ఎన్నో చట్టాలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గలేదనే చెప్పొచ్చు.దశాబ్దాల తరబడి వేలాదికేసులు న్యాయ స్థానాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్తచట్టం (ధరణి పోర్టల్) రికార్డు పరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా ఆచరణలో అనేక ఇబ్బందులు ఎదరవుతున్నాయి. క్షేత్ర స్థాయిలో అధికారులు చేసిన, చేస్తున్న చిన్నచిన్న పొరపాట్లకు భూయజమానులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతూ సమయం వృథా చేసుకోవడమే కాదు ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టుకొచ్చారు. గతంలో వందల రూపాయిల్లో అయిపోయే పని ఇప్పుడు వేలు, లక్షల్లోకి చేరుకుంది. ఈ విషయంలో పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను సేకరించి సమస్యల పరిష్కారం వైపు అడుగులు వేయాలి. భూముల విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా అన్ని కోణాల్లో ఆలోచించాలి. గతంలో భూముల విషయాల్లో జోక్యం చేసుకొని చేతులే కాదు ఒళ్లు కాల్చుకున్న పెద్దలున్నారు. అవన్నీ దృష్టిలో పెట్టుకోవాలి.

సంపన్నమైన హృదయం లేనప్పుడు ఎంత సంపద ఉన్నప్పటికీ అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది.



ఎమర్సన్

మానవ చరిత్రను నిర్ణయించేది మానవ హృదయాల్లో వచ్చే మార్పులే కాని,ఆకాశంలోని గ్రహాల చలనాలు కాదు.

సర్ ఆర్థర్ కీత్

## ప్రజావాక్కు

### పోలీసు సిబ్బంది నియామకాలేవి?

రాష్ట్ర పోలీసుశాఖలో దాదాపు25వేల ఉద్యోగాలుఖాళీ ఉండగా 6511 మంది కానిస్టేబుళ్ల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలు నిర్వహించి ఫిబ్రవరి మాసంలో తుది ఫలితాలను వెల్లడించారు.అయితే ఇంతవరకు నియామకాలుచేపట్టలేదు. మరోవైపు అవినీతి, నిబంధనల ఉల్లంఘన వంటి పలు కారణాలతో పలువురు సిబ్బంది విధులకు దూరం అవుతున్నారు. శాంతి భద్రతల పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రతి అంశంలోనూ ప్రచార ఆర్భాటం తప్పితే ఆచరణలో పూర్తిగా డొల్లతనమే. క్విడ్ ప్రోకో లేకుండా అడుగు ముందుకు పడటం లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఏడారి, స్మశానం అని కీర్తించిన పాలకులు ఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేదవారికందరికీ పంచుతారట.మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాత గారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు. ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా! ఇడుపులపాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగే మూడు రాజధానులు అంటున్నవారు విశాఖలో, ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా? మరి కర్నూలు పేదలు అమరావతి ఇచ్చి ఉంటారా? ఇదెక్కడి చోద్యం? నవ్విపోదురు గాక నాకేటిసిగ్గు అన్నట్లు ఉంది పాలకుల ధోరణి!

-జి.భారతి, ఏలూరుజిల్లా

### ఆన్‌లైన్ మోసాలకు కళ్లెం వేయాలి

దేశవ్యాప్తంగా ప్రతీరోజు ఎవరో ఒకరు, ఎక్కడో ఒక దగ్గర ఆన్‌లైన్ మోసానికి బలవుతున్నారు. ఈ మధ్యనే హైదరాబాద్‌కిచెందిన ఒకవ్యాపారి క్రిప్టోకరెన్సీ ముసుగులో రెండు కోట్లరూపాయలు పోగొట్టుకున్నాడు. మోసాలకువాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను ఎంచుకుంటున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ సొమ్ము సంపాదించవచ్చని, ఇంటివద్ద నుండే పనిచేసుకుంటూ జీతం తీసుకోండంటూ, ఉచితంగా మొబైల్ రీఛార్జ్ పొందండని, తక్కువ ధరకే మొబైల్ ఫోన్లు కొనుగోలు చెయ్యండంటూ లింక్ పంపిస్తారు. అది క్లిక్ చేయగానే మన అకౌంట్ వివరాలన్నీ తెలుసుకొని అకౌంట్‌లో డబ్బులని కొల్లగొడుతున్నారు. ఇటువంటి మోసాలు జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్‌కి తెలియచేయాలని, లింకులు తెరవ రాదని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారికి వార్తాపత్రికలు, టి.వి ఛానళ్ల ద్వారా, అవగాహన కల్పించాలి.

-డి.జె మోహన్ రావు, శ్రీకాకుళంజిల్లా

### ఖాళీల భర్తీ మాటేమిటి?

పేదల తలరాతలు మార్చేది విద్యే అని ముఖ్యమంత్రి గారు చెప్పింది నిజమే. అయితే ఆచరణలో గత నాలుగు సంవత్సరాలలో ఒక్క ఉపాధ్యాయుని కూడా నియమించలేదు. అలాగే అనేక ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకులను నియమించలేదు. సరైన బోధన లేక పేద విద్యార్థులు మధ్యలోనే బడి మానేస్తున్నారు.వారికిచ్చే పుస్తకాలు సకాలంలో అందవు. ఉన్న ఉపాధ్యాయులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. ఆపైన వారికి అనేక ఇతర బాధ్యతలు అప్పచెప్పి వేధింపులకు గురిచేస్తున్నారు.అనేకపాఠశాలల్లో మరుగుదొడ్లు లేవు. మంచి నీటి సౌకర్యంలేని పరిస్థితి.పేదలకు అందుబాటులో ఉన్న అనేక బడులు అర్థాంతరంగా మూసివేశారు. అదీ పేదల తలరాత. ఇక ముఖ్యమంత్రి మాటలకు విలువ, విశ్వసనీయత ఎక్కడ?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కుక్కల బెడద

ప్రపంచంలోనే గొప్ప ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం అయిన ఉత్తర ప్రదేశ్‌లోని కాశీనగరంలో కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చి నగర ప్రజలను మాత్రమే కాక యాత్రికులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.నిత్యం కాశీనగరానికి లక్షలాది మంది గంగాస్నానం, కాశీ విశ్వేశ్వరుడు,విశాలాక్షి, మిగతా ఆలయాలు, గాట్లను సందర్శించి వెళుతూఉంటారు. ఘాట్ల దగ్గర గుంపులు, గుంపులుగా కుక్కలు తిరుగుతూ భక్తులమీద దాడులుచేస్తున్నాయి. ఘట్టాల దగ్గర విడిచిన దుస్తులను లాక్కుపోతున్నాయి. వింత అరుపులతో కుక్కలు వాటికి అవే కరుచుకుంటూ రోడ్ల మీద పరుగెత్తి యాత్రికులకు చుక్కలు చూపిస్తున్నాయి. కాశీలోని మున్సిపల్ అధికారులు కుక్కలని ఘాట్‌లలోకి రాకుండా నియంత్రించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రుణాలు మంజూరు చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమశాఖ ద్వారా నిరుద్యోగ వికలాంగుల నుండి స్వయం ఉపాధి నిమిత్తంరుణాల కోసం దరఖాస్తులు స్వీకరించింది. ఉన్నత విద్యలను అభ్యసించినవారు, వయోపరిమితి దాటిపోతున్న నిరుద్యోగ వికలాంగులకు, అంధులకు రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించారు. నిరుద్యోగ వికలాంగులు ఏ పనిచేయలేరు. కుటుంబ పోషణ నిమిత్తం, భార్యపిల్లలను పెంచి పోషించడం కోసం రుణాలు మంజూరు చేయాలి. వికలాంగులను అన్ని విధాల సహాయపడే చర్యలు చేపట్టాలి.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'నకిలీ'లతో ప్రజారోగ్యానికి తూట్లు!

**దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా వైద్యానికే వెచ్చిస్తున్నారు. అన్నింటికంటే మించి మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనానంచునకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా ముప్పైవేల రకాలకుపైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపుస్థాయిలో అనధికారికంగా నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం దాదాపు ఇరవై వేల కోట్లకుపైగా ఉండవచ్చునని అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న ఈ నకిలీ మందులను మార్కెట్లో ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత తగ్గుతున్నందువల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. వీటి నివారణకు పాలకులు తీసుకొంటున్న చర్యలు అంతగా ఫలితాలివ్వడం లేదు.**

దామెర్ల సాయిబాబ

జనారోగ్యమే జాతిమహాభాగ్యం అంటూ ఆ ఆశయం కోసం, లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికీ వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా, ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా భారత్‌లో దాదాపు యాభైకోట్ల మంది అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. కోట్లాది మంది కనీస వైద్యసదుపాయాలకు నోచుకోక ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా వైద్యానికే వెచ్చిస్తున్నారు. అన్నింటికంటే మించి మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్నిపతనం అంచునకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా ముప్పైవేల రకాలకుపైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపుస్థాయిలో అనధికారికంగా నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం దాదాపు ఇరవై వేల కోట్లకుపైగా ఉండవచ్చునని అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న ఈ నకిలీ మందులను మార్కెట్లో ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత తగ్గుతున్నందువల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. వీటి నివారణకు పాలకులు తీసుకొంటున్న చర్యలు అంతగా ఫలితాలివ్వడం లేదు. గతంలో ముంబాయిలోని ఒక ఆస్పత్రిలో 'మానిటాల్' అనే మెదడువాపుకు వాడే మందులో కల్తీ జరిగి ఏకంగా పధ్నాలుగు మంది మరణించారు. ఆనాడు దేశంలో పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కలవరపడిన ఆనాటి పాలకులు జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని లెంటిన్ ఎత్తిచూపుతూ సమగ్ర నివేదిక అందించారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను, సిఫారులను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల జరిగే దుష్ప్రభావాలను అటుంచి జబ్బుతగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? వాడిన మందులు కారణామా? అర్థంకాక వైద్యులు మళ్లీ, మళ్లీ పరీక్షల మీద పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగిపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుంగిపోతున్నాడు. అసలు వైద్య ఆరోగ్య విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్నటి కరోనా విజృంభణలో మన వైద్యఆరోగ్య రంగం డొల్లతనం స్పష్టంగా బయటపడింది. మందుల సంగతి అటుంచి మనిషి జీవించడానికి ప్రాణధారమైన ప్రాణవాయువులను అందించలేకపోవడం ఎంతటి దుర్భర పరిస్థితుల్లో భారతదేశవైద్యరంగం ఉందో స్పష్టమైంది. కరోనా కోరల్లో చిక్కుకున్న అనేక మంది అభాగ్యులు ప్రాణవాయువు అందక అసువులు కోల్పోయారు. దాహం వేసినప్పుడు బావి తవ్వుకున్నట్లు కరోనా విజృంభించి లక్షలాది మందిని అస్వస్థపాలు చేసిన తర్వాత కానీ పాలకులు కళ్లుతెరవలేదు. వెంటిలేటర్ల కొరత, సిబ్బంది కొరత, మందుల కొరత, మాస్క్ లాంటివి కూడా సకాలంలో సరఫరా చేయలేకపోయారంటే ఏమనుకోవాలి? ఎవరిని నిందించాలి? ఇప్పటికీ పరిస్థితుల్లో మార్పులు వచ్చినట్లు కన్పించడం లేదు. దారిద్య్ర రేఖకు దిగువనున్న కోట్లాది మంది బడుగు వర్గాలకు వైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు.కనీసం మందుల పేర్లు కూడా రాయలేని వారు ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ముఖ్యంగా వర్షాకాలం ఆరంభంలో వచ్చే కొత్తనీరుతో ముంచుకువస్తున్న రోగాలతో గిరిపుత్రులు విలవిల్లాడిపోతున్నారు. శతాబ్దాల నాటి పసర్లు, వేర్లు లాంటి నాటువైద్యం

### ఒక్క మాట

తో ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ నకిలీ, నాసిరకం మందుల విజృంభణ ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. భారత్‌లో విక్రయిస్తున్న ఔషధాల్లో దాదాపు తక్కువలో తక్కువ పదిశాతం వరకు నకిలీవేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏనాడో హెచ్చరించింది. 2021లో దేశవ్యాప్తంగా మార్కెట్లోకి వచ్చినవాటిల్లో మూడుశాతంపైగా ఔషధాలు నాసిరకమని, 0.29 శాతంకు పైగా పూర్తిగా నకిలీవని ఇటీవల కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నివేదిక బయటపెట్టింది. నకిలీ మందులను గుర్తించడం పెద్ద సవాలుగా మారుతున్నది. నకిలీ, నాసిరకం మందులు కనిపెట్టేందుకు అవసరమైన పరీక్షాకేంద్రాలు లేవు. మందుల పరీక్షకు తీవ్రజాప్యం జరుగుతున్నది. గత నాలుగేళ్లలో ఒక కర్ణాటక రాష్ట్రంలోనే జన్‌ఔషధ్ కేంద్రాల్లో విక్రయిస్తున్న 632 ఔషధాలను నాణ్యత లేనివిగా గుర్తించి వెనక్కి పంపారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో నిత్యం నకిలీ ఔషధాలు బయటపడుతూనే ఉన్నాయి. మొన్నటి కరోనా సమయంలో కూడా బ్లాక్ ఫంగస్ మందులకు నకిలీవి సృష్టించి కొందరు సొమ్ము చేసుకున్నారు. ఈ నకిలీ, నాసిరకం మందులు దేశప్రతిష్టను కూడా దెబ్బతీస్తున్నాయి. ఎగుమతి అవుతున్న మందుల్లో నాసిరకం ఉండడంతో ఆయా దేశాలు వెనక్కి పంపుతున్నాయి. మొన్న తమిళనాడుకు చెందిన ఒక ఫార్మా కంపెనీ ఎగుమతి చేసిన కంటిచుక్కల మందును అమెరికా తన మార్కెట్ నుంచి ఉపసంహరించింది. ఆ మందులు కళ్లలో వేసుకున్న వారిలో ఒకరు మరణించగా యాభైనాలుగు మందికిపైగా కంటి సమస్యలకు గురయ్యారు. కొందరికి కంటిచూపు కూడా పోయింది. అంతకుముందు ఉజ్బెకిస్థాన్, గాంబియా దేశాల్లో భారతీయ కంపెనీలు విక్రయించిన దగ్గు మందులు పలువురు చిన్నారులను బలితీసుకున్నాయి. చనిపోయిన వారిలో గాంబియా ఆరోగ్యశాఖ మంత్రి సమీప బంధువు ఉండడంతో పెద్దఎత్తున చర్చకు దారితీసి చర్యలకు ఉపక్రమించారు. హర్యానాకు చెందిన ఒక ఫార్మాసూటికల్ సంస్థ గాంబియాకు దగ్గుమందు ఎగుమతి చేయగా, ఢిల్లీ సమీపంలో నోయిడాకు చెందిన మరొక కంపెనీ ఉజ్బెకిస్థాన్‌కు సరఫరా చేసింది. వీటిలో డైఇథిలిన్‌గ్లైకాల్, ఇథిలిన్‌గ్లైకాల్‌తో కలుషితమైనట్లు ఆ రెండుదేశాలు వెల్లడించాయి. ఈ కేసులకు సంబంధించి ఆ కంపెనీకి చెందిన ఉద్యోగులను అరెస్టు చేశారు. ఉత్పత్తులు నిలిపివేయాలని కూడా ఆదేశించారు. అదే కంపెనీ కొన్నేళ్ల కిందట వియత్నాంకు సరఫరా చేసిన మందుల్లో కల్తీ ఉన్నట్లు బయటపడింది. ఆ కేసులో ఇద్దరు ఉన్నతాధికారులకు న్యాయస్థానం జైలుశిక్ష విధించింది. ప్రపంచ దేశాలకు అరవైశాతం టీకాలను, ఇరవైశాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తున్నది. అత్యధికంగా ఉత్తర అమెరికా ఖండానికి మనదేశం నుంచే ఎగుమతి అవుతున్నాయి. ఆఫ్రికా దేశాలకు కావాల్సిన జనరిక్ మందుల్లో సగంపైగా మనమే సరఫరా చేస్తున్నాం. అంత ప్రధానమైన ఆఫ్రికా మార్కెట్లో భారతీయ ఔషధాల నాణ్యత ప్రశ్నార్థకం కావడం ఆందోళన కలిగించే అంశం. భారతీయ మందులను అనేక దేశాలు పదేపదే మార్కెట్ నుంచి ఉపసంహరిస్తున్నాయి. వివిధ వ్యాధులను నియంత్రించేందుకు వాడే ఆయింట్‌మెంట్‌ను అమెరికా ఇటీవల ఉపసంహరించింది. భారతీయ కంపెనీలు మధుమేహ నియంత్రణకు ఉపయోగించే మాత్రలలో నకిలీవి ఉన్నట్లు గతంలో గుర్తించారు. ఆ కంపెనీ కూడా అంగీకరించాల్సి వచ్చింది. అందుకోసం నష్టపరిహారం కూడా చెల్లించింది. మొన్న కొవిడ్ ఉధృతంగా ఉన్న తరుణంలో కొన్ని సంస్థలు ఇండియా నుంచి నకిలీ రెమ్‌డెసివిర్ ఔషధాలను ఎగుమతి చేశాయి.ఇలా నకిలీ నాసిరకం మందులను అటు విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నా పటిష్టమైన చర్యలు తీసుకోవడంలో వెనుకబడుతున్నామని చెప్పొచ్చు. ఇందుకు కారణాలు ఎన్నోఉన్నా పటిష్టమైన చట్టం లేకపోవడమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. కల్తీ ఔషధాల తయారీతో రోగుల మరణానికి కారణమయ్యేవారికి మరణశిక్ష విధించాలని 2003లో మషేల్కర్ కమిటీ చేసిన సిఫార్సులను నేటికీ పట్టించుకోలేదు. 2016 ఔషధాల చట్టానికి చేసిన సవరణ ప్రకారం దోషులకు మూడేళ్ల నుంచి ఐదేళ్ల శిక్ష కానీ, పదివేల జరిమానా కానీ విధిస్తే సరిపోతుంది. ఈ జరిమానా చెల్లించి బయటపడుతున్నవారు ఎందరో ఉన్నారు. అందుకే ఈ నాసిరకం, నకిలీ మందుల నిరోధానికి పటిష్టమైన ప్రణాళికలు రూపుదిద్దాలి. ఏ పరిస్థితుల్లోనూ చట్టం నుంచి తప్పించుకోలేమనే భయం ఆ వ్యాపారుల్లో కల్పించాలి. ఇందులో నిర్లక్ష్యం చేస్తే ఎందరో అమాయకులు బలికాకతప్పదు. ●

# లాభాపేక్ష కన్నా ప్రజాప్రయోజనమే ముఖ్యం


జి.వి.సాయికుమార్ గుంత

మున్నుపెన్నడూ లేని విధంగా భారత రైల్వే వ్యవస్థ వార్తల్లో ప్రముఖంగా నిలుస్తుంది.స్వదేశీ గడ్డ మీద తయారైన వందేభారత్ రైళ్లను పట్టాల మీదపరుగులు పెట్టించడం డెబ్భైఐదేళ్ల స్వాతంత్ర భారతావనికి గర్వకారణంతో పాటు జాతిపితకి అసలైన నివాళి. సామాన్యుడి రథంగా ముద్ర పడిన రైలుబండి సంస్కరణల దిశగా పయనిస్తున్నప్పటికీ అది సామాన్యుడికి అందనంత దూరంగా వెళ్తుంది అన్నది నేటి చేదు వాస్తవం. బ్రిటిష్‌వారి దోపిడీ కార్యక్రమంకోసం రైళ్లను ఆరంభించినప్పటికీ కాలక్రమేణ స్వాతంత్ర భారత సామాన్యుడి జీవనానికి ఊతంగా నిలిచింది. నామమాత్రపు రుసుములతో సుదూరపు ప్రయాణాలు సైతం రైలు ద్వారా సులభమైంది. నేడు రోడ్లపై ప్రయాణం అంటే ప్రాణాలతో చెలగాటం ఆడినట్లే. నెత్తురోడ్డుతున్న రోడ్లు వాహనచోదకుల్లో తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం ప్రపంచంలో జరిగే 10రోడ్డు ప్రమాదాల్లో ఒకటి మనదేశంలో జరుగుతుంది.అంటే మనదేశంలో రోడ్డు భద్రత ఎంత దీనస్థితిలోఉందో అర్థం చేసుకోవచ్చు. ఇటువంటి సంక్లిష్టస్థితిలో రైల్వేవ్యవస్థ సురక్షిత ప్రయాణానికి ఊతంగా నిలిచింది. ఒకవైపు వందే భారత్ రైళ్ల పట్టాల మీద పరుగులు పెడుతుంటే మరోవైపు భారత రైల్వే వ్యవస్థ లాభాల్లో అదే జోరు చూపిస్తుంది. ఇటీవల రైల్వేశాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం రైల్వే 2.40లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించి 25శాతం వృద్ధిని నమోదు చేసింది. 2026వ సంవత్సరానికి ముంబాయి-అహ్మదాబాద్ మధ్య బులెట్ రైలు ప్రారంభానికి సంసిద్ధంగా ఉన్నట్లు రైల్వేమంత్రితెల్చి చెప్పారు.నామమాత్రపు రుసుముతో సామాన్య ప్రయాణికులకు ఆసరాగా నిలిచిన ప్యాసింజర్ రైళ్లు కొవిడ్ పుణ్యమాని ఇప్పుడు వాటిల్లో ప్రయాణించాలిఅంటే ఎక్స్‌ప్రెస్ రైలురుసుము చెల్లించాల్సిందే.క్లుప్తంగా చెప్పాలి అంటే నాటిప్యాసింజర్ రైళ్లు నేడు కనుమరుగయ్యాయి. తీవ్రద్రవ్యోల్బణంతో అల్లాడిపోతున్న వారికి గొడ్డలిపెట్టు లాంటిది ఈ నిర్ణయం.ఒక సగటు ప్యాసింజర్ రైలుఎంతో మందికి జీవనఉపాధి కల్పిస్తుంది. తినుబండారాలు అమ్మేవారు, నిత్యం పల్లెల నుంచి పట్టణాలకు వెళ్లేకార్మికులు మొదలగు అసంఘటిత రంగానికి వెన్నుదన్నుగా నిలిచింది. నేడు అది కనుమరుగు అవ్వడం, వారి జీవనోపాధి మీద తీవ్రప్రభావం చూపుతుంది. రైలుప్రయాణం రుసుములు పెరిగినప్పటికీ ప్యాసింజర్ రైలులో ప్రయాణించే వారికి క్రాసింగ్ ఇబ్బందులు తప్పట్లేదు. ప్రత్యేక రైళ్ళ, సూపర్ ఫాస్ట్ తదితర వాటికి మార్గం కొరకు స్టేషన్లలోనే నిలిపేస్తున్నారు.ఒక్కసారి ఆగితేమళ్లీబండి ముందుకు ఎప్పుడు కదులుతుందో తెలీని పరిస్థితి. నిర్ణీత సమయానికి ప్యాసింజర్ రైళ్లు చేరుకున్న సందర్భాలు వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. గంటల కొలదీ ఆలస్యంతోపాటు ఒక్కోసారి ముందస్తు సమాచారం లేకుండానే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం మొదలగునవి వీటిపట్ల పాలకులకు,అధికారులకు ఉన్న శ్రద్ధాసక్తులను ప్రతిబింబిస్తుంది. భారీ రుసుములతో ఒకవైపు ప్రజల నడ్డి విరుస్తూ మరోవైపు ఎన్ని కోట్లు ఆదాయం ఆర్జించినా లాభమేమి? పేద, మధ్య తరగతి ప్రజల కొరకు రైల్వేశాఖ లాభాపేక్ష పక్కనపెట్టి రుసుములు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రచించాలి. రైల్వేశాఖకు భారీగా ఆదాయాన్ని సమకూర్చే సరుకు రవాణా విభాగం మీద ఖర్చు భారం పెంచి ప్యాసింజర్ విభాగంలో రుసుము చౌకగా ఉండేలా విధానాలు రూపొందించాలి. వృద్ధులకు రాయితీని పునరుద్ధరించాలి.తృతీయ స్థాయి ఆరోగ్యసేవల కొరకు పల్లెల నుంచి మెట్రో నగరాలు రావాల్సి ఉంటుంది. రాయతీలుంటే వారికి ఉపశమనం కలుగుతుంది. హైదరాబాద్ మెట్రో లాంటి విజయవంతంగా నిర్వహించబడుతున్న మెట్రోల నుంచి రైల్వే శాఖ వారు స్ఫూర్తి పొందాలి. మెట్రో రైలులోకి టికెట్ లేకుండా ప్రవేశించడం అసాధ్యం. అటువంటి పటిష్ట వ్యవస్థల్ని భారత రైల్వేశాఖ అవలంబించాలి. తద్వారా అధిక రుసుములు వడ్డించకుండానే ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంటుంది.టికెట్ లేకుండా రైలుప్రయాణం చేసేవారు కోకొల్లలు. కొన్నిరాష్ట్రాల్లో టికెట్ అడిగితే ఎక్కడా దాడిచేస్తారో అనిసిబ్బంది భయపడే పరిస్థితిఉంది.ఇటువంటి వాటిల్లో ఇంకా సంస్కరణలు చేపట్టాలి. టెక్నాలజీని అందిపుచ్చుకుని టికెట్‌లేని ప్రయాణానికి అడ్డుకట్ట వేయాలి. రైల్వేవ్యవస్థలో ఎన్ని సంస్కరణలు వచ్చినా, ఎన్ని ఆవిష్కరణలు వచ్చినా రైలు ప్రయాణం అందరికి అందుబాటులో ఉంటేనే అసలు లక్ష్యం నెరవేరుతుంది. ●

# నోటు ఉపసంహారణతో చెమట పట్టేదెవరికి?

బి.మధుసూదన్ రెడ్డి

దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో ఇన్‌కమ్ టాక్స్ రైడ్స్ జరిగినా అపరిమిత, అసమాన ఆస్తుల ఫిర్యాదులతో రైడ్స్ జరిగినా ఆయా ఆఫీసులు, గృహాలు, రహస్య స్థావరాల్లో కోట్లలో రూ. 2000 నోట్ల కట్టల గుట్టలు బయటపడడం విస్తుపోయి చూస్తున్నాం.మార్కెట్లో రూ.2000 నోటును సామాన్యుడు చూసి చాలా రోజులు అయింది. రూ.2000 నోటు పేదలకు దూరమైన కుబేరులు, అక్రమార్కులు, అవినీతిపరులు,రాజకీయ నాయకుల పక్షాన చేరి నల్లధనం రూపంలో బందీ అయింది. అవసరమైనప్పుడు ఓట్లు కొనాలనుకున్నప్పుడు, అక్రమ ఆస్తుల క్రయవిక్రయాలు జరిగినప్పుడు ఆ నల్లధనం గుట్టలు బయటపడి, సామాన్యుల చేతుల్లో నాట్యం చేస్తాయి. ఓట్లు రాల్చుతాయని అనాదిగా చూస్తున్నాం. వింటున్నాం. రూ.2000 నోట్ల చెలామణి 08 నవంబర్ 2016న (ఆర్‌బిఐ చట్టం సెక్షన్ 24(1), 1934కు అనుగుణంగా) ప్రవేశపెట్టినప్పుడే దీనికి అర్థాయువే ఉందంటూ నిపుణులు భవిష్యవాణి చెప్పడం చూశాం. మే 19, 2023న భారత రిజర్వుబ్యాంకు రూ. 2000 నోట్లను 'క్లీన్ నోట్ పాలసీ' పేరున ఉపసంహరిస్తున్నామని 30 సెప్టెంబరు 2023 నాటికి (గరిష్టంగా 20,000వరకు) వాటిని మార్చుకోవాలని లేదా తమతమ అకౌంట్లలో వేసుకోవాలని, బ్యాంకులు రూ.2000 నోట్లను ఎవ్వరికీ ఇవ్వకూడదని పలు మార్గదర్శకాలను విడుదల చేయడం తాజా వార్తలుగా వింటున్నాం. నవంబరు 2016లో ప్రకటించిన డీమానిటైజేషన్‌లో భాగంగా చెలామణిలో ఉన్న రూ.500 రూ.1000 నోట్లను రద్దు చేయడం అందరూ నానాతంటాలు పడడం, బ్యాంకులు ముందు చాంతాడంత క్యూలు కట్టడం అనుభవించాం. ఈ సందర్భంగా మార్కెట్లో నగదు నిల్వలు, సర్కులేషన్ యధావిధిగా కొనసాగడానికి రూ.2000 నోట్లను ఆర్‌బిఐ ప్రవేశపెట్టడం జరిగింది. మార్చి 2017కు పూర్వమే 89 శాతం రూ.2000 నోట్లను ముద్రించి ప్రవేశపెట్టడం, 2018-19 తరువాత ముద్రణ ఆపివేయడం జరిగిందని తెలుస్తున్నది. రూ.2000 నోట్ల జీవిత కాలం 4-5 ఏళ్లు మాత్రమే ఉందంటూ నేడు 'క్లీన్ నోట్ పాలసీ' లో భాగంగా ఉపసంహరిస్తున్నామని ఆర్‌బిఐ వివరించింది. ఆర్‌బిఐ చెలామణిలోకి తెచ్చిన కరెన్సీ నోట్లలో రూ.2,5,10,20, 50,100,200,500, 2000 ఉండగా నాణాల రూపంలో 50పైసలు రూ.1-,2-,5-,10-,20-కరెన్సీ చెలామణి అవుతున్నది. 2022 మార్చి నాటికి రూ.2000 నోట్ల సంఖ్య 21,240 లక్షలు (విలువ రూ. 4,28,394 కోట్లు) రూ. 500



నోట్ల సంఖ్య 4,55,468 లక్షలు (విలువ రూ. 22,77,340 కోట్లు) రూ.200 నోట్ల ఖ్య 60,441 లక్షలు (విలువ రూ. 1,20,881కోట్లు) రూ. 100 నోట్ల సంఖ్య 1,81,420 లక్షలు (విలువ రూ.1,81,421 కోట్లు) రూ.50 నోట్ల ఖ్య 87,141 లక్షలు( విలువ రూ.43,571 కోట్లు) రూ.20 నోట్ల సంఖ్య 1,10,129 లక్షలు (విలువ రూ.22,026 కోట్లు) రూ.10 నోట్ల సంఖ్య 2,78,046 లక్షలు (విలువ రూ.27,805 కోట్లు)గా చెలామణిలో ఉన్నాయని ఆర్‌బిఐ తెలిపింది. మార్చి 2022లో మొత్తం చెలామణిలో ఉన్న అన్ని కరెన్సీ నోట్ల సంఖ్యలో రూ. 2000 నోట్ల సంఖ్య 1.6 శాతం మాత్రమే అని తెలుస్తున్నది. మార్చి 2022 నాటికి మొత్తం కరెన్సీలో 34.9 శాతం, రూ. 500 నోట్లు, 21.3 శాతం రూ.10 నోట్లు చెలామణిలో ఉన్నాయి. ప్రస్తుతం రూ. 3.6 లక్షల కోట్ల విలువైన రూ.2000 కరెన్సీ నోట్లు చెలామణిలో ఉన్నాయి. సామాన్యుల వద్ద రూ. 2000 నోట్లు అందుబాటులో లేవు. లేదా ఒకవేళ ఉన్నా చాలా తక్కువగా ఉన్నాయి. వీటిని సామాన్య జనం మార్చుకోవడానికి పెద్ద అవరోధాలు ఏమీ ఉండవు. డిజిటల్ చెల్లింపులు పెరగడంతో నోట్ల వాడకం కూడా క్రమంగా తగ్గిపోవడం చూస్తున్నాం. రూ.2000 నోట్లను ఉపసంహరించడంతో డిజిటల్ చెల్లింపులు పెరుగుతాయని రూ.500 నోట్ల చెలామణి విపరీతంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. 2016లో ప్రకటించిన 500-1000 నోట్ల రద్దుతో ఒకేసారి 86 శాతం దేశ కరెన్సీని ప్రజానీకం మార్చుకోవలసి వచ్చింది. నేడు రూ.2000 నోట్లను వెనక్కి తీసుకోవడంతో సామాన్యులు బులియన్ మార్కెట్, వ్యాపార వర్గాలపై పెద్దగా ప్రభావం ఏమీ పడకపోవచ్చునని వింటున్నాం. మొత్తం కరెన్సీలో రూ.2000 నోట్ల చెలామణి మార్చి 2020లో 22.6 శాతం, మార్చి 2021లో 17.3 శాతం, మార్చి 2022లో 13.8 శాతం, మార్చి 2023 నాటికి 10.8 శాతం కరెన్సీ మాత్రమే అని విశ్లేషించారు. రూ.2000 నోట్లను వెనక్కి తీసుకోవడంతో అక్రమార్కులు, కుబేరులు, అక్రమ రాజకీయ వ్యవస్థలకు చెమటల వరదలు పారుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మార్చడానికి రూ.2000 నోట్లు వారధిగా మారాయి. ఓట్లను నోట్లతో కొనడానికి రూ.2000 నోట్లు బాగా ఉపయోగపడ్డాయి. ముందు ముందు ఉపయోగపడతాయి. చీకటి గదుల్లో బందీలైన రూ.2000 నోట్ల కట్టలు నేడు యజమానులను చూసి పరిహాసంగా నవ్వుతున్నాయి. ఓటు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నది. పనిలో పనిగా రూ.500 నోట్లను కూడా ఉపసంహరించాలనే గళాలు పెరుగుతున్నాయి.నల్లధనం తెల్లబోతున్నది. ఈ రూ.2000 నోటు వెనక్కి తీసుకోవడానికి అసలైన ఉద్దేశం 'క్లీన్ నోట్ పాలసీ' కాకపోవచ్చని 'క్లీన్ బ్లాక్ మనీ పాలసీ' కావచ్చని వింటున్నాం.ఎవరు ఓడినా, ఎవరు గెలిచినా ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని కోరుకుందాం.నోటుకు నినాదానికి పాతరేద్దాం. అంతరిస్తున్న 2000నోటుకు నల్లధనానికి వీడ్కోలుపలుకుదాం. ●

# టీడీపీ ఆధ్వర్యంలో మహానాడు పోస్టర్ విడుదల

ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు





7లో

# ఏయూలో డిజిటల్ పాపులేషన్ క్లాక్‌పై అవగాహన

మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ ఎస్ఆర్ మీనా



7లో

# ఢిల్లీ విమానాశ్రయంలో సీఎం జగన్‌కు స్వాగతం పలికిన ఎంపీ విజయసాయిరెడ్డి, ఆ పార్టీ ఎంపీలు





**విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త**

ఈనెల 28న ఢిల్లీలో నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఢిల్లీ విమానాశ్రయంలో సహచర ఎంపీలతో కలిసి రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో లోక్‌సభ ఫ్లోర్ లీడర్ మిధున్‌రెడ్డి, ఇతర ఎంపీలు ఉన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి సీఎం జగన్ పెద్దకొడుకే...

కె.జె. పురం గ్రామస్తులు





**విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త**

మాడుగుల మండలంలోని కస్సా జగన్నాధపురం (సచివాలయం2) గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయితీ రాజ్ మంత్రి రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడుకు గ్రామస్తులు పూలవర్షాలతో ఘనస్వాగతం పలికారు. తొలుత వారిని దర్శించుకున్నారు. అనంతరం భారతరత్న బిఆర్ అంబేద్కర్ దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి స్థానిక నాయకులతో కలిసి నివాలర్పించారు. అనంతరం సచివాలయం ప్రారంభించారు. గ్రామప్రజలకు సుపరిపాలన దిశగా 40 లక్షల రూపాయలతో నిరి ్మంచిన గ్రామ సచివాలయం భవనాన్ని స్థల దాతలు మద్దాల రమణ, విజయ దంపతుల చేత మంత్రి ప్రారంభం చేయించారు.

**ఇంటింటికి కొళాయిలు**

గ్రామంలోని 1,550 గృహాలకు మంచినీటి అందించేందుకు ప్రణాళికకుల సిద్ధం చేశామని, 3 కోట్ల రూపాయలను మంజూరు చేశామని తెలిపారు. అదనపు నీటి అవసరాల కోసం 40 వేల లీటర్ల మంచినీటి ట్యాంక్ నిర్మాణం చేయనున్నారని ప్రభుత్వం వినియోగంలో ఉన్న ట్యాంక్ మరమ్మత్తులు చేపడుతున్నామని సంబంధిత అధికారులు తెలిపారు.

**నాడు-నేడు కార్యక్రమం**

మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో 17.75 లక్షల రూపాయలతో చేపట్టిన ఆధునికీరణ నిర్మాణ పనులు శిలాఫలకాన్ని డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఆరా తీశారు. కేంద్రంలో అదనంగా మరో ఫ్యాన్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులకు సూచన చేశారు. అనంతరం చిన్నారులకు తినుబండారాలను పంపిణీ చేశారు. ఆర్థిక సహకారం పలువురు వృద్ధులు వికలాంగుల దీన స్థితిని చూచి చాలించిన మంత్రి వారికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపిపి జెడ్పిటీసీ, ఎంపిడిఓ మండల గ్రామస్థాయి అధికారులు, నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మిని ఫిష్ ఆంధ్ర-డ్రై ఫిష్ సెంటర్‌ను ప్రారంభించిన మత్స్యకార శాఖ మంత్రి



**భీమిలి, మే 26, ప్రభాతవార్త**


చేపల తిమ్మాపురంలో విశాఖపట్నం టౌన్ ఫిషర్ ఉమెన్ డ్రైఫిస్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వారి సౌజన్యంతో మత్స్యకార మహిళల చేపలు కళ్లాలకు 1కోటి 50 లక్షలు రూ.మత్స్యశాఖ నిధులతో ఏర్పాటు చేసిన మౌళిక వసతుల భవనంను రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. మంత్రి సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధచూపడం మా అదృష్టం ఇదే సామాజిక వర్గానికి చెందిన నన్ను రెండుమార్లు మంత్రి పదవి ఇచ్చారని మా సామాజిక వర్గంలో చాలామంది పేదవారు ఉన్నారని వారి సమస్యలు ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టిన వెంటనే స్పందించి మాకంటూ ప్రత్యేకంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నదే అని వివక్ష చూపకుండా పైపా కూడా లంచం లేకుండా అవినీతి రహిత పాలన అందిస్తున్న జగనన్న పాలనలో నేను ఒకడినికావడంతో పాటు నా చేతుల మీదుగా శుక్రవారం ఈ భవనం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మేమంతా జగనన్న వెంటే ఉండి రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం స్థాపనకు కృషిచేస్తానని అలాగే భీమిలి నియోజకవర్గంలో ఫిషింగ్‌మినీ జెట్టి తేవడంలో అవంతి పట్టువదలని విక్రమార్కుడు సాధించారని అది నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అవంతి శ్రీనివాసరావును బాధ్యతతో పనిచేసి గెలిపించాలని మాట్లాడారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ మిగతా 7లో



# 64 మండలాల్లో వడగాల్పులు, 130 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం

## ఏపీ విపత్తుల నిర్వహాణ సంస్థ వెల్లడి

**విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త**



84 మండలాల్లో విడగాల్పులు, ఎల్లుండి 130 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం వుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన చోట్ల కూడా ఎండ ప్రభావం చూపే అవకాశం వుందన్నారు. మిగిలిన చట్లో కూడా ఎండ ప్రభావం చూపే అవకాశం వుంది ప్రజలు ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి, వృద్ధులు గర్భిణీలు బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రయాణాల్లో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డా. బి ఆర్ అంబేద్కర్ మేనేజింగ్ డైరెక్టర్ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నేడు వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు అనకాపల్లి 1, బాపట్ల 6, తూర్పుగోదావరి 5, ఏలూరు 4, గుంటూరు 17 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. కాకినాడ 11, కోనసీమ 1, కృష్ణా 13, ఎన్టీఆర్ 15, పల్నాడు జిల్లాలోని 11 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం వుందన్నారు. శుక్రవారం అల్లూరి, కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలోని కొన్న ప్రాంతాల్లో 42నుంచి 44సెంటీ గ్రేడు వరకు ఉష్ణోగ్రతలు నమోదుయ్యే అవకాశం వుంది. విశాఖ కర్నూలు, నంద్యాల, అనంతపురం శ్రీ సత్య సాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలలోని కొన్న ప్రాంతాలలో 36నుంచి 40 సెంటీగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం వుందని తెలిపారు. తిరుపతిజిల్లా గూడూరులో 44.4సెంటీగ్రేడ్ ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలో 44.3 సెంటీగ్రేడ్ నమోదు అయ్యే అవకాశం వుందని మేనేజింగ్ డైరెక్టర్ విపత్తుల నిర్వహణ సంస్థ డా.బి ఆర్ అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలపై దృష్టి సారించండి

- సుప్రా వెహికల్‌తో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలను చేపట్టండి - టూ టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన సీపీ త్రివిక్రమ వర్మ - రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పోలీసుల పనితీరును ప్రశంసించిన కలెక్టర్ మల్లికార్జున





7లో

# చెరువుల యాజమాన్యం నిర్లక్ష్యం

- 5 లక్షలు ప్రభుత్వ ధనం వృధా - గ్రామస్థుల ప్రాణాలతో చెరువుల యాజమాన్యం చెలగాటం
- పర్మిషన్‌లేని చెరువులు - పట్టించుకోని ఫిషరీస్ అధికారులు





**పాయకరావుపేట, మే 26 ప్రభాతవార్త**

అసలు పర్మిషన్‌లేని రొయ్యల చెరువులు మండలంలో ఎలాసాగుచేస్తున్నారో అర్థంకాని సమస్యగా మారింది. ఈ చెరువుల వల్ల ఎవరికీనష్టం లేకపోతే పెద్దగా ఎవరూ పట్టించుకోరు. ఈ చెరువుల వల్ల అనేకగ్రామాలు ఉప్పునీటిమయం అవుతున్నాయి. దీనివల్ల గ్రామంలో తాగునీటి సమస్యతో పాటు అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఇలాంటి ప్రధాన సమస్య ఉన్న రొయ్యల చెరువులకు పర్మిషన్‌లేకుండా దర్జాగా ఎలాసాగుచేస్తున్నారు. ఈ చెరువుల సాగుకు పిషరీఎస్ అధికారులు పూర్తిస్థాయిలో లంచాలు దిగమ్రింగి అసలు పట్టించుకోవడంలేదు. చెరువుల వల్ల గ్రామస్థులు ఏదైనా సమస్యవచ్చినప్పుడు మాత్రం ఈ చెరువుకు తాము పర్మిషన్‌లు ఇవ్వలేదని నోటీసులు జారీ చేస్తామని చెప్పి కుంటిసాకులతో పిషరీస్ తదితర అధికారులు తప్పించుకుంటున్నారు. చెరువులు సాగుచేసే వ్యక్తులు కోట్లకు పడగలెత్తిన వారు కావడంతో ఒకపక్క అధికారులకు లంచాలు మరోప్రక్క రాజకీయ రికమండేషన్‌లతో తమ మిగతా 7లో

## పంచాయితీలో అభివృద్ధిపై కార్యదర్శికి బాధ్యత ఉండాలి-డిపిఓ

మాకవరపాలెం మే 26 ప్రభాతవార్త



పంచాయితీ పరిదిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కార్యదర్శికి భాధ్యత ఉండాలని జిల్లా పంచాయితీ అధికారి శిరీషారాణి అగ్రహం వ్యక్తపరిచారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని కొండల అగ్రహారంలో జరుగుతున్న పలు అభివృద్ది పనులను డిపిఓ పర్యవేక్షించారు.కొండల అగ్రహారంలో ఉన్న సంపదకేంద్రాన్ని పరిశీలించి, అనంతరం యర్రచెరువు (యర్రన్నచెరువు)గట్టును అమె పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అభివృద్ది చేసిన యర్రచెరువు వివరాలు డిడిఓ అడిగినప్పుడు పంచాయితీ కార్యదర్శి నుంచి సరియైన సమాదానం లేవపోడవపట్ల డిపిఓ అగ్రహం వ్యక్తపరిచారు. పంచాయితీ పరిదిలో జరుగుతున్న అభివృద్ది తదితర పనులు వివరాలు చెప్పలేని స్థితిలో ఉన్నారంటే కార్యదర్శి పనితీరు అర్ధమౌతుందన్నారు. మరోసారి ఇటువంటి సందర్భం పునావృతం కాకూడదని కార్యదర్శి హైమాను డిపిఓ హెచ్చరించారు. యర్రన్న చెరువులో తొలగించిన తుప్పలు వెంటనే అక్కడ నుంచి తొలగించాలని కార్యదర్శిని అదేశించారు. ఈసందర్భంగా డిపిఓ శిరీషారాణి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఇంటిపన్నులు వస్లూలు వేగవంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఇంతవరకూ 82శాతం ఇంటి పన్నులు వసూలు చేసినట్లు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా లే-ఔటుల్లో యదేచ్ఛగా జరుతున్న నిర్మాణాలు విషయమై ప్రస్తావించగా అటువంటి వాటి వెంటనే గుర్తించి చర్యలు చేపతామని తెలిపారు. ప్రక్కనే ఉన ్న నర్సీపట్నం డిఎల్‌పి మూర్తిని అమె అదేశిస్తూ ఎటువంటి అనుమతులు లేకుంగా జరుగుతున్న నిర్మాణాలు గుర్తించి అటువంటి వారిపై నోటీసులు ఇవ్వాలని అదేశించారు. కార్యక్రమంలో డిఎల్‌పిఓ మూర్తి పంచాయితీ కార్యదర్శి హైమా కొండలఅగ్రహారం గ్రామాభివృద్ది కమిటి చైర్మన్ పోలిరెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడంతో వాలంటీర్ల పనితీరు భేష్

మాకవరపాలెం మే 26 ప్రభాతవార్త



అర్హులైన ప్రతీ అబ్ధిదారునికి పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేప-పథకాలు అందించడంలో గ్రామవాలంటీర్ల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని కొండలఅగ్రహారంలో సచివాలయ పరిదిలో వాలంటీర్లుకు వందనం అనే కార్యక్రమం చేపట్టారు. స్థానిక సర్పంచ్ పోలిరెడ్డి అచ్చియ్యమ్మ అధ్యక్షతన మండల సచివాలయాల కో-ఆర్డినేటర్ చిటికిలవెంకట రమణ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే గణేష్ గ్రామవాలంటీర్లను ఈసందర్భంగా ప్రశంసాపత్రం అందజేసి శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతీ ఇంటికి సంక్షేపథకాలు అత్యంత పారదర్శింకంగా వాలంటీర్లు సహాయంతో అందజేయడం



జరుగుతుందన్నారు. ప్రతీ పేదవాడిక నేరుగా సంక్షేపథకాలు అందజేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పల్లెలను పేదవారిని ఏనాడు పట్టించుకోలేని ప్రతిపక్షం జగనన్న అందజేస్తున్న సంక్షేపథకాలు ఓర్వలేని స్థితిలో ప్రక్షం కుంటుచాకులు చెప్పడం ప్రారంభించిందన్నారు.జగనన్న పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని దీనికి నిదర్శనం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి గ్రామాల్లో తిరుగుతుంటే ప్రజలను విశేషమైన స్పందన వస్తుందని ఎమ్మెల్యే గణేష్ అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటిసి సభ్యులు పెట్లసత్యవేణి ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు కొండల అగ్రహారం గ్రామాభివృద్ది కమిటి చైర్మన్ పోలిరెడ్డి రమణ వైసిపి సీనియర్ నాయకులు పెట్ల బద్రాచలం మూకల బాలకృష్ణ మండల వైసిపి యూత్ అధ్యక్షులు పిల్లా శ్రీను వైసిపినాయకులుకన్నూరినాయుడు(బంకునాయుడు)కృష్ణంరాజు అడిగర్లశ్రీనివాసరావు ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ తహాశీల్థార్ ప్రసాద్‌రావు పంచాయితీ కార్యదర్శి హైమా సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శకపురుషుడు పుస్తకంలో లక్ష్మినాయుడి అక్షరం

పెందుర్తి, మే 26, ప్రభాతవార్త



డాక్టర్ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా ఎన్టీఆర్ కళాపరిషత్ ఒంగోలు వారు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ సంపాదకత్వంలో ఎన్టీఆర్ శత జయంతి వేళ -శత కవితా హేళ అనే శీర్షికతో తీసుకువచ్చిన కవితా సంకలనంలో సింహచలానికి చెందిన లోగిశ లక్ష్మినాయుడు రాసిన కవిత చోటు చేసుకు ంది. ఈ సందర్భంగా 27-5-2023 జరిగే పుస్తక ఆవిష్కరణ భాగంగా ఆ సభలో సన్మానానికి రమ్మని లోగిశ లక్ష్మినాయుడుకి ఆహ్వానం అందింది. అంత మమనుభావుడి మీద వస్తున్న కవితా సంకలనంలో తన అక్షరాలు చోటు చేసుకోవడం పూర్వ జన్మ సుకృతం అని ఈ అవకాశం ఇచ్చిన ఎన్టీఆర్ కళా పరిషత్ సంపాదకత్వానికి లోగిశ లక్ష్మినాయుడు తన మృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## స్పేసెస్ డిగ్రీ కాలేజీలో ఎంఎస్ఎన్ ల్యాబ్స్


### క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్

పాయకరావుపేట రూరల్, మే 26 ప్రభాతవార్త

పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుభందసంస్థ స్పేసెస్‌డిగ్రీకాలేజీనందు ఈనెల 31వతేదీన ఎంఎస్ఎన్ ల్యాబ్స్ హైదరాబాద్ వారిచే క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ శ్రీప్రకాష్ విద్యాసౌదం నందు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కొసిరెడ్డి వీర్రాజు శుక్రవారం తెలియచేసారు. 2021-22-23 విద్యాసంవత్సరాలలో డిగ్రీ, బిఎస్సీ పూర్తిచేసిన కెమిస్ట్రీఒకసబ్జక్టుగా ఉన్నవారు అర్హులుగా తెలిపారు. ఆసక్తిగల విద్యార్ధులు తమబయోడేటా సర్టిఫికెట్ జెరాక్సుకాఫీలతో హాజరుకాగలరని తెలిపారు. ఎంపికప్రక్రియలో భాగంగా ముందుగా వ్రాతపరీక్ష తదుపరి ఇంటర్వ్యూ ఉంటుందని ఈసందర్భంగా తెలియచేసారు.

## బోర్నగూడెంలో రూ.17 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న తాగునీటి పథకానికి శంకుస్థాపన

రాజవొమ్మంగి, మే 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ బోర్నగూడెం గ్రామంలో రూ.17 లక్షలు సిసిడిపి నిధులుతో ఆర్‌డబ్ల్యుయస్ శాఖ పర్యవేక్షణలో నిర్మిస్తున్న నూతన త్రాగునీటి పథక నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. 20 వేల లీటర్లు నీటి నిల్వ సామర్థ్యం గల ఈ తాగునీటి పథకం వలన నిత్యావసరాలకు నీటి సమస్య ఉండదని వైకాపా కన్వీనర్, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. ఇప్పటికే తాగునీటి కొళాయిలను జలజీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, మండల వైకాపా నాయకులు సింగిరెడ్డి రవి, అంకం రవికుమార్, తోలాటి దుర్గాప్రసాద్, అడ్డాల రాంబాబు, మోటుకూరి సత్తిబాబు, దాసరి ఏసుబాబు, నీతిపూడి గణేష్, ఆర్‌డబ్ల్యుయస్ జెఇ నారాయణరావు, వలంటీర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఆసుపత్రులకు అనుమతులు తప్పని సరి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

పి ఎం పాలెం, మే 26, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ విశాఖపట్నం పట్టణ, గ్రామీణ ప్రాంతాలనందు నడుపబడుచున్న ఆసుపత్రులు, క్లినిక్సు, ల్యాబ్‌లు, ఫ్రిజియోథెరపి కేంద్రములు, డింటల్ క్లినిక్స్, స్కానింగ్ కేంద్రములు, ఫెర్టిలిటీ కేంద్రములు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2002/2007 ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం (ఆన్లైన్) నందు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రే షన్ లేని ఆసుపత్రులు, క్లినిక్సు, ల్యాబ్‌లు, స్కానింగ్ కేంద్రములు, ఫెర్టిలిటీ కేంద్రములు మొదలగు వాటీపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2002/2007 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోనబడునని కనుక రిజిస్ట్రేషన్ లేని వారందరు వెంటనే ఆసుపత్రులు, క్లినిక్సు, ల్యాబ్ ల వాళ్ళందరూ ఆన్లైన్‌లో హెచ్‌టిటిపిఎస్://క్లినికల్ఎస్టాక్ట్.ఏపి.జిఓవి.ఇన్/ స్కానింగ్ కేంద్రములు కొరకు ఆన్లైన్‌లో హెచ్‌టిటిపిఎస్://పిఇపిఎన్‌డిటి.ఏపి.జిఓవి.ఇన్/ రిజిస్టర్ చేసుకోవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ లేని ఆసుపత్రులు/ నర్సింగ్ హోమ్స్ ఆన్లైన్ లో తేది. 10.06.2023 లోగా నమోదు చేసుకొనవలాలని, రిజిస్ట్రేషన్ లేని ఆసుపత్రులు/ నర్సింగ్ హోమ్స్ మీద చట్ట రీత్యాక్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2002/ 2007 ప్రకారం చర్య తీసుకొనబడునని, ఆసుపత్రులు/ నర్సింగ్ హోమ్స్ నందు అసాంఘిక కార్యకలాపాలు గాని, మానవ అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు గాని, అనుమతులు లేకుండా జరిపిన యెడల ఆ ఆసుపత్రులను వెంటనే సీజ్ చేయబడునని ఆయన అన్నారు.

## చిరువ్యాపారుల బతుకులు నేలమట్టం

**ఆక్రమణలు తొలగింపుతో రోడ్డున పడ్డచిరువ్యాపారులు - ఎక్కడకి పోవాలో తెలియక అయోమయంలో చిరువ్యాపారులు**

**పాడేరులో కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపులు**



పాడేరు, మే 26,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో పాడేరు పట్టణంలో ఆక్రమణలకు గురైన డ్రైనేజీలపై నిర్మించిన షెడ్‌లను, దుకాణాలను, కాయగూరలు దుకాణాలను, బడ్డీలను తొలగిస్తారని ఊహించిన చిరు వ్యాపారులు వారి వారి వ్యాపార దుకాణాలను పూర్తిగా తొలగించడంతో షాక్ గురై ఏం చేయాలో ఎక్కడికి వెళ్లి జీవినం సాగించాలో తెలియక దిక్కు తోచని పరిస్థితుల్లో పట్టణంలో ఉన్న చిరు వ్యాపారులు లబోదిబోమంటున్నారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ట్రాఫిక్ సమస్యను పరిష్కారించాలని, అలాగే డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారులు ట్రాఫిక్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఒక ప్రభుత్వ ఉద్యోగి వందేమాతరం శ్రీను ఉన్నతధికారులకు, పోలీస్ అధికారులకు, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి, పంచాయితీ అధికారులకు ఫిర్యాధులు చేస్తూ వచ్చిన విషయం విధితమే.అయితే జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు సైతం శ్రీను ట్రాఫిక్ సమస్యపై,డ్రేనేజీలు ఆక్రమణపై ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ స్పందించి ఆక్రమణలను తొలగించాలని సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో గురువారం నుంచి పాడేరు పట్టణంలో ఆక్రమణలు తొలగించే పనిలో పడ్డారు. పంచాయితీకి చెందిన మినీ జెసిబి తో పాటు పెద్ద జెసిబిలతో యుద్ద ప్రాతిపధికన ఆక్రమణలు తొలగించే పనిలో నిమగ్నమై ఉన్నారు.పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐలక్ష్మణరావు పోలీస్ సిబ్బందితో పాటు ఆర్‌అండ్‌బి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పాడేరు పంచాయితీ,సచివాలయ వాలంటీర్లుతో ఆక్రమణలు తొలిగిస్తున్నారు. పాడేరు అంబేద్కర్ జంక్షన్ నుంచి కాంప్లెక్సు రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులను, బడ్డీలను, కారయగూరలు దుకాణాలను, నెట్ షాపులను, టీ, టిఫిన్ హోటళ్లను, పండ్ల దుకాణాలను తొలగించారు. రోడ్డు కు సమీపంలో ఉన్న దుకానాలను, బడ్టీలను సకం వరకే తొలగిస్తారనుకున్న వ్యాపారులు మూడు జెసిబిలతో యుద్ద ప్రాతిపధికన తొలగించడంతో పాడేరు ఆర్టీసి కాంప్లెక్సు రోడ్డు ఇరువైపులా ఉన్న వాటిని తొలగించడంతో వ్యాపారులు లబోధిబో మంటూ దుకాణాలు, షాపులు, బడ్డీల్లో ఉన్న వస్తువులను బయటకు తీసారు. అలాగే చిరు వ్యాపారులు వారివారి కొంత మంది వారివారి బడ్డీలను నష్టపోతకుండా జెసిబిలతో వాటిని భద్రంగా తొలగించి వేరే ప్రదేశంలోకి తీసుకుని వెళ్లి భద్రపరుచుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఆయా ప్రదేశాల్లో బడ్డీలు, దుకాణాలు, షాపులు నిర్మించుకుని వాటిని అభివృద్ది చేసుకుంటూ వ్యాపారాలు చేస్తూ వారి వారి కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారుల్లో ఆక్రమణలు తొలగింపు పెద్ద షాక్‌కు గురయ్యారు. చూస్తూ ఉండగానే జెసిబితో దుకాణాలు, బడ్డీలు,షెడ్‌లు తొలగిస్తూ ఉండటంతో పూట గడవని వ్యాపారులు గుండే రోధిస్తూ బాధపడుతూ కూలగొడుతున్న సమయంలో చిరు వ్యాపారులు ఆవేధన అంతా ఇంతా కాదు.వారు జీవిస్తున్న ప్రదేశం అంతా తొలగించడంతో నేలమట్టం అయిన వాటిని చూస్తూ వ్యాపారులు కుంగిపోయారు. సుమారు ఆరు వందలకు పైగా పాడేరు పట్టణంలో ఆక్రమణలు తొలగింపుతో రోడ్డున పడ్డారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఉన్నతధికారులు చేస్తున్న ఆక్రమణలు తొలగింపు చర్యలు చేపట్టినా వ్యాపారులను పూర్తి గా నిరాశ్రయులను చేయడం మాత్రం అన్యాయం మంటూ ముందుగా వారికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి తొలగింపులు చేపడితే బాగుండేదని ప్రజలు, చిరు వ్యాపారులు అధికారులు తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో రెండు రోజులుగా అంబేద్కర్ జంక్షన్ నుంచి సినిమాహాలు, కాంప్లెక్సు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించారు. దీంతో ఎంతో కళకళాడుతూ ఉండే కాంప్లెక్సు రోడ్డు శిధిలాలతో దర్శనం ఇవ్వడంతో ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఆక్రమణలు తొలగింపుతో ప్రస్తుతం ఆర్టీసి కాంప్లెక్సు రోడ్డు రూపురేఖలు మారిపోయాయి. ప్రత్యామ్నాయం లేక చిరు వ్యాపారులు, వ్యాపారులు రోడ్డున పడ్డారు. అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.





## విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి వేసవి శిక్షణ శిబిరాలు దోహదపడతాయి

మాధవధార మే 26, ప్రభాతవార్త



మహావిశాఖ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల శారీరక,మానసిక ఆరోగ్యానికి దోహదపడే విధంగా వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా 49వ వార్డులో నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల, కే.కాలనీ యందు శిబిరం నిర్వహణను పరిశీలన నిమిత్తం వార్డు స్పెషలాఫీసర్ గారైన రవణమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిక్షణా శిబిరంలో నిర్వహిస్తున్న బాక్సింగ్, వాలీబాల్, క్యారమ్స్ ఆటలలో పాల్గొన్న విదార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శిక్షణ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత ప్రతిరోజు ఇస్తున్న డైట్ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు సక్రమంగా అందుతున్నది లేనిదే తెలుసుకొని, స్వయంగా శుక్రవారం విద్యార్థులకు డైట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ స్వరూప రాణి నిర్వహణలో జరుగుతున్నది. కార్యక్రమానికి సహాయకులుగా వార్డ్ ఎమినిటీస్ సెక్రటరీ, హెల్త్ సెక్రటరీ, (ఎస్ఎఎపి) సాపు కోచ్‌లు కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహణకు సహకరించడం జరుగుతోంది. విద్యార్థులతో ఉన్న అనుబంధంతో శుక్రవారం శిక్షణ శిబిరంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు ఏఎస్ నాయుడు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉదయాన్నే విద్యార్థులు ఆట స్థలానికి (గ్రౌండ్‌కి) రావడం ద్వారా వారికి కలిగే ప్రయోజనాల్లో శారీరక వ్యాయామం, మానసిక ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు, గెలుపు ఓటముల మధ్య వ్యత్యాసం, పట్టుదల, తోటి మిత్రులతో పరస్పర సహకారం, మొదలగు అనేక విషయాలు ఆటస్థలం (గ్రౌండ్) నేర్పుతుందని అవకాశాన్ని జీవీఎంసీ కమిషనర్ కలిగించడం చాలా హర్షణీయమని, అటువంటి మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమమైన క్రీడాకారులుగా తద్వారా మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.



### వేంపాడులో ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వహణ

నక్కపల్లి మే 26,ప్రభాతవార్త

**నక్కపల్లి మండలం వేంపాడు గ్రామంలో ఎంపీడీవో డి.సీతారామరాజు సూచనలు మేరకు ప్రత్యేక ఆధార్ క్యాంప్‌ను పంచాయితీ కార్యదర్శి మజ్జి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం మహిళా పోలీసు ఆకేటి పార్వతీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బి.ప్రశాంతి ఉన్నారు.**

## బ్యాంకు లింకేజిని సద్వినియోగం చేసుకోవాలి

**రూ. 1 కోటి 25 లక్షల బ్యాంకు లింకేజి పంపిణీ: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**


పాడేరు మే 26, ప్రభాతవార్త



ఎస్ హెచ్ జి మహిళలు బా ్యంకు లింకేజీని సద్వినియోగం చేసుకుని ఆర్థిక సాధికారిత సాధించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పాడేరు మండలానికి చెందిన 54 స్వయం సహాయక సంఘాలకు యూనియన్ బ్యాంకు అందించిన బ్యాంకు లింకేజిని సంఘాల సభ్యులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీతో ఏ వ్యాపారలు చేస్తారని అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు లింకేజిని వ్యాపారాలకు వినియోగించుకుని సకాలంలో తిరిగి బ్యాంకులకు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి వి. మురళి, లీడ్ బ్యాంకు మేనేజర్ రవి కిరణ్, ఎపి ఎంలు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐరిష్ కెమెరాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

పాడేరు మే 26, ప్రభాతవార్త



మొబైల్ డిస్పెన్సింగ్ యూరిట్లకు ఐరిష్ కెమెరాలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు శుక్రవారం స్పందన అనంతరం ఆపరేటర్లకు పంపిణీ చేసారు. బయోమెట్రిక్ పడని లబ్ధిదారుకు ఐరిష్ నమోదు చేసి నిత్యావసర సరుకులు ఇంటింటికి పంపిణీ చేయాలన్నారు. జిల్లా లో 221 ఎండియులకు ఐరిష్ కెమెరాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. శివ ప్రసాద్, పౌర సరఫరాల డిప్యూటీ తాహశీల్దార్ ఓ.ప్రశాంత్, ఎం డి యు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంటాను కలిసిన టిడిపి నాయకులు

పాయకరావుపేట, మే 26 ప్రభాతవార్త



మాజీమంత్రి విశాఖ నార్త్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును టిడిపి మాజీ మండల పార్టీఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు, అనకాపల్లిజిల్లా భవననిర్మాణ కార్మికసంక్షేమసంఘం ఉపాధ్యక్షులు ఆ సంఘం రాష్ట్రకమిటీ సభ్యులు మజ్జూరినారాయణరావు, టిడిపి సీనియర్ నాయకులు కలిగట్లశ్రీను, గొల్లపల్లినాగు, సుంకరసూరిబాబు తదితరులు గంటాను కలిసి పుష్పగుచ్ఛం చేతికిఇచ్చి శాలువా కప్పారు. రాజమండ్రిలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు సభకు వెళుతున్న గంటాను మార్గమధ్యం పాయకరావుపేట వైజంక్షన్‌వద్ద వీరంతా కలిసారు. గంటాను కలిసిన వారిలో ముత్తిజగదీష్, సఖిలేటినాగేశ్వరరావు, శ్రీను, కోడూరినూకరాజు, గంటాధామస్. అప్పారావు, భద్రం, చొక్కాశ్రీను, శివాజీ తదితరులు ఉన్నారు.

## రాత్రికి రాత్రే ప్రత్యేక రహదారి ఏర్పాటు

**ప్రమాదకర వంతెనపై రాకపోకలు నిలుపుదలకు పోలీసుల చర్యలు**



రాజవొమ్మంగి, మే 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో బ్రిటిష్ కాలంలో నిర్మించిన వంతెన గోడలు గురువారం సాయంత్రం పడిపోవడంతో అల్లూరి.. కాకినాడ జిల్లా మద్య భారీ వాహన రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. రాత్రి రాత్రే వంతెన కింద ప్రాంతంలో చెర్వు మద్యలో భారీగా మట్టిరహదారిని 516 ఈ కాంట్రాక్టరు ఆద్వర్యంలో నిర్మించడం జరిగింది. ప్రమాదకర వంతెనపై రాకపోకలు జరుగకుండా జెడ్డంగి ఎస్ఐ కె.షరీప్ ఆద్వర్యంలో వంతెనకు ఇరుపక్కల మూసివేయించడం జరిగింది. కొత్త రహదారిపై రాకపోకలు శుక్రవారం ఉదయం నుండే యధావిధిగా జరుగుతున్నాయి.



## ఐటిడిఏ స్పందనకు 85 అర్జీలు

**అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్- స్పందన ఫిర్యాదులు పరిష్కరించాల్సిన బాధ్యత జిల్లా అధికారులదే - జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్**



పాడేరు,మే 26,ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి అల్లూరిసీతారామరాజు జిల్లా నలుమూలల నుంచి 85 అర్జీలు స్వీకరించారు.స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనువాసు,జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ స్పందనలో స్వీకరించిన అర్జీల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందన్నారు.స్పందనపై నమ్మకంతో ప్రజలు అర్జీలు అందజేస్తున్నారని బాధ్యతగా వ్యవహారించి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.స్పందన అర్జీలను సంబందిత శాఖలకు పంపిస్తామని ఫిర్యాధులు చేరిన 24 గంటల్లో విచారణాధికారిని నియమించాలని కలెక్టర్ సూచించారు.విచారణాధికారి అర్జీల ఇంటికి వెళ్లి పరిష్కారం చూపించాలని కలెక్టర్ ఆదేశించారు.

**22 రోజులు ఎఫ్ ఆర్ ఎస్ ఉంటేనే జీతాలు:-**

నెలలో 22 రోజులు ముఖ హాజరు వేస్తేనే సిబ్బందికి జీతాలు చెల్లించాలని శాఖా అధికారులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.ఉద్యోగులు సమయ పాలన పాటించాలని అన్నారు.ప్రజలు ఫీడ్ బ్యాక్ ఇస్తున్నారని ఎఫ్ఆర్ఎస్ లేకుండా జీతాలు చెల్లిస్తే చర్యలు తీసుకుంటామని సంబందిత అధికారులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జెసి శివశ్రీనువాసు,డిఆర్ఓ అంబేద్కర్,ఆర్అండ్‌బి ఈఈ బాలసుందరబాబు,పిఆర్ ఈఈ టి.కొండయ్యపడాల్,జిల్లా వ్యవసాయ అధికారి నంద్,ఉద్యానవన అధికారి రమేష్‌కుమార్‌రావు,జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు,డిఎల్‌పిఓ పిఎస్ కుమార్,గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నంది పురస్కారం అందుకున్న శీలంశెట్టి విశ్వేశ్వరరావు

గాజువాక, మే26, ప్రభాతవార్త



శ్రీ త్రినయన సాంస్కృతిక కళానిలయం సాంస్కృతిక సేవా సంఘం భాగ్యనగరం శోభాకృత్ నామ సంవత్సరం ఉగాది సందర్భంగా 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం దరి పంచవటిలో నివాసముంటున్న హిందూ ధర్మ పరిరక్షణ సేవా సారధి డా.శీలం శెట్టి విశ్వేశ్వరరావుకు నంది పురస్కారం శుక్రవారం హైదరాబాద్‌లో ప్రధానం చేశారు. సంస్థ స్థాపక కార్యదర్శి ఎం.శివకుమార్, కోశాధికారి శ్రవణకుమార్‌ల చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నానని ఈ పురస్కారంతో మరింత భాధ్యత పెరిగిందని మరిన్ని సేవా కార్యక్రమాలు తమ తోటి ప్రతినిధులతో చేస్తానని విశ్వేశ్వరరావు చెప్పారు.

## ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పదవికి నాలుగేళ్లు

గాజువాక, మే26, ప్రభాతవార్త



బీసీ కార్యంప్ కార్యాలయం వద్ద రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో వైసీపీ అధికారంలోకి వచ్చి గాజువాక నియోజకవర్గ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ఎమ్మెల్యే పదవి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఇదో సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనను ఘనంగా శాలువా పూలమాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ నాలుగేళ్ల కాలంలో ఎన్నో క్లిష్టమైన, ధీర్ఘకాలికమైన సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చేసామని అలాగే ఎన్నో అభివృద్ధి కార్యక్రామలకు శ్రీకారం చుట్టామని చెప్పారు.కార్యక్రమంలో రాజన్‌రామారావు, ఉరుకూటి చందు, రోజారాణి, మస్తానప్ప, ధర్మాల శ్రీనివాస్, ఎన్నెటి రమణ, గొందేశి వెంకటరమణారెడ్డి, సంపంగి ఈశ్వరరావు, నక్క వెంకటరమణ, పిట్టారెడ్డి, వెంకటేశ్, శంకర్‌నారాయణ, మధుసూధన్‌రెడ్డి, వానపల్‌రెడ్డి, రామలక్ష్మి, జ్యోతిలక్ష్మి, శ్రీను, లోకనాధం, గణేష్, శ్రీనివాసరావు, మంగరాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అగనంపూడి ఆర్ఇసిఎస్ సెక్షన్ ఎఇతో భేటీ అయిన ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ



అగనంపూడి, మే 26, ప్రభాతవార్త

వేసవి కాలంలోస్థానిక ్రజలకు విద్యుత్ సమస్య లేకుండా అగనంపూడి ఆర్ఇసిఎస్ సెక్షన్ కార్యాలయం ఎఇతో ఎడిసి చైర్మన్ బలిరెడ్డిసత్యనారాయణ అగనంపూడి ప్రాంతంలో విద్యుత్ కోతలు ఎక్కువగా ఉన్నాయని రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాధ్ ఎమ్మెలే ్య తిప్పలనాగిరెడ్డికి విన్నవించుకోగా వారి ఒత్తిడి మేరకు 70 లక్షల వ్యయంతో అగనంపూడి ఇండోర్‌సబ్‌స్టేషన్‌లో 5విఎంఇ నుండి 10 విఎంఎ సామర్థ్యంగల ట్రాన ్స్‌ఫార్మర్ వేసారు.అయినప్పటికి పాతతీగల వల్ల కాలం చెల్లిన ట్రాన్స్‌ఫార్మర్ వల్ల లోఓల్టేజి వస్తుంది. అటువంటి ప్రాంతాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ తీగలను తక్షణమే పునరిద్దరించాలని కోరారు. ఎఇ జె.లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే మా ధ్యేయమని, ఇక్కడ కార్యకాలపాలపై ఎప్పటికప్పుడు ఎపిఇపిడిసిఎల్ డిఇ ఆర్ఇసిఎస్ డిపిఇ పర్యవేక్షిస్తారని ఇక్కడ సమస్యలు ఏమైనా ఉన్నప్పటికి కూడా వారి దృష్టికి తీసుకెళ్తుంటామని,జివిఎంసి 79, 85 వార్డుల అనుసంధానంగా ఉన్న అగనంపూడి ప్రాంతంలో సుమారు 380 వరకు ట్రాన్స్‌ఫార్మర్‌లున్నాయని పాడైన స్థానంలో 6 ట్రాన్స్‌ఫార్మర్‌లు పతిపాదన చేసామని త్వరలో వాటిని కూడా నిర్మాణం చేస్తామని కమర్షియల్ పర్శిమలకుక్లస్టర్‌టు త్రీనాన్‌ఐఆర్డిఎ రీడింగ్ మీటర్లు నుండి ఐఆర్‌డిఎ నూతన మీటర్లు వేయడం జరుగుతుందని మీరు ఎటువంటి ఆందోళన చెందనవసం లేదని, కొత్త మీటర్స్‌కి ఎటువంటి రుసుము తీసుకోకండా ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల ఆర్ఇసిఎస్ లైన్‌మెన్ కలగా రాజారావు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో మహానాడు పోస్టర్ విడుదల

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శుక్రవారం ఉత్తర నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో మహానాడు పోస్టర్‌ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి విజయ్‌బాబు, ఈతలపాక సుజాత, సనపాల వరప్రసాద్, కోయిలాడ వెంకటేష్, బొడ్డేటి మోహన్, పైడి కొండ కుట్ట కార్తిక్ నిమ్మ రవి, బర్ల బాలకృష్ణ, గొర్ల అప్పారావు, ఇసరపు వాసు సతీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో డిజిటల్ పాపులేషన్ క్లాక్‌పై అవగాహన

### -మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ ఎస్ఆర్ మీనా

ఏయూ, మే 26, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిజిటల్ పాపులేషన్ క్లాక్ సేవలు ప్రారంభమయ్యాయి. ఏయూ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్, భారత ఆరోగ్య కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఈ క్లాక్ సేవలను అందుబాటులోకి తెచ్చాము 10 సెకండ్లకు ఒకసారి అప్డేట్ ఆవుతూ దేశ, రాష్ట్ర జనాభాలను ఈ డిజిటల్ పాపులేషన్ క్లాక్ తెలియజేస్తుంది. భారత ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ (స్టాటస్టిక్స్) ఎస్ఆర్ మీనా ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డిలు ఈ డిజిటల్ క్లాక్ సేవలను శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీ ఎస ఆర్ మీనా మాట్లాడుతూ విద్యార్థులు, పరిశోధకులతో పాటు సామాన్యులకు దేశజనాభా పెరుగుదలపై అవగాహన కల్పించేందుకు ఈ డిజిటల్ క్లాక్ సేవలను ప్రారంభించినట్టు తెలిపారు. నిత్యం ఈ డిజిటల్ క్లాక్ ద్వారా దేశ జనాభా పెరుగుదల సంఖ్య గ్రోత్ రేట్‌ను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఏయూ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ద్వారా మంత్రిత్వ శాఖకు అందుతున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో ఏయూ సెంటర్‌కు మరిన్ని ప్రాజెక్టులతో అందించడంతో పాటు కేంద్రంలో ఉద్యోగుల సంఖ్య పెంచనున్నట్టు మీనా వెల్లడించారు. ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ 1977 నుంచి ఏయూ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ద్వారా సమాజానికి విలువైన సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఎంతోమంది ప్రసిద్ధ గణాంక శాస్త్ర నిపుణులకు సంఖ్యాక శాస్త్ర విభాగం దేశానికి అందించడం జరిగిందన్నారు. ఇటీవల ఈ విభాగానికి చెందిన ఆచార్య సిఆర్ రావుకు నోబుల్‌కు సమానమైన అవార్డు లభించినట్టు తెలిపారు. ఈ విభాగానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా విద్యార్థులకు సీట్లను రెట్టింపు చేసినట్టు తెలిపారు. ఈ సెంటర్ ద్వారా మరిన్ని పరిశోధనలు చేసేందుకు సమాజానికి అవసరమైన సేవలు అందించేందకు భారత ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మరింత సహాకారం అందించాలన్నారు. సెంటర్ ఎంప్లాయిబులిటీని పెంచడంతో పాటు అసోసియేట్, అసిస్టెంట్ ప్రొ.క్యాడర్ ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని వీసీ కోరారు. అనంతరం నూతనంగా ఆధునికరించిన పిఆర్‌సి డైరెక్టర్ చాంబర్‌ను భారత ఆరోగ్య కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ ఎస్ ఆర్ మీనా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తదితరులు ప్రారంభించారు. నూతన ఆర్‌ఓప్లాంట్‌ను రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ప్రారంభించగా రెక్టార్ ఆచార్య కె.సమత విభాగం ప్రాంగనంలో మొక్కలు నాటి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏయూరెక్టార్ ఆచార్య కె సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె శ్రీనివాసరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఏ నరసింహారావు, ఏయూ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ఆచార్య బి.మునిస్వామి ఆచార్య షారోన్ రాజు, ఆచార్య శోభశ్రీ, ఆచార్య చల్లా రామకృష్ణ, ఆచార్య రమేష్‌బాబు, ఆచార్య రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల యాజమాన్యం నిర్లక్ష్యం

5వ పేజీ తరువాయి

ఇష్టమొచ్చిన రీతిలో ప్రక్కవాడు ఏమైపోయినా పర్వాలేదు అన్న విధానంతో ఈ రొయ్యల చెరువుల యాజమాన్యం ముందుకుపోతున్నారు. ఈ చెరువుల వల్ల ఇటీవల 10 రోజుల క్రితం మండలంలోని వెంకటనగరం గ్రామంలో నాలుగు రోజుల పాటు గ్రామస్థులకు తాగునీరు లేకుండా పోయింది. ఈ నాలుగు రోజులు గ్రామస్థులు అసలే వేసవికాలం కావడంతో నరకం అంటే ఏమిటోచవిచూసారు. ఒకరొయ్యల చెరువు యజమాని తనచెరువులో రొయ్యలు పట్టుకున్న తర్వాత చెరువునీరు వాటర్‌పైపులైన్ మీదకు వదిలివేయడమే కాకుండా చెరువులోని బురదఅంతా వాటర్‌పైపులైన్ మీదకు వేయడంతో పైప్‌లైన్ అంతా బురదతో కప్పుకుపోయి ఈ పైపులైన్ల ద్వారా వచ్చే మంచినీళ్ళు అన్నీ బురదనీరుగా మారిపోయి గ్రామస్థులకు నీరులేకుండా పోయింది. తక్షణమే గ్రామ సర్పంచ్ వంకా వెంకటరమణ ఆందోళన చేయడంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వచ్చి పరిశీలించారు. బురదలో కప్పుకుపోయిన పైప్‌లైన్ బురదలోనుంచి తీయడం కష్టమని చెప్పి వెంకటనగరం పంచాయితీ జనరల్‌ఫండ్ నుంచి సుమారు రూ5 లక్షలు ఖర్చుచేసి కొత్తగా పైప్‌లైన్ వేసి గ్రామస్థులకు మంచినీరు సరఫరా చేశారు. ఈ నీరు సరఫరాచేయడానికి సుమారు నాలుగు రోజుల సమయం పట్టింది. ఈ నాలుగు రోజులు గ్రామస్థులు వర్ణనాతీతమైన ఇబ్బందులు పడ్డారు. పైపులైన్ పాడైపోవడానికి కారణమైన చెరువుల యజమానికి రొయ్యలు సాగుచేసుకునేందుకు పర్మిషన్ లేదని ఫిషరీస్ అధికారులు తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రొయ్యలు యాజమాన్యానికి పిషరీస్ అధికారులు తహాశీల్దార్ నోటీసులు జారీచేశారు. గ్రామస్థులకు మంచినీరు అందించే పైపులైన్ చెడిపోవడానికి కారణం అవడమే కాకుండా గ్రామస్థులు మంచినీరు లేకుండా ఇబ్బందిపడటానికి కూడా రొయ్యల చెరువుల యాజమాన్యం తీసుకోవాల్సిన అవసరం ముఖ్యంగా ఉంది. ఇదిలా ఉండగా రొయ్యల చెరువుల యజమాని భీమవరం గ్రామంలో ఉంటున్నట్లు తెలిసింది. రొయ్యల చెరువు వల్ల పడ్డపోయిన పైపులైన్‌కు అయినఖర్చు రొయ్యల చెరువు యజమాన్యం భరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వారినుండి డబ్బులు వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అయితే ఆయన పోస్ఫేల దొర్లా ఒకవిక్కు అధికారులను మరోవిక్కు ఈ చెరువులను ప్రోత్సహించే విధంగా కొంతమంది వ్యక్తులను మేనేజ్ చేసినట్లు తెలిసింది. మళ్ళీఅప్లలోనే ఈ పర్మిషన్‌లేని చెరువుల్లో రొయ్యలు పెంపకానికి రొయ్యల యజమాని సిద్ధపడుతున్నట్లు భోగట్టా. ఈ రొయ్యల చెరువులు పర్మిషన్ లేదని చెప్పిన అధికారులు మళ్ళీ రొయ్యల చెరువులు సాగు చేసేందుకు సిద్ధపడుతున్న యాజమాన్యంపై ఏవిధమైన చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి. తమ గ్రామాన్ని సర్వనాశనం చేస్తున్న ఈ రొయ్యల చెరువులను మళ్ళీ సాగుచేస్తే గ్రామస్థులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాన్ని చేపడతామని గ్రామసర్పంచ్ వంకా వెంకటరమణ హెచ్చరించారు.

## మిని ఫిష్ ఆంధ్ర-డ్రై ఫిష్ సెంటర్‌ను ప్రారంభించిన మత్స్యకార శాఖ మంత్రి

5వ పేజీ తరువాయి

గత ప్రభుత్వాలు మత్స్యకారులను కేవలం ఓటు బ్యాంకు గానే చూసాయని వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్ని సామాజిక వర్గాలతో పాటు పదవుల్లో అంతేకాక పలురకాలైన సంక్షేమ పథకాలు అమలవుతేని పెద్దపీట వేసి వారికంటూ ఉన్నతస్థానం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని మత్స్యకారులు గంగమ్మ తల్లిని నమ్ముకుని వేటాడి జీవన పోషణ చేసుకునే విధానం పాదయాత్రలో వారి సాదక బాధలు వినగలిగినా ఇచ్చిన మాటకు కట్టుబడి వారి విషయంలో చెప్పినవన్నీ చేసి చూపారని అందులో ఆక్వా రైతులకు యూనిట్ 1.50 పైసలకే సబ్సిడీపై విద్యుత్ సరఫరా మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ అందుబాటుతో సాంకేతిక పరిజ్ఞానంపై విస్తరణ సేవలు పంట పండించే సబ్సిడీలు వంటి సేవలు పాటే వేసవి కాలంలోనూ వేట నిషేధ సమయంలో వైఎస్ఆర్ మత్స్యకార భరోసా కింద 23 వేలు మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.124 కోట్లు నేరుగా జమ చేయడం ఒక్కో మత్స్యకార కుటుంబాలకు ప్రతిఏటా 10 వేలు ఆర్థిక సహాయం వరుసగా మూడో విడతగా రూ.538 కోట్లు అందించడం జరిగిందని, వైసీపీ ప్రభుత్వం మత్స్యకారుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈరోజు మన దేవుడు తిమ్మాపురంలో మహిళలకు డ్రైఫిష్ బిజినెస్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, రాబోవు రోజుల్లో మరిన్ని సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోలాగురువులు, జీవీఎంసీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక గేమింగ్ టివి ఆవిష్కరణ

ఆరిలోవ, మే 26, ప్రభాతవార్త

హాయర్ ఎలక్ట్రానిక్ సంస్థ క్యూ ఎల్ఈడీ టీవీలను అత్యాధునిక గేమింగ్ టీ.వీలుగా మార్చుకుని ఉపయోగించుకునేందుకు వీలుగా విప్లవాత్మకమైన పలు సాంకేతిక విలువల అనుబంధంతో ప్రవేశపెట్టినట్లు మీడియా ప్రతినిధులకు తెలిపారు. రోజు వారీ వినోదాలలో గేమింగ్ ఇటీవ ఒక భాగమైపోయిందని గేమింగ్‌లో పాల్గొంటున్న గేమర్స్ అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. వారంత సాంకేతిక అందుబాటులోకి రావడంతో క్యూ ఎల్ఈడీ టీవీ ద్వారా గేమింగ్ అనుభూతులను ఆస్వాదిస్తున్నారన్నారు. హాయర్ ప్రవేశపెట్టిన ఉన్నతమైన అయిదు వీడియో ప్రాసెసింగ్ రంగులను స్థాయిని విస్తరింపజేసి, చిత్రాలను మరింత సహజంగాను, సహజంగా అందిస్తుందని, ఖచ్చితమైన రంగులు ఆసక్తికర ఉన్న పర్యావరణ గేమ్‌లకు ప్రధానంగా ఇది అవసరమన్నారు. అన్ని అత్యుత్తమైన సాంకేతిక విలువలు కలిగిన క్యూ ఎల్ఈడీ టీవీలను గేమింగ్ అభిమానులు కోసం ఆవిష్కరించడంతో తమకు చాలా ఆనందంగా ఉందని హాయర్ ఎలక్ట్రానిక్ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## అనకాపల్లి రామచంద్ర థియేటర్‌లో 'బిచ్చగాడు టీం' హల్చల్

అనకాపల్లి, మే 26, ప్రభాతవార్త



బిచ్చగాడు-2' చిత్రం అనకాపల్లి రామచంద్ర థియేటర్‌లో విజయవంతంగా హౌస్‌ఫుల్ కలెక్షన్‌తో నడుస్తున్న సందర్భంగా.. ఈ చిత్రా కథానాయకుడు విజయ్‌ఆంటోనీ 3 సినిమా ఉత్తరాంధ్ర పంపిణీదారులు పూర్వి పిక్చర్స్ శ్రీనివాస్ ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియచేయడానికి రామచంద్ర థియేటర్‌కు విచ్చేసారు. ఈ సందర్భంగా చిత్ర కథానాయకుడు విజయ్ ఆంటోని తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియచేస్తూ... ఈ చిత్రషూటింగ్‌లో జరిగిన పెద్ద యాక్సిడెంట్ ఈ సినిమా విజయంతో మరచిపోయానన్నారు. తెలుగు రాష్ట్రాలలో అన్నీ కేంద్రాలలో అమోఘమైన విజయం సాధించిందని, ఇప్పటికే 15 కోట్లు వసూళ్ళు సాధించిందన్నారు. బిచ్చగాడు-3 కూడా త్వరలో ప్రారంభించనున్నామని తెలుగు ప్రేక్షకులకు భాషా భేదం లేకుండా బాగున్న ప్రతిభను అమోఘంగా ఆదరిస్తారన్నారు. దీనివల్ల రుణం ఎప్పటికి తీర్చుకోలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో థియేటర్ అధినేత మళ్ల వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు పి.చందు, థియేటర్ మేనేజర్ సాంబశివరావు, ఫణి, జోగి, (ప్రభాఫ్యాన్స్), జీవీఎంసీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యోదయానికి ముందే భోగాపురం కడపలో ధర్మశ్రీ

చోడవరం, మే 26, ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శుక్రవారం సూర్యోదయానికి ముందే భోగాపురం గడపలో అడుగుపెట్టి గ్రామస్తులను తట్టి లేపారు. సందర్భంగా గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కా రానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరిస్తూ భవిష్య త్తులో మరల వాటిని పొందాలన్నా మరిన్ని సంక్షేమాలు అందుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా ఉంటూ ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తున్న వాలంటీర్లను ఆయన అభినందించారు. అలాగే గ్రామానికి అవసరమైన మౌలిక సదుపా యాలు కల్పనకు తగిన నిధులు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా పలు సమస్య లను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు. చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు, మాజీ జడ్పిటిసి బి. సూర్యనారాయణ, పార్టీ నాయకులు ఎన్ రాంబాబు, భూలోక నాయుడు, గణేష్, వెంకట్ తదితరులతో పాటు అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుడు గుడి నిర్మాణానికి రాయపురెడ్డి విరాళం

మాడుగుల, మే 26, ప్రభాతవార్త



మాడుగుల మండలం పోతనపూడి శివారు కొండయ్యపాలెం గ్రామంలో శ్రీకృష్ణుడు గుడి నిర్మాణంకు జనసేన నాయకులు రాయపు రెడ్డి కృష్ణ రూ.5116 విరాళంగా అందజేశారు. ఈ మేరకు శుక్రవారం కమిటీ ప్రతినిధులు గ్రామ పెద్దలు సమక్షంలో ఈ మొత్తాన్ని అందజేశారు. వారికి వారి కుటుంబానికి శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కమిటీ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరుకొండ సాంబమూర్తి, మాజీ సర్పంచ్‌లు కోరుకొండ సూరిప్పారావు పెంటకోట రాము, పాల సంఘం అధ్యక్షుడు మడగల వెంకటరమణ, నీటి సంఘం అధ్యక్షుడు కోరుకొండ రాము నాయుడు, కోరుకొండ శ్రీనివాసరావు, మొల్లి బుజ్జి కోన నాయుడు, కోన నారాయణమూర్తి కోన అచ్చం నాయుడు, కోన శివ, ఏదుల నాయుడు, దండేల శంకర్రావు, పడాల శ్రీనివాసరావు, బంటు నాగరాజు, మైచర్ల జగన్నాధరావు, ఆర్లి సురేష్, కోన రాజు శ్రీకృష్ణ యూత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధికి కోటి రూపాయలు విరాళం అందించిన పైలా ప్రసాదరావు



### పైలా ప్రసాదరావును అభినందించిన చంద్రబాబు

మాడుగుల, మే 26, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా పార్టీ సంక్షేమ నిధికి తనవంతు చేయూతగా కోటి రూపాయలను విరాళంగా అందజేసినట్టు మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు గురువారం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుని అమరావతిలో కలుసుకుని ఈ విరాళాన్ని చెక్కు రూపంలో అందజేసి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసిన పైలా చంద్రబాబు ఆశీస్సులు పొందారు. పైలా అందిస్తున్న సేవలను, పార్టీ సంక్షేమ నిధికి రూ.1కోటిను విరాళంగా అందించడం స్ఫూర్తిదాయకం అంటూ పైలా ప్రసాదరావును చంద్రబాబు అభినందించారు. ఈ సందర్భంగా బయల ప్రసాదరావు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ నిత్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, సమాజ అభివృద్ధే జీవిత ధ్యేయంగా రాజకీయ విలువలు కలిగిన దార్శనికులు, ఉమ్మడి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడునీ కొనియాడారు. ఆదర్శ ప్రాయులు. తండ్రి ఆశయాలను అందిపుచ్చుకున్న యువ నాయకులు, యువగళం పాదయాత్రతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాకు స్ఫూర్తిదాతనీ, వారి అడుగుజాడల్లో పయనిస్తూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడానికి నావంతుగా కృషి చేస్తానని, నా చేయూతగా తెలుగు దేశం పార్టీ సంక్షేమ నిధికి రూ.1కోటి విరాళం ఇచ్చే అదృష్టం కలిగినందుకు సంతోషిస్తున్నానన్నారు.

## డిప్యూటీ సీఎం సమక్షంలో వైకాపాలో చేరిన కింతలి టిడిపి కార్యకర్తలు



మాడుగుల, మే26, ప్రభాతవార్త

మాడుగుల మండలంలోని కింతలి గ్రామానికి చెందిన ఐదు తెలుగుదేశం పార్టీ కుటుంబాలు శుక్రవారం కేజే పురం గ్రామంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తేజపురంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన కింతలి టిడిపి నాయకులు మంత్రి ముత్యాల నాయుడుని కలిసి తాము వైసీపీలో చేరుతామని చెప్పారు. దీంతో అంగీకరించిన డిప్యూటీ సీఎం వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. కింతలి మాజీ సర్పంచ్ మైచర్ల సత్యం నాయుడు కింతలి వైకాపా గ్రామ శాఖ అధ్యక్షులు జామి చిన్న ఆధ్వర్యంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుంకరి దేవి శ్రీను, సాలాది వెంకట శివ, సాలాది రమేష్, సుంకరి మహాలక్ష్మి నాయుడు, కిల్లాడి సత్తిబాబు వైసీపీలో చేరిన వారిలో ఉన్నారు.

## ఎంసెట్లో ర్యాంకు సాధించిన లక్ష్మీ సూర్య



మాడుగుల, మే 26, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఎంసెట్ పరీక్షల్లో మాడుగుల మండలం కేజే పురం గ్రామానికి చెందిన కాళ్ల లక్ష్మీ సూర్య ఇంజనీరింగ్‌లో 17వ ర్యాంక్ సాధించాడు. అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం కెజే పురం గ్రామ వాసి కాళ్ళ చిన అప్పలనాయుడు కుమారుడు కాళ్ళ లక్ష్మి సూర్య రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ఇంజనీరింగ్ విభాగంలో ఈ ర్యాంకు సాధించినట్లు కుటుంబ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు ఆ విద్యార్థికి అభినందనలు తెలిపారు.



## బాలామృతం పంపిణీ

నక్కపల్లి, మే 26, ప్రభాతవార్త

మండలంలోని బుచ్చిరాజుపేట అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పోష కాలతో కూడిన ఆహార పదార్థాలతో పాటు బాలమృతాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామ రాజు చేతుల మీదుగా అందజేశారు. శుక్రవారం సెంటర్‌కి వచ్చిన ఆయన సెంటర్ నిర్వాహకరాల రవణమ్మను అభినందిస్తూ చిన్నారులతో కొంతసేపు గడిపారు. వారు ముచ్చట్లు చూసి సంతృప్తి చెందారు. ఇదిలా ఉండగా సర్పంచ్ కాళ్ళ శ్రీనుతో సెంట్రల్ నిర్వహణకు సంబంధించిన అవసరతలపై మాట్లాడారు. ఆయనతోపాటు ఈవోపీఆర్డి వెంకటనారాయణతో కలిసి ఎన్నార్సాపురంలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించారు. వేగవంతంగా పూర్తి చేయాలని సర్పంచ్ పళ్ళ నాగరత్నం, భర్త, వైకాపా నాయకులు చిన్న అబ్బాయిలకు సూచించారు.

## ఆ..బియ్యం ఆయనకు ఆధారం...

### కానీ.. ఇవ్వరు.. కన్నీరు పెట్టుకున్న వృద్ధుడు...

నక్కపల్లి, మే 26, ప్రభాతవార్త



ఆ వృద్ధుడికి ఎటువంటి ఆధారం లేదు ..అక్కడ ఇక్కడ వాళ్ళ ఇంటికి వీళ్ళ ఇంటికి వెళ్లి ఏదో కొంత తెచ్చుకొని జీవిస్తుంటాడు. అటువంటి ఆ వృద్ధుడికి రేషన్ సరుకులు కొంత కడుపు నింపుకోవడానికి ఉపయోగపడతాయి. అటువంటి ఆ రేషన్ సరుకులు కొన్ని నెలలుగా అందగా నానా అవస్థలు పడుతున్న ఆ వృద్ధుడు ఒక ప్రజా ప్రతినిధిని ఆశ్రయించిన వైనం!! నక్కపల్లి మండలం ఉప్మాకలో చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఉపమాక శివారు అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన యలమంచిలి కాముడుకు వెనకముందు ఏ ఆధారం లేదు. ఎక్కడో దగ్గర ఉంటూ అలా కాలం గడుపుతుంటాడు. ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం ప్రతినెల తీసుకుని కొంత గంజి కాచుకొని కడుపు నింపుకుంటాడు. అటువంటిది గత ఆరునెలల నుంచి మండలంలోని ఎన్.నర సాపురంలో రేషన్ బియ్యం ఇవ్వడం మానేశారు. పోనీలే ఉప్మాకలోనైనా తీసుకుందా అంటే ఇక్కడే ఇవ్వట్లేదు ఇలాంటి పరిస్థితి మధ్య ఇంటింటికి అడుక్కోవడమే తప్ప ఇంకో మార్గం దొరకలేదు. అలాంటి పరిస్థితుల మధ్య గ్రామంలో ఉన్న మాజీ ఎంపీటీసీ జిల్లా విద్యార్థి విభాగపు వైకాపా అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబును కలసి కన్నీరు పెట్టుకున్నాడు. ఆరు నెలల నుంచి రేషన్ సరుకులు ఇవ్వకుండా తిప్పు తున్నారని, ఈ వృద్ధుడుకు ఇంత అన్యాయం జరుగుతుందని, కడుపునిండా అన్నం తినడానికి ఆ బియ్యం ఇప్పించండి అంటూ మొరపెట్టుకున్నాడు. చలించిన హరిబాబు తహశీల్దార్‌తో మాట్లాడుతానని చెప్పి బియ్యం వచ్చేటట్లు చేస్తానని ధైర్యం చెప్పడంతో ఆ వృద్ధుడు సంతృప్తి చెందాడు. మరి అధికారులు స్పందిస్తారో.. లేక ఆ వృద్ధుడు రోడ్లపైనే తన కడుపు నింపుకుంటాడో వేచి చూడాల్సిందే!

## ఆక్రమణలు తొలగింపుకు వ్యాపారులకు మూడు రోజులు గడువు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మే 26, ప్రభాతవార్త

రోడ్డు విస్తరణలో భాగంగా ప్రధాన రహదారికి ఇరువైపులా ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న దుకాణాల ఆక్రమణలను పోలీస్ సహకారంతో రెవెన్యూ సిబ్బంది తొలగిస్తున్న విషయం విధితమే. పలువురు వర్తకులు శుక్రవారం జిల్లా కలక్టర్‌ను కలసి వారి బాధలను చెప్పుకున్నారు. వారి విజ్ఞప్తి మేరకు రోడ్డు విస్తరణకు, అక్రమస్థలం కొలతలతో నోటీసులు జారీ చేయటానికి కలక్టర్ రెవెన్యూ అధికా రులను ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఆక్రమణ దారులు మూడు రోజుల్లోగా స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలని, లేని యెడల 30న నుండి తిరిగి తొలగింపులు చేపట్టడం జరుగుతుందని కలక్టర్ స్పష్టం చేశారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, వర్తకసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి ప్రత్యక్ష పోరాటానికి బిజెపి సిద్ధం

### జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదం

చోడవరం, మే 26, ప్రభాతవార్త



రాష్ట్రంలోనూ జిల్లాలను నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని బిజెపి మండిపడింది. ఎన్నిసార్లు తీర్మానాలు చేసిన ప్రభుత్వానికి నేరుగా విన్నవించిన పట్టించుకోకపోవడంతో ఇకనుంచి సమస్యలు పరిష్కారానికి ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కావాలని నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం చోడవరం వెంకటేశ్వర కళ్యాణమండపంలో నిర్వహించిన బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదిస్తూ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇన్‌చార్జి అయిన సూర్యనారాయణ రాజు ముఖ్యఅతిథిగా హాజరై భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత కార్యకలాపాలు, కార్యకర్తల బాధ్యతలు విధి విధానాల గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలో బాబు జగ్జీవన్ రావు సుజల స్రవంతి ప్రాజెక్టు పనులపై ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ తీర్మానం చేశారు. అలాగే జిల్లాలో సాగునీరు తాగునీరు కల్పనపై పార్టీ ఆదేశాల మేరకు జలపోరు యాత్ర నిర్వహించాలని, జిల్లా నుంచి తరలిపోయిన ఉద్యానవన పరిశోధన కేంద్రాన్ని తిరిగి రప్పించాలని, నిర్మాణంలో నిలిచిపోయిన అనకాపల్లి యలమంచిలి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులకు నిధులు కేటాయించాలని, పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో తుమ్మపాల తాండవ ఏటికొప్పాక చక్రకర్మకారాలు ఆధునికరించాలని, పట్టణ ప్రాంతాల్లో గృహ సౌకర్యం వారికి టిట్కో హౌసింగ్ పథకం ద్వారా ఇల్లు నిర్మించిన లబ్ధిదారులకు వెంటనే ఇల్లు అప్పగించాలని, బుచ్చయ్యపేట మండలంలో హార్టికల్చర్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అలాగే విశాఖకు వందే భారత్ రైలు కేటాయించినందుకు ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు తెలియజేస్తూ, మధ్య తరగతి ప్రజల సౌకర్యార్థం ఆ రైలులో నాలుగు జనరల్ బోగీలు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అలాగే అనకాపల్లి జలగల వద్ద ఆసియాలోనే రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సమావేశం ధన్యవాదాలు తెలియజేస్తూ మరో తీర్మానం ఆమోదించింది. అలాగే ఈనెల 27 28 తేదీల్లో జిల్లాలో గల అన్ని మండలాల్లో పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈనెల 30 నుంచి వచ్చే నెల 30 వరకు నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలనపై జిల్లాలో ముమ్మర ప్రచార కార్యక్రమం చేపట్టాలని సూచించారు. వైసిపి ప్రభుత్వంపై చేపట్టిన చార్జిషీటుపై మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మధుకర్ జి, అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జ్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య, విశాఖ జిల్లా ఇన్చార్జి పుట్ట గంగయ్య, మోడీ పాలన రాష్ట్ర ప్రచార కన్వీనర్ కాశీరాజు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్ల శ్రీరామమూర్తి, మండల సంతోష్ సుబ్బలక్ష్మి, పొన్నగంటి అప్పారావు, పార్టీ నాయకులు ప్రకాష్ రెడ్డి, బివిఎస్ వర్మ, ఏఆర్‌జి శర్మ, కే రమణమూర్తి, భాస్కర్‌రావు, బి.నాగేశ్వరరావు, ప్రసాద్, సైనిక్ సెల్ కో-కన్వీనర్ అద్దాలు హనుమంతరావు, సోషల్ మీడియా కన్వీనర్ చొప్ప గంగాధర్‌తో పాటు స్థానిక నాయకులు జిల్లా నలుమూలల నుంచి పార్టీ కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేసిన ఎంపీడీవో

కోటవుట్ల, మే 26, ప్రభాతవార్త



మండలంలో పీకేపల్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్లను శుక్రవారం ఎంపీడీవో తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్‌లో ఉన్న రికార్డులను తనిఖీ చేసి బాలింతలకు గర్భిణులకు, పిల్లలకు అందిస్తున్న పోషకాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సూపర్‌వైజర్లు తరచుగా అంగన్వాడి కేంద్రాలను వాటి పనితీరు మెరుగుపడేలా చూడాలన్నారు. పౌష్టికాహార లోపం గల పిల్లలను గుర్తించి వారికి సరైన పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. విద్యలో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారికి మెరుగైన విద్య అందేలా శ్రద్ధ చూపాలన్నారు. సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా సమన్వయంతో పని చేయాలన్నారు. అంగన్వాడీ సూపర్‌వైజర్లు, పంచాయితీ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలపై దృష్టి సారించండి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లలో వాస్తవికతను తెలుసుకోవడంతో పాటూ సిబ్బంది పనితీరు తెలుసుకోవడంలో భాగంగా నగర పోలీస్ కమిషనరు సీఎం త్రివిక్రమ వర్మ ఆకస్మిక సందర్శన చేస్తున్నారు. ఇందులో భాగంగా నగర పోలీస్ కమిషనర్ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ రెండవ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది స్విఫ్ట్, జనరల్ డైరీ, స్టేషన్ అధికారులు, సిబ్బంది పని తీరు సమీక్షనతో పాటుగా ఇతర అంశాలను తనిఖీ చేసారు. స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాలపై ఎక్కువ దృష్టి సారించాలనీ, బ్లూ కోట్స్, ట్రాకోట్స్ పని తీరు సమీక్షించి, రద్దీ సమయాలలో విజిబుల్‌గా ఉండేటట్లు, సుప్రా వెహికల్‌తో ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను నిత్యం రద్దీ ప్రాంతాలలో ప్రదర్శిస్తూ ఉండాలని సూచించారు.

### ట్రాఫిక్ చర్యల వలన మరణాల శాతం తగ్గడంపై ప్రశంసించిన కలెక్టర్

విశాఖ నగరంలో శుక్రవారం జరిగిన రోడ్ సేఫ్టీలో భాగంగా పలు అంశాలను చర్చించారు. గత క్వార్టర్ ఇయర్‌లో 335 మరణాలు నమోదుకాగా ఈ ఏడాది ఇప్పటికి 92 నమోదు తగ్గుముఖం పట్టాయి. దీంతో నగర పోలీసులు తీసుకున్న ట్రాఫిక్ చర్యల వల్ల ఈ మరణ శాతం తగ్గినదని కలక్టర్ మల్లి కార్జున్ అభినందించారు. అవసరమైన ప్రాంతాలలో ట్రాఫిక్ సేఫ్టీ స్టికర్స్, స్టాపర్స్, జీబ్రా లైన్స్ వంటి పలు ఏర్పాట్లకు రోడ్ సేఫ్టీలో భాగంగా స్పాన్సర్లు, వాలంటీర్ల ద్వారా సమాకూర్చుకొనుటకు చర్చలు జరిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి, తగుచర్యలను ప్రారంభించుటకు నిర్ణయం తీసుకున్నారు. ఏసీపీ(ఈస్ట్), టూటౌన్ ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన చేస్తున్నారు

ముంచంగిపుట్టు, మే 26

ప్రభాతవార్త



అహర్నిశలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన చేస్తున్నారని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. మండలంలో గల కిలగాడ పంచాయితీ చెరువుపాకల, మల్కరిపుట్టు, రాయిపల్లి గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణకు గ్రామాల్లో గిరిజనులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఫాల్గుణ 179 గడపలకు వెళ్లి గత నాలుగేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను గిరిజనులకు వివరించి, ప్రతీ కుటుంబానికి ఎంతెంత లబ్ధి పొందారో తెలియజేశారు. ముఖ్యమంత్రి సంతకంతో కూడిన బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి పాలనలో ప్రజలు సంక్షేమ బాటలో పయనిస్తున్నారని, ఎప్పుడూ జరగని అభివృద్ధి జగనన్న పాలనలో జరుగుతుందని, రానున్న 2024 ఎన్నికల్లో మళ్లీ వైసీపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, ప్రతీ సంక్షేమ పథకం గడప వద్దకే ఎటువంటి ప్రయాసపడకుండా సంతృప్తి స్థాయిలో ప్రభుత్వం అందిస్తుందని జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నారని వద్దకే ఎటువంటి ప్రయాస పడకుండా సంతృప్తి స్థాయిలో ప్రభుత్వం అందిస్తుందని, జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఫాల్గుణ అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్డు వేయాలని గ్రామాల గిరిజనులు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, సర్పంచ్‌లు శివశంకర్, రమేష్, ఎంపీడీవో రమేష్, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, వైసీపీ మండల నేతలు జగబంధు, జయదేవ్, చంటిబాబు, సన్యాసిరావు, జగన్నాథం, కొండలరావు, తిరుపతి రావులతో పాటు సచివాలయ సిబ్బంది, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అందుబాటులోకి రిజిస్ట్రేషన్ శాఖ సేవలు

### జిల్లా రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు

పాడేరు మే 26 ప్రభాతవార్త

గిరిజనులకు రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ సేవలు అందుబాటులోకి తెస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెండు జీవోలు (జి.ఓ నెం.156,158) జారీ చేసిందని జిల్లా రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో రిజిస్ట్రేషన్ సేవలను అందించాలనే లక్ష్యంతో ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాలు, రిజిస్ట్రేషన్ చట్టం 1908కి లోబడి పాడేరు, రంప చోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలోని గిరిజరులకు భూముల రిజిస్ట్రేషన్, క్రయ, విక్రయాలు, ఫర్మ్ రిజిస్ట్రేషన్, వివాహ రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. రిజిస్ట్రేషన్ చట్టం 1908లో ఉన్న వెసులుబాటు అనుకూలంగా పాడేరులో ఏర్పాటు చేసిన ఐటినరేటింగ్ సెంటర్‌ను వి.మాడుగుల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి, రంప చోడవరంలో ఉన్న ఐటినరేటింగ్ సెంటను కోరుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి అనుసంధానించబడినటువంటి సబ్ రిజిష్టర్ కార్యాలయానికి బ్రాంచి లాంటిదని పేర్కొన్నారు. ఇప్పటికే రంపచోడవరం డివిజన్ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతానికి తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న కోరుకొండ సబ్ రిజిష్టర్ కార్యాలయం ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. కోరుకొండ సబ్ రిజిష్టర్ కార్యాలయంలో అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. కోరుకొండ సబ్ రిజిష్టర్ కార్యాలయంలో అందించబడుతున్న సేవలు ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూలు ఏరియా భూ బదలాయింపు నియంత్రణ చట్టం 1959 (దానికి అనుసంధానమైన 1/70 చట్టం) ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ఏరియా భూ బదలాయింపు రూల్స్ 1969కి లోబడి సంబంధిత రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి జారీ చేయుబడినటువంటి ఫారం - కె, ఫారం-ఎల్‌కి లోబడి రిజిస్ట్రేషన్ సేవలు అందించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ నెం.156, 158ల అమలుపై జిల్లా కలెక్టర్, పాడేరు సబ్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ లతో చర్చించడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న భూ బదలాయింపు చట్టాలకు పూర్తిగా లోబడి సేవలు అందించాలని ఆదేశించారని పేర్కొన్నారు. గిరిజనులకు పారదర్శకంగా రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఊరు, వాడ కదిలి మహానాడును విజయవంతం చేయాలి : జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి పిలుపు



వి.ఆర్.పురం, మే 26, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని, 27,28 రెండు రోజులపాటు రాజమహేంద్రవరంలో జరుగనున్న మహానాడుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్ళి, మహానాడును విజయ వంతం చేయాలని టిడిపి సీనియర్ నాయకులు, జడ్.పి.టి.సి వాళ్ల రంగారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రం రేఖపల్లిలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు అధ్యక్షతన టిడిపి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు మాట్లాడారు. టిడిపి శ్రేణులకు మహానాడు ఓ గొప్ప పండుగలాంటిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహానాడుకు తరలివస్తున్న జనసొందోహాన్ని చూసి ఓర్వలేక, వైసిపి ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టిస్తుందన్నారు. అయిన టిడిపి శ్రేణులు మహానాడుకు కాలినడకన వెళ్లైనా విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞపూనుతున్నారన్నారు. అదే పట్టుదల, అదే ఆత్మ విశ్వాసంతో మండలం నుండి టిడిపి శ్రేణులు కదలాలని సూచించారు. సమావేశంలో మాజీ జడ్పీటిసి ముత్యాల రామారావు, ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, రంప చోడవరం వాణిజ్య విభాగం అధక్షులు బీరక సూర్య ప్రకాశ్‌రావు, యూనిట్ ఇన్‌చార్జి ముత్యాల చంద్రశేఖర్, కో -ఆప్షన్ సభ్యులు రహీం, మాజీ ఉప సర్పంచ్ వేట్ల ముత్యాలరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి కారం సిరమయ్య, అరకు పార్లమెంట్ కార్యదర్శి కోట్ల బాలయ్య, మండల ఉపాధ్యక్షులు ముత్యాల రాంబాబు, ముత్యాల రమేష్, బోదేబోయిన సురేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సక్రమంగా విధులు నిర్వహించకపోతే చర్యలు తప్పవు : సీఈవో

### జీకేవీధి కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సత్యనారాయణ

గూడెంకొత్తవీధి, మే 26, ప్రభాతవార్త



మండలంలో పలు కార్యాలయాలలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సత్యనారాయణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండలంలో జరుగుతున్నటువంటి పలు పనులను పరిశీలించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని సందర్శించి అందరూ సక్రమంగా వీధులు నిర్వహించేలాగా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావుని సూచించారు. జీకేవీధి సచివాలయాన్ని సందర్శించే రికార్డులను తనిఖీ చేశారు. ఆలస్యంగానే విధులు నిర్వహిస్తే చర్యలు తప్పవని సక్రమంగా విధులు నిర్వహించి ప్రజలకు అన్నివేళలా అనుకూలంగా ఉండాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సీలేరు ప్రాంత కార్యాలయాల్లో సందర్శించి జడ్పీ నిధుల ద్వారా జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. మండలంలో ఎటువంటి జాప్యాలకు తావు లేకుండా అధికారులందరూ పనిచేయాలని సలహా సూచనలు అందించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది డిప్యూటీ సీఈఓ ని శాలువాతో సన్మానించి పూల బొకే అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయితీరాజ్ జేఈ జ్యోతిబాబు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో ఘనంగా ముక్కలి చితుకయ్య వర్ధంతి

### యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు గ్రామాలలో సేవా కార్యక్రమాలు



గూడెంకొత్తవీధి, మే 26, ప్రభాతవార్త

మండలంలో యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీకేవీధి మాజీ సర్పంచ్ ముక్కలి చితుకయ్య వర్ధంతి అగ్రహారం నూతులు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు పెన్సిల్స్ మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు ముక్కలి కళ్యాణి గుంట బుజ్జిబాబు మాట్లాడుతూ 25సం.లు జీకేవీధి సర్పంచ్‌గా ఏకకాలంలో ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని అలాగే 1972, 1978 సం.లో చింతపల్లి శాసనసభకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారని తెలిపారు. చితుకయ్య మరణించి 36సం.లు అయినా సరే ప్రజలు ఆయన గుర్తు చేస్తున్నారని ఆయన చేసిన సేవలను ఇప్పటికీ ప్రజలు గుర్తుపెట్టుకోవటం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గుంటా బుజ్జిబాబు, టిఎన్ఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి కళ్యాణి పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల సమస్యల్ని పరిష్కరించండి


### రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్‌కు ఐడీజేఎన్ వినతి

పీఎం పాలెం, మే 26, ప్రభాతవార్త



ఏపీలో దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్ట్ నెట్వర్క్ (ఐడీజేఎన్) కోరింది. ఈ మేరకు శుక్రవారం విశాఖ విచ్చేసిన ఏపీ స్టేట్ ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్‌ను ఇక్కడి సర్క్యూట్ హౌస్లో కలిసి సభ్యుల బృందం వినతి పత్రం అందజేసింది. తాము చేపట్టిన వివిధ కార్యక్రమాల్ని ఆ సంఘం ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలో పలుచోట్ల దళిత జర్నలిస్టులపై దాడులు, తప్పుడు కేసులు నమోదవుతున్నాయని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే అట్రాక్స్ నివారణ కమిటీల్ని పునరుద్ధరించి, వాటిల్లో దళిత జర్నలిస్టులకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. అక్రిడేషన్ల జారీలో కూడా అన్యాయం జరుగుతోందన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం జర్నలిస్టులు, ముఖ్యంగా దళిత జర్నలిస్టులకు 300 గజాలు చొప్పున ఇళ్ల స్థలాలు, ఉచితంగా హెల్త్ కార్డులు పంపిణీ చేయాలని విన్నవించారు. పలు సమస్యలతో పాటు దళిత జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యల్ని కూడా సంఘం ప్రతినిధులు విన్నవించారు. అందుకు స్పందించిన విక్టర్ ఈ సమస్యల్ని తాను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చినట్టు ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఐడీజేఎన్ రాష్ట్ర అధ్యక్షుడు తంగేటి నానాజీ (నాని), సహాయ కార్యదర్శి పి. సత్యనారాయణ, ప్రతినిధులు ధనుష్. జి.ఆనంద్, బంటయ్య, మధు, ప్రకాష్, శ్రీసు, శేష పాల్గొన్నారు.

## వర్ల రామయ్యను కలిసిన టిడిపి తెలుగు యువత నేత కిల్లో శ్యామ్




అరకులోయ, మే 26, ప్రభాతవార్త

రాజమహేంద్రవరంలో ఈనెల 27, 28 తేదీలలో రెండు రోజులపాటు జరగనున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్‌టి రామారావు శతజయంతి ఉత్సవాలు అలాగే టిడిపి మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్ల రామయ్య ను శుక్రవారం అరకులోయ నియోజకవర్గం టిడిపి తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యామ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కిల్లో శ్యామ్ విలేకరులతో ఫోన్లో మాట్లాడుతూ ఈనెల 27, 28న రాజమహేంద్రవరంలో జరగనున్న టిడిపి మహానాడు సభకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నాయకులు వర్ల రామయ్యను మర్యాదపూర్వకంగా కలుసుకొని, నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, అలాగే పార్టీ బలోపేతం గురించి ప్రత్యేకంగా చర్చించినట్లు ఆయన చెప్పారు. అరకులోయ నియోజకవర్గం గిరిజన గ్రామాల్లో పర్యటిస్తూ వైసిపి వైఫల్యాలను గిరిజనులకు వివరిస్తున్నట్లు తెలిపారు. అలాగే టిడిపి పార్టీ అఖండ విజయానికి సహకరించాలని కోరుతున్నట్లు చెప్పారు. కాగా ఎమ్మెల్యే బోండా ఉమా, రాజేష్‌లను కూడా మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్లు ఆయన చెప్పారు. టిడిపి అరకులోయ నియోజకవర్గ నాయకులు పిట్ట గుండన్న పాల్గొన్నారు.

## వాలంటీర్లకు వందనం కార్యక్రమం

యలమంచిలి, మే 26, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పులపర్తి, పురుషోత్తపురం సచివాలయాల్లో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ బోధపు గోవిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోధపు గోవిందు మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన అభ్యర్థులకు నేరుగా చేరుతుందని తెలిపారు ప్రభుత్వం చేసే ప్రతి పని లబ్ధిదారులకు చేరవేయడంలో వాలంటీర్ల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. వైస్ ఎంపీపీ రాజాన శేషు, జడ్పిటిసి సేనాపతి సంధ్యారాం పులపర్తి సర్పంచ్ సుంకర కొండబాబు కొత్తలి సర్పంచ్ మర్రి రాజు, ఎంపీటీసీ నూకేశ్వరరావు కంటే శ్రీను ఎండిఓ దేవి ప్రసాద్ ఈఓఆర్డి దీపిక ఏఈ సోమశేఖర్ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా పట్టివేత

కోటవురట్ల, మే 26, ప్రభాతవార్త

వరాహ నది ఒడ్డున అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎనిమిది నాటుబళ్లను స్థానిక పోలీసులు పట్టుకొని స్టేషన్ తరలించారు. కైలాష పట్నం గ్రామానికి చెందిన రైతు సిద్దాబతుల సత్యనారాయణకు చెందిన భూమి ప్రక్కన వరాహ నదికి ఆనుకొని ఉన్న ఏటిగట్టు పైన గల ఇసుకను కొందరు అక్రమార్కులు తెల్లవారుజామున తవ్వి నాటుబళ్ళపై తరలించడానికి సిద్దపడుతున్న సమయంలో రైతుకు తెలిసి ఆ బండ్లపై పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం ఆధారంగా స్థానిక ఎస్సై ఆధ్వర్యంలో బళ్లను స్టేషన్ తరలించారు. దీనిపై రైతు సత్యనారాయణ ఎమ్మార్వోకు ఫిర్యాదు చేయగా నాటుబళ్ళపై ఇసుక తరలింపుకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని అలాగే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నాటుబళ్ళపై ఇసుక తరలింపును నిలుపుటకు సంబంధించి తమకు ఎటువంటి ఆదేశాలు లేవని సొంత అవసరాల నిమిత్తం తరలించుకొనుటకు ప్రభుత్వం వీలు కల్పించింది అన్నారు. దీనిపై రైతు సత్యనారాయణ ఎమ్మార్వోను ప్రశ్నిస్తూ రైతులు పొలాలు ఇసుక త్రవ్వకాలు మూలంగా వరాహ నదిలో కోత గురవుతున్నాయని రైతుల భూములు నాశనం అవుతున్న మీరు ఎందుకు పట్టించుకోరు అంటూ ప్రశ్నించారు. దీనిపై ఎమ్మార్వో జానకమ్మ స్పందిస్తూ మీకు సంబంధించిన భూముల్లో ఎటువంటి త్రవ్వకాలు జరిగిన పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. రైతులు తమ భూములు కాపాడుకునే హక్కు కలిగి ఉన్నారన్నారు. అయితే ప్రభుత్వ ఆదేశాలు వలన తాము నాటుబళ్ళపై చర్యలు తీసుకోలేకపోతున్నామన్నారు. రైతుల భూముల్లో అక్రమంగా మట్టి ఇసుక త్రవ్వినయెడల తమకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించాలి

### సెల్లార్ పార్కింగ్‌పై జివిఎంసి దృష్టి సారించాలి -రోడ్డు భద్రత కమిటీ నిర్ణయాలపై సత్వర చర్యలుండాలి : జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

మాధవధార, మే 26 ప్రభాతవార్త



జిల్లాలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించి, నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసి రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై సంబంధిత ప్రభుత్వ శాఖలు సత్వరమే చర్యలు చేపట్టాలన్నారు. ముందుగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, సూచనలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై చర్చించారు. పూర్తి చేసిన పనులపై నివేదిక తయారు చేయాలన్నారు. మిగిలిన పనులను సత్వరమే పూర్తి గావించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి రవాణా, పోలీస్, జాతీయ రహ దారి, రోడ్లు, భవనాలు, పంచాయితీరాజ్ తదితర శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశా రు. జిల్లాలో అవసరమైన చోట్ల గుర్తించిన పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు 2 నెలల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఎన్ఎడి ఫ్లైఓవర్‌పై వంతెన మీదుగా ద్విచక్ర వాహనాల నిషేధం దిశగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. క్రింద రోటరీలో మాత్రమే ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేయాలని అన్నారు. జిల్లాలో రద్దీ ప్రాంతాల్లో గల కమర్షియల్ కాంప్లెక్సులలో సెల్లార్ పార్కింగ్ తప్పనిసరిగా ఉండాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకోవాలని జివిఎంసి అధికారులకు ఆదేశించారు. దీనివలన రోడ్లపై కార్లు, బైకులు నిలుపుదల చేయకుండా నిరోధించవచ్చని అన్నారు. పలు రద్దీ కూడళ్లు రోడ్ల వెడల్పు పనులు త్వరిత గతిన ప్రారంభించి పూర్తి చేయాలని జీవీఎంసీ అధికారులకు తెలిపారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా, సెల్‌ఫోన్ వినియోగిస్తూ ఆయా వాహనాలను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హెల్మెట్ వినియోగిస్తున్న వారు తప్పనిసరిగా ఐఎస్ఐ మార్కు గల హెల్మెట్ మాత్రమే ఉపయోగించాలన్నారు. పెద్ద ఎత్తున డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా ముమ్మరంగా చేపట్టాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పెండింగులో ఉన్న కేసులను ప్రాసిక్యూషన్ త్వరతగతిన జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. జివిఎంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ మాట్లాడుతూ జిల్లా రోడ్డు భద్రాతా కమిటీ సమావేశంలో నిర్ధేశించిన అంశాలను పరిగణలోకి తీసుకొని వెంటనే పూర్తి చేస్తామన్నారు. గాజువాక నుండి అనకాపల్లి రోడ్డులో మీడియన్ గ్రిల్స్ పెయింటింగ్ పనులు చేపడతామన్నారు. జగదాంబ, ఓల్డ్ పోస్టాఫీస్, శ్రీకాంత్ నగర్, హనుమంతవాక, కైలాసగిరి జంక్షన్, అక్కయపాలెం, మెంటల్ హెల్త్ ఆసుపత్రి రోడ్డు, ఎండాడ, రుషికొండ, జాతర ఎదురుగా ఉన్న వంద అడుగుల రోడ్డు, సత్యం జంక్షన్, ఎవిఆర్ విగ్రహం, హెచ్‌బి కాలనీ ఎన్‌హెచ్, పాస్ పోర్ట్ ఆఫీస్, బిఆర్టిఎస్ రోడ్డు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. సిరిపురం, దత్ ఐలాండ్, జగదాంబ, సింహాచలం, అడవివరం, తొలిపావంచ, వేపగుంట, అక్కయపాలెం వంటి ప్రధాన జంక్షన్లను అభివృద్ధి చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామన్నారు. ఎబిలిటీ పీపుల్ సంస్థ ప్రతినిధి దిలీప్ పాత్రో జగదాంబ, పూర్ణామార్కెట్ రోడ్డులో వాహనాలు 30కిమీ.వేగంతో, ఆసుపత్రులు, విద్యాసంస్థల ఆవరణలో 20 కిమీ. వేగంతో మాత్రమే వెళ్లేలా నియంత్రించాలని కలక్టర్‌ను కోరారు. ఉప రవాణా కమిషనర్ జి.సి.రాజారత్నం గత సమావేశం నుండి ఇప్పటి వరకు చేసిన పనులని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఎసిపి రాజీవ్, జీవీఎంసీ ఎస్ ఈ సత్యనారాయణ, ఆర్అండ్బి ఎస్ఇ జాన్ సుధాకర్, పంచాయితీరాజ్, ఎపిఇపిడిసిఎల్, డిటిసి కార్యాలయం సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ, ఎన్‌హెచ్, పోలీస్, ఆర్టిసి, శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు ప్రజలకు ప్రభుత్వానికి వారధులు



యలమంచిలి, మే 26, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో వాలంటీర్లు ప్రజలకు ప్రభుత్వానికి వారధులు నిలుస్తూ విశేషమైన సేవలు అందిస్తున్న వాలంటీర్ సేవలు మరువలేవని ఎంపీపీ బోదుపు గోవిందు అన్నారు. శుక్రవారం ఏటికొప్పాక గ్రామంలో సచివాలయంలో వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదుపు గోవిందు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పథకాలు అమలు చేస్తుందని అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఇందులో భాగంగానే వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరుకునేలా ఈ వాలంటీర్ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జడ్పిటిసి సేనపతి సంధ్యా రాము నాయకులు వీసం వాసు, కరణం రవి, ప్రతాప్‌బాబు, ఎంపీడీవో దేవి ప్రసాద్ దీపిక ఏఈ సోమశేఖర్ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసిన ఎంపీడీవో



కోటవుట్ల, మే 26, ప్రభాతవార్త

మండలంలో పీకే పల్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్లను శుక్రవారం ఎంపీడీవో తనిఖీ చేశారు. అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న రికార్డులను తనిఖీ చేసి బాలింతలకు గర్భిణుకు, పిల్లలకు అందిస్తున్న పోషకాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సూపర్‌వైజర్లు తరచుగా అంగన్వాడీ కేంద్రాలను వాటి పనితీరు మెరుగుపడేలా చూడాలన్నారు. పౌష్టికాహార లోపం గల పిల్లలను గుర్తించి వారికి సరైన పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. విద్యలో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారికి మెరుగైన విద్య అందేలా శ్రద్ధ చూపాలన్నారు. సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా సమన్వయంతో పని చేయాలన్నారు. అంగన్వాడీ సూపర్‌వైజర్లు, పంచాయితీ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మన్యప్రాంత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే వామపక్షాల ఉద్యమ లక్ష్యం

### సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

చింతపల్లి, మే 26, ప్రభాతవార్త




భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తరతరాలుగా ఉద్యమిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య అల్లూరి జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆ పార్టీ సీనియర్ నేత స్వర్గీయ గంధం నర్సింగరావు ఇంటి వద్ద ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంత సమస్యలపై రైతు సంఘం, గిరిజన సమాఖ్యల ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహించటం జరిగిందన్నారు, గిరిజన చట్టాలు, హక్కుల పరిరక్షణ పోరాటంలో కీలక పాత్ర పోషించటంలో గిరిజన సమాఖ్య ముందు ఉండాలని పిలుపునిచ్చారు. మన్య ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందాయన్నారు. శతశాతం ఉద్యోగాలు గిరిజనులకు కేటాయించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్నారు. గిరిజనులకు వెన్నుముక్కలాంటి జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టి వేస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం మాట్లాడలేని పరిస్థితిలో ఉందన్నారు. అదేవిధంగా, బోయ వాల్మీకులు, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చాలని తీర్మానం చేసి గిరిజనులను నట్టేట ముంచడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, అదేవిధంగా గిరిజన చట్టాలు, హక్కులను గౌరవించకుండా వాటిని కాలరాసే ప్రయత్నాలు చేస్తున్నాయని, మండలంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి గిరిజనులను నిర్వాసితులను చేసే ప్రయత్నాన్ని అడ్డుకుంటామన్నారు. సంక్షేమ ముసుగులో అభివృద్ధిని విస్మరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాబోవు సార్వత్రిక ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## చింతపల్లి హాస్పటల్ అభివృద్ధి మెదటి సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



చింతపల్లి, మే 26, ప్రభాతవార్త

ఏరియా ఆసుపత్రి పరిధిలో అభివృద్ధి కమిటీ, వైద్యాధికారులతో మొదటి సమావేశం నిర్వహించడం జరిగిందని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గతంలో ఈ ఆసుపత్రి సామాజిక ఆరోగ్య కేంద్రంగా ఉండేదన్నారు. అప్పట్లో అభివృద్ధి కమిటీ తీసుకున్న చర్యలను, ఎజెండా తరువాత తీసుకోవాల్సిన చర్యలను గూర్చి కూలంకుషంగా చర్చించడం జరిగింద న్నారు. ఆసుపత్రికి కావలసిన మౌలిక సదుపాయాల గురించి వైద్యాధికారులతో చర్చించడం జరిగింద న్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నేడు ఏరియా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశాము. ఇంక అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఆసుపత్రిపై చింతపల్లి, జికె వీధి మండలాలతో పాటు కొయ్యూరు, జి.మాడుగుల మండలాలకు చెందిన కొన్ని గ్రామాలు ఆధారపడి ఉన్నాయన్నారు. ఆయా గ్రామాల పరిధిలోని వారు ఆరోగ్యపరంగా ఏమైనా ఇబ్బందులుంటే ఇక్కడకు వచ్చి చికిత్స పొందుతున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వైద్యం మీద ప్రత్యేక దృష్టి సారించారన్నారు. గతంలో వైద్యాధికారులు ఈ ప్రాంతానికి రావడానికి ఇష్టపడేవారు కాదన్నారు. అనేక మార్లు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆరోగ్య,వైద్య పరంగా అభివృద్ధికి చాలా పెద్దపీట వేస్తున్నారన్నారు. పాడేరులో జిల్లా వైద్య కళాశాల మంజూరు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. రూ.500 కోట్ల వ్యయంతో వైద్య కళాశాల నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. నాగార్జున కన్స్ట్రక్షన్స్ ద్వారా 100 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగు తుందన్నారు. వైద్య కళాశాల, ఏరియా ఆసుపత్రి అందుబాటులోకి వచ్చే విధంగా మా ప్రయత్నాలు ఏం చేస్తున్నామన్నారు. నిర్మాణాలు పూర్తయిన తర్వాత పూర్తి స్థాయిలో గిరిజనులకు అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించడానికి మేమందరం కంకణం కట్టుకున్నమన్నారు. స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపిపి కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, కో-ఆప్షన్ సభ్యులు ఎస్.కె నాజర్ వల్లి(బివిసి), ఎంపిడిఓ లాలం సీతయ్య, వైద్యాధికారులు ఆదిత్య కీర్తి, ప్రభావతి ఇందిరా ప్రియాంక, వర ప్రసన్న, ఎల్‌టి అనిల్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుని విజయవంతం చేయాలి : తెలుగు మహిళా అధ్యక్షురాలు అనిత



ఎస్.రాయవరం, మే 25, ప్రభాతవార్త

ఈ నెల 27, 28 తేదీలలో జరగబోయే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు మాజీ ఎమ్మెల్యే, టిడిపి పోలిటిబ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు ఒక పండుగ వంటిదని, ఈ కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని, అవసరాన్ని ప్రజలకు తెలియచేప్పే వేదిక అని కాబట్టి తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులైన ప్రతీ ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి వెంకటేష్, గింజాల లక్ష్మణరావు, గుర్రం రామకృష్ణ, వజ్రపు శంకరరావు, గణేష్, కొప్పిశెట్టి బుజ్జి పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లను తనిఖీ సంతృప్తి : ఎండిఓ దెందుకూరి

నక్కపల్లి, మే 26, ప్రభాతవార్త



మండలంలోని చందనాడ, బుచ్చిరాజుపేట, ఎన్.నర్సాపురం గ్రామాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవో పిఒపిఆర్డి వెంకటనారాయణలు కలసి తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు బాలింతలు గర్భిణులతో ఆహార విషయాలపై మాట్లాడారు. ప్రతి ఒక్కరు పోషకాలకు కూడిన ఆహారం తీసుకోవాలని పిల్లలకి కూడా అటువంటి ఆహారం ఇవ్వాలని అలా తీసుకోవడం వల్ల భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్యాలు గురికాకుండా ఉంటారని సూచించారు. రక్తహీనత రాకుండా మాత్రలు వాడాలని వారికి తెలియజేశారు. చందనాడ అంగన్వాడి సెంటర్‌ను చూసిన ఎండిఓ సెంటర్ నిర్వహణ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సెంటర్స్ ఉంటే చిన్నారుల్లో ఒక మంచి అభిప్రాయం ఏర్పడుతుందని తెలిపారు. బుచ్చిరాజుపేట సెంట్రల్ విషయం కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరు సెంటర్లో నిర్వాహకులు బి.వరలక్ష్మి రవణములను అభినందించారు. ఈ సెంటర్ల పరిశీలనలో వారితోపాటు పిఓ, సూపర్‌వైజర్లు, సర్పంచులు తల్లారోహిని, కాళ్ల శ్రీను, ఎంపీటీసీ గంట తిరుపతిరావులు, ఎస్.నర్సాపురం సర్పంచ్ పల్ల నాగరత్నం, చిన్నబ్బాయిలు పాల్గొన్నారు.

## రైతులకు ధాన్యం విత్తనాలు పంపిణీ

హుకుంపేట, మే 26, ప్రభాతవార్త



ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కూడా రాజుబాబు కోరారు. మండల కేంద్రంలో గల దాలి గుమ్మడి గ్రామంలో గల రైతుభరోసా కేంద్రంలో 90 శాతం రైతులకు ధాన్యం విత్తనాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దన్నారు. విత్తనాలు నాణ్యమైనది కాకపోయినట్లయితే రైతు నష్టాల్లోకి కురుకుని పోతారని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విత్తనాలు నాటి రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. మన వైసిపి ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ధాన్యం విత్తనాలతోపాటు వేరుశనగ విత్తనాలు కూడా త్వరలోనే పంపిణీ చేస్తామని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పావురాలు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ సరోజిని జడ్పిటిసి సభ్యులు రెగంమత్యా లింగం, సర్పంచ్ సమిత వెంకట పూర్ణిమ వెంకట పూర్ణిమ్మ వ్యవసాయ సలహా మండల సభ్యులు విశ్వేశ్వరరావు, మోహన్ కుమారి నాయకులు అనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చులిపకోన్, ఎగసల్తాంగి గ్రామాలకు తారురోడ్డు మంజూరు చెయ్యాలి



### వైస్ ఎంపీపీ కొండలరావు డిమాండ్

హుకుంపేట, మే 26, ప్రభాతవార్త

మండలం, మారుమూల బూర్జ పంచాయితీ సంబంధించిన చులిపకోన్, ఎగ సల్తాంగి, దిగసల్తాంగి, కొండయ్యపాడు, సొంటరిపాడు గ్రామాలకు తారు రోడ్డు మంజూరు చేయాలని వైస్‌ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల కృష్ణారావు వారు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు చులిపకుని గ్రామాలలో స్థానిక ఆదివాసులతో సమావేశమై అక్కడ పరిస్థితిని తెలుసుకొని ప్రజలతో కలిసి తారురోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామాలలో తారు రోడ్డు సదుపాయం లేక పోవడంతో మారుమూల గ్రామాల ప్రజలు జబ్బులు, జ్వారాలు, గర్భిణులకు ప్రసవం సమయం వచ్చినప్పుడు అంబులెన్స్ రావటనికీ వీలు లేని పరిస్థితి ఉందినీ, డోలిమోతలతో తరలించే పరిస్థితి ఏర్పడుతుందని ఆసమయంలో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారనీ వారున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళైన కాంగ్రెస్, టీడీపీ, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వాలు తారురోడ్డు గ్రాంట్ చేయక పోవడం అత్యంత బాధాకరం అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే తారురోడ్డు మంజూరు చేయాలని వారు కోరారు. లేకుంటే మండల కేంద్రంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తోరంభ, సోములు, రామయ్య, జేటియా, అప్పలస్వామి, లింగమూర్తి, రేఖ, తోరంభ బుల్కి, బుల్లమ్మ, భవాని, రజని, చంద్రమ్మ, నన్నారావు, రామ్మూర్తి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జీసీసీ హమాలీ కార్మికులకు పెండింగ్ ఏరియర్స్ తక్షణమే ఇవ్వాలి

మోతుగూడెం/ చింతూరు, మే26, ప్రభాతవార్త



జీసీసీ హమాలీ కార్మికులకు పెండింగ్ ఏరియర్స్ తక్షణమే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో జీసీసీ కార్మికులు చింతూరు జీసీసీ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కమిటీ సభ్యులు అయ్యప్పస్వామి మాట్లాడుతూ 2022 జనవరి నుండి 2023 ఫిబ్రవరి వరకు క్వింటకు పెంచిన రూ.3 ఏరియర్స్ రావాల్సి ఉందని, రావాల్సిన ఏరియర్స్ ఇచ్చే దానిలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ఏరియర్స్ ఇచ్చి జీసెస్ హమాలి కార్మికులకు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. గత నాలుగు రోజుల నుండి సమ్మె చేస్తూ డిమాండ్ల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కోరుతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా తక్షణమే పెండింగ్ ఏరియర్స్ చెల్లించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున రాము నాగు, చిట్టిబాబు చంద్రయ్య, అప్పారావు ముత్తయ్య రమేష్, మంగరాజు రామారావు, రాముడు, సీతారామయ్య రామయ్య రాఘవయ్య, భద్రయ్య, సురేష్, రాంబాబు, సుబ్బయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని జన్మదినాన్ని పురస్కరించుకొని రోగులకు రక్తదానం



పద్మనాభం, మే 26, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన ఎన్జీవో ప్రతినిధి మొకర వినయ్ జన్మదినోత్సవం సందర్భంగా అతని స్నేహితులు 12 మంది నెల నెలా రక్త మార్పిడి చేసుకునే తలసేమియా పిల్లల కోసం విజయనగరంలో న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంక్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ఈ రక్త దాన శిబిరానికి తన స్నేహితులు 12 మంది వెళ్లి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగింది. అదే విధంగా రోడ్ల వెంట ఉన్న 30 మంది నిరాశ్రయులకి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేసినందుకు గ్రామంలో ప్రజలందరూ పుట్టినరోజు పార్టీలకు సినిమాలకు షికార్లకు వెళ్లే యువకులు ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేయడం ఎంతో ఆనందకరంగా ఉందని ప్రతి ఒక్కరూ ఈ విధంగా ఆలోచిస్తే సమాజం ఎంతో బాగుపడుతుందని కొనియాడారు. ఈ సందర్భంగా పద్మనాభ ఎంపీపీ కే రాంబాబు ఎన్జీవో ప్రతినిధి మొకర వినయకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రక్తదానం చేసిన 12 మంది స్నేహితులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## వైఎస్సార్ పశు బీమా సద్వినియోగపరుచుకోండి

మాడుగుల, మే 26, ప్రభాతవార్త



పాడి రైతులందరూ ప్రభుత్వం కల్పించిన వై ఎస్సార్ పశు భీమా పథకాన్నివినియోగించు కోవలసినదిగా మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్.వి.చిట్టి నాయుడు తెలిపారు. శుక్రవారం మాడుగుల గ్రామంలోని గంటిమూడి వారి కల్లాల వద్ద పాడి రైతులతో పశువిజ్ఞాన బడి నిర్వహించి వై.ఎస్.ఆర్ సంచార పశు వైద్య సేవా వాహనం సిబ్బంది ఆధ్వర్యంలో 10 గర్భ కోశ వ్యాధులకు చికిత్సలు, 8 చూడి పశువులకు చూడి పరీక్షలు, 35 పశువులకు పేడ రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఏరియా పశువైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టి నాయుడు, 1962 అంబులెన్స్ వెటర్నరీ అసిస్టెంట్ కిషోర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సౌజన్య, ల్యాబ్ టెక్నీషియన్ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
శనివారం, 27 మే 2023

## బ్యాంకు రుణాలను
# మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**– నగర పంచాయితీ చైర్‌పర్సన్ సరోజిని – మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం**



**నెల్లిమర్ల, మే 26 ప్రభాతవార్త :** బ్యాంకు లింకేజి రుణాలను ఉపయోగించుకుని మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని అన్నారు. నగర పంచాయితీ మెప్మా సిఎంఎం దన్నాన గోవింద రావు ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు స్థానిక మొయిద జంక్షన్‌లో శుక్రవారం మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఏర్పాటుచేశారు. ఈ మార్కెట్‌ను చైర్‌పర్సన్ సరోజిని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పథకాలు, చిన్న వ్యాపారాల ద్వారా ఆర్థికంగా మెరుగైన జీవనం సాధించాలని అన్నారు. మెప్మా ద్వారా అందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా మిగిలిన వారికి క్రమంగా రుణాలుపొందే అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగరపంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కొరుకొండ వెంకటకృష్ణారావు, నగర పంచాయితీ కమీషనర్ పి. బాలాజీ ప్రసాద్, టిఎల్‌ఎఫ్ అధ్యక్షురాలు కనకల హైమావతి, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, వైసిపి మహిళా నాయకురాలు సముద్రపు రమణమ్మ, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు, సిఓ పోలినాయుడు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ ఫిజీషియన్ మెడికల్ క్యాంప్



**కురుపాం, మే 26 ప్రభాతవార్త :** కురుపాం మండలం కురుపాం1 సచివాలయం పరిధిలో గల మంతిని వలస గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్(104) మెడికల్ క్యాంప్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావాడ రామభద్రపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చీకటి శంకర రావు 65 మంది రోగులను వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపి, షుగర్ టాబ్లెట్లు క్రమం తప్పకుండా వేయాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వడ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పి జాకబ్, ఏఎన్ఎంలు నిర్మల, పద్మ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, సిహెచ్‌డబ్ల్యులు పాల్గొన్నారు.

# మహానాడును విజయవంతం చేయాలి

**టీడీపీ యువనేత గొంప క్రిష్ణ**



**శృంగవరపుకోట/కొత్తవలస, మే 26 ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి వేమగిరిలో ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ యువనేత గొంపక్రిష్ణ తెలిపారు. నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలను పెద్ద ఎత్తున తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. టీడీపీ శ్రేణులును తరలించేందుకు నియోజకవర్గంలో అయిదు బస్సులు, 15 కార్లును ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గం నుంచి సుమారు 250 మందికి పైగా టీడీపీ శ్రేణులను తరలిస్తున్నామని వారికి రాజమండ్రిలో రెండు రోజుల పాటు ఉండేందుకు తగిన వసతులు ఏర్పాటు చేశామన్నారు. గతంలో విజయనగరంలో జరిగిన చంద్రబాబు పర్యటనకు అలాగే ఇటీవల ఎస్.కోటలో జరిగిన చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు తనవంతు కృషి చేశానని అలాగే ఇపుడు జరగనున్న మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి టీడీపీ శ్రేణులును తరలించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నావంతు కృషి చేస్తున్నానని అందుకు నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు మంచి ఉత్సాహంతో మహానాడు కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే ఇటు చంద్రబాబు పర్యటన, అటు లోకేష్ బాబు పాదయాత్రలతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లి టీడీపీపార్టీ అధికారంలోకి రావడం ఖాయమని యువనేత గొంప క్రిష్ణ తెలిపారు.

# నేడు ప్రపంచశాంతి ప్రార్థన మెగా కార్యక్రమం





**విజయనగరం టౌన్, మే 26 ప్రభాతవార్త :** క్రీస్తు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 27న శనివారం ప్రపంచ శాంతి ప్రార్థన మెగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఐక్యవేదిక కన్వీనర్ పాస్టర్ యెబ్బోజు చౌదరి వెల్లడించారు. పట్టణంలోని స్టేడియం పేట గ్రేస్ గాస్పల్ చర్చిలో శుక్రవారం పాస్టర్ల సమావేశాన్ని నిర్వహించి ప్రపంచ శాంతి ప్రార్థనల కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ చౌదరి మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న అనేక సమస్యలైన ఉగ్రవాదం, పేదరికం, ఉపద్రవాలు వంటి ఆపదల నివారణకు జిల్లా పాస్టర్లందరితో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్లోబల్ డే ప్రేయర్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కంటోన్మెంట్ సీబీసీ చర్చిలో నిర్వహించే ఈ మెగా కార్యక్రమానికి పట్టణంలోని క్రైస్తవ ఆరాధకులు, వివిధ సంఘాల పాస్టర్‌లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్‌లు రెవరెండ్ పాల్సన్, వివేక్, ప్రేమానుబంధం, జాన్ మౌజెస్, సునీల్, మదు, రవికుమార్, పద్మకుమార్, పి.ఎస్.ప్రసాద్, శ్రీధర్, ఆనంద్, ఐసాక్, కరున్, ఏసుదాస్‌లు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతానికి కార్యోన్ముఖులు కావాలి



**గరివిడి, మే 26 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని మోడీ విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని బిజెపి విజయనగరం జిల్లా ఇన్‌ఛార్జి వి.వి. రామరాజా పిలుపునిచ్చారు. బిజెపి చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్.వి.ఎల్.ఎన్. రాజు ఆధ్వర్యంలో గరివిడి, చీపురుపల్లి మండల కార్యవర్గం విస్తృత స్థాయి సమావేశం గరివిడి బిజెపి కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రామరాజు మాట్లాడుతూ తొమ్మిదేళ్ళ మోడీ పాలన, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళే బాధ్యత కార్యకర్తలదేనన్నారు. ప్రపంచ దేశాలు మోడీ పాలనను జేజేలు పలుకుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మోడీ విధానాలే మళ్ళీ బిజెపిని అందలమెక్కిస్తాయన్నారు. పార్టీ విధివిధానాలు వివరించిన రామరాజు, బిజెపి బుక్‌లెట్‌ని ఆవిష్కరించారు. కార్యకర్తలు, ఇంటింటికి వెళ్ళి మోడీ సర్కార్ పథకాలు, సంక్షేమ అభివృద్ధి వివరాలతో కూడిన బుక్‌లెట్‌ని పంపిణీ చేయాలన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్.వి.ఎల్.ఎన్.రాజు, జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డి పావని, ఉత్తరాంధ్ర బిజెపి కన్వీనర్ డి.శంకరలాల్‌శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యుడు తీగల హరి, ఆచారి, గొంటిబోయిన త్రినాద్, రాము, యు.రాజేష్‌వర్మ, ఎస్.వెంకట అప్పారావు, ఇప్పిలి నీలకంఠం తదితరులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించారు.

# వాలంటీర్లను సన్మానించిన ఎంపిపి గేదెల



**లక్కవరపుకోట, మే 26 ప్రభాతవార్త :** మండలంలోని కిత్తన్నపేట మార్లపల్లి, కిత్తనపేట గ్రామ సచివాలయ వాలంటీర్లను శుక్రవారం జరిగన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను దుశ్శాలువాతో సత్కరించి ప్రభుత్వం ప్రకటించిన అవార్డులను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఆయన వాలంటీర్ల సేవలను కొనియాడారు. వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అవి నీతికి తావు లేకుండా ఎటువంటి తారతమ్యాలకు తావు లేకుండా అర్హులందరికీ ఇంటికి తీసుకు వెళ్లి అందిస్తున్న ఘనత వాలంటీర్లదేనన్నారు. అటువంటి వీరిని అవార్డ్స్‌తో గౌరవించడం సంతోసించదగిన విషయమన్నారు. కరోనా సమయంలో వీరు చూపిన ధైర్యం మెచ్చుకోదగినదన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ముఖ్య అనుసంధానకర్తలుగా వీరు ప్రజలకు చేస్తున్న సేవ గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సన్నుబాబు, ఎంపీటీసీ గౌరమ్మ, వీరబాబు, పైడిరాజు, రమేష్, దుక్క రవణమ్మ, పిల్లల జ్యోతిరామ్, ఏఎంసీ డైరెక్టర్ కొట్యాడ శ్రీనివాస రావు, ఎంఈఓ, కూర్మారావు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలి



**పార్వతీపురం, మే26 ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తద్వారా చాలా వరకు వ్యాదులు దరిచేరకుండా అరికట్టవచ్చని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు కోరారు. ఈ మేరకు ఆయన 14వ వార్డులో డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో దోమల ఆవాసాలను గుర్తించి తగు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా నీరు నిల్వ ఉండేందుకు ఉన్న కారకాల పై దృష్టి పెట్టాలన్నారు. ఇళ్లల్లో ఉండే ఫ్రిజ్‌లు, ఎసి కూలర్‌లో కూడా దోమల ఆవాసాలకు కారణమైన నీటి నిల్వలను ఏ విధంగా గుర్తించి నివారించాలో ఆయన స్థానికులకు వివరించారు. వీటిలో ఎక్కువగా డెంగ్యూ జ్వరాలకు కారణమైన దోమలు వృది చెందుతాయని, అదేవిధంగా ఇంటి పరిసరాల్లో ఉండే మురుగు నీటిలో మలేరియా జ్వరాలకు కారణమైన దోమలు వృద్ధి చెందుతాయన్నారు. వైద్య సిబ్బంది సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పరిసరాల శుభ్రత పై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి, దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జ్వరాలను గుర్తిస్తే వైద్య సిబ్బంది అవసరమైన పరీక్షలు చేసి మందులు ఇవ్వటంతో పాటుగా, అందుకు కారణమైన మూలాలను ఆవాసాలలో గుర్తించి, నివారణ చర్యలు చేపట్టడం ద్వారా వ్యాదులు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చని డిఐఒ జగన్మోహనరావు సూచించారు. సూపర్ వైజర్స్ పుష్ప, జయగౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి మాట్లాడే తీరు ఇదేనా



**బొబ్బిలి, మే 26 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి ,తన కుమారుడు మాట్లాడే తీరు చూస్తే వారికి మతిభ్రమించిందేమానన్న సందేహం కలుగుతోందని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి స్థాయి వ్యక్తులను సంభోదన మంచిగా లేకపోవడం చూస్తే ఆయన ఏస్థితిలో ఉన్నారో ప్రజలకు అర్థం అవుతోందన్నారు. రాజకీయాలలో విమర్షలు ప్రతి విమర్షలు ఉన్నా హుందాగా ఉండాలన్నారు. తెలుగుదేశం పార్టీనాయకులు, జనసేన నాయకులు పొత్తులు చూస్తే ఎక్కడ పొంతనలేదన్నారు. వైఎస్ఆర్ పార్టీనాయకుడు, ముఖ్యమంత్రి అన్నివర్గాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దానిని అమలు చేయడంలో పక్కా ప్రణాలికతో చేయడం చూసి వార్వలేకున్నారన్నారు. ఇప్పటికే 98శాతం ఇచ్చిన హామీలు పూర్తి చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. 2024లో 175 స్థానాలు గెలుచుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణా రావు, మండల పార్టీ అద్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, మరిపి తిరుపతిరావు, రుంకాన పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ



**మెరకముడిదాం, మే 26 ప్రభాతవార్త :** మండలంలోని చిన్నపూతికవలస గ్రామంలో ఇటీవల అగ్నికి ఆహుతై ఏడు ఇల్లు కాలిపోయాయి. శుక్రవారం బాధితులకు ఇండియన్ రెడ్‌క్రాస్ తరపున నిత్యావసర వస్తువులు, వంటపాత్రలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ మజ్జిశ్రీనివాసరావు, వైఎస్సార్ పార్టీ నాయకులు బూరాడ చిన్నప్పలనాయుడు, సచివాలయ పార్టీ కన్వీనర్, వైస్ ప్రెసిడెంట్ అట్టాడ బలరాం, జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు బి.వి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

# మనోభావాలు దెబ్బతీసే ప్లెక్సీలను వెంటనే తొలగించాలి

**– జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు, ఆదాడ మోహన్‌రావు**



**విజయనగరం టౌన్, మే26 (ప్రభాత వార్త) :** పట్టణంలో పలు ప్రధాన కూడళ్లలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుకు పల్లకి మూస్తున్నట్లు ముఖ్యమంత్రి జగన్ పోటోతో పేదలకు పెత్తందారులకి మధ్య జరిగే యుద్ధం అని జనసైనులకు, పవన్ అభిమానుల మనోభావాలను కించపరిచేలా వేసిన ప్లెక్సీలు తక్షణమే తొలగించాలని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు, ఆదాడ మోహన్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయాన్నే పట్టణంలో వెలసిన ఈ ప్లెక్సీలు ప్రజల్లో చర్చినీంశంగా మారడంతో జనసేన నాయకులు గురాన అయ్యలు, ఆదాడ మోహన్ రావులు అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీసు ఆస్మా పర్వీన్‌కి పేరూ ఊరూ లేని ఈ ప్లెక్సీలను తక్షణమే తొలగించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి ప్లెక్సీలు వేయించే తీరు చూస్తుంటే వైఎస్ఆర్‌సీపీ దిగజారుడు రాజకీయాలకు ఎంత పాల్పడుతుందో అర్థమవుతుందన్నారు. అధికారం పోతుందని భయంతో, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం రోజురోజుకూ సన్నగిల్లుతున్న తరుణంలో వేసిన ప్లెక్సీల్లో ..ఎవరూ వేయించారో చెప్పుకోలేక అటు... ఇటు కాకుండా చులకన రాజకీయాలు చేస్తున్నారని అధికార పార్టీపైన, స్థానిక వైఎస్ఆర్‌సీపీ నేతలపై ధ్వజమెత్తారు. జనసేనకు అధికారం లేకపోయినా, ఒక్క ఎమ్మెల్యే లేకపోయినా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిత్యం ప్రజల పక్షాన నిలబడి చేస్తున్న సేవలను చూస్తూ ఓర్వలేక ఇటువంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. ఇటువంటి చర్యల వలన జనసైనుకులకు, పవన్ అభిమానుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉన్నందున, ఇటువంటి సమయాల్లో శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందని, తక్షణమే ఈ ప్లెక్సీలను తొలగించాలని, లేదంటే జనసేన పార్టీ మనోభావాలను కాపాడుకునేందుకు అధికారపార్టీకి జనసేన తడాఖా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వానికి, జగన్‌కి వ్యతిరేకంగా ఎవరైనా సోషల్ మీడియా పోస్టులు పెడితే సిఐడి కేసులు పెడుతున్నారని... అదేవిధంగా ఇప్పుడు ప్రతిపక్ష నేతలను కించపరిచే విధంగా ప్లెక్సీలు పెట్టినవారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంటి రాజు, వి.నవీన్‌కుమార్, ఎం.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను తరచూ పర్యవేక్షించాలి

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ కేసలి అప్పారావు**



**గుర్ల, మే 26 ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాలను సిబ్బంది తరుచూ పర్యవేక్షించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సూచించారు. శుక్రవారం తాతావారి కిత్తలి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో అందుతున్న సేవలు సౌకర్యాలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న మహిళా పోలీస్, ఆరోగ్య కార్యకర్తలు తరుచుగా కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని, వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య పరంగా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున కేంద్రంలో గల పిల్లలు విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఆ గ్రామంలో గల ఇద్దరు నిరుపేద బాలికలకు గ్రామ సర్పంచ్ బి.గంగమ్మ. నిత్యావసర వస్తువులు కోసము వితరణను చైర్మన్ అప్పారావు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లాన మంగమ్మ, తెట్టంగి పిఏసిఎస్ ప్రతినిది రాముునాయుడు, మహిళా శిశుసంక్షేమశాఖ ప్రాజెక్ట్ అధికారి ఆరుద్ర, జిల్లా మిషన్ వాస్త్సల్య సిబ్బంది యాళ్ళ నాగరాజు, సంధ్య, మహిళా పోలీస్ బోగి నీలిమ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రీసర్వేతో రైతులకు మేలు : వైస్ ఎంపీపీ సుధారాజు



**శృంగవరపుకోట, మే 26 ప్రభాతవార్త :** భూముల రీసర్వేతోనే రైతులకు మేలు జరుగుతుందని ఎస్.కోట వైస్ఎంపీపీ ఇందుకూరి సుధారాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని ముషిడిపల్లి గ్రామంలో శనివారం నుంచి జరగనున్న భూముల రీసర్వే కార్యక్రమంపై రైతులతో ముందుగా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైస్ఎంపీపీ సుధారాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రీసర్వే జరుగుతున్న సమయంలో రైతులు తమ భూములు వద్ద ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనువాసరావు, మాజీ సర్పంచ్ ముత్యాల సన్యాసిరావు, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల బిల్లులు సిద్ధం చేయండి

**– జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**





**విజయనగరం, మే26 (ప్రభాత వార్త) :** ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులన్నీ అప్‌లోడ్ చేసేందుకు సిద్ధం చేయాలని, అధికారులను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశించారు. కొద్ది రోజుల్లో ప్రభుత్వం పెండింగ్ బిల్లు లకు నిధులను విడుదల చేసే అవకాశం ఉందని చెప్పారు. నెల్లిమర్ల, చీపురుపల్లి, గజపతినగరం, బొబ్బిలి, ఎస్.కోట, విజయనగరం నియోజకవర్గాల్లో, గ్రామీణ ఉపాధిహామీ పథకం కన్వర్జెన్సీ నిధులతో జరుగుతున్న ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు, ఇతర నిర్మాణాల పెండింగ్ బిల్లులపై జెడ్‌పి సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధిహామీ పథకం క్రింద కన్వర్జెన్సీ నిధులతో పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతా పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇవే కాకుండా వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖ, నీటిపారుదల శాఖలకు సంబంధించిన పనులను కూడా నిర్వహించారన్నారు. ఈ పనులకు సంబంధించి ఇప్పటికే సుమారు రూ.38 కోట్ల బిల్లులను అప్‌లోడ్ చేయడం పూర్తి అయ్యిందని చెప్పారు. సుమారు మరో రూ.7 కోట్లు బిల్స్ అప్లోడ్ చేయాల్సి ఉందన్నారు. ఇవి కాకుండా ఇంకా మరికొన్ని విభాగాల్లో బిల్లులు పెండింగ్ ఉన్నాయని, వాటిని కూడా రేపటిలోగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎంసిసి స్థాయిలో, డిసిసి స్థాయిలో ఎక్కడా బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. వీటికి సంబంధించిన సాంకేతిక సమస్యలపై చర్చించారు. యుద్ద ప్రాతిపదికన 24 గంటల్లో బిల్లులన్నీ అప్‌లోడ్ చేసేందుకు సిద్ధం చేయాలని, ఎక్కడా పెండింగ్ ఉండకూడదని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్‌పి సిఈఓ ఎం.అశోక్‌కుమార్, డ్వామా పిడి జి.ఉమాపరమేశ్వరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బి.ఉమాశంకర్, పంచాయితీరాజ్ ఎస్ఈ బిఎస్ఆర్ గుప్త, వివిధ శాఖల అధికారులు, ఎంపిడిఓలు, ఉపాధిహామీ ఎపిఓలు, అధికారులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో కలెక్టర్ నిశాంత్ కుమార్ పర్యటన



**గుమ్మలక్ష్మీపురం మే 26 ప్రభాతవార్త :** గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ లోని లోవముతా ప్రాంతంలోని శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు గిరిజన ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేగిడి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి, నాడు-నేడు పనులు, గృహ నిర్మాణం పనులు తనిఖీ చేసిన కలెక్టర్, మేదరగండ గ్రామంలో నాడు- నేడు పనులు తనిఖీ చేశారు. రేగిడిలో నాడు-నేడు పనులకు రూ.15.93 లక్షలు, మేదరగండలో రూ11.97 లక్షలు మంజూరైంది. నాడు-నేడు పనులు వేగవంతం చేసి బడులు ప్రారంభమయ్యే నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యతలో రాజీ పడరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మంజూరు చేసిందని అంతే ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలలు ఆహ్లాదంగా తయారుకావడం, విద్యార్థులు మంచి వాతావరణంలో చదువుకోవడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించారు. అన్ని మందులు, ముఖ్యంగా అత్యవసర మందులు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. వైద్యం కోసం వచ్చే వారికి మంచి వైద్యం అందించాలని ఆయన ఆదేశించారు. వైద్యం కోసం ఎక్కువగా గిరిజనులు వస్తారని, వారితో మమేకమై వైద్యం అందించాలని అన్నారు. ఫ్యామిలీ డాక్టరు వైద్య సేవలు గ్రామాల్లో పక్కాగా నిర్వహించాలని, కదల లేని స్థితిలో ఉన్న వారిని ఇంటివద్దనే కలిసి వైద్యం అందించాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో ఆహారం, రికార్డులు, చిన్నారులకు బోధనా తీరును పరిశీలించారు. చిన్నారులతో రైమ్స్ చెప్పించారు. జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులకు మంచి ఆహారం అందించాలని, తద్వారా పౌష్ఠికాహారం అంది వారి బంగారు భవితకు బాటలు పడతాయన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ సక్రమంగా ఉండాలన్నారు. గృహ నిర్మాణాలు త్వరితగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణంపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. నిర్మాణ సామగ్రి అందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు వేగవంతం చేసి జిల్లాను ఆదర్శంగా నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బగాది జగన్నాథరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయగౌరి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్ తాసిల్దార్ రాములమ్మ, ఎంపీడీవో సాల్మన్‌రాజ్ పాల్గొన్నారు.

# తారు రోడ్డు ప్రారంబించిన ఎమ్మెల్యే అలజంగి



**బలిజిపేట, మే 26, ప్రభాతవార్త :** మండలంలోని నూకలవాడ గ్రామానికి ఒక కోటి 55 లక్షల రూపాయలతో నిర్మించిన తారు రోడ్డు శుక్రవారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను ఒకదాంతో ఒకటి అనుసంధానం చేసే ప్రయత్నంలో వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి తారు రోడ్డు సౌకర్యాన్ని కల్పిస్తోంది. అందులో భాగంగానే బలిజిపేట వంతరం రోడ్డు నుండి నూకలవాడ గ్రామానికి కోటి 55 లక్షల రూపాయలతో ప్రయాణికుల ఇక్కట్లను తీర్చేందుకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురిపి వెంకటరమణ, మండల అధ్యక్షురాలు జి.నాగమణి, ఎంపీడీవో భానుమూర్తి, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు పాలవలస మురళి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

**– మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**



**లక్కవరపుకోట, మే 26 ప్రభాతవార్త :** మండలంలో గత రెండు రోజులుగా అనూహ్యంగా వీచిన ఈదురుగాలులకు అకాల వర్షాల కారణంగా పిడుగులవలన నష్టపోయిన రైతులకు పంటకు మరియు పశువులకు నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలని శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి డిమాండ్ చేశారు. శుక్రవారం, లక్కవరపుకోటలోని వారి నివాసంలో కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడుతూ గత రెండు రోజులుగా నియోజకవర్గంలో ఈదురుగాలులు, పిడుగులు అధికంగా వేయడంతో బీభత్సం సృష్టించి రైతుల యొక్క పశువులు, మామిడి, అరటి తోటలు ద్వంసమై తీవ్రంగా నష్టపోయారని అలాంటి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే చెల్లించి, ఆదుకోవాలని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులకు హితవు పలికారు. రైతులు తమ పంటలను ఆరుగాలాలు చెమటోడ్చి కష్టపడి పెట్టుబడి పెట్టి పండించిన పంటలు ప్రకృతి వైపరీత్యాల వలన నష్టం జరిగితే ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించి, రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నియోజకవర్గంలోని ఐదు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు రైతుల మామిడి తోటలతో పాటు అరటి తోటలు ఎంతమేరా ఈదురు గాలులకు నష్టం వాటిల్లిందో అంచనా వేయాలని తదుపరి ప్రభుత్వం నిబంధనల మేరకు రైతులకు అందించాల్సిన పంట నష్టం వెంటనే రైతులకు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో రైతులతో ఆయా కార్యాలయాల వద్ద ధర్నాలు చేయడం తప్పదని హెచ్చరించారు.

# మహానాడును విజయవంతం చేద్దాం..



## – మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

**శృంగవరపుకోట, మే 26 ప్రభాతవార్త :** రాజమండ్రి వేమగిరిలో ఈనెల27,28 తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎస్.కోట నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున టీడీపీ శ్రేణులు తరలిస్తున్నామని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి తెలిపారు. 12 బస్సులు, సుమారు100 కార్లను ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గం నుంచి దాదాపు వెయ్యి మందికిపైగా టీడీపీ శ్రేణులును మహానాడు కార్యక్రమానికి తరలిస్తున్నామని తెలిపారు. మహానాడు సభలకు వస్తున్న టీడీపీ శ్రేణులు కోసం రాజమండ్రిలో అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. మహానాడు కార్యక్రమానికి ఎంతో ఉత్సాహంతో వస్తున్న టీడీపీ శ్రేణులందరుకూ పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నామని మహానాడు కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేద్దామని మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి తెలిపారు. 27వ తేదీ శనివారం ఉదయం 7గంటలకు టీడీపీ శ్రేణులందరుతో కలిసి కొత్తవలస పెట్రోల్ బంక్ వెనుక ఉన్న కార్యాలయం నుంచి రాజమండ్రి మహానాడు కార్యక్రమానికి బయలు దేరుతామని మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పలబాలాజీ రాంప్రసాద్ పాల్గొన్నారు.

# నెల్లిమర్లలో ఘనంగా వాలంటీర్లకు వందనం



**నెల్లిమర్ల, మే 26 ప్రభాతవార్త :** నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని మొయిద జంక్షన్ 1,2 వార్డు సచివాలయాల్లో శుక్రవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురు వలంటీర్లను సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులతో సత్కరించారు. వారికి నగదు ప్రోత్సాహకాలను కూడా అందించారు. ఛైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, చిక్కాల సాంబశివ రావుల చేతుల మీదుగా వలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి 2,3 వార్డుల కౌన్సిలర్లు పైల భారతి, మొయిద శ్రీనివాసరావు బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమలులో వాలంటీర్లదే కీలక పాత్ర అన్నారు. వాలంటీర్ల వ్యవస్థతో పారదర్శక పాలన జరుగుతున్నదని, ఆర్థిక సదుపాయాలు ఇంటి వద్దనే లబ్దిదారులు అందుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్‌తో పాటు కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, కౌన్సిలర్ జనా సంధ్యారాణి, మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, ఆర్ఐ త్రినాధనాయుడు, బి.శ్రీనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, సచివాలయ గృహ సారథులు, మెప్మా సిఎంఎం గోవిందరావు, పోలినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంఆర్సి కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఇఓ



**కురుపాం, మే 26 ప్రభాతవార్త :** మండల రిసోర్స్ కేంద్రాన్ని విద్యా శాఖాధికారి ప్రేమ్‌కుమార్ ఆకస్మికంగా ఎంఆర్సిని తనిఖీ చేశారు. అనంతరం మండలంలో ఉన్నటువంటి నాడు నేడు పాఠశాల వివరాలను, జీవీకే పాయింట్ కిట్స్ కోసం సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరరావు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులను వేగవంతం చేయండి

## – ఎంపీడీవో శ్రీనివాసరావు



**వంగర, మే 26 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా మండలంలోని ఫేజ్ -2లో మిగిలి ఉన్న, ఫేజ్ -3లో మంజూరు కాబడిన నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో వి.శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం ఆయన మండల పరిషత్తు కార్యాలయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని లేదంటే తీవ్రమైన, కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. జూన్ 12వ తేదీలో ఫేజ్-2లో మంజూరైన పనులు పూర్తి చేయడానికి సన్నద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. హౌసింగ్ ప్రోగ్రెస్ కూడా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్‌డబ్ల్యూపిసి, హార్టికల్చర్‌కు సంబంధించిన రైతుల భూములను ఐడెంటిఫికేషన్ చేసి వేగవంతం చేయాలని వారికి ఆదేశించారు. ప్రతి ఒక్క జాబ్ కార్డు హోల్డర్‌కు 272 రూపాయలు వేతనం అందేలా చర్యలు చేపట్టి, ఆవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. పని ప్రదేశాల్లో కూలీలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని, మంచినీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్టు వంటివి తప్పక ఏర్పాటు చేయాలని ఆదిశగా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టని సిబ్బందిపై వేటు తప్పదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏపీఓ సంగంనాయుడు, ఎంఈఓ వై.దుర్గారావు, ఏపీఎంఎం చక్రపాణి, ఈఓపిఆర్డి త్రినాధరావు, ఈసి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రధానోపాధ్యాయులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు అభినందనీయం



**దత్తిరాజేరు, మే 26 ప్రభాతవార్త :** గ్రామ వాలంటీర్లు ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంపిపి గేదెల సింహాద్రప్పలనాయుడు అన్నారు. మండలంలోని శుక్రవారం పెదకాద, పెద మానాపురం గ్రామంలో నిర్వహించిన వందన కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు సన్మానాలు చేసి సేవా మిత్ర అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం జన్మభూమి కమిటీల ద్వారా చేసిన అవినీతికి అడ్డుకట్ట వేసి పారదర్శకంగా అవినీతి రహితంగా ప్రజలకు వాలంటీర్ల్ సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజల వద్దకే చేరువేసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వాలంటీర్ వ్యవస్థను రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, ఎంపిటిసి సత్యంస్వామి రెడ్డి, ఈశ్వరరావు, కుమార్‌నాయుడు, గొభ్యాం సర్పంచ్ లక్ష్మునాయుడు, కొత్తల తవుడు రెడ్డి పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించాలి



**పాచిపెంట, మే 26 ప్రభాతవార్త :** మండలంలోని విశ్వనాథపురంలో పనిచేసిన గ్రీన్ అంబాసిటీర్లకు ఎనిమిది నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని గ్రీన్ అంబాసిడర్స్ కె.లక్ష్మణ, కోమటిపల్లి రాము, కె.రాంబాబుతో పాటు సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్స్‌ను అన్ని విధాల ఆదుకోవాలని వేతనాలు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్లను గాలికి వదిలేసిందని వారు వపోయారు. కరోనా కాలం నుంచి పల్లెలను పరిశుభ్రంగా ఉంచడలో ఎతో కీలకపాత్ర వహించిన పంచాయతీ కార్మికులు రోజు గడవడమే కష్టంగా ఉందని వారు తెలిపారు. పారిశుద్ధ్యం పనులపై ఆధారపడి జీవనం గడుపుతున్నామని అయినప్పటికీ అప్పుడప్పుడు తమ పిల్లతో పాటు, పస్తులు ఉండాల్సిన వస్తోందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం వారిని ప్రత్యేకంగా గుర్తించి పల్లెలను, పల్లెల ప్రజలను ఆరోగ్యంగా ఉండటంలో కీలకపాత్ర వహించిన గ్రీన్ అంబాసిడర్‌ను పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించి నెలలు ఉన్న బకాయిలు కూడా వెంటనే చెల్లించాలని వారికి బూట్లు, ఆధునాతమైన కిట్టు, మాస్కులు పంపిణీ చేసి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

# పశువుల అక్రమ రవాణాపై చర్యలు : ఆర్‌డిఓ



**విజయనగరం, మే26 (ప్రభాత వార్త) :** అనుమతులు లేకుండా, ఎన్ఓసిలు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేసేవారిపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఓ సూర్యకళ తెలిపారు. శుక్రవారం ఆమె ఛాంబర్‌లో జంతు సంక్షేమ కమిటీ డివిజినల్ స్థాయి సమావేశం ఆర్‌డిఓ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమ రవాణాను అరికట్టడానికి మండల స్థాయిలో ఎస్.హెచ్.ఓ, తహశీల్దార్, ఎంపిడిఓ అధ్వర్యంలో కమిటీలను పటిష్ట పరిచి పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఎపి గో సంరక్షణ కమిటీ అధ్యక్షులు లొగిస రామకృష్ణ మాట్లాడుతూ సంతల్లో పశువుల కోసం కనీస సదుపాయాలు ఉండడం లేదని, మండల స్థాయి సమావేశాలు నిర్వహించాలని కోరగా ఆర్‌డిఓ స్పందించారు. మండల స్థాయి కమిటీలు సంతల్లో పశువుల సంరక్షణకు అవసరమగు మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. వీధి కుక్కలను హింసాత్మకంగా చంపకుండా అనిమల్ బర్త్ కంట్రోల్ ప్రోగ్రాం ద్వారా వాటి సంతతిని నిరోధించాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా.సత్యనారాయణకు తెలిపారు. గో మాంసాన్ని యధేచ్ఛగా విక్రయిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకొని గోవధను చట్టపరంగా నిరోధించాలని పట్టణ అధ్యక్షులు సోంబాబు కోరారు. కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు కమిటి సభ్యులకు ఐడెంటిటీ కార్డులను జారీ చేస్తామని ఆర్‌డిఓ తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్‌పి ఆర్.గోవింద రావు, డివిజినల్ పంచాయతీ అధికారి మోహన్‌రావు, తహశీల్దార్ బంగార్రాజు, పశు సంవర్ధక శాఖ డిడి రామచంద్ర రావు, సిఐ తిరుపతినాయుడు, డివిజినల్ పిఆర్ఓ జానకమ్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ వితరణ



**కురుపాం, మే 26 ప్రభాతవార్త :** కురుపాం మండలం మంతినివలసలో ఇళ్ళు పూర్తిగా కాలిపోయిన బాధిత కుటుంబానికి రెడ్‌క్రాస్ సభ్యులు నిత్యావసర వస్తువులు అందించారు. శుక్రవారం మన్యం జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షులు మంచుపల్లి శ్రీరాములు, కార్యదర్శి నాగభూషణం అద్వర్యం ఇటీవల విద్యుత్ షార్ట్ సెక్యూర్టు అవ్వడం తో ఇల్లు పూర్తిగా కాలిపోయిన కుటుంబానికి నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి టర్పన్ అందించారు. కురుపాం రెడ్ క్రాస్ సభ్యులు బరాటం గంపశ్వమేశ్వరరావు, కళింగ వైశ్య డైరెక్టర్ కొత్తకోట సురేష్, కురుపాం కళింగ వైశ్య అధ్యక్షులు కొత్తకోట రవేంద్ర కుమార్, పట్నాన వినోద్, శ్రీనివాసరావు తదితరుల పాల్గొన్నారు.

# గ్రామ వాలంటీర్లకు వందనం కార్యక్రమం



**బలిజిపేట, మే 26, (ప్రభాత వార్త) :** గ్రామ వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని నూకలవాడ గ్రామంలో వారంటీర్లలకు సన్మాన కార్యక్రమం జరిగింది. పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతులమీదుగా జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన మండలంలోని పలగర గ్రామ పంచాయతీకి చెందిన పుష్ప మేరీ, అంపావల్లి గ్రామ పంచాయతీకి చెందిన ఐక శంకరరావుకు సేవ వజ్రా అవార్డులతో పాటు చెరో 30 వేల రూపాయల నగదును జోగారావు అందించారు. వీరితో పాటుగా మరో నలుగురు వాలంటీర్లకు సేవరత్న అవార్డులతో పాటు చెరో 20వేల రూపాయలు నగదు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లంతా ఎంతో కష్టపడి పని చేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి వారసులుగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నూకలవాడ, పలగర, చిలకలపల్లి, తుమ్మరాడ, వెంగాపురం, బలిజిపేట, పెదపెంకి-1, పెదపెంకి-2, వంతరం, అంపావళి, గంగాడ,గలవల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించిన వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, మండల అభివృద్ధి అధికారి ఎ.భానుమూర్తి, మండల అధ్యక్షురాలు జి.నాగమణి, గ్రామ సర్పంచ్ కురిటి వెంకటరమణ, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు పాలవలస మురళి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనధికార లేఅవుట్‌పై చర్యలు



**గజపతినగరం, మే 26 ప్రభాతవార్త :** గజపతినగరం పంచాయతీలో అనధికార లే అవుట్‌పై స్థానిక రెవెన్యూ అధికారులు శుక్రవారం చర్యలు చేపట్టారు. అలాగే లేఅవుట్ ఆనుకుని ఉన్న ఆక్రమణలను కూడా తొలగించారు. గజపతినగరంలో నూతనంగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు పక్కన ఓ రిటైర్డ్ ఇంజనీర్ తన స్థలంలో అనధికారికంగా లే అవుట్ ఏర్పాటు చేశారు. అలాగే తన స్థలాన్ని ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమితోపాటు, కాలువ స్థలాన్ని కూడా కబ్జా చేసి రోడ్డు నిర్మాణానికి ప్రయత్నం చేశారు. దీంతో కొందరు రైతులు తహశీల్దార్ అరుణ్‌కుమారికి సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు తహశీల్దార్ ఆదేశాలతో గ్రామ రెవెన్యూ అదికారి సతీష్‌తోపాటు మరికొందరు రెవెన్యూ సిబ్బంది అనధికార లేఅవుట్‌లోకి వెళ్ళి లే అవుట్‌లో వేసిన రాళ్ళను జెసిబితో తొలగించారు. పక్కన గల అక్రమణలను కూడా తొలగించారు. సంబందిత లేఅవుట్ యజమానికి హెచ్చరికలు జారీ చేశారు.

# పైనాపిల్ రైతులకు మార్కెటింగ్ సౌకర్యం



## – డిహెచ్ఓ సత్యన్నారాయణరెడ్డి

**సీతంపేట, మే 26 ప్రభాతవార్త :** పైనాఫిల్ రైతులకు గిట్టుబాటు ధర కలిగేలా మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని పార్వతీపురం మన్యం జిల్లా ఉద్యానశాఖ అధికారి సత్యన్నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఎ కార్యాలయంలో పైనాఫిల్ రైతులు, ఎన్‌జిఓ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఎ పిఓ కల్పనకుమారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 66 రైతు బజార్లలో పైనాపిల్ పంటను అమ్ముకునేందుకు వీలుగా అనుమతులు తీసుకున్నామని తెలిపారు. ఈ 66 రైతు బజార్లలో ఎక్కడైనా రైతులు తమ పంటను అమ్ముకోవచ్చని అన్నారు. అందరూ ఒకే రైతుబజార్ కాకుండా అన్ని రైతు బజార్లకు అందరూరైతులు వెళ్లేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పంటను ఒకేసారి కాకుండా విడతల వారీగా కోసుకోవాలని అన్నారు. రైతు బజార్లలో అమ్ముకోవడానికి అవసరమయ్యే అనుమతులను 27వ తేదీ నుంచిఐటీడీఎలోని ఉద్యానశాఖ సిబ్బంది ద్వారా తీసుకోవచ్చని పేర్కొన్నారు. అనుమతులు కావల్సిన వారు తమ సంఘం యొక్క బ్యాంక్ పాస్‌బుక్, రైతు ఆధార్‌కార్డు, ఒక ఫోటో తీసుకు రావాలని సూచించారు. రైతు బజార్లలో అమ్ముకునేటప్పుడు ఏవైనా ఇబ్బందులు వస్తే వెంటనే ఉద్యానశాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. సమస్యను ఐటిడిఎ పిఓ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జీసీసీ డిఎం సంధ్యారాణి, ఎపిడి వెలుగు రమణ, ఉద్యానశాఖ అధికారులు జయంతి, అమరేశ్వరి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చినకాద క్షేత్ర సహాయకురాలుపై విచారణ



**దత్తిరాజేరు, మే26 (ప్రభాత వార్త) :** మండలంలోని చినకాద క్షేత్ర సహాయకురాలు ఉపాధి మస్టరులో అవకతవకలు జరిగినట్ల 9 మంది వేతనదారులు విజయనగరం స్పందనలో ఫిర్యాదు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ వైజాగ్‌లో నివాసం ఉంటున్న వారు పేరు మీద ఇక్కడ పని చేసినట్లు చూపించి వారి మీద డబ్బులు డ్రా చేసినట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. ఉపాధి ఏపీడీ జనార్ధన్ రావు గ్రామానికి వచ్చి వేతన దారులపై శుక్రవారం విచారణ చేపట్టారు. వారు చెప్పిన వివరాలను రాసుకొని సిస్టంలో వేతన దారుల యొక్క పని దినాలను, మస్టర్లను చూసి అవకతవకలు జరిగినట్లయితే క్షేత్ర సహాయకు రాలపై చర్యలు తీసుకుంటామని ఏపీడి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సత్యవతి టి.ఎ.త్రినాధ పంచాయతీ కార్యదర్శి సూరినాయుడు వైయస్ఆర్ పార్టీ నాయకులు మొరార్జీ ఫిర్యాదుదారుడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు నిరుపమానం : జడ్పీ చైర్మన్



**గరివిడి, మే 26 ప్రభాతవార్త :** వాలంటీర్ల సేవలు నిరుపమానమని జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వానికి వారధులుగా నిలిచే వలంటీర్లు సేవలకు ప్రతిరూపాలుగా ఉండటం ముదావహమన్నారు. కొండపాలెం ఉన్నత పాఠశాలలో వాలంటీర్లకు వందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వలంటీర్లకు సత్కరించారు. ప్రభుత్వం వలంటీర్ల వ్యవస్థ ప్రారంభించి పేదలకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తలుగా నియమించిందన్నారు. వలంటీర్లు రునం తీర్చుకునే క్రమంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి వారికి పురస్కారాలతోపాటు నగదు అందించి వారికి గౌరవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పేదల తలరాతలు మార్చేందుకు గత నాలుగేళ్ళుగా జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విప్లవాత్మక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పేదల బాగుకోసం పరితపించే జగనన్న ప్రభుత్వానికి అండగా నిలవాలి, ఆశీర్వదించాలని ఆయన కోరారు. వలంటీర్ల సత్కార, పురస్కార కార్యక్రమంలో ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, కొండపాలెం సర్పంచ్, వైస్ ఎంపిపి జి.వి శ్రీరాములునాయుడు, ఎ.ఎం.సి మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, కొండపాలెం 4 ప్రాదేశిక సభ్యురాలు బొంపల్లి పద్మావతి, మాజీ వైస్ ఎంపిపి మల్లు రాంబాబు, వలిరెడ్డి లక్ష్మణ బొండపల్లి వెంకటరావు, శివుకు కాంతరావు, బమ్మిడి కార్తీక్, వాల్లె శ్రీను, మండలపరిషత్ కార్యాలయ ఏఓ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



**వేపాడ, మే 26 ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా నుంచి అక్రమంగా వేపాడ మండలానికి ఇసుక సరఫరా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసినట్లు వల్లంపూడి ఎస్.ఐ కె.రాజేష్ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం నుంచి ఇసుక అక్రమంగా వేపాడ మండల గ్రామాలకు సరఫరా చేసి అధిక ధరలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ఇసుకను సరఫరా చేయమే కాకుండా అధిక ధర వసూలు చేస్తున్నందున వల్లంపూడి పోలీసులు ఇసుక సరఫరా నిఘా పెట్టారు. గతంలో పోలీసులు అడపా దడపా కేసులు నమోదు చేసినా తరువాత చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఇసుక అక్రమ రవాణా జోరందుకుంది. ఈనేపథ్యంలో ఇసుక రవాణాపై రోజురోజుకు ఆరోపణలు పెరుగుతున్నందున పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఆ మేరకు గురువారం దేవరాపలిల నుంచి వేపాడకు ఇసుకతో వస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నూకలవాడలో పలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభించిన ఎమ్మెల్యే అలజంగి



**బలిజిపేట, మే 26 ప్రభాతవార్త :** గ్రామాలను అభివృద్ధి పరిచి పలు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు నేరుగా అందివ్వడమే వైయస్సార్ ప్రభుత్వ లక్ష్యమని పార్వతీపురం శాసన సభ్యులు అలజంగి జోగారావు అన్నారు. శుక్రవారం మండలంలోని నూకలవాడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యాలయాల ప్రారంభోత్సవం జరిగింది. పార్వతీపురం శాసన సభ్యులు అలజంగి జోగారావు చేతుల మీదుగా 25 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయం, 21.80 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, 17.50 లక్షల రూపాయలతో నిర్మించిన ఆరోగ్య కేంద్రం ఘనంగా ప్రారంభోత్సవానికి నోచుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను నేరుగా అందించడంలో దేశంలోనే ఒకటవ స్థానంలో నిలవడానికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని, అందులో భాగంగానే ప్రతి పంచాయతీకి ఒక సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం మొదలగు భవనాలు అవసరమని వాటిని అందివ్వడంలో ప్రభుత్వం సఫలీకృతమైందన్నారు. గ్రామ సర్పంచ్ కురిటి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామానికి ఆయా భవనాలు మంజూరు చేసి మరింత అభివృద్ధి పథంలో గ్రామాన్ని నడిపించడంలో ఎమ్మెల్యే జోగా రావు కృషి అభినందనీయమన్నారు. ఎప్పటికీ గ్రామ ప్రజలు ఆయనకు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.నాగమణి, మండల అభివృద్ధి అధికారి ఎ.భానుమూర్తి, మండల వైయస్ఆర్ పార్టీ అధ్యక్షులు పాలవలస మురళి, గ్రామ సర్పంచులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

## – సంక్షేమ పథకాలపై ఆరా తీసిన ఎమ్మెల్యే కళావతి



**వీరఘట్టం, మే 26 ప్రభాతవార్త :** వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హతే కొలమానంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని పీవీఆర్‌పురంలో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి గడపకు అందుతున్న సంక్షేమ పథకాలపై అధికారులను ఆరా తీశారు. పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా అమలవ్వడం లేదన్నారు. ఇళ్లు లేని ప్రతి పేదవాడికి సొంతింటి కలను సాకారం చేస్తూ సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల పెన్నిదిగా నిలిచారన్నారు. గ్రామంలో ఉన్న 380 కుటుంబాలను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సందర్శించి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రజాసంక్షేమం కోసం,పేదల అభివృద్ధి కోసం ఆహర్నిశలు పాటు పడుతున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కళావతి కోరారు. 2024లో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, సర్పంచ్ ఉదయాన జగన్మోహన్‌రావు (జగన్), జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, ఎఎంసి వైస్‌చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, శొంఠ్యాన సింహాచలం, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామవలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా

## ఎపిఈపిడిసిఎల్ ఆపరేషన్స్ చీఫ్ జనరల్ మేనేజర్ వి.విజయలలిత

**విజయనగరం కార్పొరేషన్, మే26 (ప్రభాత వార్త) :** ఎపిఈపిడిసిఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని ఆ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) వి. విజయలలిత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం విద్యుత్ అంతరాయాలపై కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవమని తెలిపారు. ఈపిడిసిఎల్ పరిధిలోని ఐదు జిల్లాల్లో ఎక్కడ విద్యుత్ కోతలు లేవని, అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కరెంటు కోటాను అందిస్తుందని, రోజూవారీ సరాసరి 90 మిలియన్ యూనిట్ల విద్యుత్ డిమాండ్ ఉన్నప్పటికి కోతలు లేకుండా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. కేవలం సాంకేతిక సమస్యలతోనే సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని, సంస్థ పరిధిలో ఎక్కడా విద్యుత్ కోతలను అమలు చేయడం లేదని స్పష్టం చేసారు. ఏలూరు జిల్లా, దెందులూరులో విద్యుత్ కోతలు లేవన్నారు. కానీ గత శుక్ర, శనివారాలలో రాత్రి వేళలలో భీమడోలు పరిసర ప్రాంతాలలో ఎక్కువగా ఈదురు గాలులు, వర్షాల కారణంగా, 33 కె.వి.లైనులో సాంకేతిక లోపాలు తలెతడం వలన వాటి మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయాలు కలిగాయన్నారు. విజయనగరం జిల్లాలో గురువారం ఉదయం 11:02 నుండి 11:08 గంటల వరకు, బుడతనాపల్లి గ్రామంలో ఎల్.టి సర్వీసు ఫిర్యాదుల పరిష్కారమై, ఎ.బి.స్విచ్ ఆపు చేయడం వలన అంతరాయం కలిగిందన్నారు. తరచు విద్యుత్ అంతరాయాలు, అత్యవసర కోతలు విధించడం లేదని తెలిపారు. గురువారం 11 కె.వి.ఉడా ఫీడర్‌పై 14:42 గంటలకు యూకలిప్టస్ చెట్టు కొమ్మలు పడడం వలన అదే ఫీడర్‌పై ఉన్న బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల కార్యాలయయానికి కూడా విద్యుత్ అంతరాయం కలిగిన వెంటనే తమ సిబ్బంది చెట్లు, కొమ్మలు తొలగించి 15:48 గంటలకు విద్యుత్ పునరుద్ధరించారన్నారు. విద్యుత్ సరఫరాకు సంబందించిన సమస్యల పరిష్కారం కొరకు వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ఫోన్ చేసి పరిష్కారం పొందవచ్చని పేర్కొన్నారు.



వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు... పార్టీ అనుబంధ విభాగాలలో విశాఖపట్నం విజయనగరం, అనకాపల్లి జోనల్ ఇంచార్జిలుగా నియమించడమైంది యువజన విభాగంలో భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి తనయుడు ముత్తంశెట్టి వెంకటశివసాయినందీష్, మహిళా విభాగం పీలా వెంకటలక్ష్మిలు వున్నారు. (విశాఖపట్నం-ప్రభాతవార్త)

## 30 నుంచి పోర్టు శ్రీవెంకటేశ్వరస్వామి వారి తిరు కళ్యాణోత్సవాలు

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త



పోర్టు ఏరియాలోని శ్రీ శృంగమణి పర్వతంపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవ వేడుకలు ఈనెల 30వ తేదీ నుంచి వచ్చేనెల ఐదో తేదీ వరకు జరుగుతాయని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉపకమిషనర్ ఎన్.సుజాత, ఆలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాసరావు తెలియజేశారు. శుక్రవారం ఉదయం డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఉత్సవాల కరపత్రాలను సుజాత ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఎస్.శ్రీనివాసరావు ఎ.జగన్నాధరావులు ఆవిష్కరించారు. జ్యేష్ఠ శుద్ధ దశమి లాగాయితు ఈ ఉత్సవాలు మొదలవుతాయి ఈనెల 31వ తేదీన సాయంత్రం ఆరున్నర గంటలకు శ్రీస్వామివారి కళ్యాణోత్సవం జరుగుతుంది. జూన్ 1న స్వామి వారు గరుడవాహనంపై ఊరేగుతారు. మూడో తేదీన మధ్యాహ్నం నాలుగు గంటలకు శ్రీస్వామవారి తెప్పోత్సవం జరుగుతుంది. ఐదో తేదీన శ్రీ పుష్పయాగం తీర్థప్రసాద గోష్టితో ఉత్సవాలు ముగుస్తాయి స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న భక్తులు 1116 రూపాయలు చెల్లించాలని ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. జూన్ 10న మధ్యాహ్నం 12 గంటలకు మహాఅన్నదానం జరుగుతుందని చెప్పారు.

## నేవల్ డాక్‌యార్డ్ అసిస్టెంట్ మేనేజర్ టి.నాగరాజుకు సన్మానం



విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త

ఐఎన్‌సిఈ యూనియన్ కార్యవర్గ సభ్యులు శుక్రవారం వారి యూనియన్ ఆఫీస్‌లో టి నాగరాజు (టిఏ)గా ఐఆర్ డిపార్ట్‌మెంట్ పనిచేస్తున్న ఆయనకు సన్మానించారు. నేవల్ యార్డ్ లో 30ఏళ్లగా అనేక డిపార్ట్‌మెంట్లో పనిచేసి అసిస్టెంట్ మేనేజర్ (టిఏ)గా రిటైర్డ్ అవుతున్న వారి సేవలు గుర్తించి ఐఎన్‌సిఈ ఐఎన్‌డబ్ల్యూఎఫ్ అనుబంధ సంస్థ అయిన ఐఎన్‌సిఈ యూనియన్ కార్యవర్గ సభ్యులతో పాటు వర్క్స్ కమిటీ ప్రతినిధులు కలిసి మెమెంటో పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం అసోసియేషన్ యూనియన్ నేతలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బి.భోగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి భవనం శ్రీనివాసరెడ్డి జాయింట్ సెక్రెటరీ పారుపుడి రవి, ఎన్ఎస్‌వి ప్రసాద్ కె విజయ్‌కుమార్, శంకర్‌రావు, ఐఆర్ డిపార్ట్‌మెంట్ ఎం ఎస్ ఎస్ మూర్తి సాహెబ్, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌ను నిర్వీర్యం చేస్తున్న జీవీఎంసీ అధికారులు

### బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త



ప్రధాని మోదీ విశాఖను స్మార్ట్ సిటీగా ప్రకటించారు విశాఖ నగర అందాలను ప్రభుత్వ సిద్ధమైన కొండలను వృక్ష సంపదను సంరక్షించే బాధ్యతను జిల్లా యంత్రాంగం నిర్వహించాలని అభివృద్ధి పేరుతో వృక్ష సంపదను నరుకుతున్నారు. కొండలు తవ్వుతున్నారు. విశాఖ నగర నడిబొడ్డున జగదాంబ దరి ప్రకాశరావుపేటలో భవననిర్మాణ వ్యర్థ పదార్థాలు గుంతలు పడిన రోడ్లు వాహనదారులకు పాదచారులకు నరకాలు నారకం తరచుగా ఇక్కడ నివాసితుల బాధలు పడుతున్న జీవీఎంసీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రకాశరావుపేటలోని స్మశానంలో పేరుకు పోతున్న చెత్త పెరుగుతున్న పిచ్చి మొక్కలు కుళ్లిన వ్యర్థ పదార్థములు పొంగి పొర్లుతున్న డ్రైనేజ్ మురికిరోడు నుంచి వచ్చే దుర్వాసనలు దుర్గంధ భరితమై ప్రజల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి అని భారతీయ జనతాపార్టీ వైద్య విభాగము కన్వీనర్ రూపాకుల రవికుమార్ అన్నారు. చిన్న పిల్లలు వృద్ధులు తరచుగా విషజ్వరములు వస్తున్నాయి. వ్యాధిగ్రస్తులవుతున్నారు, ఈ తుప్పల నుంచి తేళ్ల జెర్రెలు పాములు ఇంటిలోనికి ప్రవేశిస్తు న్నాయి. దానివల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంది. తక్షణమే జీవీఎంసీ పగిలిన గుంతలుపడిన రహదారులు మరమ్మత్తులు చేసి పేరుకుపోయిన వ్యర్థాలను పిచ్చి మొక్కలను తొలగించాలిన రవికుమార్ అధికారులను కోరారు.

## ఉత్సాహంగా వేసవి శిక్షణ శిబిరం



ఆరిలోవ, మే 26, ప్రభాతవార్త

జీవీయంసీ 10వ వార్డు తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో చిన్నారులు, క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈమేరకు శుక్రవారం 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం క్రీడాకారులకు, చిన్నారులకు గుడ్లు, బిస్కెట్ ప్యాకిట్లు, హెల్తీ డ్రింక్, అరటిపండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు పై ప్రత్యేక దృష్టి సారించి వారి కోసం ఇటువంటి సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించడం హర్షనీయమన్నారు. వేసవి సెలవుల్లో పిల్లలకు ఫుట్బాల్, వాలీబాల్, బాక్సింగ్, బాస్కెట్బాల్, యోగ లాంటి శిక్షణ కార్యక్రమాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీను, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ డిజైనింగ్‌కు మంచి ఆదరణ

జగదాంబ, మే 26, ప్రభాతవార్త



వివిధ రకాల ఫ్యాషన్ డిజైన్ కోర్సులతో విశాఖలో వైజాగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (విఐఎఫ్‌టి) సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని లీడర్ సంపాదకుడు, రైటర్స్ అకాడమి వ్యవస్థాపకుడు వివి రమణమూర్తి పేర్కొన్నారు. ఈమేరకు రేసపువానిపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాషన్ డిజైనింగ్ ఇన్స్టిట్యూట్ విఐఎఫ్‌టిని ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజుల కోర్సుటైలరింగ్, నుండి ఆరు నెలల, ఏడాది ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు ఇక్కడ ఉన్నాయన్నారు. పేరెన్నిక గల మిలాన్ యూనివర్శిటితో అనుసంధానంచేసుకుని, సామాన్యులకు అందుబాటులో విఐఎఫ్‌ఇని ఏర్పాటు చేసిన ప్రిన్సిపాల్ లక్ష్మీశ్రీనివాస్ అభినందనీయులన్నారు. విశాఖలో ఈ కోర్స్‌లకు మంచి డిమాండ్ ఉందన్నారు. మోడలింగ్, ఫ్యాషన్ టెక్నాలజీకి ఇటీవల ప్రాధాన్యత పెరిగిందని, ఇక్కడ యువతకు ఉపాధి కల్పించడానికి విఐఎఫ్‌టి ఎంతో దోహదం చేస్తుందన్నారు. ప్రిన్సిపాల్ లక్ష్మి మాట్లాడుతూ తొలిసారిగా విశాఖలో మోడలింగ్ ఫ్యాషన్ డిజైనింగ్‌కోర్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. ఈ ఏడాది జూలై 15 నుండికోర్సుల తరగతులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిస్ ఆంధ్ర సుమాకాంతపూజారి, రేడియోజాకి వీరుమామ, ఫ్యాకల్టీ ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రముఖ కథా రచయిత స్వర్గీయ కేతు విశ్వనాధరెడ్డి సంస్మరణ సభ

జగదాంబ, మే 26, ప్రభాతవార్త

అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆధ్వర్యంలో ప్రముఖ కథా రచయిత కీర్తిశేషులు కేతు విశ్వనాధరెడ్డి సంస్మరణ సభను ఈనెల 27వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు విశాఖ ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో జరుగుతుందని, ఈ సభలో నగరంలోని పలువురు ఆచార్యులు కెఎస్ చలం, ఎ.సీతారత్నం, డా.డివి.సూరా య్రావు, కె.సుతర్శన్‌రాజు, డా.కె.మధుసూధన్‌రావు, శేఖరమంత్రి ప్రభ్యాకర్, డా.కెవిఎస్ మూర్తి తదితర మేధావులు పాల్గొంటారని అరసం ప్రధానకార్యదర్శి ఉప్పల అప్పలరాజు తెలిపారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే.

## మహానాడుకు తరలిరండి

### పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త



మహానాడుకు తరలిరండి అని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పల్లా మాట్లాడుతూ ఈనెల 27, 28న మహానాడు రాజమండ్రిలో జరపబోతున్నామని మహానాడుకు టీడీపీ శ్రేణులు భారీగా తరలి రావాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా నభూతో నభవిష్యత్తుగా జరుపుకునే విధంగా వేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. తెలుగువారి గొప్పదనం గుర్తింపు తెచ్చిన అన్న ఎన్టీఆర్ అని అన్నారు. ఎంతోమందికి రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచకపాలన నడుస్తోంది ఒక్క నియంత పరిపాలన కొనసాగుతుంది అని అన్నారు. ప్రజలు స్వేచ్ఛను మార్పును కోరుకుంటున్నారని అన్నారు. నాడు ఎన్టీఆర్ ప్రజల కోసం కొత్త రాజకీయాన్ని తెచ్చారు. నేడు జగన్ తండ్రి అధికారం అడ్డుపెట్టికొని ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి ప్రజలను దగా చేస్తున్నారని అన్నారు. బాగా అనుభవం ఉన్న పార్టీ సీనియర్ నేతలు యువత, ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఎవరికి సొత్తు కాదు తెలుగువారి ఆత్మభిమానం అని అన్నారు. రాజమండ్రి మహానాడులో ప్రతి ఒక్కరు పాల్గొనాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం నియమ నిబంధనలు లేకుండా రాక్షసతత్వంగా వ్యవహరిస్తుందని అన్నారు. వ్యవస్థలు అంటే లెక్కే లేదు ఈ వ్యవస్థలపై భక్తిని భయాన్ని పోగొట్టిన ఘనత వైసీపీకే దక్కుతుందని అన్నారు. పోలీసులు వైసీపీ వాళ్ళకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## పార్లమెంట్ భవనం ప్రారంభానికి దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పిలవకపోవడం బీజేపీ కేంద్ర ప్రభుత్వం అహంకారానికి నిదర్శనం

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సోడదాసి సుధాకర్



విశాఖపట్నం మే 26, ప్రభాతవార్త

నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభోత్సవానికి దేశ ప్రథమ పౌరురాలిని ద్రౌపది ముర్మును పిలవకపోవడం బిజెపి కేంద్ర ప్రభుత్వం అహంకారానికి నిదర్శనం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సోడా దాసి సుధాకర్ అన్నారు. ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిగా ఎంపిక చేస్తున్నామని గొప్పలు చెప్పుకున్న ప్రధానమంత్రి మోడీ బిజెపి పార్టీ నాయకత్వం పెద్దఎత్తున ప్రచారం చేసుకున్నాయి కానీ ఇవాల్టి రోజున ఈ దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్లమెంట్ సభ్యులను నడిపించవలసిన బాధ్యత ఒక రాష్ట్రపతిపై ఉన్నదన్న సంగతి మర్చిపోయి ప్రజాస్వామ్య రాజ్యాంగ స్ఫూర్తికి తెలియదు కాల్ ఇచ్చి ప్రధానమంత్రి పార్లమెంట్‌ను ప్రారంభోత్సవానికి పూనుకోవడం 136 కోట్ల దేశ ప్రజలను అవమానించడమే కనీసం గత కొన్ని రోజులుగా పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని అన్ని రాజకీయ పక్షాలు మేధావులు చెప్పున్న గాని పెడచెవిన పెట్టడం పట్ల బిజెపికి రాజ్యాంగ నిర్మాత పైన రాజ్యాంగం విలువైన ఏమాత్రం గౌరవం లేదనడానికి ఈ చర్యలు నిదర్శనం ఈ సమాజంలో సఖ్యతగా ఉన్న మహిళను అనుమాని అవమానించే విధంగా రాష్ట్రపతిని పిలవకపోవడం దుర్మార్గం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అవమానించడం బిజెపి సంతోషపడాలని మాస్తే వారి ఆటలు సాగమని రాబోయే రోజుల్లో మతతత్వ పార్టీలకు గుణపాఠం చెప్పడానికి దేశప్రజలు సిద్ధంగా ఈ దేశ ప్రథమ పౌరురాలిని పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి ఎందుకు పిలవలేదు ప్రధానమంత్రి మోడీ ఈ దేశ ప్రజలు సమాధానం చెప్పాలి అని అన్నారు. ఏకపక్ష నిర్ణయం తీసుకొని మొక్కుబడిగా విపక్షాల నాయకులను ఆహ్వానం నుంచి చేతులు దులుపుకోవడం ప్రధానమంత్రి బిజెపి నాయకత్వం ప్రజాస్వామ్య విలువలపై ఎంతటి గౌరవం ఉందో ఈ చర్యలు సూచిస్తున్నాయి. దీనికి తగిన మూల్యం చెల్లించాలి. రాబోయే ఎన్నికల్లో చెల్లించుకుంటారు అని అన్నారు.

## అమెజాన్ ప్రైమ్ కొత్త సచ్ మే టూ మచ్ క్యాంపెయిన్

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త

అసమానమైన లాభాల సమ్మేళనాన్ని కస్టమర్లు పొందగలిగేలా చేసే అమెజాన్ ప్రైమ్ ఒక అమూల్యమైన మెంబర్ షిప్ ఈ సభ్యత్వం ప్రతి కస్టమర్ జీవితంలో మరింత ఎక్కువ సంతోషం ను తప్పకుండా అందేలా చేస్తుంది. బొలెడన్ని లాభాలను మేళవించి ఒకే సభ్యత్వంలో అందించే సభ్యత్వం ఆమెజాన్ ప్రైమ్ 40కి లక్షలకు పైగా ఉత్పత్తులను ఉచిత ఒకరోజుడెలివరీతో పొందగలిగేందుకు తమ అభిమాన ఉత్తత్తులైన గృహావసరాలు ఫోన్లు, దుస్తులు తదితర వస్తువులను షాపింగ్‌చేసేందుకు వీలు కలిగిస్తుంది. కస్టమర్లు కానివారిని ఉద్దేశించిఒక మెంబర్ షిప్ చాలా లాభాలు గురించి ప్రత్యేకంగా చెప్పటం జరిగింది. ఈ క్యాంపెయిన్ విడుదల సందర్భంగా డైరెక్టర్ కన్స్యూమర్ మార్కెటింగ్ ఇండియా ప్రజ్ఞశర్మ మాట్లాడుతూ ఆమెజాన్ లో మేము కస్టమర్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ ను కలిగి ఉంటాము వారి తరుపున మేము కొత్త కొత్త ఆవిష్కరణలు చేస్తూంటాము. మేము ప్రైమ్ యొక్క లాభాల సజ్జను గురించి అవగాహనను పెంచి వాటిని ఉపయోగించుకునేలా కస్టమర్లను ప్రోత్సహించాలన భావిస్తున్నాము.

## మొక్కలపెంపకంలో పారిశ్రామిక సంస్థల భాగస్వామ్యం ఉండాలి


### జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



అనకాపల్లి, మే 26, ప్రభాతవార్త

పర్యావరణ దినోత్సవం జూన్ 6వ తేదీ నుంచి జరిగే మొక్కల పెంపకంలో జిల్లాలోని పారిశ్రామిక సంస్థలు పాల్గొనాలని జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సా కమిటి (డిఐఇపిసి) సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పరిశ్రమలు కీలకమని అదేవిధంగా మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. పరిశ్రమల స్థాయిని బట్టి 500 నుండి 2000 వరకు మొక్కలు నాటాలన్నారు. ఎన్‌టిపిసి, బార్క్ సంస్థలు చెరో పదివేల మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమం జూలై 31 వరకు జరుగుతుందన్నారు. చెరువుల, నదులు, రోడ్లు రైల్వే లైన్లప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో సమస్యలను తమ దృష్టికి తెచ్చినట్లయితే వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. లైసెన్సుల ప్రక్రియను ఆన్లైన్ చేసినందున వేగవంతం చేయగలిగామన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును గురించి యాక్షన్ టేకెన్ పోర్టును జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జి.శ్రీధర్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. దీనిపై జిల్లాకలెక్టర్ సూచనలు ఇచ్చారు. తర్వాత పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధిపై చర్చించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, ఎంఎస్‌ఎంఇ మెంబర్ నదియా ఎపిఐఐసి జడ్డం త్రినాథ్, పిడిడిఆర్‌డిఎ లక్ష్మీపతి, ఆర్డీఓ వీర్రాజు, డిపిఒ శిరీషరాణి, ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్, కాలుష్యనియంత్రణ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల సమస్యలపై స్టేట్ ఎస్సీకమిషన్ చైర్మన్‌కు వినతి




జగదాంబ, మే 26, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్ట్ నెట్‌వర్క్ (ఐడిజెఎన్) ఆధ్వర్యంలో శుక్రవారం ఎపి స్టేట్‌ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్‌ప్రసాద్‌ను కలిసి వినతిపత్రాన్ని అందచేసారు. విశాఖ పర్యటనకు వచ్చిన ఆయనను సర్క్యూట్‌హౌస్‌లో కలిసి ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ స్థాయిఓ సంస్థ చేపట్టిన కృషిని తెలిపారు. ముఖ్యంగా దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్నసమ్యలను ఆయనదృష్టికి తీసుకువెళ్ళారు. రాష్ట్రంలో పలుచోట్ల దళిత జ్నలిస్టులపై దాడులు, తప్పుడు కేసులు నమోదవుతున్నాయని వాటి పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం తక్షణమే అటాక్స్‌నివారణ కమిటీలనున పునరద్దరించి వాటిలో దళిత జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించే విధంగా చర్య తీసుకోవాలని కోరారు. దళిత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, హెల్త్‌కార్డులు పంపిణీచేసాలన్నారు. సమాచార, పౌరసంబంధాల శాఖలోకాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీలో రిజర్వేషన్ విధానం పాటించి దళిత జర్నలిస్టులకు ప్రాధాన్యత నివ్వాలని విజ్ఞప్తిచేసారు. ఈ కార్యక్రమంలో ఐడిజెఎన్ ర్యా అధ్యక్షుడు తంగేటినానాజీ (నాని), సహాయ కార్యదర్శి పి.సత్యనారాయణ, ప్రతినిధులు ధనుష్, జి.ఆనంద్, బంటయ్య, మధు, ప్రకాష, శ్రీను, శేషు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో సిఎం జగన్మోహనరెడ్డిని తిరిగి గెలిపించాలి

### - అలరించిన ఆల్ఫ్రెడ్ మహంతి ఆర్కెస్ట్రా - ముఖ్యఅతిధి మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ జాన్‌వెస్లీ

జగదాంబ, మే 26, ప్రభాతవార్త



క్రిస్టియన్ లైఫ్ సెంటర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల యేసురాజు పండుగలు ఘనంగా ప్రారంభించారు. క్రైస్తవ ఆధ్యాత్మికప్రార్ధనలతో ఈ సమావేశం ఘనంగా ప్రారంభయ్యింది. ఈ కూటమికి మొదటిరోజు ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ముఖ్య ప్రసం గీకులుగా సిఎల్‌సి మినిస్ట్రీస్ అధినేత బిషప్ సుధీర్‌కుమార్ మహంతి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఆల్ఫ్రెడ్ మహంతి ఆర్కెస్ట్రా వారిచే క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలను మధురంగా ఆలపించారు. ఈ సందర్భంగా బొల్లవరపు జాన్‌వెస్లీని కార్యక్రమ నిరా ్వహకులు ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిధిగా హాజరైన జాన్‌వెస్లీ మాట్లాడుతూ బిషప్‌సుదీర్‌కుమార్ ఈ ఆంధ్రప్రదేశ్‌లో చేస్తున్న సేవలు కొనియాడారు. కుష్టురోగుల పట్ల హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వితంతువుల పట్ల ఆయన చేస్తున్న సేవలను జాన్‌వెస్లీ కొనియాడారు. ఉజ్జీవ కూటములు ఎందుకు నిర్వహించాలి వాటి వలన మానవునికి కలిగే లాభమేమిటి అనే అంశాలను వివరిస్తూ, మట్టితో తయారైన మానవుడు చివరికి మట్టిలోనేకలిసిపోతాడని ఆత్మ మాత్రమే పరలోకానికి చేరుతుందని, పుట్టుకకు చావుకు మధ్యలో మనంచేసే పనులే మనం స్వర్గానికి వెళ్తామా, నరకానికి వెళ్తామా అనేది నిర్ణయిస్తాయని తెలిపారు. మతం అనేది మనం దేవుని ఆరాధించే ఒక ప్రత్యేకమైన విధానమని, ఏ మతమైనా దేవుడ్ని వెతుక్కుంటు వెళ్తుందని, కానీ క్రైస్తవ మతంలో మాత్రం దేవుడే మనుష్యులను వెతుక్కుని ఈ భూలోకానికివచ్చి మన అందరి పాపాలకోసం ఆయన మరణించాడని, అలాంటి విశిష్టత కలిగిన మతమే క్రైస్తవ మతం అని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్రైస్తవులపట్ల ఎన్నో మంచి కార్య క్రమాలు చేస్తున్నారని, రాష్ట్రంలోని క్రైస్తవులు ఇక్కడ సుఖసంతోషాలతో మెలుగుతున్నారంటే దానికి సిఎం జగన్‌మోహర్‌రెడ్డికి క్రైస్తవుల పట్ల ఉన్న ప్రత్యేక ప్రేమగా అభివర్ణించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో క్రైస్తవులంతా సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని బలపరచి ముఖ్యమంత్రిగా గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. క్రైస్తవుడంటేనే ప్రత్యేకమైన గుణగణాలు కలిగి అందరిలోను ఇతరులలో లేని ప్రేమ, దయ, జాలి కల్గి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫ్రెడ్‌మహంతి మెర్సీ మహంతి అధికసంఖ్యలో క్రైస్తవ మత పెద్దలు, నాయకులు, క్రైస్తవ కుటుంబాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ఆల్ఫ్రెడ్ మహంతి క్వయర్ సంగీత కార్యక్రమం అందరిని అలరించింది.

## మహానాడు జయప్రదం చేయండి - పార్టీ శ్రేణులతో సమావేశం

### బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, మే 26, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికగా రాజమహేంద్రవరంలో భారీ స్థాయిలో మే 27న ప్రతినిధులు సభ 28న 15 లక్షల మందితో కనీవిని ఎరగని రీతిలో జరగబోవు మహానాడుకి అనాకపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుంచి అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు శుక్రవారం పార్లమెంట్ కార్యాలయంలో నాయకులుతో సమావేశం ఏర్పాటు చేసి విజయవంతం చేయాలని విజ్ఞాప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి పక్ష తెలుగుదేశం పార్టీకి ప్రతి విషయంలో అడ్డంకులు కల్పిస్తూ ఇప్పటికే వైసీపీ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉందని ఇది జగన్‌రెడ్డికి తెలిసినప్పటినుంచి వైసీపీ గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు లక్షలాదిమంది త్వరలో రావడానికి రాజమహేంద్రవరం రావడానికి ఆర్టీసీ బస్సులను అద్దెకి ఇవ్వమని కోరినప్పటికీ ముందు అధికారులు ఇస్తామని చెప్పి ప్రభుత్వ సలహాదారుడు సకల శాఖ మంత్రిసజ్జల రామకృష్ణారెడ్డి ఆర్టీసీ అధికారులకు మౌఖికంగా ఆదేశాలను చంద్రన్న దళాలను అడ్డుకోలేరని ఇప్పటికే రాజమహేంద్రవరం బయలుదేరడానికి కార్లు, జీపులు, మినీ, వ్యాన్లు, ప్రైవేటు బస్సులను అద్దెకుక తీసుకొని బయలుదేరుతున్నారని నాగజగదీష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, నడిపల్లి గణేష్, చెక్కల శ్రీను, కుప్పిలి జగన్ దూలం ప్రసాద్ ఒమ్మి సత్యనారాయణ, మల్ల శివన్నారయణ కొమ్మర్తి నారాయణరావు, గోకివాడ లోవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 10న గీతం స్నాతకోత్సవం

రుషికొండ, మే 26, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవాన్ని ఈ ఏడాది జూన్ 10న తేదీన నిర్వహించనున్నట్టు రిజిస్ట్రార ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తెలిపారు. గీతం స్నాతకోత్సవానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) కార్యదర్శి డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ ముఖ్యఅతిధిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగిస్తారని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. గీతం విశాఖ ప్రాంగణం నుంచి ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, నర్సింగ్, మేనేజ్‌మెంట్, సైన్స్ సమాజిక శాస్త్రాలను 2023-23 విద్యా సంవత్సరంలో పూర్తి చేసిన విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు మే 29వ తేదీలోగా స్నాతకోత్తర పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. విద్యార్థులు గీతం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.గీతం.ఇడు ద్వారా ఆన్‌లైన్‌లో స్వాతకోత్తర పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

## విజెఎఫ్ ఎన్నికల నిర్వహణపై ఫైవ్‌మాన్ కమిటీ సమావేశం

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త



వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ మలి ్లఖార్జున నియమించిన ఐదుగురు జిల్లా అధికారులతో కూడా కమిటీ గురువారం ప్రస్తుత వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కార్యవర్గంతో కలిసి సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎన్నికలకు అనువైన తేదీలు సభ్యత్వ రుసుము, ప్రత్యేక ఎన్నికల అధికారి బాధ్యతలు తదితర విషయాలను ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. ప్రస్తుత విజెఎఫ్ కార్యవర్గం కోర్టు కేసులు సభ్యత్వం, ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా పూర్తి అయ్యేంత వరకు జర్నలిస్టులు కూడా తమ పూర్తి సహకారాన్ని అందించాలని ఎవర్ని కించపరిచేలా ప్రచారాలు చెయ్యడం ఇరుపక్షాలకు మంచిది కాదని ఆర్డిఓ పేర్కొన్నారు. బైలాప్రకారం నూతన కార్యవర్గం ఎన్నికయ్యే వరకు ప్రస్తుత కార్యవర్గం కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్డివోతో పాటు స్టాంపులు రిజిస్ట్రేషన్ అధికారి శాఖ డిఐజి బాలకృష్ణ డిసిఓ మిల్టన్ జిల్లా ఆడిట్ అధికారి శ్యామల తదితరులు పాల్గొన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, ఉపాధ్యక్షుడు ఆర్ నాగరాజుపట్నాయక్, కోశాధికారి పిఎన్ మూర్తి, విజెఎఫ్ కార్యక్రమాల నిర్వహణ ఎన్నికల కార్యాచరణ అంశాలను తెలియజేశారు. విజెఎఫ్ కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు, ఎంఎస్ఆర్ ప్రసాద్, డి.గిరిబాబు, సనపల మాధవరావు, శేఖరమంత్రి తదితరులు పాల్గొన్నారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-1-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:

(1). M/s దుర్గా శ్రీ రాఘవేంద్ర ఇంజినీరింగ్ సర్వీసెస్, ప్రొప్రయిటర్: శ్రీ వేప వెంకట సత్య సుందరం, డి.నెం. 14-33-26, ఆశిష్ విలాస్, కెఎల్ రావు నగర్, బిసి రోడ్, గాజువాక, విశాఖపట్నం.
(2). శ్రీ వేప వెంకట సత్య సుందరం & శ్రీమతి వేప వెంకట పద్మజ, డి.నెం: 55-7-42, ఫ్లాట్ నెం: 22, వార్డ్ నెం: 9, సంజీవ్ గాంధీ కాలనీ, హెచ్ బి కాలనీ, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం-530022.
(3). శ్రీ వేప వెంకట సత్య సుందరం & శ్రీమతి వేప వెంకట పద్మజ, MIG 107, APHB కాలనీ, కొమ్మాది, మధురవాడ, విశాఖపట్నం-530048.

డియర్ సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (SARFAESI)లో సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు

విషయం: మా పిఎన్‌బి ఆశీలమెట్ట బ్రాంచ్ విశాఖపట్నం నుండి క్యాష్ క్రెడిట్ అకౌంట్ నెం. 10564021000144 & టర్మ్‌లోన్ (GECL) అకౌంట్ నెం.10567121000038 ద్వారా మెస్సర్స్ దుర్గా శ్రీ రాఘవేంద్ర ఇంజినీరింగ్ సర్వీసెస్, ప్రొప్రయిటర్: శ్రీ వేప వెంకట సత్య సుందరం మరియు హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 10566015006828 ద్వారా శ్రీ వేప వెంకట సత్య సుందరం & శ్రీమతి వేప వెంకట పద్మజ పొందిన ఋణసౌకర్యములు వివరములు దిగువున పేర్కొనబడినవి.

| లోన్ సౌకర్యం | లోన్ పరిధి | వడ్డీ రేటు | 31.03.2023 నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|
| క్యాష్ క్రెడిట్(వర్కింగ్ క్యాపిటల్) 10564021000144 | రూ. 60,00,000/- | RLLR + 5.15% = 12.30% p.a | రూ. 70,09,869.94 + 01.04.2023 నుండి వడ్డీ |
| టర్మ్‌లోన్ (GECL) 10567121000038 | రూ. 40,00,000/- | 7.50% p.a | రూ. 35,52,087 + 01.04.2023 నుండి వడ్డీ |
| హౌసింగ్ లోన్ 10566015006828 | రూ. 45,00,000/- | 8.50% p.a | రూ. 21,83,329.93 + 01.04.2023 నుండి వడ్డీ |
| మొత్తం | | | రూ. 1,27,45,286.87 + 01.04.2023 నుండి వడ్డీ |

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతా (NPA) నిరర్థక ఖాతాగా తేది. 04.05.2022న వర్గీకరించడమైనది. 06.05.2022 తేదీ నాటి లెటర్ ప్రకారం పైన తెలిపిన ఋణసౌకర్యములకు సంబంధించి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం బకాయిను, చెల్లించవలెనని కోరుచున్నాము/ఆదేశిస్తున్నాము.

తేది. 31.03.2023 నాటికి బ్యాంక్‌కు మీరు చెల్లించవలిసిన బకాయి మొత్తము రూ. 1,27,45,286.87 (అక్షరాల ఒక కోటి ఇరవై ఏడు లక్షల నలభై ఐదు వేల రెండు వందల ఎనభై ఆరు రూపాయలు మరియు ఎనభై ఏడు పైసలు) మరియు తేది. 01.04.2023 నుండి పూర్తి చెల్లింపు తేదీ వరకు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్ అయ్యేందుకు మీరు దిగువ ఆస్తులు/అసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.

1. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 565/2008, తేది: 16.02.2008 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం తండ్రి: లేటు రాజా రావు పేరునగల స్థిరాస్తి: జివిఎమ్‌సి మరియు విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, వాల్తేరు వార్డు, బ్లాక్ నెం: 55, టిఎస్ నెం: 1194, డోర్ నెం: 10-40-17/11, మొత్తం 1440 చ॥గ॥ లేదా 1204.027 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 30 చ॥గ॥ లేదా 25.05 చ॥మీ॥లు స్థలంతో జ్యోతి ఎన్‌క్లేవ్, మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం: 309 (డి-9). హద్దులు: తూర్పు: మెట్లు & లిఫ్ట్, దక్షిణం: ఉమ్మడి వరండా, పశ్చిమం: ఫ్లాట్ నెం: డి-8, ఉత్తరం: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

2. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 3000/2006, తేది: 13.06.2006 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం తండ్రి: లేటు రాజా రావు పేరునగల స్థిరాస్తి: గాజువాక సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గాజువాక మున్సిపాలిటీ, పెదగంట్యాడ గ్రామం, సర్వే నెం. 64/P, వుడా లేఅవుటు, ఫ్లాట్ నెం: HIG-15 మొత్తం 580.42 చ॥గ॥ లేదా 485.92 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 25.70 చ॥గ॥ లేదా 21.488 చ॥మీ॥లు స్థలం. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. HIG-16, దక్షిణం: ఫ్లాట్ నెం: HIG -18, పశ్చిమం: 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్రైవేట్ ఖాళీ భూమి. మొత్తం స్థలంలో నిర్మించిన ఆశిష్ కన్‌స్ట్రక్షన్స్, బాల్కనీలు మరియు అనుపాత ఉమ్మడి ఏరియాలు కలుపుకొని 900 చ॥అ॥ సూపర్ బిల్టప్ ఏరియా కలిగిన యూనిట్ నెం: AT/2. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం: HIG-16, దక్షిణం: ఫ్లాట్ నెం: HIG -18, పశ్చిమం: మెట్లు & ఫ్లాట్ నెం: AT/3 ఉమ్మడి గోడ, ఉత్తరం: ఉమ్మడి వరండా.

మేము మీకు SARFAESI చట్టం 2002 ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి తేది. 31.03.2023 నాటికి బకాయి మొత్తము రూ. 1,27,45,286.87 (అక్షరాల ఒక కోటి ఇరవై ఏడు లక్షల నలభై ఐదు వేల రెండు వందల ఎనభై ఆరు రూపాయలు మరియు ఎనభై ఏడు పైసలు) మరియు తేది. 01.04.2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము.

అట్లు చేయక విఫలమైనచో చట్టబద్ధంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (SARFAESI) లో సెక్షన్ సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు. సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయితే బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు చట్ట ప్రకారం స్టాట్యూటరీ ఇంజక్షన్ / రిస్ట్రేయింట్ ఉపయోగించబడును.

ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకుకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.

* మాకు ఇతర సెక్యూర్డు ఆస్తులపైకూడా చర్య తీసికొను హక్కు కలదు. * దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను. ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు కలిపి అన్ని రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. * ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకు వారు డిఆర్‌టి/కోర్టు వారి ఎదుట చట్టబద్ధంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది. * డిఆర్‌టి/కోర్టులో పెండింగ్‌లో ఉన్న దావా/వ్యాజ్యంపై బ్యాంక్ హక్కులకు ఎటువంటి భంగం కలుగకుండా ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా జారీచేయబడినది.

తేది: 28-04-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

27-05Pg5:Layout 1 5/27/23 12:20 AM Page 1



# కంబోడియాలో వృద్ధుడిపై 40 మొసళ్ల దాడి

**ఫ్నాంపెన్, మే 26:** కంబోడియా దేశంలో దారుణం జరిగింది. వృద్ధుడిపై మొసళ్లు దాడి చేసి చంపేశాయి. సీమ్‌రీప్ నగరంలో ఉన్న మొసళ్ల ఫామ్‌లోకి వెళ్లిన 72 ఏళ్ల వృద్ధుడు ప్రమాదవశాత్తు మొసళ్ల ఎన్‌క్లోజర్‌లో పడడంతో ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. 40 మొసళ్లు ఒక్కసారిగా ఆ వ్యక్తిపై అతి క్రూరంగా దాడి చేసి చంపినట్లు వివరించారు. ఆ మొసళ్ల ఫామ్ వృద్ధుడి బంధువులది అని తెలిపారు. వృద్ధుడి మృతదేహంపై మొత్తం గాయాలు ఉన్నట్లు తెలిపారు. రక్తపు మడుగులో పడి ఉన్న వృద్ధుడి శవాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఫామ్‌లో ఉన్న ఓ మొసలి ఒక బోనులో గుడ్లు పెట్టిందని పోలీసులు తెలిపారు. ఆ బోనులో ఉన్న మొసలిని ఆ వృద్ధుడు బయటికి రప్పించేందుకు ప్రయత్నించడంతో అది దాడికి దిగిందని పేర్కొన్నారు. వృద్ధుడు పట్టుకున్న కర్రను మొసలి తన నోటితో లాగేసిందని ఆ సమయంలో ఆ వృద్ధుడు ఎన్‌క్లోజర్‌లో పడిపోయారని సీమ్‌రీప్ పోలీస్ చీఫ్ మే స్రాి చెప్పారు. వృద్ధుడు ఎన్‌క్లోజర్‌లో పడగానే మొసలి దాడికి దిగినట్లు పోలీసులు చెప్పారు. అది గమనించిన మిగతా మొసళ్లు కూడా ఆ వ్యక్తిపై మూకుమ్మడిగా దాడి చేశాయని చెప్పారు. దాదాపు ఒకేసారి 40 మొసళ్లు వృద్ధుడిపై దాడి చేసి చంపేశాయని తెలిపారు. వృద్ధుని శరీరం నిండా మొసళ్లు కొరికిన గాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. వృద్ధుడి ఒక చేయి మొత్తం విరిచేసిన మొసళ్లు దాన్ని తిన్నట్లు గుర్తించారు. గతంలోనూ ఇలాంటి భయంకరమైన సంఘటనలు జరిగినట్లు చెప్పారు.

2019లో అదే గ్రామంలో మొసళ్ల ఫామ్‌లో ఆడుకుంటున్న రెండేళ్ల బాలికను అవి చంపి తిన్నాయని వెల్లడించారు. సీమ్‌రీప్ నగరంలో మొసళ్లను పెంచే ఫామ్‌లు చాలా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మాంసం, గుడ్లు, మొసళ్ల చర్మం కోసం వీటిని పెంచుతారని వివరించారు.

# రాజదండం రూపశిల్పులకు కేంద్రం ఆహ్వానం



## పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి వుమ్మిడి బంగారుచెట్టి కుటుంబం

**చెన్నై, మే 26:** చరిత్రాత్మక సువర్ణ రాజదండం రూపొందించిన తమిళనాడులోని వుమ్మిడిబంగారుచెట్టి కుటుంబ ప్రతినిదులకు కొత్త పార్లమెంటుభవనంప్రారంబోత్స వానికి ఆహ్వానం అందింది. ఆకుటుంబం రూపొందించిన రాజదండాన్నే ఇపుడు పార్లమెంటులో స్పీకర్ పోడియం వద్ద ప్రతిష్ఠించనున్నారు. 95 ఏళ్ల వుమ్మిడి యతిరాజు మాట్లాడుతూ తనకు 20 ఏళ్ల వయసులో ఉన్నపుడు ఈ రాజదండం నిర్మాణంలో ఇతరులతోకలిసి పాలుపంచుకున్నట్లు తెలిపాడు. భారత్‌కు స్వాతంత్రం ఇచ్చేందుకు కసరత్తులు జరుగుతున్న తరుణంలో చివరి వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటెన్ మొట్ట మొదటి ప్రధాని కాబోతున్న జవహర్‌లాల్‌నెహ్రూను అధికార బదలీకి చిహ్నం ఎలా ఉండాలనికోరారు. బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి భారత్‌కు అప్పగించేందుకువీలుగా నెహ్రూ ఆనాటి గవర్నర్ జనరల్ సి.రాజగోపాలాచారిని సలహా కోరారు. దీనితో రాజగోపాలాచారి తమిళ సాంప్ర దాయంప్రకారం ఉన్నతస్థాయి మతాధీశుడు ఒక రాజదండాన్ని కొత్తగా పాలన చేపట్టే రాజుకు అందచేయడం అధికార బదలీగా పరిగణిస్తారని సూచించారు. చోళరాజుల కాల నుంచి ఈ సాంప్రదాయం ఉందని రాజ గోపాలాచారి చెపుతూ రాజదండాన్ని వినియో గించాలని సూచించినట్లు తెలిపారు. ఇందుకోసం రాజగోపాలాచారి అత్యంత పురాతన శివమతాల్లోని తిరువదుతురరై అధీనంనుం సంద్ర పించారు. ఆనాటి మతాధీశుడు ఈ బాధ్యతలను స్వీకరించి వుమ్మిడి బంగారుచెట్టి అనే ఆనాటి మద్రాసు ఆభరణాల వ్యాపారికి ఈ పనులు అప్ప గించారు. ఇపుడు దశాబ్దాల తర్వాత వుమ్మిడి కుటుంబ వారసులు పార్లమెంటుభవనం ప్రారం భోత్సవం సందర్భంగా ఆహ్వానాలు అందు కున్నారు. ఇటీవలి కాలంవరకూ ఈ రాజదండాన్ని అలహాబాద్ మ్యూజియంలోని నెహ్రూ గ్యాలరీలో ఉంచారు. ఇపుడు ఈ దండాన్ని కొత్తపార్లమెంటు భవనంలో ఉంచేందుకుగాను తరలించారు. అన్ని పురావస్తుశాలలకు లేఖలు రాసామని, ఏడాదిగా తమకు సమాధానం రాలేదని, చివరిగా అలహాబాద్ మ్యూజియంకు లేఖలురాసామని, మూడునాలుగు నెలల తర్వాత తాము వివరించిన మూలాలతోనే ఉన్న ఒక రాజదండం ఉన్నట్లు వారు తెలిపారని వుమ్మిడి బంగారు జ్యూయలర్స్ మేనేజింగ్ పార్టనర్ వుమ్ముడి అమరేంద్రన్ తెలిపారు.

తమిళసాంప్రదాయంలో ఉన్నట్లుగానే ఈ రాజదండం ఉందని గుర్తించినట్లు తెలిపారు. ఆనాటి చివరి గవర్నర్ జనరల్ రాజగోపాలాచారికి తమిళసాంప్రదాయాలు అన్నీ తెలుసునని అందుకు అనుగుణంగానే తమ కుటుంబం ఈ రాజదండం రూపొందించి ఇచ్చామన్నారు. కొత్త పార్లమెంటు భవనం ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ 20 మఠాధిపతులనుంచి ఈ రాజదండాన్ని అందుకుంటారు. దేశంలోని 25 రాజకీయ పక్షాలు ఈప్రారంభోత్సవానికి హాజరవుతుంటే కాంగ్రెస్‌తో సహా 20 ప్రతిపక్షాలు బాయ్‌కాట్‌చేస్తున్నటు ప్రకటించాయి.

# సోనియా కుటుంబానికి ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ



**న్యూఢిల్లీ, మే 26:** సోనియా గాంధీ కుటుంబానికి ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తమ పన్ను మదింపులను సెంట్రల్ సర్కిల్‌కు బదలీ చేయాలన్న ఐటి అధికారుల నిర్ణయాన్ని సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలుచేశారు ఆమె కుటుంబ సభ్యులు. అయితే ఆ పిటిషన్లను హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఐటి శాఖ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ, ఇతర స్వచ్ఛంద ట్రస్టులు ఢిల్లీ హైకర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. వీటిపై విచారణ చేపట్టిన జస్టిస్ మన్మోహన్, జస్టిస్ దినేష్ కుమార్ శర్మలతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం ఆ పిటిషన్లను కొట్టేశాయి. ఐటి తీసుకున్న బదలీ నిర్ణయం చట్టానికి లోబడి జరిగిందని తాము గుర్తించినట్లు బెంచ్ ఈ సందర్భంగా పేర్కొంది. సమన్వయంతో కూడిన దర్యాప్తు కోసమే ఐటి శాఖ ఈ బదలీ నిర్ణయం తీసుకుంది. అందుకే ఐటి అధికారులు జారీచేసిన ఆదేశాలను సమర్థిస్తున్నాం. న్యాయపరమైన ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉన్నందున ఇందులో జోక్యం చేసుకోదల్చుకోలేదు. మెరిట్ ఆధారంగా ఈ వ్యవహారాన్ని మరింత క్షుణ్ణంగా పరిశీలించదని బెంచ్ స్పష్టం చేసింది. అయితే తాము పిటిషన్లు కొట్టేసి నప్పటికీ, తగిన చట్టబద్ధమైన అధికారం వ్యవస్థ ముందు తమ వాదనలు వినిపించే స్వేచ్ఛ పిటిషనర్లకు ఉంటుందని మాత్రం బెంచ్ సూచించింది.

# ప్రపంచదేశాల్లో 68.92 కోట్లమంది వైరస్ బాధితులు

## 68.82 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 26:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్‌ప్రభావం ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.92కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 68.82 లక్షలమందిచనిపోయారు. మరో 38,194 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.16కోట్లకుపైగా నమోదుకాగా మో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా బాధితులు 24.93 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 20.60 లక్షలమందిచనిపోయారు. మరో 5797 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6220 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.25కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.74 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 1,5424 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.10 కోట్లకుపైగా నమోదయితే మరో 1.47 కోట్లవరకూ బాధితులు వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమందిచనిపోయారు. మరో 10,119 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.84 లక్షలమంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,58,765 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా ఉన్నాయి. మరకో 4,79,299 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.43కోట్లకుపైగా నమోదుకాగా 27,858 మంది చనిపోయారు. రికవరీలు 1.41కోట్లవరకూ ఉంటే మరో 1,45,455 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలు తమతమ హెల్త్‌బులిటెన్లలోప్రకటించాయి.

# చిక్కుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద అణు కేంద్రం!

## కీలక పత్రాలు పోగొట్టిన ఉద్యోగి

**టోక్యో, మే 26:** ప్రపంచంలోనే అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రరో కాషీవాజాకీ-కరీవా' కు మరిన్ని చిక్కులు వచ్చిపడ్డాయి. ఇప్పటికే భద్రతా లోపాల కారణంగా జపాన్‌లోని ఈ న్యూక్లియర్ ప్లాంట్ పునః ప్రారంభం వాయిదా పడగా, తాజాగా ఇక్కడి ఓ ఉద్యోగి ప్లాంట్‌కు సంబంధించిన కీలక పత్రాలను పోగొట్టడం చర్చనీయంశంగా మారింది. ఆ ఉద్యోగి, సంబంధిత పత్రాలను కారు మీద పెట్టి మర్చిపోయారని ప్లాంట్‌ను నిర్వహించే టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ' వెల్లడించడం విశేషం. జపాన్‌లో ప్రస్తుతం 33 క్రియాశీల అణు రియాక్టర్లు ఉన్నాయి. జాతీయ అణు నియంత్రణ ప్రాధికార సంస్థ వీటిని పర్యవేక్షిస్తుంది. అయితే 2021 పుకుషిమా విపత్తు నేపథ్యంలో చాలా వాటిని మూసివేశారు. ఇప్పుడు వాటి పునఃప్రారంభానికి భద్ర తాపర లోపాలు, కఠినమైన నియంత్రణ చర్యలు సవాళ్లుగా నిలుస్తున్నాయి. ' కాషీవాజాకీ-కరీవా'



ప్లాంట్‌లో చేపట్టిన భద్రతాపర ఏర్పాట్లు చాలవని చెబుతూ, దానిపై విధించిన నిషేధాన్ని కొనసాగించాలని వారు క్రితమే అణు పర్యవేక్షణ సంస్థ నిర్ణయించింది. ఈ క్రమంలోనే కీలక పత్రాలు పోగొట్టడం ప్లాంట్‌కు కొత్త తలనొప్పిగా మారింది.' కాషీవాజాకీ-కరీవా' ప్లాంట్‌కు సంబంధించిన కొన్ని కీలక పత్రాలు ఇటీవల ఓ స్థానికుడికి దొరకడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఆ పేపర్లను తిరిగి పొందేందుకు సంస్థ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరోవైపు విధి నిర్వహణలో నిర్లక్ష్యం విషయంలో ఉద్యోగులు, మేనేజర్లకు' టెప్కో' హెచ్చరికలు జారీచేసింది. కీలక పత్రాలు, సమాచారం విషయంలో సిబ్బంది కఠినమైన నియమాలను పాటించేలా చర్యలు తీసుకుంటామని తెలిపింది.



# రాహుల్ పాస్‌పోర్టు జారీకి కోర్టు ఓకే

**న్యూఢిల్లీ, మే 26:** మరికొద్ది రోజుల్లో అమెరికా పర్యటనకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కొత్త పాస్‌పోర్టు విషయంలో ఊరట లభించింది.' సాధారణ పాస్‌పోర్టు' కోసం నిరభ్యంతర పత్రం కోరుతూ ఆయన చేసిన అభ్యర్థనను ఢిల్లీ కోర్టు అంగీకరించింది. మూడేళ్ల కాలానికి గానూ ఆయనకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ జారీచేసింది. దీంతో రాహుల్ త్వరలోనే కొత్త పాస్‌పోర్టు పొందేందుకు వీలు లభించినట్లయింది.' మోడీ ఇంటిపేరు' వ్యాఖ్యల కేసులో రెండేళ్ల జైలు శిక్షపడడంతో రాహుల్‌పై అనర్హత వేటు పడిన విషయం విదితమే. దీంతో ఆయన లోక్‌సబ సభ్యత్వం కోల్పోయారు. ఫలితంగా తన దౌత్య హోదా పాస్‌పోర్టును ఆయన అధికారులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో కొత్తగా సాధారణ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే బిజెపి నేత సుబ్రమణ్యస్వామి ఫిర్యాదుతో నమోదైన నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ నిందితుడు. ఇందులో 2015 నుంచి ఆయన బెయిల్‌పై ఉన్నారు. దీంతో పాస్‌పోర్టు జారీ కోసం నిరభ్యంతరం పత్రం కోరుతూ ఆయన ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రెండు రోజుల క్రితం విచారణ జరిపిన న్యాయస్థానం బెయిల్ మంజూరు సమయంలో రాహుల్‌పై ఎలాంటి ప్రయాణ ఆంక్షలు విధించలేదని తెలిపింది. అయితే రాహుల్ ఎన్ఒసి పిటిషన్‌ను సుబ్రమణ్యస్వామి వ్యతిరేకించారు. ఆయనకు పాస్‌పోర్టు మంజూరైతే, అది నేషనల్ హెరాల్డ్ కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందని వాదించారు. దీంతో అభ్యంతరాలను లిఃతపూర్వకంగా సమర్పించాలని స్వామిని న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం విచారణను వాయిదా వేసింది. తాజాగా శుక్రవారం మరోసారి విచారణ జరిపిన న్యాయస్థానం, సుబ్రమణ్యస్వామి వాదనలను తిరస్కరించింది. రాహుల్‌కు నిరభ్యంతర పత్రం ఇచ్చేందుకు కోర్టు అంగీకరించింది. అయితే ఆయన కోరినట్లు 10యేళ్లకు కాకుండా, మూడేళ్ల కాలానికి ఎన్ఒసి జారీ చేస్తున్నట్లు తెలిపింది. దీంతో రాహుల్ కొత్త పాస్‌పోర్టు పొందొచ్చు.



# హెడ్మాస్టర్‌ను జుట్టుపట్టుకొని ఈడ్చుకొచ్చి చితకబాదిన లేడీ టీచర్లు!

**పాట్నా,మే 26:** విద్యార్థులను భావిపౌరులుగా తీర్చిదిద్దే పాటశాలల్లో ఉపాధ్యాయులు జుట్లుపట్టుకుని కొట్టుకున్న సంఘటన సోషల్‌మీడియాలో వైరల్ కావడంపై విద్యాశాఖ సీరియస్ అయింది. ఒకే పాఠశాలలో లేడీ హెడ్‌మాస్టర్‌తోపాటు మరో ఇద్దరు మహిళా టీచర్లమధ్య ఇలాంటి వ్యక్తిగత అంశాల్లో గొడవలు ఎక్కువయ్యాయి. చివరకు రోడ్డుమీదకు వచ్చి జుట్టుపట్టుకుని కొట్టుకునేవరకూ వెళ్లింది. రాజధాని పాట్నాకు సమీపంలోనే ఉన్న కూరియా పంచాయితీప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శాంతకుమారి హెడ్‌మాస్టర్‌గా కొనసాగుతున్నారు. ఇదే స్కూలులో అనితాకుమారి అలియాస్ అనితా, మీనాబాయ్ అనే మేడమ్‌తోపాటు కొంతమంది టీచర్లుగా ఉద్యోగాలు చేస్తున్నారు. కొంతకాలంనుంచి హెడ్‌మాస్టర్ శాంతకుమారితో కొంతమంది టీచర్లకు గొడవలు జరుగుతున్నాయి. లేడీ టీచర్ల వ్యక్తిగత విషయాలు లీక్‌కావడంతో మరింత పెరిగాయి. టీచర్ అనిత స్కూలులో క్లాస్ చెపుతున్న సమయంలో హెడ్‌మిస్ట్రెస్ శాంతకుమారి క్లాస్‌రూమ్‌లోకి వెళ్లారు. క్లాస్‌రూమ్ కిటికీలు మూసివేసే సమయంలో గొడవజరిగింది. ఆ మయంలో హెడ్‌మాస్టర్ శాంతకుమారి, అనితాకుమారిలమధ్య క్లాస్‌రూమ్‌లో విద్యార్థులముందే ఘర్షణ జరిగింది. సహనం కోల్పోయిన అనిత శాంతకుమారిని క్లాస్‌నుంచి బయటకు లాగి చితకబాదేసింది. తర్వాత లేడీ హెడ్‌మాస్టర్ శాంతకుమారిని బయటకు తరిమి కొట్టారు. మరో లేడీ టీచర్ మీనాబాయ్‌కూడా వెళ్లి చెప్పులు తీసుకుని లేడీ హెడ్‌మాస్టర్‌ను చితకబాదేసారు.

# ఉక్రెయిన్‌పై దాడికోసం బెలారస్‌కు రష్యా అణ్వాయుధాలు!



**మిన్స్క్(బెలారస్), మే 26:** ఉక్రెయిన్‌పై రష్యా మలిదశ యుద్ధానికి ఉపక్రమిస్తోంది. వ్యూహాత్మక అణ్వాయుధాలను ప్రయోగించేందుకు వాటిని రష్యానుంచి సరిహద్దుల్లోనే ఉన్న బెలారస్‌కు తరలిస్తున్నది. బెలారస్ నేత అలెగ్జాండర్ లుకాషెంకో స్వయంగా ఈ సమాచారం వెల్లడించారు. తమ ప్రాదేశిక ప్రాంతంలోకి రష్యా తమ అణ్వాయుధాలను తరలిస్తోందని బెలారస్ యూరోపియన్ యూనియన్ దేశాలతో సరిహద్దును కలిగి ఉందని ఆయన చెప్పారు. ఉక్రెయిన్ వివాదంతో పాశ్చాత్యదేశాలనుంచి ముప్పు ఎదురవుతున్నందున వ్యూహాత్మకంగా తన అణుసంపదను మొత్తం బెలారస్‌కు తరలిస్తోంది. ఇక దౌత్యపరంగాచూస్తే తాజాగా ఉక్రెయిన్‌కోసం చైనా నియమించిన ప్రత్యేక రాయబారి లీహ్యూయి రష్యా సందర్శనకు రానున్నారు. రష్యా విదేశాంగమంత్రి సెర్గెయి లావ్రోవ్‌ను కలుసుకుని చర్చలు జరుపుతారు. ఇప్పటికే ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీని క్యీవ్‌లో కలిసి చర్చలుజరిపారు. ఈతరుణంలోనే బెలారస్ నేత లుకాషెంకో చేసిన వ్యాఖ్యలు ఇపుడు ఉద్రిక్తతలను లేవనెత్తుతున్నాయి. అణ్వాయుధ సామగ్రి తరలింపుప్రారంభించిందని చెప్పారు. మాస్కో పర్యటనలో అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ను కలుసుకునేందుకు వచ్చిన సందర్భంగా ఆయన ఈ తరలింపుపైనే ఎక్కువ చర్చలుజరిపారు. ఇక వాషింగ్టన్‌పరంగా ఈ వ్యాఖ్యలపై శ్వేతసౌధం తీవ్రంగా స్పందించింది. ప్రెస్ సెక్రటరీ కరైన్ జీన్ పియరీ రష్యా చర్యలు రెచ్చగొట్టేవిధంగాను, బాధ్యతా రాహిత్యంగాను ఉన్నాయని వ్యాఖ్యానించారు. రష్యా తమకు ఎలాంటి అణ్వాయుధాలను బెలారస్‌కు చేరవేస్తున్నట్లు సమాచారం రాలేదని బెలారస్‌నుంచి రష్యా ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను ప్రయోగించనున్నట్లు కూడా నిఘా సమాచారం ఏదీలేదని వెల్లడించారు. అణ్వాయుధ బదలీలపై ఇప్పటివరకూ రష్యానుంచి అధికారిక ప్రకటన ఏదీ రాలేదు. అమెరికా వైమానికదళ యుద్ధవిమానాలు బాల్టిక్ సముద్రంవైపు తరలి రావడాన్ని అడ్డుకున్నామని రష్యా ఇటీవలే ప్రకటించింది. అలాగే జపాన్ కూడా రష్యా విమానాలు తమ కోస్తాతీరంవైపునకు చొచ్చుకువస్తుండటాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తామని, యుద్ధ విమా నాలను మోహరింప చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే చైనా, ఉక్రెయిన్‌లకోసమే ఏర్పాటయిన ప్రత్యేక దూత లీకి యూరోపియన్ యూనియన్ దేశాలు రష్యాపై వత్తిడిపెంచాలనిసూచించాయి. ఉక్రెయిన్‌నుంచి దళాలను వెంటనే ఉపసంహరింపచేయాలని స్పష్టంచ ేయా.ఇ రష్యాచైనాదేశాలు రెండూ కూడా సన్నిహితంగా కొనసాగు తున్నాయి ఐరోపాకూటమి విదేశీ వ్యవహారాలశాఖ అధికారి ఎన్రిక్ మోరా బ్రస్సెల్స్‌లో లీని కలిసి చర్చలుజరిపారు. యూరేసియన్ వ్యవహారాల ప్రతినిధిగా లీ మొదటిసారి యూరోప్ ప్రాంతానికి వచ్చారు. ముందు ప్రధానంగా ఉక్రెయిన్ యుద్ధంపైనే లీ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గత మార్చిలోనే మాస్కో పర్యటనలో రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొత్తశకంలోకి మారుతున్నాయని అన్నారు. ఉక్రెయిన్ వివాదంపై తాము తటస్థంగా ఉన్నామని, మాస్కో దండ యాత్రను విమర్శిం చేందుకు సైతం నిరాకరించింది. ఇదిలా ఉంటే ఉక్రెయిన్‌పై ఇరాన్ తయారీ క్షిపణులు షహీద్‌లను ప్రయోగిస్తు న్నా యని 36 ప్రయోగించినా ఏవీ లక్ష్యాలను ఛేదించలేక ేపోయాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రకటించారు. మా వైమానిక రక్షణదళాలు నూరుశాతం ప్రతిఘటించాయన్నారు.



## ఇక శాఖల కేటాయింపుపైనా

# సిద్ధు వర్సెస్ డికెఎస్

## కీలక మంత్రిత్వశాఖలు కావాలంటూ హైకమాండ్‌కు డిమాండ్

**బెంగళూరు, మే 26:** అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా మెజార్టీని సాధించి 135 స్థానాలతో ప్రభుత్వం ఏర్పాటుచేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మాత్రం తగ్గలేదు. మెజార్టీ శాఖలు తమకే కావాలంటూ అటు ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్, ఇటు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యలు పట్టుబడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి ఇరువురునేతలు మరో 25 మందితో కేబినెట్ విస్తరణకు చేసిన ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేయించుకున్నప్పటికీ మెజార్టీ పరంగా డికెఎస్ తమకు కీలకశాఖలు కావాలని పట్టుబడుతున్నారు. బెంగళూరు నగరాభివృద్ధిశాఖ, భారీ నీటిపారుదలశాఖ, విద్యుత్‌శాఖ, హోంశాఖ, గ్రామీణాభివృద్ధిశాఖ, పంచాయితీరాజ్‌శాఖ తమకే కావాలని డికె పార్టీ హైకమాండ్‌ముందు తేల్చిచెప్పినట్లు తెలిసింది. తనకు ఈ రెండుశాఖలతోపాటు మా వాళ్లకుపైతం కీలకశాఖలు కేటాయించాలని పట్టుబడుతున్నట్లు తేలింది. వీరిద్దరికీ సర్దిచెప్పలేక కాంగ్రెస్ హైకమాండ్‌కు తలనొప్పులు పెరిగాయి. ఈ వివాదం ఎటుపోయి ఎటుతిరుగుతుందోనని హైకమాండ్ హడలిపోతోంది. ఉపముఖ్యమంత్రిగా తాను తప్ప మరొకరు ఎవ్వరూ ఉండకూడదని తెగేసి చెప్పిన శివకుమార్ ఇపుడు కీలకశాఖలు పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. గతంలో పనిచేసిన డిప్యూటిసిఎంలు ఇపుడు మంత్రులుగా పనిచేయాల్సి వస్తోందని, అందువల్ల తాను మినహా ఎవ్వరూ డిప్యూటీలు ఉండకూడదని కూడా హామీ తీసుకుని వచ్చారు. గతంలో లాగ ఇద్దరుముగ్గురు ఉపముఖ్యమంత్రులను నియమించేందుకు తాను అంగీకరించనని కూడా తొలినుంచీ డికెఎస్ చెపుతున్నారు. అలాగే కీలకశాఖలు తనకు కావాలని పట్టుబట్టిన డికెఎస్ ప్రతిపాదించిన శాఖల్లో మూడుశాఖలు తనకే కావాలని సిద్ధరామయ్యకూడా డిమాండ్‌చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనితో ఇరువర్గాలకు నచ్చచెప్పలేక హైకమాండ్ తలలుపట్టుకుంటున్నది. ఇదిలా ఉంటే శనివారం 24 మందితో కేబినెట్‌ను విస్తరించేందుకు సిద్ధరామయ్య, డిప్యూటీ డికెఎస్‌లు ఢిల్లీ హైకమాండ్‌తో చర్చలుజరిపి ఆమోదింపచేసుకున్నారు.

# యుఎస్‌క్యాపిటల్‌పై దాడికేసు

## ఓత్‌కీపర్స్ వ్యవస్థాపకుడు స్టెవార్ట్‌రోడ్స్‌కు జైలు



**వాషింగ్టన్, మే 26:** అమెరికా పార్లమెంటు భవనం యుఎస్ క్యాపిటల్‌పై వారంరోజులపాటు దాడులకు కుట్రపన్నిన అభియోగాలపై ఓత్‌కీపర్స్ ఉగ్రవాదగ్రూపు వ్యవస్థాపకుడు స్టెవార్ట్ రోడ్స్‌కు న్యాయస్థానం 18 ఏళ్ల జైలుశిక్షను విధించింది. 2020లో డెమొక్రాట్ల అభ్యర్థిగా జోబైడెన్ ఎన్నికయిన తర్వాత ఆయన్ను పాలనపగ్గాలుచేపట్టకుండా కుట్రపన్ని యుఎస్ క్యాపిటల్ భవనంపై దాడిచేసేందుకు కుట్రలుచేసారని ఆయనపై అభియోగాలునమోదయ్యాయి. దేశద్రోహం, కుట్ర అభియోగాలపైనే 58 ఏళ్ల రోడ్స్‌కు శిక్ష పడింది. క్యాపిటల్‌భవనంపై దాడికేసులు వందలాదిగా నమోదయ్యాయి. ఇపుడు రోడ్స్‌కు శిక్షతో ఇక న్యాయస్థానం విచారణలు వేగవంతం అవుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా జస్టిస్ విభాగం జనవరి 6వ తేదీనాటి విచారణప్రకారంచూస్తే దేశద్రోహం కుట్ర అభియోగాలు మరో ఇద్దరునేతలపైనా ఉన్నట్లు తేలింది. వీరుసైతం అతివాద హింసావాద గ్రూపులకు చెందినవారని తెలుస్తోంది. ఈ కుట్రపూరిత విధానాలతో నాటి రిపబ్లికన్ అధ్యక్షుడు జోబైడెన్‌ను అధికారంలో కొనసాగించేందుకు హింసనుప్రేరేపించారని తేలింది. జస్టిస్ శాఖ రోడ్స్ పై నమోదయిన అభియోగాలతో ఏకీభవించింది. ఉగ్రవాదం తరహా కేసుల్లో శిక్షకు 18 ఏళ్లకు తక్కువ కాకుండానే ఉటుందని తేల్చారు. వాదనల్లో భాగంగారోడ్స్ తాను ఒక రాజకీయ ఖైదీనని అధ్యక్షుడు ట్రంప్‌లాగే తాను కూడా దేశాన్ని విచ్ఛిన్నం చేసేవారిపైనే చర్యలకు దిగుతున్నట్లు వాదించారు. అయితే రోడ్స్ రాజకీయ ఖైదీ కానేకాదని, ఆయన్ను రాజకీయ వ్యవహారాలకింద ప్రాసిక్యూట్‌చేయడంలేదని కేవలం యుఎస్‌క్యాపిటల్‌పై దాడికి కుట్రల అభియోగాలపైనే విచారణచేస్తున్నట్లు జడ్జి వెల్లడించారు. రోడ్స్ ఎంతమాత్రం రాజకీయ ఖైదీకానేకాదని జడ్జి అభిప్రాయపడ్డారు. రోడ్స్‌తోపాటే మరో ఓత్‌కీపర్ ప్రతినిధి దేశద్రోహం అభియోగాలపైనే శిక్షార్హుడయ్యారు. ఫ్లోరిడా చాప్టర్ నేత కెల్లీమెగ్స్‌కు కూడా 12 ఏళ్లపాటు జైలుశిక్ష విదిస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు. ఇదేకేసులో మరికొందరు ఓత్‌కీపర్లపైనా శిక్షపడే అవకాశం ఉంది. వాషింగ్టన్ డిసి జ్యూరి అధ్యక్ష అధికారాలను ఒత్తిడి, హింసాత్మకంగా బదలీచేచేసేందుకు రోడ్స్ కుట్రపన్నారనే వాదనతో ఏకీభవించింది. ప్రాసిక్యూటర్లు తమ వాదనల్లో రోడ్స్ ఈ కుట్రకోసం అనేకమందిని సభ్యులుగా నియమించుకున్నారని, ఆయుధాలను సమకూర్చుకున్నారని, అంతేకాకుండా క్విక్ రియాక్షన్‌ఫోర్స్ బృందాలను వర్జీనియా హోటల్‌కేంద్రంగా ఏర్పాటుచేసారని, దేశ రాజధానిపై ఆయుధాలతోనే దాడికి సిద్ధం అయ్యారని ఆరోపించారు.

# చైనాలో మళ్లీ కొవిడ్ పంజా - జూన్ నాటికి వారానికి 6.5 కోట్ల కేసులు!

**బీజింగ్, మే 26:** కరోనా వైరస్ పుట్టినిల్లు చైనాలో మరోసారి కొవిడ్ మహమ్మారి కోరలు చాచుతోంది. కొవిడ్ కొత్త వేవ్ కారణంగా గత కొన్ని రోజులుగా కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. జూన్ చివరి నాటికి ఈ తీవ్రత గరిష్ట స్థాయికి చేరి వారానికి 6.5 కోట్ల కొత్త కేసులు నమోదయ్యే అవకాశముందని తెలుస్తోంది. ఈ మేరకు డ్రాగన్ దేశంలో కరోనా ఉధృతిపై అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వెలువుడుతున్నాయి. ఒమిక్రాన్ వేరియంట్ కారణంగా చైనాలో ఏప్రిల్ నుంచి రోజువారి కేసు సంఖ్య పెరుగుతోంది. మే చివరి నాటికి వారానికి 4 కోట్ల కేసులు నమోదయ్యే అవకాశముందని స్థానిక వైద్య నిపుణులు చెప్పినట్లు ఆ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక జూన్ చివరి నాటికి వారానికి 6.5 కోట్ల మంది వైరస్ బారిన పడే ప్రమాదమున్నట్లు అంచనాలు వెలువడ్డాయి. 2022 డిసెంబర్‌లో చైనా జీరో కొవిడ్ విధానానికి స్వస్థి పలికిన విషయం తెలిసిందే. ఆ తర్వాత పలుమార్లు వైరస్ కొత్త వేవ్‌లు వచ్చినప్పటికీ ఈ స్థాయిలో ఉధృతి కనిపించడం ఇప్పుడేనని డ్రాగన్ వైద్య నిపుణులు చెబుతున్నారు. తాజా వైరస్ ఉధృతితో అధికారులు అప్రమత్తమయ్యారు. కొవిడ్ వ్యాప్తిని అరికట్టేందుకు వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్‌ను మరింత వేగవంతం చేసేందుకు సన్నాహాలు చేపట్టారు. ఒమిక్రాన్ వేరియంట్లకు రోగనిరోధక శక్తిని ఏ మార్చే సామర్థ్యం ఉండటంతో ఈ కేసులు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎక్స్‌బిబి వేరియంట్లను ఎదుర్కొనే టీకాలను అభివృద్ధి చేస్తున్నామని చైనీస్ అంటువ్యాధుల నిపుణుడు జాంగ్ నన్షాన్ చెప్పినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 490, మృతులు ఇద్దరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,88,916

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 490 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,88,916కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,51,353మంది కోలుకోగా 5707 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,856చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది

# కుట్ర రాజకీయాలను ఛేదిద్దాం

# వలెంటీర్ల పనితీరుతో ప్రభుత్వానికి మంచి పేరు

## - అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి




**అనంతపురం, మే 26 ప్రభాతవార్త బ్యూరో** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇదే సమయంలో అభివృద్ధిని కూడా పరుగు పెట్టిస్తున్నట్లు చెప్పారు. కానీ కొందరు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని, వాటిని ఛేదిద్దామని పిలుపునిచ్చారు. అధికారంలో ఉండగా ఏమీ చేయలేదని తెలుగుదేశం పార్టీ నేతలు.. ఇప్పుడు మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. వాలెంటీర్లు నిస్వార్థ సేవకులని కొనియాడారు. దేశ చరిత్రలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి సరికొత్త విప్లవాన్ని సీఎం జగన్ సృష్టించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జన్మభూమి కమిటీలు దోపిడి చేస్తే వైసిపి వచ్చాక సచివాలయ వ్యవస్థతో అర్హతే ప్రామాణికంగా పథకాలు అందుతున్నాయని చెప్పారు.

# ప్రజలందరికి సామాజిక న్యాయం చేసే దిశగా

# సిఎం వైఎస్ జగన్ ప్రభుత్వం : హోంమంత్రి తానేటి వనిత

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలందరికి సామాజిక న్యాయం చేసే దిశగా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని



రాష్ట్ర హోం,విపత్తుల నిర్వహణశాఖా మంత్రి తానేటి వనిత అన్నారు.శుక్రవారం అమరావతి పరిధిలోని వెంకటపాలెంలో నిర్వహించిన పేదలకు ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఆమె ఆత్మీయ స్వాగతం పలికారు.సభా కార్యక్రమానికి ఆయన చేరుకునే సందర్భంలో సీఎం జగన్‌కు ఆమె కొవ్వూరులో ప్రజలు అర్జీలదా ్వరా అడిగిన,తాను అభ్యర్థించిన పనులన్నింటిని వెంటనే అమలులోకి తీసుకుని వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.కొవ్వూరు సీఎం జగన్ పర్యటన విజయవంత కావడం, సభలో నియోజకవర్గ అభివృద్ధికి సీఎం జగన్ పర్యటన సందర్భంలో ఆయనను కలుసుకున్న బాధితులకు 24గంటల్లో చెక్కులు అధికార యంత్రాంగం ద్వారా పంపిణీ చేయించడం సంతోషంగా ఉందన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన విజ్ఞప్తిలో భాగంగా డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి రూ.30కోట్లుతో పాటు మూడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, కొవ్వాడ కెనాల్ వద్ద కల్వర్ ్ట, మూడు మండలాల్లో మూడు అంబేద్కర్ భవనాలు, ముస్లింలకు షాదీఖానా,ఎస్సీలకు కమ్యూనిటీ హాలు,కాపుల కల్యాణ మండపం నిర్మాణానికి హామీ ఇవ ్వడం పట్ల ముఖ్యమంత్రి జగన్‌కు హోంమంత్రి తానేటి వనిత కృతజ్ఞతలు తెలిపారు,అబివృద్ధికి నేను అండగా ఉంటాను,
కార్యచరణకు మీరు శ్రద్ద చూపండి,ప్రజలతో మమేకం కావాలని సీఎం జగన్ తానేటి వనితతో వ్యాఖ్యానించారు.
అమరావతిలో 51 వేలమంది పేదలకు లేఅవుట్లు కేటాయించడం ముదావహం అన్నారు. ఇంత పెద్ద వెంచర్ ఎక్కడా లేదన్నారు.ఒక్కసారి 51వేలమంది సుమారు ఇళ్ళ పట్టాలు ఇవ్వడం సంతోషమన్నారు.మంత్రి కారుమూరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైవేపై ప్రమాదం

## -భార్య మృతి భర్తకు తీవ్రగాయాలు

**జగ్గయ్యపేట, మే 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని విజయవాడ- హైదరాబాద్ హైవేపై కొనకంచి-చిల్లకల్లు మధ్య గౌరవరం గ్రామ సమీపంలో ఆగివున్న లారీని కారు ఢీకొనటంతో ఒక మహిళ మృతి చెందగా ఆమె భర్తకు తీవ్రగాయాలయ్యాయి. జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం సమీపంలో శుక్రవారం ఈప్రమాదం జరిగింది. మంగళగిరి డిజిపి కార్యాలయంలో రిపోర్టర్ వింగ్‌లో పనిచేస్తున్న పోలంరాజు రాఘవేంద్రరావు, ఆయన భార్య లక్ష్మీ శ్రైలజ కారులో విజయవాడవైపు వెళ్తుండగా ఆగివున్న లారీని కారు ఢీ కొట్టింది. దీంతో రాఘవేంద్రరావు భార్య లక్ష్మీ శ్రైలజ అక్కడికక్కడే మృతి చెందింది. రాఘవేంద్రకు బలమైన గాయాలు కాగా ప్రథమ చికిత్స చేసిన అనంతర[illegible]ం పోలీసులు అదనపు చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. చిల్లకల్లు పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

# రైల్వే సిబ్బంది అప్రమత్తతో నాగర్ కోయిల్‌కు తప్పిన ప్రమాదం

## - హాట్ యాక్సిల్‌కు గురైన పాంట్రీ కార్ బోగీ - రైలు నుంచి బోగీ తొలగింపు

**గుంతకల్లు రైల్వే, మే 26 ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే యాంత్రిక విభాగం సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి, ప్రమాద తీవ్రత, సంకేతాన్ని గుర్తించి పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో ముంబై నుంచి నాగర్ కోయిల్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలుకు ఘోర ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. ముంబై నుంచి



గురువారం రాత్రి నాగర్ కోయిల్‌కు బయల్దేరిన నెంబర్ 16339 నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ రైలు శుక్రవారం ఉదయం గుంతకల్లుకు 10-25 గంటలకు రావలసి ఉంది. అయితే ఈ రైలుకు సంబంధిత పాంట్రీకార్ బోగీ (నెంబర్ యస్ఆర్ 181631)కి యాంత్రిక వభాగానికి చెందిన బోగీ చక్రాల వద్దగల యాక్సల్ బాక్స్ కవర్ కంట్రోల్ విరిగిపోయిన ఉన్న స్థితిలో ఉండటాన్ని గుర్తించిన రోలింగ్ ఎగ్జామినేషన్‌లో ఉన్న సిఅండ్‌డబ్ల్యూ విభాగం సిబ్బంది అప్రమత్తమైన వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న అధికారుల బృందం, ప్రాథమిక విచారణ జరిపి చేసేదిలేక పాంట్రీకార్ బోగీని రైలు నుంచి తొలగించాలని నిర్ణయించి పాంట్రీకార్ బోగీనీ నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ నుంచి విడదీసి గుంతకల్లు యార్డులో ఉంచి రైలును సాగనంపారు. దీంతో నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 1:45 గంటలకు (2.20 గంటల ఆలస్యంగా) బయల్దేరి వెళ్లింది. ఏది ఏమైనా సి అండ్ డబ్ల్యూ విభాగం సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రమాద సంకేతాన్ని గుర్తించకపోయి ఉంటే పరిస్థితి తీవ్రత ఎలా ఉండేదో.

# నెలవారీ లక్ష్యంగా రహదారుల పనులు జరగాలి

## రేణిగుంట-నాయుడు పేట రోడ్డు విస్తరణ పనులు డిసెంబర్‌కు పూర్తి కావాలి

**తిరుపతిరూరల్, మే26 ప్రభాతవార్త:** రేణిగుంట - నాయుడుపేట జాతీయ రహదారి 57 కిలోమీటర్ల పనులు వేగవంతం చేసి, డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆర్ అండ్ బి చీఫ్ సెక్రటరీ ప్రద్యుమ్న ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరములో రహదారుల పురోగతిపై కలెక్టర్ వెంకటరమణారెడ్డితో కలిసి ఎన్.హెచ్ అధికారులతో కలిసి సమీక్షించారు. సి.ఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జరుగుతున్న రహదారి పనులు నెలవారీ లక్ష్యం నిర్దేశించుకుని పనులు పూర్తి చేయాలన్నారు. రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి, నాయుడు పేట మధ్య పెద్ద జంక్షన్‌లు ఉన్నాయ న్నారు. రైల్వేకి సంబం



ధించిన భూ సేకరణ చేపట్టాలని సూచించారు. వందే భారత్ రైల్ వస్తుందని, నడికుడి-శ్రీకాళహస్తి ఆలస్యం లేకుండా చేపట్టాలని, వెంకటగిరి, దక్కిలి భూసేకరణ పూర్తి చేయాలన్నారు. తిరుపతి- చెన్నై రైల్వే లైన్ రేణిగుంట బై పాస్ అవార్డు పాస్ కావాలని, త్వరగా పనులు పూర్తి కావాలని సూచించారు. కడప-రేణిగుంట భూసేకరణ, పర్యావరణ అనుమతులు పూర్తయిందని, అవార్డు అనుమతులు పూర్తి కానున్నాయని తెలిపారు. మదనపల్లి-పీలేరు రహదారుల పనులు జరుగుతున్నాయని, పీలేరు-కాలూరు అటవీ అనుమతులు రావాలని, అవసరం లేనిచోట పనులు వేగవంతం చేయాలన్నారు. సి.మల్లవరం-గాజులమండ్యం 17 కిలోమీటర్ల రోడ్డు పెండింగ్ లేకుండా 6లైన్ల కలపడానికి ప్రతిపాదనలు కావాలని, అప్పుడే చిత్తూరు-నాయుడుపేట పూర్తయినట్లు ఉంటుందన్నారు. కృష్ణపట్నం ఫోర్టు ప్రస్తుతం ఒక రహదారి మాత్రమే ఉందని, 2,3,4 ప్యాకేజీతో 4రహదారులు రానున్నాయని, నెల్లూరు ఒక పెద్ద పోర్టు సిటీ కానున్నదని తెలిపారు. గాజులమండ్యం-చెన్నై కూడా రహదారి 6లైన్‌కు వెళ్లాల్సి ఉందన్నారు. మల్లవరం, విద్యానికేతన్ ఆర్ అండ్ బి పనులు పరిశీలించి పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఇన్‌చార్జి జె.సి.శ్రీనివాసరావు, జాతీయ రహదారుల పి.డి.లు వెంకటేశ్వర్లు, దేవేస్ గోయల్, ఆర్డీఓలు కనకనరసారెడ్డి, కిరణ్‌కుమార్, చంద్రముని, రైల్వే ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# బెంగళూరు-సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గంలో భద్రతా పనులు

## - రైళ్ల రాకపోకలకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, మే 26 ప్రభాతవార్త** నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్ పరిధిలో యలహంక-ధర్మవరం సెక్షన్‌లో, ఉమ్మడి అనంతపురం జిల్లాలోనిరంగేపల్లి రైల్వే స్టేషన్‌లో రైల్వే, రోడ్డు భద్రతా పనులు యుద్ద ప్రాతిపాదికన జరుగుతున్నాయి. దీంతో బెంగుళూరు-సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గానికి అంతరాయం ఏర్పడటంతో ఈ మార్గంలో తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వివరాల్లోకి వెళితే.. ఉమ్మడి అనంతపుంర జిల్లాలోని పెనుకొండ రైల్వేస్టేషన్‌ను బైపాస్ చేస్తూ మడకశిర-సోమందేపల్లిలకు వెళ్లే రోడ్డు మార్గాన్ని అనుసంధాన పరుస్తు నైరుతి రైల్వే, బెంగుళూరు డివిజన్ యలహంక-ధర్మవరం సెక్షన్‌లోని రంగేపల్లి రైల్వే స్టేషసన్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న రైల్వే, రోడ్డు అండర్ పాస్ (ఆర్‌యుబి) నిర్మాణపు పనులు యుద్ద ప్రాతిపదికన నిర్వహిస్తున్నందున బెంగుళూరు-సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గానికి తీవ్ర అంతరాయం ఏర్పడటంతో ఈ మార్గంలో తిరిగే రైళ్లు నిర్ణీత సమయంకంటే తీవ్ర ఆలస్యంతో తిరుగుతున్నాయి.

# జాతీయ ఖోఖో పోటీలలో ఆంధ్ర జట్టు సత్తా చాటాలి



## - అంతర్‌జాతీయ పోటీల నిర్వహణకు సహకరిస్తాం
## - పంగులూరుకు స్టేడియం మంజూరు చేయిస్తా
## - కోకోకు పంగులూరు పుట్టినిల్లు
## - క్రీడల మంత్రి రోజా

**ప్రభాతవార్తప్రతినిధి,ఒంగోలు** కోకో క్రీడకు పంగులూరు పుట్టినిల్లులాంటిదని రాష్ట్ర క్రీడల శాఖామంత్రి ఆర్‌కె రోజా అన్నారు. శుక్రవారం రాత్రి అద్దంకి నియోజకవర్గంలోని జె.పంగులూరు మండల కేంద్రంలో జాతీయ కోకో పోటీలలో పాల్గొనే క్రీడా కారులకు శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి ఆర్‌కె రోజా ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం మాగుంట సుబ్బరామిరెడ్డి, బాజీ నారాయణమ్మ జూనియర్ కళాశాల అవరణలో 37వ జాతీయ క్రీడలకు ఎంపికైన రాష్ట్ర పురుషుల జట్టు కోచింగ్ క్యాంపును రాష్ట్ర కీడాసాధికార సంస్థ, రాష్ట్ర కోకో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సందర్భంగా నిర్వహించన సభలో మంత్రి ఆర్‌కె రోజా మాట్లాడుతూ కోకో క్రీడను జె.పంగులూరు ప్రాంతంలో ఆదరిస్తున్న తీరును ఆమె అభినందించారు. ఈ క్రీడలో ప్రతిభ కనపరిచిన వారిలో 100మందికి పైగా ఉన్నతస్థాయిలో ఉద్యోగాలలో స్థిర పడ్డారంటే ఆ క్రీడకు వున్న ప్రాధాన్యత ఎమిటో అర్ధమౌతుందన్నారు. పంగులూరుకు మినీ స్టేడియంను మంజూరు చేయిస్తానని జాతీయ స్థాయిలో గోవాలో జరిగే కోకో పోటీలలో ఆంధ్ర జట్టు తన సత్తా చాటాలని ఆమె ఆకాంక్షించారు.
ఆక్టోంబరులో పంగులూరులో నిర్వహించే అంతర్‌జాతీయ కోకో పోటీలకు సహకారం వుంటుందని మంత్రి వెల్లడించారు. పంగులూరులో తనకు లభించిన ఆదరణ చేస్తే పుట్టినింట తనకు లభించిన అదరణగా భావిస్తున్నానని ఆమె అన్నారు. పంగులూరు అంటే కోకోకు పుట్టినిలు ్లలాంటిదని ఇక్కడ తనకు లభించిన ఆదరణ మనస్సుకు హత్తుకుందన్నారు. రాష్ట్రంలో అనేక కార్యక్రమాలలో పాల్గొన్నానని పంగులూరు లభించిన ఆదరణ తాను ఎన్నటికి మరువ లేనినని అన్నారు. ముందుగా పంగులూరు వచ్చిన మంత్రి ఆర్‌కె రోజాకు చిన్నారులు ఘనంగా స్వాగతం. ముందుగా క్రీడాకారులను పరిచయ చేసుకుని క్రీడా జ్యోతిని వెలగించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సభలో జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడుతూ కోకో క్రీడకు జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు. రాష్ట్ర కోకో అసోసియేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ పంగులూరులో కోకో క్రీడా పరంగా 200 శిక్షణ కార్యక్రమాలు జరిగాయని జాతీయ అంతర్‌జాతీయంగా 10 పర్యాయాలు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయని పంగులూరు ప్రాంత వాసులు కోకో ఇసు ్తన్న సహకారాన్ని మరువలేనిదన్నారు. అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి, శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ కోకో క్రీడకు అందిస్తున్న ఆదరణ, సహకారంఅభినందనీయమని అన్నారు. ముందుగా పంగులూరు పర్యటనకు వచ్చిన మంత్రి ఆర్‌కె రోజాకు బాచిన కృష్ణచైతన్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. మంత్రి స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, మాజీ శాసనసభ్యులు బాచిన చెంచుగరటయ్య, బాచిన చెంచు ప్రసాద్, రాష్ట్ర కోకో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి, ఎస్‌టిపి సి.ఇ.ఓ. పల్లవి, ఆర్‌డిఓ సరోజని, స్పోర్ట్ ఆథారటీ చైర్మన్ కె. హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శి కాశి రెడ్డి, ఎంపిపి పి. నాగమ్మ, జడ్‌పిటిసి రాయని ప్రమీలా నాగేంద్రమ్మ, రాయని వెంకటసుబ్బారావుతోపాటు పలువురు మండల అధికారులు, నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు వైసిపి నాయకులు, కోకో క్రీడాకారులు, క్రీడా అభిమానులు, పాల్గొన్నారు.

# సిఎం ప్రసంగం తర్వాత రోడ్లపైకి వచ్చిన అమరావతి రైతులు

## జై జగన్ అంటూ నినాదాలు చేసిన వైఎస్సార్సీ అభిమాని పై దాడి



**తుళ్లూరు, మే26, ప్రభాతవార్త:** అమరావతిలో సీఎం జగన్ పర్యటనను నిరసిస్తూ అమరావతి రైతులు గ్రామాల్లో నల్ల రిబ్బన్లు ధరించి, నల్ల బూరలు ఎగురవేశారు. అమరావతి పరిధిలో జరగుతున్న శిబిరాల నుంచి రైతులు బయటకు రాకుండా పోలీసులను మోహరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంకటపాలెం ఇళ్ల పట్టాల పంపిణీ సభలో ప్రసంగం పూర్తవగానే అమరావతి రైతులు తుళ్లూరు శిబిరం వద్ద ఆందోళనకు దిగారు. రహదారి పైకి రాగా పోలీసులకు రైతులకు వాగ్వాదం జరిగింది. రైతులు రోడ్లపై బైఠాయించి నినాదాలు చేశారు. అదే రహదారి వైపు వివిధ మండలాల నుంచి తరలివచ్చిన లబ్ధిదారులు వందలాది బస్సులు సభ ముగించుకుని వస్తుండడంతో పోలీసులు వాహనాలను కొద్దిసేపు నిలిపివేశారు. అదే సమయంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కారు అటువైపు వెళుతుండగా ప్రభుత్వానికి, రైతులను వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేశారు. లాం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ అభిమాని వెంకటపాలెం సభ నుంచి వెళుతూ తుళ్లూరు సెంటర్‌లో ఆగి జై జగన్ అంటూ నినాదాలు చేయడంతో ఆవేశంలో అమరావతి రైతులు అతనిపై పిడిగుద్దుల వర్షం కురిపించారు. పోలీసులు అక్కడే ఉండడంతో అతన్ని వెంటనే అదుపులోకి తీసుకుని తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సభకొచ్చిన బస్సులు వెళుతున్నంతసేపు రైతులు రహదారి పక్కనే ఉండి సీఎం గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.

# రైతు భరోసా కింద ఈ యేడాది తొలి విడతలో రూ.3,934.25కోట్లు కేటాయింపు

## - ఈ నెల 30న పత్తికొండలో రైతుల ఖాతాలకు జమచేయనున్న సిఎం జగన్

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** రైతు భరోసా-ప్రధాని కిసాన్‌సమ్మాన్ కార్యక్రమం కింద 2023-24 ఆర్ధిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయాధారులకు పెట్టుబడి సాయం అందించేందుకు ఏపీ ప్రభుత్వం సన్నద్దమైంది. రైతులకు పెట్టుబడి సాయంగా విడుతల వారిగా ప్రభుత్వం రూ.13500లు అందిస్తోంది.ఇందులో ఖరీఫ్ సీజన్‌లో రూ.7500లు,రెండో విడుతగా అక్టోబరులో 4000లు,మూడో విడుతగా జనవరిలో రూ.2000లు అందజేస్తుంది.ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభానికి ముందే తొలివిడుత రూ.7500లను అందించేందుకు ఏర్పాట్లును ఏపీ ప్రభుత్వం చేసింది,ఇందులో భాగంగా రైతులకు ఈ నెల 30న కర్నూలు జిల్లా పత్తికొండలో జరిగే కార్యక్రమంలో సీఎం జగన్ రైతులకు తొలివిడుత రైతు భరోసా పెటు ్టబడి సాయంతో పాటుగా,ఇటీవల అకాల వానలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని వారి,వారి ఖాతాల్లో నేరుగా జమచేస్తారు.ఈ ఏడాది తొలివిడుతలో 52.31 లక్షలమంది రైతులకు రూ.7500ల చొప్పున రూ.3,934.25 కోట్లను సీఎం జగన్ రైతుల ఖాతాల్లో జమచేసా ్తరు.పెట్టుబడి సాయంతో పాటు మార్చి,ఏప్రిల్, మే నెలల్లో కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతు కుటుంబాలకు ఇన్‌పుట్ సబ్సిడీ వారి ఖాతాలకు జమచేస్తారు.అకాల వానలకు మార్చి,ఏప్రిల్,మే నెలల్లో 78,510 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి,వీటిలో 59,230 ఎకరాల్లో వ్యవసాయ పంటలు,19,280 ఎకరాల్లో ఉద్యాన పంటలు ఉన్నాయి.ఈ పంటలకు సంబంధించి నష్టపోయిన 48,032 మంది రైతులకు రూ.46.39 కోట్ల పంట నష్ట పరిహారాన్ని ఈ నెల 30న సీఎం జగన్ జమ చేయనున్నారు.

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రాజెక్ట్ పవర్ సమావేశం

**విజయవాడ, ఏప్రియల్ 26, ప్రభాతువార్త' :** విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫీల్డ్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం విజయవాడ గుంటూరు మచిలీపట్నం ఒంగోలు అండ్ నరసరావుపేట రీజియన్‌లకు ప్రాజెక్ట్ పవర్ సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంక్ ఉనికిని విస్తరించడానికి ఎంచుకున్న ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్‌లలో ప్రాధాన్యత బ్యాంకుగా మారాలనే ధైర్యమైన ఆశయాన్ని బ్యాంక్ ఏర్పాటు చేసింది. దేశ వ్యాప్తంగా 126 జిల్లాలను కవర చేస్తూ ప్రాజెక్ట్ పవర్ బ్యాంకుల వ్యాపారంలో ఆధిపత్యాన్ని సృష్టించే అధిక సామర్థ్యం ఉన్నట్లు గుర్తించబడింది. 2024 మార్చి 31కి 21.50 ట్రిలియన్ల గ్లోబల్ వ్యాపారాన్ని సాధించి, 3వ అతిపెద్ద పిఎస్‌బి'గా అవతరించాలనే బ్యాంకుల జంట ఆకాంక్షను నెరవేరుస్తుంది. ప్రాజెక్ట్ పవర్‌కి ఊతమివ్వడానికి ఆశావహ జిల్లాల సిబ్బందిని చేరుకోవడానికి మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఈవో / ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు / సిజిఎంల అధ్యక్షతన పవర్ కాన్క్లేవ్‌లు 15 మరియు 26 మే, 2023 నుండి 34 వేరు వేరు ప్రదేశాల్లో షెడ్యూల్ చేయబడ్డాయి. అందులో బాగంగా విజయవాడ జోన్‌లో రెండు సమావేశాలు షెడ్యూలు చేయబడ్డాయి. మొదటి సమావేశం ఈ నెల 19న తిరుపతిలో ఎండి అండ్ సిఈవో ఏ మణిమేఖలై అధ్యక్షతన, రెండవ సమావేశం విజయవాడలో లాల్ సింగ్, సిజిఎమ్‌హెచ్‌ఆర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడమైనది. కార్యక్రమానికి జోనల్ హెడ్ నవనీత్ కుమార్, డిప్యూటీ జోనల్ హెడ్‌లు, విజయవాడ, గుంటూరు,
మచిలీపట్నం, ఒంగోలు అండ్ నరసారావుపేట రీజనల్ హెడ్‌లతో పాటు డివై రీజనల్ హెడ్‌లు మరియు అన్ని బ్రాంచ్ హెడ్‌లు ఆస్పిరేషనల్ శాఖల అధిపతులు శుక్రవారం కన్వెన్షన్ హాల్లో జరిగిన పవర్ కాన్క్లేవ్‌కు హాజరయ్యారు.

# 'మా' సభ్యత్వం రద్దుపై న్యాయపోరాటం

## సినీనటి కరాటే కల్యాణి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సభ్యత్వాన్ని రద్దు చేస్తూ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ తీసుకున్న నిర్ణయంపై న్యాయపోరాటం చేయాలని సీనియర్ నటి కరాటే కల్యాణి నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహం గురించి మాట్లాడినందుకే తనను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నుండి సస్పెంచ్ చేశారని ఆరోపించారు. షోకాజ్ నోటీస్ ఇచ్చిన తర్వాత తన తరుపు న్యాయవాదితో వివరణ ఇచ్చానని తెలిపారు. ఇక ఎన్టీఆర్ విగ్రహం విషయమై తాను వేసిన పిటీషన్‌కు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కారణం లేకుండా సస్పెండ్ చేయడంపై న్యాయపోరాటం చేయనున్నట్లు వెల్లడించారు.

# అంతర్వేది సముద్రంలో ఇద్దరు మునక

## - ఒకరు మృతి, మరొకరు గల్లంతు

**సఃనేటిపల్లి, మే 26,ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఃనేటి మండలం అంతర్వేది బీచ్‌లో విషాదం నెలకొంది. సముద్రంలో గల్ల ంతైన బంధువుల కుమారుడు కొట్టుకుని పోతుండగా కాపాడటానికి వెళ్లిన బెల్ల ఒకొండ జ్యోతి ప్రయత్నించగా ఇద్ ్దరు సముద్రంలో నీట మునిగి కొట్టుకుపోయారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిలా ్ల సఃనేటిపల్లి మండలంలోని అంతర్వేది పల్లిపాలెం గ్రామంలోని సముద్రం వద ్ద అన్నాచెల్లెల గట్టు సముద్రతీరంలో బంధువుల కుమారుడు కొట్టుకుని పోతుండగా కాపాడటానికి వెళ్లి ్లన పశ్చిమగోదావరి జిల్లా విస్సాకోడేరు గ్రామానికి చెందిన బెల్ల ఒకొండ జ్యోతి (20) మృతిచెందగా, మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురానికి చెందిన బాలుడు రాజీవ్ కుమార్(5) గల్లంతయ్యాడు. బాలుడు రాజీవ్‌కుమార్ (5) కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం జ్యోతి మృతదేహహం మాత్రం లభ్యమైంది. సరదగా గడపడానికి అంతర్వేది బీచ్‌కి వెళ్లి ్లన కుటుంబ సభ్యుల్లో ఒకరి మరణం,మరొకరి గల్ల ంతుతో అక్కడ విషాదం నెలకొంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జమ్మూలో శ్రీవారి ఆలయ మహాసంప్రోక్షణకు రండి

## - లెఫ్టినెంట్ గవర్నర్, కేంద్రమంత్రికి టిటిడిచైర్మన్ ఆహ్వానం



**అమరావతి, మే 26,ప్రభాతవార్త ప్రతినిధి:** జమ్మూలో టిటిడి నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయ మహా సంప్రోక్షణకు హాజరురావాలని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌కు టిటిడిచైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆహ్వానించారు. శుక్రవారం ఢిల్లీలో చైర్మన్ వీరిని కలిసి మహాసంప్రోక్షణ ఆహ్వాన పత్రిక అందజేశారు.. జూన్ 3 నుంచి 8 వరకు జమ్మూశ్రీవారి ఆలయంలో మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వారికి వివరించారు.. జూన్ 8న మహాసంప్రోక్షణ నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నట్టు చైర్మన్ వైవిసుబ్బారెడ్డి తెలిపారు.. అనంతరం వీరిద్దరినీ శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న నైజీరియన్, శ్రీలంక పౌరుడి అరెస్టు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ చేసేందుకు అడ్డా కోసం వెతుకున్న ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పో లీసులతో పాటు, సెంట్రల్ జోన్ శాంతి భద్రతల పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 60 గ్రాముల మెపిడ్రోన్ అనే సింథటిక్ డ్రగ్‌ను జప్తు చేశారు. కాగా పట్టుబడ్డ ఇద్దరు స్మగ్లర్లలో ఒకతను నైజీరియన్ కాగా మరొకడు శ్రీలంక పౌరుడు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫో ర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్రలోని థానే ప్రాంతంలోగల ముంబ్రాలో వుంటున్న శ్రీలంక పౌరుడు సోహైల్ అహ్మద్ మహమ్మద్ హసన్ షేక్ (40), నైజీరియాకు చెందిన చుక్వుమెక (35) (ఇతను నవీ ముంబాయిలోని కర్గర్‌లో వుంటున్నాడు)తో కలిసి కొంత కాలంగా పలు రకాల సింథటిక్ డ్రగ్స్‌ను అమ్ముతున్నారు. వీరిద్దరు థానే, ముంబాయిలో చిన్నపాటి వ్యాపారాలు చేస్తున్నారు. అయితే తమ వ్యాపారాల్లో ఆశించినంత మేరకు లాభాలు రాకపోవడంతో ఇద్దరు దారితప్పి డ్రగ్స్ స్మగ్లర్లుగా మారారు. ఈ క్రమంలోనే తమకు పరిచయం వున్న డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు సింథటిక్ డ్రగ్స్‌ను కొని వాటిని ఎక్కువ ధరకు ఇతరులకు అమ్మసాగారు. ముంబాయి సహా పలు ప్రాంతాలలో వీరు వీటిని అమ్ముతున్నారు. తమ వ్యాపారాన్ని హైదరాబాద్‌కు విస్తరించేందుకు నిర్ణయించిన వీరు కొద్ది రోజులుగా ఇందుకోసం కసరత్తులు చేశారు. ఇందులో భాగంగా మొదట చుక్వుమెక శుక్రవారం నాడు ఉదయం లక్డికాపూల్‌కు వచ్చి తన వద్ద వున్న 20 గ్రాముల మెఫిడ్రోమ్ డ్రగ్స్‌ను విక్రయించేందుకు యత్నిస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృ ందంతో పాటు సెంట్రల్ జోన్ శాంతి భద్రతల పోలీసులు ఏకకాలంలో దాడిచేసి పట్టుకున్నారు.

# ఐఐఎఫ్‌ఏ అత్యున్నత పురస్కారం



గ్రాండ్ ఇంటర్నేషనల్ ఇండియన్‌ఫిల్మ్ అకాడమీ (ఐఐఎఫ్‌ఏ అవార్డులు)కు రంగం సిద్ధమైంది... ఈ మెగా మూవీ వేడుక 23వ ఎడిషన్ మే 26,27 తేదీల్లో అబుదాబి లోని యాస్ ఐలాండ్‌లోని ఎతిహాద్ ఎరీనాలో గ్రాండ్ లెవల్లో స్టార్ట్ కాబోతోంది. హిందీ సినిమా స్టార్లు అభిషేక్ బచ్చన్, విక్కీ కౌశల్ ఈఏడాది ఈవెంట్‌కు హోస్ట్‌లుగా వ్యవహరి స్తున్నారు.. అబుదాబిలో తెల్లవారుజామున జరిగిన కర్టెన్ రైజర్ ప్రెస్‌మీట్‌లో,ఐఐఎఫ్‌ఏ మేనేజ్‌మెంట్‌తో పాటు అడ్వైజరీ బోర్డు సభ్యులు, దిగ్గజ నటుడు, దర్శకుడు కమల్ హాసన్‌కు భారతీయ సినిమాలో ఐఐఎఫ్‌ఏ అత్యు త్తమ విజయ పురస్కారం అంద జేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసింది.. 2023 ఏడాది తమిళ, భారతీయ సినిమాలస్థాయిని మరింతగా పెంచ టంలో కమల్‌హాసన్ చేసిన కృషికి ఈ అవార్డును అందజేస్తున్నారు.. ప్రస్తుతం కమల్‌హాసన్ , శంకర్ గ్రాండ్ లెవల్లో తెరకెక్కి స్తున్న భార తీయుడు-2లో నటిస్తున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే అందరిలో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే.

# సిద్ధార్థ్ ‘టక్కర్’ నుంచి సాంగ్ రిలీజ్

చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో ‘టక్కర్’ సినిమాలో సరికొత్తగా అలరించనున్నారు.. ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , పాషన్ స్టూడియోస్‌తోకలిసి టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈసినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ ఏడాది



జూన్ 9న ఈచిత్రం తెలుగు, తమిళ, భాషల్లో భారీస్థాయిలో విడుదలకానుంది.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం నుంచి ఊపిరే.. అంటూ సాగే మూడవ పాటను విడుదలచేశారు.. ఈచిత్రానికి నివాస్ కె.ప్రసన్న సంగీతం అందిస్తున్నారు.. కథానాయికగా హీరోకి ఉన్న ప్రేమను తెలిపేలా ఎంతో అందంగా ఈపాట ఉంది.. అద్భుతమైన సాహిత్యం ఆకట్టు కుంది.. హీరో, హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది.. రొమాంటిక్ యాక్షన్ రైడ్‌ప్రేక్షకులను ఆకట్టుకుని ఘన విజయం సాదిస్తుందని మేకర్స్ నమ్మకంగా తెలిపారు..

# పర్ఫెక్ట్ స్పై థ్రిల్లర్ ‘గ్రే’

అరవింద్ కృష్ణ, ఆలీ రెజా, ప్రతాప్ పోతన్, ఊర్వశీరాయ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘గ్రే’... రాజ్ మదిరాజు దర్శకత్వం వహించారు. అద్వితీయ మూవీస్ ప్రై.లి. పతాకంపై ప్రొడక్షన్ నెం1గా కిరణ్ కాళ్లకూరి నిర్మించారు. పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌కు ఎంపికైన ఈ మూవీ మే 26న ప్రేక్షకులముందుకు వచ్చింది. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, కొన్నేళ్ల క్రితం మనదేశంలో రెండేళ్ల వ్యవధిలో దాదాపు 12 మంది న్యూక్లియర్‌సైంటిస్టులు కనపడకుండా పోయారని, ఇలా గతంలో కూడ చాలా సార్లు జరిగిం



దన్నారు.. వీటన్నింటికికీ కారణం ఏంటంటే ఫారిన్ ఇంటెలిజెన్స్ ఏజన్సీస్ వారుచాలా జాగ్రత్తగా వలపన్ని చేసిన ఆపరేషన్స్ అందులోనుంచి పుట్టిన ఐడియానే గ్రే మూవీ అన్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత బ్లాక్ అండ్ వైట్‌లో వస్తున్నచిత్రమన్నారు. దానికోసం అన్ని అంశాలను రీసెర్చ్ చేయటం జరిగిందన్నారు. ప్రతి ఆలోచన వెనుక మన ఆలోచనలకు కూడ అందని కొన్ని వింతైన ఎక్స్‌ప్రెషన్స్ ఉంటాయని, అదే ఈ స్పై డ్రామా అన్నారు. ఈచిత్రాన్ని పీవీఆర్ పిక్చర్స్ రిలీజ్ చేయటం హ్యాపీగా ఉందన్నారు. కార్యక్రమంలో హీరో అరవింద్ కృష్ణ, నిర్మాత కిరణ్ కాళ్లకూరి తదితరులు మాట్లాడారు.

# ‘ప్రియమైన ప్రియ’ ట్రైలర్, ఆడియో

గోల్డెన్ గ్లోరి బ్యానర్‌పై అశోక్‌కుమార్ , లీషా ఎక్లెయిర్స్ హీరోహీరోయిన్లుగా ఎజే సుజిత్ దర్శకత్వం వహించిన చిత్రం ప్రియమైన ప్రియ.. ఎజె సుజిత్, ఎ బాబు నిర్మించిన ఈచిత్రం ట్రైలర్, ఆడియో రిలీజ్ వేడుకను ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వమించారు. ప్రముఖ సంగీత దర్శకుడు దేవా కుమారుడుశ్రీకాంత్ దేవా ఈచిత్రానికి సంగీతం అందించారు.. ఆయనకు ఇది 100వ చిత్రంకావటం విశేషం.. తెలుగుఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్సు చైర్మన్ బసిరెడ్డి, నిర్మాతల మండలి



అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, నిర్మాత ఎంఆర్ చౌదరి వడ్లపట్ల హాజరయ్యారు.. సిహెచ్ సీతారామ్ యాదవ్ నిర్మాణ నిర్వహణలో రూపొందిన ఈచిత్రాన్ని మన స్క్రీన్ మ్యాక్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా థియేటర్లలో రిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు. హీరో అశోక్ మాట్లాడుతూ, ఈచిత్రం ఒక మంచి సైకో థ్రిల్లర్ అన్నారు. ఇందులో తాను హీరోగా నటిస్తున్నానని తెలిపారు.. హీరోయిన్ లీషా మాట్లాడుతూ, ఈచిత్రాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నానని అన్నారు.




# సూపర్‌స్టార్ మాటలతో మరింత ఉత్సాహం

లహరి ఫిల్మ్స్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్‌తో కలిసి చేసిన మరో ఆసక్తికరమన చిత్రం ‘మేమ్ ఫేమస్’.. సుమంత్ ప్రభాస్ దర్శకత్వం వహించటంతోపాటు ప్రధానపాత్రలోనటించారు.. మణి ఏగుర్ల , మౌర్యచౌదరి, సార్య, సిరి రాసి నటించారు.. అనురాగ్‌రెడ్డి, చంద్రు మనోహరన్ నిర్మించారు. శుక్ర వారం ఈచిత్రం విడుదలైంది.. నిర్మాత అనురాగ్‌రెడ్డి మాట్లాడుతూ, నా జీవితంలో చాలా మిరాకిల్స్



చూశానని, పరిశ్రమకి చదువుని పట్టుకొని వచ్చానన్నారు. ఈచిత్రంలో అందరూకొత్తవాళ్లు నటించా రన్నారు.. అందరూ మీకు గుర్తుండిపోతారన్నారు. సూపర్‌స్టార్ మహేష్‌బాబుగారి స్ఫూర్తితోమంచి సినిమాను ప్రేక్షకుల వద్దకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. మాకు సపోర్ట్‌చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు. అందులో అందరూ కుర్రాళ్లుచేశారన్నారు.కార్యక్రమంలో సుమంత్ ప్రభాస్, శరత్‌చంద్ర, ,చంద్రు మనోహర్, సార్య, సిరి రాసి తదితరులు మాట్లాడారు.

# ‘2018’ సక్సెస్ సెలబ్రేషన్స్

మలయాళం మూవీ ‘2018’ కేరళలో మే5న విడుదలైంది.. విడుదలైన పదిరోజుల్లో వసూళ్లు వందకోట్లు దాటేశాయి.. నేటికి వసూళ్లు రూ.140 కోట్లకు చేరింది.. దేశవ్యాప్తంగా వసూళ్ల సంచలనం సృష్టిస్నుత్న 2018 ఇతర భాషల్లో విడుదలైంది.. తెలుగులో ప్రముఖ నిర్మాత బన్నీవాసు విడుదల చేశారు.. 2018లో కేరళను ముంచెత్తిన భీకర వరదల్ని, ఆ వరదల్లో బాధితులు ప్రాణాల కోసం వాళ్లు చేసిన పోరాటాన్ని ఆధారంగా చేసుకుని ఈచిత్రానిన రూపొందించారు.. దర్శకుడు జూడ్ అంథనీ జోసెఫ్ హృద్యమైన కథను తీసుకున్నారు.. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లేతోపాటు హార్ట్‌టచింగ్ సీన్స్, యాక్టర్స్ పెర్ఫామెన్స్ త్రి ఒక్కరినీ ఆకట్టుకుంది.. టోవినో థామస్ మరోసారిఈసినిమాలో తన పాత్రలో జీవించాడనే ప్రశంసలు వస్తున్నాయి.. ఈచిత్రం తెలుగులో సూపర్‌హిట్స్ కావటం కావటం వల్ల గీతా ఆర్ట్స్‌లో సక్సెస్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వంశీ, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో కల్లోలం!

‘అతిలోకసుందరి’ దివంగత శ్రీదేవి కూతురు జాన్వీకపూర్ ఇండస్ట్రీలో సొంతగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆరాటపడుతుందనే సంగతి తెలిసిందే.. నటిగా తనను తాను ప్రూవ్ చేసుకునే క్యారెక్టర్లను మాత్రమే ఎంచుకుంటూ కెరీర్‌లో దూసుకెళ్తోంది.. సినిమాలో ఒకింత మామూలుగా కన్పించే ఈ అందాల భామ సోషల్ మీడియాలో మాత్రం మరోస్థాయిలో కల్లోలం సృష్టిస్తూనే ఉంటోంది.. ఫ్యాన్స్‌కు దగ్గరయ్యేలా ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది.. తన ఫొటోలను షేర్ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లోనే జాన్వీకి 21.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు.. అందుకే వారిని మెప్పించేలా ఎపుడూ కొత్తకొత్త ఫొటోలు షేర్ చేస్తూనే ఉంది. తాజాగా సాగర కన్య మాదిరి మెరిసిన అందంతోమరో బోల్డ్ ఫొటోతోకనువిందు చేసింది.. కెరీర్ పరంగా చూస్తే జాన్వీ త్వరలో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వబోతోంది.. ఎన్టీఆర్ సరసన ఆయన 30వ చిత్రం ‘దేవర’లో నటిస్తోంది.. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు.

# ఫ్యాన్స్‌కు తీపి కబురు!



సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఓమూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తిచేసు కుంది. జూన్ నుంచితదుపరి షెడ్యూల్ షూటిం గ్ స్టార్ట్ అవుతుందని తెలిసిది. పల్నాడు బ్యాక్‌డ్రాప్ లో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాస్ టచ్‌లో కథ ఉంటుందని తెలిసింది.. ఈ సినిమాకు సంబంధించి టైటిల్‌ను మే 31న రిలీజ్ చేస్తారని ప్రచారం జరుగు తున్న విషయం విదితమే.కాగా సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సంద ర్భంగా టైటిల్‌ను ఆవిష్కరిస్తారని అంటున్నారు. దీనిపై యూనిట్‌క్లారిటీ ఇచ్చిది.. ఒకపోస్టర్ వేసి మరీ టైటిల్‌ను రివీల్ చేయబోతున్నట్టు ప్రకటిం చింది.. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ ట్విట్టర్ ద్వారా టైటిల్ రివీల్ గురించి అప్‌డేట్ ఇచ్చారు.. మే 31న డైరెక్టుగా బిగ్‌స్క్రీన్‌పై టైటిల్ ను రివీల్ చేయబోతున్నట్టు ప్రకటించారు.. ఈ చిత్రంలో పూజాహెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు..బాలీవుడ్ సీనియర్ స్టార్ భామ కాజోల్ కీలకపాత్రలోకన్పించనున్నారని టాక్ విన్పిస్తోంది.. పాన్‌ఇండియా స్థాయిలో సూపర్‌స్టార్ మహేష్ నుంచి రాబోతున్న తొలిచిత్రం ఇదే కావటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# చాలా హ్యాపీగా ఉంది: కీర్తిసురేష్

కీర్తి సురేష్.. తెలుగు చిత్ర పరిశ్రమలోస్టార్ నటిగా మంచి సక్సెస్‌లతో రాణిస్తోంది.. ఇటీవల నానితో కలిసి ‘దసరా’ చిత్రంలో అలరిం చిన సంగతి తెలిసిందే..ఇపుడతామె పలు ప్రాజెక్టు లతో బిజీగాఉంది.. తాజాగా ఆమె సోదరి రేవతి సురేష్ దర్శకురాలిగా ఎంట్రీ ఇవ్వబోతున్నారు.. తన సోద రి దర్శకత్వం వహిస్తున్న థాంక్యూ షార్ట్‌ఫిల్మ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కీర్తి సురేష్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసింది.. ఈ స్వీట్ షార్ట్‌ఫిల్మ్ థాంక్యూ కి నా సోదరి దర్శకురాలిగా ఎట్టకేలకు అరంగేట్రం చేయటం చాలా సంతో షంగా ఉందని పేర్కొంది.. రేవతి నీకు చాలా లవ్ మరియు హగ్స్ పంపుతున్నాను అంటూ.. ఆమె పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోది.. ఈ షార్ట్‌ఫిల్మ్ విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నారు.



# ‘నేను స్టూడెంట్ సార్’ సెన్సార్ కంప్లీట్

యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ తాజా చిత్రం నేను స్టూడెంట్ సార్.. ఈ చిత్రానికి రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహి స్తున్నారు.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నాంది సతీష్ వర్మ నిర్మించారు.. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కింది.. జూన్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. తాజాగా ఈచిత్రం సెన్సార్ కంప్లీట్ చేసుకుంది.. సెన్సార్ బోరుడ యూబైఏ సర్టిఫికెట్ అందించింది.. ఈచిత్రంలో గణేష్‌కు జోడీగా అవంతిక దస్సాని నటించింది.. సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..





# ‘ది కేరళ స్టోరీ’ రికార్డుల వర్షం!



చిన్నచిత్రంగా ‘ది కేరళ స్టోరీ’ థియే టర్లలో విడుదలై సంచనల విజయం నమోదు చేసింది. కంటెంట్ బాగుంటే, ప్రేక్షకులు సినిమాను ఆదరి స్తారని మరోసారి ఈచిత్రం నిరూపిం చింది.. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద సూపం స్ట్రాంగ్‌గా కొనసాగుతోంది.. ఈ చిత్రం తాజాగా మరో రూ. 3.10 కోట్ల వసూళ్లను రాబట్టింది.. దీంతో ఈసినిమా ఇప్పటి వరకు 213.47 కోట్ల వసూళ్లకు చేరుకుంది.. ఫిమేల్ లీడ్‌తో ఈ తరహా సినిమా వసూళ్లు రాబట్టటం పట్ల యూనిట్ సంతోషం వ్యక్తంచేసింది.. ఈ తరహా చిత్రం 200 కోట్ల క్లబ్‌లోకి చేరటం ఇదే తొలిసారి.. లాంగ్‌రన్‌లో ఈచిత్రం మరింత వసూళ్లను రాబట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.. సుదిప్తో సేన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రంలో ప్రముఖ హీరో యిన్ ఆదాశర్మ, సిద్ది ఇర్నానీ కీలకపాత్రల్లో నటించారు.

# శాంతినికేతన్ స్కూల్‌లో అమ్మకు వందనం



ఇచ్ఛాపురం, మే 26, ప్రభాతవార్త

స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో అమ్మకు వందనం కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో వారి తల్లులకు పాదా భివందనం చేశారు. తేలుకుంచికి చెందిన పి.శ్రేయారెడ్డి, అన్వేష త్రిపాఠి, నవ్య, దయానంద్, ఎం.నవ్య, డి.జయప్రకాష్ తదితరులు ఉన్నారు. కమిషనర్ ఎన్.రమేష్ చేతుల మీదుగా సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో సురేఖ, కెసిపూరి, శంకర్, శ్రీధర్, పద్మజ, శాంతి, హరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తేలుకుంచి అసిరమ్మ తల్లి సంబరాలు

ఇచ్ఛాపురం, మే 26, ప్రభాతవార్త



మండలం తేలుకుంచి గ్రామంలో గ్రామదేవత అసిరమ్మతల్లి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 22నప్రారంభమైన సంబరాలు 30 వరకు జరుగుతున్నాయి. సుమారు రెండు దశాబ్దాల తర్వాత సంబరాలు జరుగుతుండడంతో పెద్దఎత్తున గ్రామస్తులు సంబరాలు నిర్వహిస్తున్నారు. సంబరాలను తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి ప్రజలు తండోప తండాలుగా వస్తున్నారు. అమ్మవారి జంగిడితో గ్రామంలో నృత్యం, ఊరేగింపు నిర్వహిస్తు న్నారు. కాళికానృత్యాలు, కోయనృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, విచిత్ర వేషధారణలు అలరిస్తు న్నాయి. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు భక్తులు తరలి వస్తున్నారు.



# స్మశాన వాటికను సర్వే చేయండి

ఇచ్ఛాపురం, మే 26, ప్రభాతవార్త

స్థానిక వల్లభరాయ గెడ్డ సమీపంలో క్రైస్తవుల కోసం కేటాయించిన స్మశానవాటికను సర్వే చేయాలని మండల ఫాస్టర్ల ఫెలోషిప్ కోరింది. ఈ మేరకు తహశీల్దార్ గురుప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. 2018లో ఎకరా స్థలం కేటాయించారని సదరు భూమిని సర్వే చేసి మ్యాపింగ్‌చేయాలని కోరారు. కార్యక్రమంలో పి.ఎలియా, డిమ్మో, సుందర్‌రాజ్, కె.పాల్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ పాల్గొన్నారు.

# 4, 23వార్డుల పరిధిలో వాలంటీర్లకు సన్మానం

ఇచ్ఛాపురం, మే 26, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 4, 23 వార్డుల పరిధిలో వాలంటీర్లకు సన్మానం నిర్వహించారు. కౌన్సిలర్లు గేదెల శేఖర్, గువ్వాడ ప్రదీప్‌కుమార్ నేతృత్వంలో ఉత్తమ సేవలందించిన ఏడాది పూర్తి చేసుకున్న వలంటీర్లుకు సేవారత్న అవార్డులతో సన్మానించారు. సచివాలయం అడ్మిన్ రత్న, వెల్ఫేర్ సెక్రటరీ శ్రావణి, మహిళాపోలీస్ నందిని పాల్గొన్నారు.

# ఘనంగా స్వ.బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి వేడుకలు



ఆముదాలవలస, మే 26, ప్రభాతవార్త

వెనుదిరగని, అలుపెరగని మహానేత స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు అని శాసనసభాపతి తమ్మినేని సీతారాం కొనియాడారు. స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు శత జయంతి సందర్భంగా ఉత్సవాలు శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అధ్యక్షత వహించారు. తొలుత అతిథులు స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ జిల్లాకు వంశధార ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆధ్యుడు, ఆరాధ్యుడు బొడ్డేపల్లి రాజగోపాలరావు అని పేర్కొన్నారు. ఆయన ఆదర్శ రాజకీయ జీవితం రాబోయే తరాలకు ఆదర్శం కావాలన్నారు. బి.ఆర్.ఆర్ శత జయంతి ఉత్సవాల వేడుకల నిర్వహణకు అనుమతులు కోరిన వెంటనే ప్రభుత్వం తరపున చేయడానికి అనుమతులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సభాపతి ఈసందర్భంగా అభినందనలు తెలిపారు. బొడ్డేపల్లి రాజగోపాలరావు అందరివాడని కొనియాడారు. ఆ రోజుల్లో రాజగోపాలరావు అనగానేఅందరి హృద యాల్లో ఒక మంచి గుర్తింపు ఉండేదని, ఆయనలో ఉన్న లక్షణాలు మనందరికీ ఒక ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. బిఆర్ఆర్‌తో ఉన్న అనుభవాలను సభాపతి వివరించారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన మహామనిషి అని కొనియాడారు. రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ జిల్లాలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. రానున్న భావితరాల వారికి బొడ్డేపల్లి రాజగోపాలరావు చేసిన సేవలు తెలియజేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొదటి సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఆ రోజుల్లో ఆరు పర్యాయాలు పార్లమెంట్ సభ్యునిగా చేసిన ఘనత వారికే దక్కింద న్నారు. వారి జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి మార్గదర్శి అన్నారు. అటువంటి మహానీయునికి జయంతి ఉత్సవాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పలాస నియోజకవర్గంలో బొడ్డేపల్లి రాజగోపాల రావు అభిమానులు ఉన్నారని ఉత్సవాల్లో భాగంగా విగ్రహాన్ని ఏర్పాటుకు నిర్వహణకు అదనపు నిధులు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని అలాగే గొట్టా బ్యారేజ్ వద్ద విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. బొడ్డేపల్లి రాజగోపాలరావు కుటుంబ సభ్యులు సత్యవతి మాట్లాడుతూ బొడ్డేపల్లి రాజగోపాల్ సేవలు గుర్తించి ప్రభుత్వం అధికారికంగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమానికి అనుమతులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ శాసన సభ్యులు కెఎన్ బుక్త మాట్లాడుతూ బొడ్డేపల్లి రాజగోపాలరావుతో తనకున్న అనుభవాలను వివరించారు. శాసనసభలో రెండు పర్యాయాలు అడుగు పెట్టడానికి ప్రధాన కారకులని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బొడ్డేపల్లి రాజగోపాలరావు సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యామిని, ఎస్‌పి జి.రాధిక, జిల్లా పరిషత్ సిఈఓ ఆర్.వెంకటరామన్, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ డివి.విద్యాసాగర్, జిల్లాపంచాయతీ అధికారి వి.రవికుమార్, వివిధ శాఖల అధికారులు, బొడ్డేపల్లి రాజగోపాలరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నౌపాడ ఉపాధి అక్రమాలపై సబ్‌కలెక్టర్ దర్యాప్తు

సంతబొమ్మాళి, మే 26, ప్రభాతవార్త



మండలం నౌపడ పంచాయతీలో ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాలపై టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి శుక్రవారం దర్యాప్తు నిర్వహించారు. నౌపడ సచివాలయంలో వేతనదారులను పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వేతనదారులు తమ కు ఉపాధి పనులు కల్పించాలని అడిగిన ఫీల్డ్ అసిస్టెంట్ నీలాపు ప్రసాద్‌రెడ్డి ఇవ్వడం లేదని కొన్ని రోజులు మాత్రమే పనులు ఇచ్చారని అన్నారు.అయితే పని ప్రదేశాల్లో లక్షల రూపాయల పనులు జరిగినట్లు బోర్డులు పెడుతున్నారని సబ్‌కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పనుల్లోకి రాని వారికి వారి ఖాతాలో డబ్బులు పడ్డాయని కష్టపడి పని చేస్తే తమకు కూలి కూడా రావడం లేదని అందరూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరెవరికి డబ్బులు పడలేదు చెప్పాలని పరిశీలించి న్యాయం చేస్తామని సబ్‌కలెక్టర్ అన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్ తొలగించడం పెద్ద సమస్య కాదని, దర్యాప్తులో అక్రమాలు రుజువైతే ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకుంటామని అన్నారు. పని చేస్తామనే వారికి జాబ్‌కార్డుహక్కు అని, ప్రతి జాబ్‌కార్డుకి వందరోజులు పని కల్పిస్తామని అన్నారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి జాబ్‌కార్డుపై ఎన్ని రోజులు కల్పించారు, ఎంత వేతనం పడింది దర్యాప్తు జరపాలని డ్వామా పీడీ చిట్టిరాజును ఆయన ఆదేశిం చారు. పంచాయతీ మొత్తంలో జరిగిన ఉపాధి పనులపై నోటీస్ బోర్డులో పూర్తి వివరాలు వేలాడదీయాలని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన దర్యాప్తులో డ్వామా పీడీ చిట్టిరాజు, టెక్కలి ఎపిడి మురళీకృష్ణ, ఎంపిడిఓ ఉమాసుందరి, ఎపిఓ వాసునాయుడు, ఈసీ మునీంద్ర పాల్గొన్నారు.

# సహజసిద్ధమైన వనరుల నర్సరీలతోఆరోగ్యానికి ప్రయోజం

ఆముదాలవలస, మే 26, ప్రభాతవార్త



సహజసిద్ధమైన వనరుల నర్సరీలతో ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుతుందని ఆమదాలవలస రోటరీక్లబ్ అధ్యక్షులు పాత్రుని పాపారావు అన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలంలోని కొర్లకోట గ్రామంలో వర్ధన్ గ్రీన్ ప్లాంట్ నర్సరీ ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రకృతి వనమూలికలతో భారత దేశం విరజిల్లుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో దొరుకుతున్న సేంద్రీయ ఎరువులతో పలు రకాల మొక్కల నర్సరీలను పెంచుటకు అవకాశం ఉన్నందు వల్ల గ్రామీణప్రాంతాల్లో ఉన్న రైతులు కోసం ప్రయోజనం కలుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతి రైతు సేంద్రీయ ఎరువులతో నర్సరీలు పెంచుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో గ్రామానికిచెందిన రైతు పాత్రుని సూర్యనారాయణచే నర్సరీ అభివృద్ధికి సలహాలకు సహకరించాలని సూచించారు. ఈ నర్సరీలో ఇండోర్, అవుట్‌డోర్, టింబర్,బాంబ్, లాంగ్ గ్రాసెస్, గ్రాఫ్టెడ్, వెజిటబుల్ ఆర్గానిక్, మంద్రూస్ బయో ఫెర్టిలైజర్స్, వర్మీ కంపోస్టు, కోకోపీట్ తదితర నర్సరీలు లభిస్తాయని సూచించారు. గ్రామానికి చెందిన రైతు నాయకులు ఎస్.నేతాజీ, బి.కృష్ణారావు, ఎస్.అన్నాజీరావు, పి.సూర్యనారాయణ, పి.హర్షవర్ధన్, సూర్య నాగమణి, అశోక్‌వర్ధన్, తేజ్ వర్ధన్, ఎన్.ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా సరిచేశారు

**వార్త ప్రభావం**

పలాస, మే 26, ప్రభాతవార్త

శుక్రవారం వార్త దినపత్రికలో ప్రభుత్వ కార్యాలయానికి దొంగ కరెంట్ అనే శీర్షికన వెలువడిన కథనానికి అధికారులు స్పందించి కరెంట్ తీగలకు హుక్‌లతో మీటరు వరకు తీసిన కరెంటు వైర్లును తొలగించి సక్రమైన విధానంతో కరెంటు సరఫరాను కార్యాలయంలో ఉన్న మీటరుకు అనుసంధానం చేసి తప్పును సరిదిద్దే కార్యక్రమంకు పూనుకున్నారు.

# పాతపట్నం పట్టపురాణి, పట్టపు జంగిడితో తిరునాళ్లు

పాతపట్నం, మే 26, ప్రభాతవార్త



ఓంకార శక్తి స్వరూపిణి అయిన శ్రీనీలమణి దుర్గమ్మ తల్లి, అమ్మలగన్న అమ్మగా, ముగ్గురమ్మల మూలపుటమ్మగా, ఆది పరాశక్తిగా, హరిహరాదుల కు అమ్మగా, సృష్టికి మూలమైన సృష్టికర్తగా, భూమండలంలో అష్టాదశ శక్తులకు మిన్నగా, నవదుర్గమాతలకు తల్లిగా ఏ రూపంలో కొలిచినా ఆ రూపంలో అమ్మగా, ఆపదలో ఆదుకునే అమ్మగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, ఉత్తరాంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతమైన శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండల కేంద్రంలో లక్షలాది సంవత్సరాల క్రితం క్రీస్తుపూర్వం సుమారు 3వ శతాబ్ధంలో శ్రీనీలమ్మనిమునీశ్వరుని యజ్ఞ గుండంనుంచి అగ్నిహోత్రినిగా, త్రినేత్రదారినిగా, త్రిశూలధారినిగా, బాలపిల్లగా భూమండలం నుంచి భూమిపైకి భూలోక మాతగా లోక పాలనకై అవతరించిన ఆదిశక్తికి కారణమైన అటవీ ప్రాంతంలో 16వ శతాబ్దం వరకు పూరి నుంచి విచ్చేసిన గజపతి వంశీయులు జమీందారీ వ్యవస్థ ప్రారంభం అయ్యే వరకు సమస్త కోటి జీవరాశుల సంరక్షణకే అవతరించిన అమ్మగా వెలసి ఉన్నది. తొలిసారిగా గజపతి వంశీయులు పాతపట్నంలోనే స్థావరం ఏర్పాటు చేసుకుని ఈ ప్రాంత పాలన ప్రారంభించారు. అనంతరం మహేంద్రనది ఆవల భాగంలో ఉన్న ప్రాంతం సురక్షితంగా ఉంటుందన్న భావంతో రాజావారి కోటను నిర్మాణం చేసుకుని ఆ ప్రాంతాన్ని పర్లాకిమిడిగా పేరుపెట్టి పరిగనలోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఇది పాతపట్నంగా మారింది.పర్లాకిమిడి గజపతి రాజుల కాలంలో కోట నిర్మాణం చేస్తున్న సందర్భంగా మహేంద్రతనయ నది ఇసుక తరలిస్తున్న నాటు బళ్లలను అమ్మవారు నిలుపుదలచేయడంతో మహోన్నతమైన మహాశక్తి ఉందని నాటి పాలకులు అమ్మవారి ఊహా చిత్రాన్ని శిలపై చెక్కించి మందిరాన్ని నిర్మాణం చేసిఅమ్మతల్లి పూజలకు ఏర్పాటు చేయడంతో నాటి నుంచి పాతపట్నం అమ్మతల్లిగా శ్రీనీలమణి దుర్గమ్మతల్లి పిలవబడింది. కాశీ నుంచి కన్యాకుమారి వరకు యావత్ భారతదేశం అంతటా అనేక గ్రామాల్లో పాతపట్నం అమ్మతల్లి పేరిట గ్రామ గ్రామానికి గ్రామదేవతగా, ఇంటింటికి ఇంటి దేవతగా, ఇలవేల్పుగా కొలువైన తల్లిగా, కలకత్తా, ఖరగ్‌పూర్, కటక్, భువనేశ్వర్, బరంపురం, హైదరాబాద్‌లలో ఈ ప్రాంత వాసులు స్థిరపడిన ప్రతిచోట పాతపట్నం అమ్మతల్లి ఆలయాలు వెలసి అందరికంటే పెద్దమ్మగా పేరు గాంచింది. 1993వ సంవత్సరానికి ముందు 50 ఏళ్ల క్రితం పాతపట్నం గ్రామ పెద్దలు పెద్ద పండుగగా నిర్ణయించి పండగలు నిర్వహించారని పెద్దలు చెబుతారు. 1993, 2000, 2007, 2014 పాతపట్నం పుర ప్రముఖులు,భక్తులు, పెద్దలు ఘనంగా అమ్మవారి పండుగ నిర్వహించి రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా మంచి పేరును తెచ్చిపెట్టారు. సామాజికసేవకుడు స్వతంత్రపార్టీ నాయకుడు స్వర్గీయ పైల సుబ్బారావు 48 ఏళ్ల క్రితం దేవాదాయ శాఖ వారికి అప్పగించి కొన్నేళ్ల పాటు వైశాఖ మాసంలో తొమ్మిదిరోజులు ఉత్సవాలు ఘనంగా నిర్వహించి సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి, బ్రాహ్మణులచే యజ్ఞం హోమాదులు చేపట్టి అమ్మవారి ప్రతి కలలను నాలుగు దిశల వ్యాపింపజేశారు. ఇదిలా ఉండగా ఆగమన శాస్త్రం తెలిసిన హిందూ సాంప్రదాయబద్ధంగా అనేకచోట్ల అమ్మవార్లకు ఏ విధమైన పూజలు అందుతున్నాయో అదే విధంగా పూజలను అందింపజేయడానికి అప్పటి ప్రభుత్వంతో దేవాదాయ శాఖతో సుబ్బారావు పైల ఎనలేని పోరాటం సాగించారు. అనంతరం సుమారు ఐదు దశాబ్దాల కాలంగా ఆయా ప్రభుత్వాలు గానీ, స్థానిక ఎమ్మెల్యేలుగాని, పాలకులు గాని అమ్మవారిని వెలుగులోకి తెచ్చేందుకు ఏఒక్కరూ కృషి చేయలేదని చెప్పక తప్పదు. దాతల విరాళాలతో ఆలయ అభివృద్ధి తప్ప అమ్మవారి శక్తితో కరుణా కటాక్షాలతో అభివృద్ధి జరిగింది తప్ప భక్తుల సౌకర్యార్థమై దేవాదాయశాఖ ద్వారా, పాలకుల ద్వారా ఎటువంటి అభివృద్ధి నోచుకోకపోవడం శోచనీయం. గత నాలుగు పర్యాయములు,మాజీ ఎఎంసీ చైర్మన్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేత, శ్రీలింగాల జనార్ధనరావు నేతృత్వంలో పెద్ద పండగ ఘనంగా జరిగింది. ఇప్పుడు లింగాల వారసులైన లింగాల రవిబాబు, లింగాల మధుబాబు నడుం బిగించి పెద్ద పండుగల నిర్వహణ బాధ్యతలు చేపట్టడంతో పార్టీలకతీతంగా పార్టీ రహితంగా అన్ని వర్గాల వారిని కలుపుకుని ముఖ్యంగా వ్యాపార వర్గాల సహకారంతో ఘనంగా నిర్వహించడంతో స్థానికులు హర్షం తెలుపుతున్నారు.

# తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి

## రీజనల్ మేనేజర్ టిఆర్ఎం రాజు

సంతబొమ్మాళి, మే 26, ప్రభాతవార్త



మండలంలో ఆకాశలక్కవరం గ్రామంలో గురువారం రాత్రి నౌపడ స్టేట్‌బ్యాంక్ ఆధ్వర్యంలో రీజనల్ మేనేజర్ ఎం.రాజు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రతి ఖాతాదారుడు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. అలాగే బ్యాంకులో తప్పనిసరిగా ఇన్సురెన్స్ చేయించుకోవాలని సూచించారు. రుణాలు చెల్లించే విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే ఖాతాదారులు బ్యాంకు సిబ్బంది దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఆకాశ లక్కవరం ఎంపీపీ పాఠశాల, అంగన్వాడీకి 20 ఫ్యాన్లు వితరణగా అందిస్తున్నట్లు రీజనల్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ నౌపడ స్టేట్‌బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్, ఫీల్డ్ ఆఫీసర్ సందీప్, స్థానిక సర్పంచ్, హెచ్ఎన్‌పేట ఎంపీటీసీ, గ్రామ కులపెద్ద పి.భాస్కరనాయుడు, వైసీపీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు సుగ్గు రామిరెడ్డి, ఆదర్శ రైతు వల్లయ్య, గ్రామపెద్దలు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# మురికినీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించండి



నరసన్నపేట, మే 26, ప్రభాతవార్త

గ్రామాల్లో మురికినీటి నిల్వలు లేకుండా తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని నరసన్న పేట మండలం ఉర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తెలిపారు. శుక్రవారం డ్రైడే ఫ్రైడే సం దర్భంగా ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులకు అవగాహన పరుస్తూ కీటక జనితవ్యాధి విస్తరణ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో ఆయా గ్రామాల్లో ఉన్న బావుల్లో క్లోరినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఆర్.రామచంద్రరావు, ఎం.ఎల్.హెచ్ పి.స్వప్న, 104 డీఈఓ శ్రీధర్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్నే సీఎం

కంచిలి, మే 26, ప్రభాతవార్త



రాష్ట్రంలో 2024లో జరగబోయే ఎన్నికల్లో జగనన్నే సీఎం అవుతారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ అన్నారు. శుక్రవారం కంచిలి పంచాయతీలో మఠంకంచిలి, బల్యాపుట్టుగ కాలనీలో గడపగడపకు వైకాపా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి చైర్‌పర్సన్ మాట్లాడుతూ జగనన్న పరిపాలనకు ప్రజలు ఆదరిస్తున్నారని మరల జగనన్నే ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవరాజురెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, ఆర్‌బికె అధ్యక్షులు లద్దుకేశ్వరపాత్రో, వజ్జ మృత్యుంజయరావు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలివెళ్లిన తెలుగుదేశం నాయకులు

కంచిలి, మే 26, ప్రభాతవార్త

రాజమండ్రిలో తెలుగుదేశంపార్టీ నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి కంచిలి మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ప్రతిపంచాయతీ నుంచి 5గురు చొప్పున వెళ్లినట్లు తెలుగుదేశంపార్టీ నాయకులు మాదిన రామారావు తెలిపారు.

# గ్రంథాలయాల్లో నిరాటంకంగా జరుగుతున్న విజ్ఞాన శిబిరాలు



సంతబొమ్మాళి, మే 26, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిధిలోని నౌపడ, సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు నిరాటంకంగా నిర్వహిస్తున్నారు. నౌపడ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి బి.రూపావతి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు బొమ్మలకు పెయింటింగ్, పేపర్లతో బొమ్మలు ఎలా తయారు చేయాలి నేర్పించారు. అలాగే విద్యార్థులకు బ్యాడ్మింటన్ ఆటలు ఆడించారు. అలాగే చిన్నారులతో జానపద కథలు చదివించారు. సంతబొమ్మాళి గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైన్స్ క్లాస్‌ను రీడర్ నారాయణ బోధించారు. 19 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వైజాగ్‌లో నువోకో కొత్త రెడీ-మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ప్రారంభం

ఎచ్చెర్ల, మే 26, ప్రభాతవార

ఇండియాలో ఐదో అతిపెద్ద సిమెంట్ గ్రూప్ నువోకో విస్టాప్ కార్పోరేషన్ లిమిటెడ్ వైజాగ్‌లో శుక్రవారం కొత్త రెడీమిక్స్ కాంక్రీట్ (ఆర్ఎంఎక్స్) ప్లాంట్‌ను ప్రారంభించింది. గంటకు 60 క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో ఈ ప్లాంట్ నిర్మాణ ప్రాజెక్టులకు అందిస్తుంది. అధిక నాణ్యత గల కాంక్రీటును అందిస్తుంది. ఖర్చులను తగ్గిస్తుంది. స్థిరత్వాన్ని ప్రోత్సహిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో రెండవ రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ఇది.

# వైభవంగా సీతారామ పంచముఖి ఆంజనేయ వార్షికోత్సవాలు

బూర్జ, మే 26, ప్రభాతవార



మండలంలోని కెకె రాజపురం గ్రామంలో ఉన్న శ్రీకళ్యాణ సీతారామ ఆలయ పురస్కారం పంచముఖ ఆంజనేయ స్వామి వసంతోత్సవ వార్షికోత్సవాలను కొరికానవారి వంశీయులతో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి జ్యోతిష పీఠాధిపతులు, వేద పండితులు అంపోలు కేశవశర్మ మంత్రోశ్చరణతో, సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించారు. ముందుగా సీతారామ లక్ష్మణుల పంచముఖ ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులకు క్షీరాభిషేకం చేశారు. అలాగే పుణ్యాహవచనం, హోమాలు, గోవులకు పూజ, విశేషజలముల నుంచి తీసుకు వచ్చిన స్వచ్ఛమైన నీటితో అభిషేకాలు, సీతారాముల కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రివేళ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

శ్రీకాకుళం వార్త 25

# ఘనంగా బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి వేడుకలు

పలాస, మే 26, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. తొలుత అతిథులు బొడ్డేపల్లి రాజగోపాలరావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ జిల్లాలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. రానున్న భావితరాల వారికి బొడ్డేపల్లి రాజగోపాలరావు చేసిన సేవలు తెలియజేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొదటి సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఆ రోజుల్లో ఆరు పర్యాయాలు పార్లమెంట్ సభ్యునిగా చేసిన ఘనత వారికే దక్కిందన్నారు. ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి మార్గదర్శకం అన్నారు. అటువంటి మహానీయునికి జయంతి ఉత్సవాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పలాస నియోజకవర్గంలో బొడ్డేపల్లి రాజగోపాలరావు అభిమానులు ఉన్నారని ఉత్సవాల్లో భాగంగా విగ్రహ ఏర్పాటుకు, నిర్వహణకు అదనపు నిధులు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని అలాగే గొట్టా బ్యారేజ్ వద్ద విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు.

# ప్రజాప్రతినిధులను కలుపుకుని పనులు చేపట్టాలి

కోటబొమ్మాళి, మే 26, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న క్షేత్రసహాయకులు ప్రజాప్రతినిధులను కలుపుకుని పనిచేయాలని జిల్లా నీటియాజమాన్య సంస్థపథక సంచాలకులు జి.వి.చిట్టిరాజు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రసహాయకులు తమ మాట తీరు, పనితీరు మెరుగుపర్చుకోవాలని ఆయన కోరారు. అలాగే అన్ని రకాల కాలువ పనులను మొదటి ప్రాధాన్యత ఇచ్చిపనులు పూర్తిచేయాలని అన్నారు. క్షేత్ర సహాయకులు తప్పనిసరిగా ఉదయం 2 గంటలు, మధ్యాహ్నం 2 గంటలు పని ప్రదేశంలో ఉండి వేతనదారులతో పనులు చేయించాలని ఆయన కోరారు. అమృత్‌సరోవర్ చెరువులకు సంబంధించిన పనులను ప్రత్యేక దృష్టితో పూర్తి చేయాలన్నారు. అంతకు ముందు కొత్తపేటలోని బంద చెరువు పనులను పరిశీలించి క్షేత్రసహాయకులకు,వేతనదారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, గంగరాం సర్పంచ్ ప్రతినిధి పేడాడ వెంకటరావు, ఎపిడి గోపాలకృష్ణ, జెఇ హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

# కొత్తమ్మతల్లి ఆదాయం రూ.6,17,504

కోటబొమ్మాళి, మే 26, ప్రభాతవార్త

కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మవారి దేవస్థానంలోని శుక్రవారం ధర్మహుండీలు లెక్కించగా 91 రోజులకు గాను 6లక్షల 17వేల 504 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమానికి జివిబిఎస్ రవికుమార్, సీనియర్ సహాయకులు, దేవాదాయశాఖ శ్రీకాకుళం, ధర్మకర్తల మండలి చైర్మన్ బోయిన మాధవి, దుంపల వెంకటేశం, బోయిన కృష్ణారావు, సత్యసాయి సేవాసమితి భక్తులు ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ఉన్నారు.

# పేదల పక్షపాతి జగన్... పేదల వ్యతిరేకి చంద్రబాబు : వైస్ఎంపీపీ లోతుగెడ్డ

కొత్తూరు, మే 26, ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలంలో కొత్తూరు వైస్ ఎంపీపీ పాతపట్నం వైఎస్సార్‌సీపీ నాయకులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని చంద్రబాబునాయుడు పేదల వ్యతిరేకి అని అన్నారు. పేదల కోసం ఇచ్చిన ఇళ్లను సమాధులతో పోల్చడం పేదల పట్ల చంద్రబాబుకు ఉన్న నిబద్ధత ఎంతో తెలుస్తుందని అన్నారు. పేదల కోసం 30లక్షలపైన ఇళ్లపట్టాలు ఇవ్వడం పట్ల వైఎస్సార్‌సీపీ కార్యకర్తలుగా మా అందరికీ ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఎప్పుడూ జగన్మోహన్‌రెడ్డిని విమర్శించడం తప్ప చంద్రబాబుకు వేరే ఆలోచనే లేదన్నారు. సెంట్ కన్నా తక్కువ ఉన్నస్థలాలను నువ్వు ఇచ్చినప్పుడు అవి ఇంద్ర భవనాలు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన సెంట్ స్థలాలు సమాధులలా నీకు కనిపిస్తున్నాయా చంద్రబాబు అని అన్నారు. ఆ సెంట్ స్థలాలే రానున్న రోజుల్లో టీడీపీకి సమాధులు అని పాతపట్నం వైఎస్సార్‌సీపీ నాయకులు లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగేటి కన్నయ్య, జిల్లా మాజీ వ్యవసాయ సంఘం సలహా సభ్యులు కొయిలాపు సంజీవరావు,కొత్తూరు మండల మాజీ వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు లోతుగెడ్డ తాతబాబు, మండల ప్రత్యేకాహ్వానితులు అంపిలి ప్రశాంత్, ఎంపీపీ ప్రతినిధి సవర రమేష్, మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ పాల్గొన్నారు.

# ఆహ్లాదకరమైన నిర్మాణాత్మకతతో కూడిన విద్య : భారతమ్మ



జలుమూరు/గార, మే 26, ప్రభాతవార్త

గార మండలంలోని వమరవిల్లి డైట్ శిక్షణా శిబిరంలో 1998, 2008, 2018లకు చెందిన ఉపాధ్యాయుల యొక్క రెండవ విడత 5 రోజులు వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మల్ల భారతమ్మ ముగింపు రోజున మాట్లాడుతూ ఆహ్లాదకరమైన నిర్మాణాత్మకతతో కూడిన విద్యను ప్రతి ఉపాధ్యాయులు పిల్లలకు బోధించవలెనని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 102 మంది ఉపాధ్యాయులు రెండు బ్యాచ్‌లుగా శిక్షణ పొందారు. బహుళ తరగతి బోధన, నిర్మాణాత్మక అభ్యసనము, పాఠశాల విద్య ప్రణాళికలు తయారీ, మూల్యాంకనం చేసే విధానం, సాంకేతికతకు ఉపయోగించి బోధన చేయడం, పిల్లలకు ఆహ్లాదాన్ని కలిగించే బోధనా సామాగ్రిని చేయడం, జాతీయ విద్యావిధానం 2020 అనేక అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదే విధంగా శిక్షణ ఇచ్చిన శిక్షకులకు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిపారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మల్లా భారతమ్మ, కుప్పిలి చంద్రమౌళి, ఎ.వేణు గోపాలరావు, జివి. రమణలు అందజేశారు. రిసోర్సు పర్సన్లుగా మల్లేశ్వరరావు, సింహాచలం, ఉర్లాం సురేష్ కుమార్, వెంకటరమణ, సంతోష్ కుమార్‌లు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఉపాధ్యాయులు రాంబాబు, గణపతిరావు తదితరులు వివిధ విద్యా అంశాలపై మాట్లాడారు.


इंडियन बैंक
ఇండియన్ బ్యాంక్

శ్రీకాకుళం మెయిన్ బ్రాంచ్
అంబేద్కర్ విగ్రహం దగ్గర, గ్రౌండ్ ఫ్లోర్, రెవెన్యూ గెస్ట్ హౌస్, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా, శ్రీకాకుళం - 532001
(ఆం.ప్ర), ఫోన్. 08942-222495, 224600

**డిమాండ్ నోటీసు**

**(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)**

టు : ఋణగ్రహీత: శ్రీ కలగా గణేష్, తండ్రి : లేటు అప్పన్న, 1-24, మెయిన్ రోడ్డు, పెద్దపాడు, శ్రీకాకుళం - 532001. సహ-ఋణగ్రహీత: శ్రీమతి కలగా హైమావతి, భర్త : శ్రీ కలగా గణేష్, 1-24, మెయిన్ రోడ్డు, పెద్దపాడు, శ్రీకాకుళం - 532001. హామీదారు : శ్రీ కొర్రాయి ప్రసాదరావు, తండ్రి : కొర్రాయి వైకుంఠరావు, డోర్ నెం.2-2, ఎస్.సి. వీధి, కుమ్మరిగుంట గ్రామం, ఆలూదు పోస్ట్, సరవకోట మండలం, శ్రీకాకుళం జిల్లా.,

డియర్ సర్ / మేడమ్

విషయం : ఋణగ్రహీత: శ్రీ కలగా గణేష్, టెర్మ్‌లోన్ ఖాతా నెం. 6688691150, ఇండియన్ బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్ బ్రాంచ్, శ్రీకాకుళం - గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అకౌంట్ నెం | పరిమితి (రూ.లలో) | తేది:17-03-2023 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | Term Loan | 6688691150 | 25,00,000/- | రూ.21,68,315/- |

మీరు చెల్లించవలసిన బకాయి తేది:17-03-2023 నాటికి రూ.21,68,315/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల పదిహేను రూపాయలు మాత్రమే) సదరు సొమ్ము పై తేది:18-03-2023 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా తేది:17-03-2023 నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:17-03-2023 నాటికి రూ.21,68,315/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల పదిహేను రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపినను తేది.28.03.2023న మాకు తిరిగి వచ్చినది. తేది:18.03.2023 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో తేది:17-03-2023 నాటికి రూ.21,68,315/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల పదిహేను రూపాయలు మాత్రమే) చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరములు**

శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం సబ్ డివిజన్, పెదపాడు గ్రామం & పంచాయితీ, ఎస్.నెం.208-4పి మరియు 218-7పి వద్ద 266.2 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి మరియు కమర్షియల్ భవనం (క్రింది అంతస్తు : 1800 చ॥అ॥లు, మొదటి అంతస్తు : 1800 చ॥అ॥లు మరియు రెండవ అంతస్తు :1800 చ॥అ॥లు) శ్రీ కలగా గణేష్, తండ్రి : లేటు అప్పన్న గారికి చెందినది (బి షెడ్యూలు ఆస్తిలోని డీడ్ ప్రకారం గల భవనం ఏరియా). స్థలం హద్దులు: ఎస్.నెం.లు 208/4పి మరియు 218/7పిలకు కలిపి హద్దులు: తూర్పు: ఈ ఆస్తికి మరియు కలగా లక్ష్మీనారాయణ గారి ఆస్తికి ఉమ్మడిగా వదిలిన 13 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : వాయబోయిన రామజోగులు గారి బీడు భూమి, పడమర : కలగా శివకుమార్ గారికి చెందిన ఎ షెడ్యూలు బీడు భూమి మరియు దేవుడికి కేటాయించిన 0.001/4 సెంట్లు, ఉత్తరం : జిటి రోడ్డు (పెదపాడు).

తేది : 26-05-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : శ్రీకాకుళం ఇండియన్ బ్యాంక్

27-5Pg10:Layout 1 5/27/23 12:48 AM Page 1



# సన్‌రైజర్స్‌పై అభిమానం చాటుకున్న వార్నర్





**న్యూఢిల్లీ:** జట్టునుంచి తనను తొలగించినా, కెప్టెన్సీనుంచి తనను తప్పించినా జట్టు ఫ్రాంచైజీపై ఆస్ట్రేలియా ఆటగాడు డేవిడ్ వార్నర్ తన మమకారాన్ని వీడలేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ అంటే ముందుగా గుర్తొచ్చేది కూడా ఆతడిపేరే. హైదరాబాద్ తనకు రెండో ఇల్లు అని వార్నర్ గర్వంగా చెపుతుండేవాడు. గత సీజన్‌లో ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్ ఆతడిచేత వాటర్ బాటిళ్లు కూడా మోయించిందని విమర్శలు వచ్చాయి. ఫ్యాన్స్ జీర్ణిఇంచుకోలేక పోయారు. తర్వాత సన్‌రైజర్స్‌లో మళ్లీ వార్నర్ కనిపించలేదు. ఇక గత సీజన్‌నుంచి ఢిల్లీకేపిటల్స్ తరపున ఆడుతున్న వార్నర్‌కు తెలుగురాష్ట్రాల్లో భారీ సంఖ్యలోఫ్యాన్స్ ఉంది. వార్నర్‌కు కూడా తెలుగోళ్లంటే విపరీతమైన అభిమానం. తనను తొలగించిన సన్‌రైజర్స్‌పై ఇప్పటివరకూ ఒక్కమాటకూడా మాట్లాడలేదు. ఇటీవలే ఒక షోలో మాట్లాడుతూ సన్‌రైజర్స్‌కు ఆడిన వేళ తాను ఎంతో ఎంజాయ్ చేసానన్నాడు. 2016లో టోర్నీ గెలవాలంటే మరో నాలుగు మ్యాచ్‌లు గెలవాల్సి ఉంది. గెలుపుబాధ్యతను బౌలర్లకు అప్పగించానని, బౌలింగ్‌కు వచ్చినపుడు ఇదే చివరిది అనుకోవాలని చెప్పానని, అలాగే మేం గెలిచామన్నారు. టోర్నీ గెలవడానికి కారణం మా బౌలర్లేనని చెప్పాడు. 2016లో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడిన సన్‌రైజర్స్ టోర్నీ విజేతగా నిలిచింది. ఆసీజన్‌లో బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేసారు. డేవిడ్ వార్నర్, శిఖర్‌ధావన్ బ్యాట్‌తోసత్తాచూపించారు. 2016లో తొమ్మిది అర్ధశతకాలు చేసిన వర్నార్ 848 పరుగులుచేయగా ధావన్ 501 పరుగులుచేసాడు. అందుకే తనకు సన్‌రైజర్స్ అంటే అభిమానం అంటూ చెప్పుకొచ్చాడు.



## భారత్‌లో ఆఫ్ఘాన్ సిరీస్‌కు సీనియర్లు దూరం!


**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ముగిసిన వెంటనే భారత జట్టు సొంతగడ్డపై ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే తీరికలేని షెడ్యూలు కారణంగా ఈ సిరీస్ నిర్వహణపై సందేహాలున్నాయి. కానీ బిసిసిఐ మాత్రం సిరీస్ నిర్వహిస్తామని చెపుతోంది. ద్వితీయ శ్రేణి జట్టుతో ఈ సిరీస్ ముగించాలనిచూస్తోంది. దీనితో డబ్ల్యుటిసి ఆడిన జట్టంతా కూడా ఆఫ్ఘన్ వన్డేసిరీస్‌కు దూరంగా ఉండే ఛాన్స్ ఉంది. కెప్టెన్ రోహిత్‌శర్మతోపాటు మాజీ కెప్టెన్ కోహ్లీ ఓపెనర్‌వుభ్‌మన్‌గిలత్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్‌లకు ఈసిరీస్‌నుంచి విశ్రాంతి కల్పిస్తారు. హార్థిక్ పాండ్యా సారథ్యంలో యువ ఆటగాళ్లతో జట్టు ఎంపికచేస్తారని వినికిడి. ఇప్పటికే సెలక్టర్లు జట్టు ఎంపికపై ఫోకస్‌పెట్టారు. ఐపిఎల్‌లో సత్తాచాటిన ఆటగాళ్లకు ఛాన్స్ ఇస్తారని అంచనా. రాజస్థాన్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌తోపాటు రుతురాజ్ గైక్వాడ్, ఆకాశ్‌మధ్వాల్, తిలక్‌వర్మ, సూర్యకుమార్‌యాదవ్, జితేశ్‌శర్మ వంటి యువకులతో జట్టును ఎంపికచేస్తారని అంచనా. సిరీస్ షెడ్యూలు బిసిసిఐ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఐపిఎల్‌ముగిసాకే క్లారిటీ రానున్నదని అంచనా. ఈ సిరీస్ జూన్‌మధ్యస్తంలో జరుగుతుంది. సిరీస్ ముగిసిన తర్వాత భారత జట్టు వెస్టిండీస్ పర్యటనకువెళుతుంది. అక్కడ రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టి20లు ఆడుతుంది. ఆఫ్ఘన్ సిరీస్‌కోసం అంచనా జట్టు ఈవిధంగా ఉంటుందని తెలుస్తోంది. రుతురాజ్‌గైక్వాడ్, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్‌యాదవ్, రాహుల్‌త్రిపాఠి, తిలక్‌వర్మ, నేహాల్ వధేరా, జితేశ్‌శర్మ, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్‌యాదవ్, ఆకాశ్‌మధ్వాల్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, మోహిసిన్‌ఖాన్, విజయ్‌శంకర్‌లు ఉండవచ్చని ఫ్యాన్స్ అంచనాలు జోరందుకున్నాయి.

## ఫైనల్‌మ్యాచ్ టికెట్లకోసం క్యూల్లో తొక్కిసలాట!

### జిసిఎ, బిసిసిఐలపై ఆరోపణల వెల్లువ



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ క్వాలిఫయర్2 ఫైనల్‌మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్ల జారీలో గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ తీవ్ర విమర్శలపాలయింది. టికెట్ల కోసం ఫ్యాన్స్ వెల్లువెత్తడంతో తొక్కిసలాట జరిగింది. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్నవారు ఫిజికల్ టికెట్లకోసం భారీ క్యూకట్టారు. టికెట్లకోసం గంటలకొద్దీ లైన్లలో నిరీక్షణ తప్పడంలేదు. లక్షమంది సీటింగ్ కెపాసిటీ ఉన్న స్టేడియంలో ఐపిఎల్ క్వాలిఫయర్2తోపాటు ఫైనల్‌మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్లను ఆన్‌లైన్ వేదికగా అమ్మేసారు. పేటిఎం ఇన్‌సైడర్ యాప్‌ద్వారా టికెట్లన్నీ అమ్ముడుపోగా ఫిజికల్ టికెట్లకోసం ఫ్యాన్స్ పోటెత్తారు. రెండుమ్యాచ్‌లకు సంబంధించిన అభిమానులు రావడంతో పరిస్థితిచేయిదాటిపోయింది. అభిమానులు కంట్రోల్‌చేసే క్రమంలో జిసిసి పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. 45 డిగ్రీల ఎండలో జనాలు టికెట్లకోసం బారులు తీరారని, మ్యాచ్‌కోసం అభిమానులు తమజీవితాలు పణంగా పెడుతున్నారని నెటిజన్లు పోస్టులు పెట్టారు. బిసిసిఐతోపాటు జిసిసి అధికారుల తీరుపై ఫ్యాన్స్ అగ్రహంతోఉన్నారు. కనీస ఏర్పాట్లుకూడా చేయలేదని మండిపడుతున్నారు. అయినా ఆన్‌లైన్ వేదికగా టికెట్లు అమ్మినతర్వాత ఫిజికల్ టికెట్లు ఎందుకని నిలదీస్తున్నారు. ఇంత టెక్నాలజీ అందుబాటులో ఉన్నా బిసిసిఐ ఇంకా పాతపద్ధతిని కొనసాగించడం ఎంతవరకూ సమంజసమని నిలదీస్తున్నారు. చాలా టికెట్లను బ్లాక్‌లో అమ్మారని జిసిఎపై తీవ్ర ఆరోపణలువస్తున్నాయి. ఇపుడే ఇలా ఉంటే వన్డేప్రపంచకప్‌లోభాగంగా భారత్‌పాక్ జట్లమధ్య జరిగే మ్యాచ్ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.



## గుడ్‌మార్నింగ్ లండన్..

### ఇన్‌స్టాలో కోహ్లీ పోస్ట్

**లండన్:** రెండునెలలపాటు ఐపిఎల్‌తోపూర్తి బిజీగా గడిపిన ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీప్రస్తుతం లండన్‌లో ఉన్నాడు. వచ్చేనెలలో ఆస్ట్రేలియాలో జరగనున్న వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడేందుకు టీమిండియా బ్యాచ్లుగా ఇంగ్లండ్‌కు చేరుతోంది. ఇప్పటికే పుజారా అక్కడికి వెళ్లిప్రాక్టీస్‌ప్రారంభించగా డబ్ల్యుటిసి టెస్టులో ఆడే మిగిలిన టీమిండియా ఆటగాళ్లు బ్యాచ్‌లుగా విడిపోయి ఇంగ్లండ్‌కువెళ్లారు. లండన్ ఓవల్ వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్ జరుగుతుంది. టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్ ఆడటం ఇది వరుసగా రెండోసారి. గత ఏడాది న్యూజిలాండ్‌తోజరిగిన డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఓటమి పాలయింది. ఈసారి మాత్రం ఎలాగైనా ఆసీస్‌ను ఓడించి డబ్ల్యుటిసి ఛాంపియన్‌గా అవతరించాలనిచూస్తోంది. లండన్‌చేరినట్లుగా సూచనచేస్తూ కోహ్లీ సెల్ఫీతీసి ఇన్‌స్టా స్టోరీలో షేర్‌చేసాడు. లండన్‌మార్నింగ్స్ అంటూ క్యాప్షన్ జతచేసాడు. లండన్‌లో వాతావరణం ఎంతో బాగుంది. తొలిరోజు ఆహ్లాదకరంగామొదలైంది అంటూ తెలిపాడు. కోహ్లీని ఇన్‌స్టాలో ఫాలో అవుతున్న వారి సంఖ్య 2.5 కోట్లకు చేరింది. ఐపిఎల్‌సీజన్‌లో కోహ్లీ తన సూపర్‌ఫామ్ కొనసాగించాడు. 14 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 639 పరుగులుచేసాడు. వీటిలో రెండు వరుస సెంచరీలుచేస్తే ఆరు అర్థసెంచరీలున్నాయి. ఇదే ఫామ్‌ను డబ్ల్యుటిసి ఫైనల్‌లోచూపించేందుకు పట్టుదలతో ఉన్నాడు.

## ప్రపంచ టెస్టుఛాంపియన్ విజేత ప్రైజ్‌మనీ ఎంతంటే...

**దుబాయి:** ఐసిసిసి ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ విజేతకి రూ.13.23 కోట్లు నగదు బహుమతి లభిస్తుందని అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసిసి శుక్రవారం అదికారికంగా ప్రకటించింది. భారత్‌ఆస్ట్రేలియా మధ్య జూన్ ఏడునుంచి 11వరకూ ఇంగ్లండ్ వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్ జరుగుతుంది. ఈ మేరకు ఇప్పటికే కొంతమంది భారత క్రికెటర్లు ఇంగ్లండ్‌కు వెళ్లిపోగా ఈనెల 28న ఐపిఎల్ ముగిసిన తర్వాత మొత్తం అందరూ లండన్‌కు చేరుకుంటారు. టెస్టు ఛాంపియన్‌షిప్‌కి ఆదరణపెరిగినా మొదటి ఎడిషన్‌లో ఇచ్చినంత ప్రైజ్‌మనీ ఈ ఎడిషన్‌లోను ఇవ్వబోతున్నట్లు ఐసిసి వెల్లడించింది. 2019: 2021 ఎడిషన్‌లో న్యూజిలాండ్ టీమ్ విజేతగా నిలిస్తే అప్పట్లో కివీస్‌కి రూ.13.23 కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది. అలాగే రన్నరప్‌గా నిలిచిన భారత్ జట్టుకి రూ.6.61 కోట్లని ఐసిసి ఇచ్చింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2011: 2023 ఎడిషన్‌కోసం ఓవరాల్‌గా రూ.31.4 కోట్ల ప్రైజ్‌మనీని ఐసిసి కేటాయించింది. ఇందులో విజేత రన్నరప్‌కి పెద్ద మొత్తంలో దక్కనుండగా ఆ తర్వాత టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో ప్లేస్ ఆధారంగా మిగిలిన ఏడు జట్లకి ఐసిసి పంచు తుంది. మొత్తం తొమ్మిది టెస్టుదేశాలు ఈ ఛాంపియన్‌షిప్‌లోభాగంగా మ్యాచ్‌లు ఆడాయి. మూడోస్థానంలో నిలిచిన దక్షిణా ఫ్రికాకు 4.50 లక్షల డాలర్లప్రైజ్‌మనీ దక్కనుంది. పాయింట్ల పట్టికలోనాలుగోస్థానంలోనిలిచిన ఇంగ్లండ్‌కు 3.50 లక్షల డాలర్లు, ఐదోస్థానంలోఉన్న శ్రీలంకకు రెండులక్షలడాలర్లు అందుతాయి. ఆరోస్థానంలోనిలిచిన న్యూజిలాండ్, ఏడోస్థానంలో ఉన్న పాకిస్థాన్, ఎనిమిదోస్థానంలోఉన్న వెస్టిండీస్, చివరిస్థానంలోఉన్న బంగ్లాదేశ్‌లకు ఒక్కొజట్టుకు లక్షడాలర్లు అందనున్నాయి.

## ధోనీకి వచ్చే పాపులారిటీ రోహిత్‌కు ఏదీ?: గవాస్కర్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లోముంబయికి అత్యధికంగా ఐదుసార్లు ట్రోఫీని అందించి గొప్ప కెప్టెన్‌గా రోహిత్‌శర్మ కొనసాగుతున్నసంగతి తెలిసిందే. గత ఐపిఎల్‌లోపేలవంగా ప్రదర్శించి తర్వాత పుంజుకుని ఈ సీజన్‌లో తిరిగి తన జట్టును టైటిల్‌రేసులో నిలిపాడు ధోనీ. చెన్నై సారథి ధోనీకి వచ్చినంత పాపులారిటీ రోహిత్‌కు రాలేదని మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ అన్నాడు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో లక్నోపై ఆకాశ్ మధ్వాల్ అద్భుత ప్రదర్శనచేసాడు. ఆతడికి ఛాన్స్ ఇచ్చి ప్రోత్సహించిన సారథి రోహిత్‌పై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఇలాంటి విషయాల్లో చెన్నై సారథి ధోనీకి వచ్చినంతపేరు హిట్‌మ్యాన్‌కు వస్తుందని భావించడంలేదని గావస్కర్ లన్నాడు. నిజానికి ఆతడిపై అంచనాలు పెద్దగా ఉండవు. అయితే ఆతడు ముంబయి జట్టుకు ఐదు టైటిళ్లు తెచ్చాడు. ఒకవేళ ధోనీ సారథ్యంలో మధ్వాల్ ఈప్రదర్శనచేస్తే క్రికెంట్‌ప్రపంచం ఆతడిగురించి ఎంతో గొప్పగా చెప్పేదని కానీ రోహిత్‌పరంగా అలాజరగదని సన్నీ అన్నాడు. లక్నోతో మ్యాచ్‌లో రోహిత్ వ్యూహాలను గవాస్కర్ ప్రశంసించాడు. వధేరాను ఇంపాక్ట్ ప్లేయర్‌గా తీసుకున్నారని, తొలుత బ్యాటింగ్‌చేస్తున్నపుడు ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటర్లను తీసుకోరు. రోహిత్ మాత్రం ఇక్కడ ఇలాంటినిర్ణయం తీసుకుని రిజల్టు సాధించాడని గవాస్కర్ పేర్కొన్నారు. ఆతడిదే ఈ క్రెడిట్‌అని కితాబునిచ్చాడు.

## అలీబాబాలో కొత్తగా 15వేల కొలువులు!

**చైనా, మే 26:** ఆర్థిక అనిశ్చితితో ప్రపంచమంతా అనేక కంపెనీల్లో నియామకాలు మందగించి లేఆఫ్‌ల బాటపడుతున్న వేళ చైనాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా గ్రూప్ గుడ్‌న్యూస్ అందించింది. ఈ సంవత్సరం 15వేల మందిని నియమించుకోనున్నట్లు ప్రకటించింది. చైనీస్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ తన ఆరు ప్రధాన వ్యాపార విభాగాలన్నింటిలో కలిసి ఈ యేడాది మొత్తంగా 15వేల మందిని నియమించుకోనున్నట్లు అలీబాబా గ్రూప్ చైనీస్ మైక్రో బ్లాగింగ్ వెబ్‌సైట్ వీబో ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. కొత్త నియామకాల్లో 3వేల మంది యూనివర్సిటీ గ్రాడ్యుయేటర్లను రిక్రూట్ చేయనున్నట్లు తెలిపింది. అంటే ఫ్రెషర్లకు అవకాశం ఇవ్వనుంది. తమ సంస్థలో భారీగా తొలగింపులు జరగనున్నాయని గతంలో వచ్చిన వార్తలను పుకార్లుగా కొట్టిపారేసింది.



ఉద్యోగులు వెళ్లిపోవడం అనేది సాధారణ ప్రవాహంలో భాగమని పేర్కొంది. కాగా అలీబాబాకు చెందిన క్లౌడ్ విభాగం ఉద్యోగ కోతలను ప్రారంభించిందని, సుమారు 7శాతం సిబ్బందిని తగ్గించవచ్చని కూడా ఇటీవల బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. అలీబాబా 15వేల ఉద్యోగాల నియామకాల గురించి వెల్లడించడం ద్వారా బ్లూమ్‌బర్గ్ నివేదిక అవాస్తవం అని తెలియచేసింది. సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డేనియల్ జాంగ్ మే నెల ప్రారంభంలో మొదటిసారిగా కంపెనీ వివరాలను వెల్లడించారు. 2023 మార్చి నాటికి సంస్థలో 2,35,000 మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు.

## ఆరువేల మందికి మెటా గుడ్‌బై





**న్యూయార్క్, మే 26:** ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ప్లాట్‌ఫామ్స్ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేసింది. తాజాగా మరో 6వేల మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. కంపెనీ సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో భాగంగా ఉద్యోగులను తీసివేయనున్నట్లు మార్చిలో సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ప్రకటించిన విషయం విదితమే. దాదాపు 10వేల మందికి ఉద్వాసన పలుకుతామని మార్చిలోనే మెటా ప్రకటించింది. వీటిని ఏప్రిల్, మేలో రెండు విడతలుగా చేపడతామని వెల్లడిం చింది. అందుకనుగుణంగానే ఏప్రిల్‌లో 4వేల మందిని ఇంటికి పంపింది. మిగిలిన 6వేల మందిని తాజాగా తొలగించింది. మార్కెటింగ్, సైట్ సెక్యూరిటీ, ఎంటర్‌ప్రైజ్ ఇంజినీరింగ్, ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ సహా చాలా విభాగాల్లో తొలగింపులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఇంజినీరింగ్‌యేతర విభాగాల్లో అత్యధిక తొలగింపులు ఉన్నట్లు తెలిసింది. ఉద్వాసనకు గురైన ఉద్యోగులు లింక్డిన్ వేదికగా తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తొలగింపుల్లో భాగంగా భారత్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల నూ మెటా ఇంటికి పంపింది. పింక్ స్లిప్స్ అందుకున్న వారిలో భారత్‌లో పలువురు ఉన్నతోద్యోగులు ఉన్నట్లు తెలిసింది. మార్కెటింగ్ విభాగం డైరెక్టర్ అవినాశ్ పంత్, మీడియా పార్ట్‌నర్‌షిప్స్ డైరెక్టర్ సాకేత్ ఝా సౌరభ్ కూడా ఉద్యోగాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఇలా భారత్‌లో మార్కెటింగ్, అడ్మినిస్ట్రేషన్, మానవ వనరుల విభాగాల్లో పలువురు ఉద్యోగాలు కోల్పోయారు.

## లక్ష మార్క్‌నకు చేరనున్న సెన్సెక్స్: జెఫరీస్

**ముంబై, మే 26:** ప్రముఖ అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థ జెఫరీస్ సెన్సెక్స్ ఎప్పుడైనా లక్ష మార్క్‌ను చేరుకోవచ్చని పేర్కొంది. ప్రస్తుతం సెన్సెక్స్ 62,486 వద్ద ఉంది. అంటే ఇక్కడి నుంచి మరో 60 శాతం పెరిగితే కానీ సెన్సెక్స్ లక్ష మార్క్‌ను చేరుకోలేదు. జెఫరీస్ ఈక్విటీస్ గ్లోబల్ హెడ్ క్రిస్టోఫర్ వూడ్ ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు. భారత స్టాక్ మార్కెట్ అనిశ్చితుల్లోనూ ముందుకే కొనసాగుతుందన్న అంచనాలను వ్యక్తం చేశారు. సెన్సెక్స్ 1,00,000 మార్క్‌ను





చేరుకునేందుకు ఎంతో సమయం పట్టక పోవచ్చు. భారత్ దీర్ఘకాల బుల్ మార్కెట్ బాటలోనే ఉంది. అవరో ధాలను అధిగమించుకుని ముందుకే సాగుతుంది. రాబోయే 12 నెలలకు సంబంధించి ఒక ఆందోళనకరమైన ప్రశ్న ఉదయిస్తోంది. మోడీ తిరిగి ఎన్నికవుతారా? అన్నదే ఈ ప్రశ్న అని క్రిస్టోఫర్ వూడ్ పేర్కొన్నారు. సెన్సెక్స్ 2026 చివరికి లక్ష మార్క్‌ను చేరుకోవచ్చని గతేడాది ఫిబ్రవరిలో క్రిస్టోఫర్ వూడ్ తన అంచనాను వ్యక్తంచేయడం విశేషం. ఆసియా, వర్ధమానదేశాల్లో భారత్ దీర్ఘకాలంలో మంచి పనితీఉ చూపిస్తుందని జెఫరీస్ అంచనా వేసింది. దీర్ఘ కాలంలో వాల్యుయేషన్లు నిదానిస్తాయని, భారత్ వృద్ధి అవకాశాల పట్ల ఇన్వెస్టర్లు నమ్మకం ప్రదర్శించొచ్చని పేర్కొంది. భారత్‌లో స్థానిక డిమాండ్ బలంగా ఉంది. ఇది ఈక్విటీ మార్కెట్ల అంచనా లకు మద్దతుగా నిలుస్తుంది. రుణాల్లో వృద్ధి కొద్దిగా నిదానించినా, ఇప్పటికీ బలంగా ఉంది అంటూ తన అంచనాలను వ్యక్తీకరించింది.

## ఇంధన ధరల వల్లే జర్మనీ మాంద్యం


### వాణిజ్యం

**బెర్లిన్, మే 26:** గత సంవత్సరం విపరీతంగా పెరిగిన ఇంధన ధర జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఆర్థిక మాంద్యంలోకి జారుకోవడానికి కారణమైంది. అలాగే 2022 చివరి నాటికి యూరప్‌లోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి దెబ్బతింది. ఫెడరల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన డేటా ప్రకారం జనవరి-మార్చి కాలంలో జర్మనీ జిడిపి 0.3శాతం క్షీణించింది. ఇది 2022 చివరి త్రైమాసికంలో యూరప్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో 0.5శాతం తగ్గుదలని అనుసరిస్తుంది. వరుసగా రెండు త్రైమాసికాల్లో జర్మన్ ఆర్థిక వ్యవస్థ తగ్గిపోయింది. మొదటి త్రైమాసికంలో గృహ వ్యయం 1.2శాతం తగ్గింది. దుకాణదారులు ఆహారం, బట్టలు, ఫర్నిచర్‌పై స్ప్లాష్ చేయడానికి ఇష్టపడరు. గత త్రైమాసికంతో పోలిస్తే ప్రభుత్వ వ్యయం కూడా 4.9శాతం తగ్గింది. అధికంగా పెరిగిన ఇంధన వ్యయాలు ద్రవ్యోల్బణానికి దారితీసింది. గత యేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసినప్పుడు యూరోపియన్ ఇంధన ధరలు విపరీతంగా పెరిగాయి. ఆ తర్వాత రష్యా యూరోపియన్ దేశాలకు గ్యాస్ సరఫరాను నిలిపివేసింది. జర్మనీ అత్యవసర పరిస్థితిని ప్రకటించేలా చేసింది. రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధం కారణంగా జర్మనీ ఆర్థిక వ్యవస్థ భారీగా ప్రభావితమైంది. రష్యా సహజవాయువు సరఫరా అకస్మాత్తుగా ఆపివేయబడితే, 2023లో దేశ జిడిపి 2.2శాతం తగ్గుతుందని 2022 ఏప్రిల్‌లో జర్మన్ ఎకనామిక్ ఇన్‌స్టిట్యూట్‌ల నివేదిక వెల్లడించింది. ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న జర్మనీ మాంద్యంలోకి జారుకోవడం ప్రత్యక్షంగా భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయనప్పటికీ ఆ ప్రకంపనల ప్రభావం కొంత ఉంటుంది. యునైటెడ్ కింగ్‌డమ్ పారిశ్రామిక దేశాలలో ఇది చెత్త పనితీరును కలిగి ఉంది.





## రూ.2వేల నోట్లను నిలిపేసిన ఎన్‌బిఎఫ్‌సిలు!



**న్యూఢిల్లీ, మే 26:** ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సి కంపెనీ ఇటీవల ఆర్‌బిఐ ఉపసంహారించుకున్న రూ.2 వేల నోట్లను వినియోగదారులకు ఇవ్వడం నిలిపివేసినట్లు తెలిపాయి. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ముత్తూట్ ఫిన్‌కార్ప్, ఇండెల్ మనీతో సహా ప్రముఖ గోల్డ్ లోన్ కంపెనీలు తమ కస్టమర్లకు రూ.2వేల నోట్లను జారీచేయట్లేదని స్పష్టం చేశాయి. ఆర్‌బిఐ సెప్టెంబరు 30 వరకు పెద్దనోటు చట్టబద్ధంగాఉంటుందని చెప్పినప్పటికీ ఎన్‌బిఎఫ్‌సి కంపెనీలు తాజా నిర్ణయం తీసుకున్నాయి. అయితే ఎన్‌బిఎఫ్‌సీలన్నీ రూ.2వేల నోటును ప్రజల నుంచి తీసుకోవడం కొనసాగిస్తున్నాయని, అవసరమైనప్పుడు కెవైసి వివరాలను కోరుతున్నట్లు పేర్కొంటున్నాయి. వినియోగదారులు ఇబ్బందిపడకూడదనే ఉద్దేశంతో బంగారంపై రుణంతీసుకునే వారికి రూ.2వేల నోటును ఇవ్వడం లేదని ముత్తూట్ ఫిన్‌కార్ప్ డైరెక్టర్ థామస్ జార్జ్ ముత్తూట్ అన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్‌కు రైతులు వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేస్తారు. అలాగే స్కూళ్లు, కాలేజీల కోసం అంటూ రానున్న మూడు నెలల పాటు బంగారంపై రుణాలు తీసుకోవడం పెరుగుతాయి. ఈ సమయంలో రూ.2వేల నోట్లను వారికి ఇవ్వడం వల్ల మార్పిడి విషయంలో ఇబ్బందులు పడవచ్చు.

## గల్ఫ్‌లో భారతీయులకు రూ.2వేల నోట్ల కష్టాలు!

**న్యూఢిల్లీ, మే 26:** రూ.2వేల నోట్లు ఉపసంహారణ విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు, భారత పర్యాటకులకు కష్టాలు తెచ్చిపెడుతోంది. వాటిని మార్చుకునేందుకు ఆయా దేశాల్లోని మనీ ఎక్స్ఛేంజీలు నిరాకరిస్తున్నాయి. ఫలితంగా నోట్ల మార్పిడి కోసం అష్టకష్టాలు పడుతున్నారు. మరీ ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లోని మనీ ఎక్స్ఛేంజీలు నోట్లు మార్చేందుకు నిరాకరిస్తున్నాయి. భారతీయ టూరిస్టుల నుంచి ఆ నోట్లను తీసుకుంటే మళ్లీ తాము వాటిని మార్చుకోగలమో, లేదోనన్న అనుమానం వారిని వేధిస్తోంది. అందుకనే ఎందుకొచ్చిన గొడవ అంటూ వాటిని తీసుకునేందుకు నిరాకరిస్తున్నాయి. నోట్లను భారతీయ బ్యాంకుల్లోనే మార్చుకోవాలని చెబుతున్నాయని పర్యాటకులు వాపోతున్నారు. దీంతో ఏం చేయాలో తమకు పాలుపోవడం లేదని వాపోతున్నారు. రూ.2వేల నోటును చలామణి నుంచి ఉపసంహారిస్తుండడం వల్ల తమ వద్ద ఇప్పటికే పేరుకుపోయిన నోట్లకు ఎక్స్ఛేంజ్ రేటు బాగా తగ్గిపోతోందని వారు భయపడుతున్నారని తెలుస్తోంది. అందుకే కొత్తగా మళ్లీ రూ.2వేల నోట్లను తీసుకోవడం లేదని తెలిసింది.



## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో స్వల్ప నష్టాల్లో కొనసాగిన సూచీలు వెంటనే లాభాల్లోకి మళ్లాయి. చివరి వరకు అదే ట్రెండ్ కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 629 పాయింట్లు పెరిగి 62,502కి చేరింది. నిఫ్టీ కూడా 178 పాయింట్లు పెరిగి 18,499కి చేరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.79శాతం, సన్‌ఫార్మా 2.36 శాతం, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 2.02శాతం, హిందుస్థాన్ యూని లీవర్ 1.89శాతం, విప్రో 1.85శాతం చొప్పున లాభపడ్డాయి. భారతీఎయిర్‌టెల్ 0.61శాతం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ 0.36శాతం, ఎన్‌టిపిసి 0.03శాతం చొప్పున నష్టాల్లో ముగిసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.